సాహితీ గతి సారంతోల్లోపై వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
27-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 177, పేజీలు : 10+6 వెల : 6.50

**మచిలీపట్టణంలో మహిళా డాక్టర్ హత్య** 2లో

**బీహార్‌లో కాల్పులు.. ఒకరి మృతి, పలువురికి గాయాలు**



# రాష్ట్రమంతా కుండపోత

● పొంగిపొర్లుతున్న వాగులు, కాలువలు ● బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం ● మరో మూడు రోజులు భారీ వర్షసూచన ● కాకినాడ, కృష్ణా, ఎన్టీఆర్, అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో పంటలకు భారీ నష్టం ● ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా చేరుతున్న వరద నీరు



ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు వరద నీరు విడుదల చేస్తున్న దృశ్యం

**విజయవాడ, జులై26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరో మూడు రోజులు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. బుధవారం రాష్ట్రమంతట వర్షాలు కురుస్తునే ఉన్నాయి.నాలుగు రోజులుగా కురుస్తున్న వానలతో ప్రజాజీవనం అతాకుతల మవుతుంది. భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని పలు జిల్లాలను వాతావరణ శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.వానలకు పలు జిల్లాల్లో వారి నారుమళ్లు నీట మునిగాయి. వేకువ జాము నుంచి దాదాపు రోజంతా మధ్య,మధ్యలో కొంత తెరపి ఇచ్చినా వాన జల్లులు పడుతున్నాయి.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేడు వాయు గుండంగా మారే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.దీని ప్రభావంతో మరో 72 గంటల పాటు వానలు రాష్ట్రమంతటా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. ఇది ఉత్తర ఆంధ్రప్రదేశ్ - దక్షిణ ఒడిశా తీరాల మీదుగా వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతోందని వెల్లడించారు.దీని ప్రభావంతో కోస్తా,రాయలసీమల్లో బుధ, గురువారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విజయవాడ (అమరావతి)వాతావరణ కేంద్రం డైరెక్టర్ స్టెల్లా తెలిపారు.గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో జలమైన గాలులు వీయవచ్చునని తెలిపారు.

అల్పపీడన ప్రభావంతో కోస్తాలో ఎడతెరపి లేకుండా వానలు పడుతున్నాయి.కాకినాడ, కృష్ణా, ఎన్టీఆర్,అనకాపల్లి,విశాఖ పట్టణం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.వానలు ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీగా వరి నారుమళ్లు నీట మునిగాయి.తిరువూరు,నందిగామ, మైలవరం నియోజకవర్గాల్లో వాగులు పొంగుతున్నాయి,ఎన్టీఆర్ జిల్లాలో కట్టలేరు. వైరా, మున్నేరు,పాలేరు వంటి కృష్ణానది ఉపనదులు పొంగుతున్నాయి. కంచికచర్ల సమీపంలో మున్నేరుపొంగిచెవిటికల్లు రోడ్డుమీదకురావడంతో ఆ దారిలో రాకపో ≫2

**గోదారి-శబరి నదుల ఉగ్రరూపం** 2లో



చింతూరువద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న శబరి నది

## మోడీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానానికి స్పీకర్ అనుమతి

**న్యూఢిల్లీ, జులై 26:** కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గగోయ్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు. అయితే తీర్మానంపై చర్చకు చెందిన తేదీని, సమయాన్ని త్వరలో ప్రకటిం చనున్నట్లు స్పీకర్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కూడా అవిశ్వాస తీర్మానంపై నోటీసు ఇచ్చింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 11వ తేదీన ముగియనున్న విషయం తెలిసిందే. ఇక ఈ రోజు లోక్‌సభలో విపక్ష పార్టీలు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు కేవలం 13రోజులు మాత్రమేఉన్నాయి. అయితే పద్ధతి ప్రకారం అవిశ్వాస తీర్మానంపై చర్చను షెడ్యూల్ చేసేందుకు లోక్‌సభ స్పీకర్ 10 రోజుల సమయాన్ని తీసుకునే వీలుంది. బిఆర్ఎస్ ఎంపి నామా నాగేశ్వరరావుతో పాటు కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గగోయ్ కేంద్రంపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. సుమారు 50 మంది ఎంపిలు ఆ నోటీసులపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. ఇవాళ లోక్‌సభ, రాజ్య సభల్లోనూ మణిపూర్ అంశంపై రభస కొనసాగింది. రెండు సభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ≫2



## సంక్షేమ హాస్టళ్లు డిజిటల్

**కలెక్టర్లు హాస్టళ్లను పర్యవేక్షించాలి : సిఎం జగన్**

**విజయవాడ,జులై26.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని సంక్షేమ వసతిగృహాల్లో పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ ఆదేశించారు.ఈ అంశంలో చేపట్టిన పనులన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు, రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాలను ఆధునీకరిస్తున్నారు.వీటన్నింటిని డిజిలైటేషన్, కంప్యూటర్లు సదుపాయం కల్పిస్తున్నారు. ఈ దిశలో సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి అధికార యంత్రాంగం కార్యచరణను చేపట్టింది. కొత్తరూపం కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.అన్ని విధాలు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రణాళికబద్ధంగా ప్రణాళికా యుతంగా కార్యచరణ చేపడుతుంది. ఆధునీకమైన రీతిలో సంక్షేమ హాస్టళ్ల గదుల్లో సదుపాయాలు,టాయిలెట్‌ల సౌకర్యం అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. ఈ సదు ≫2



## సీమ ప్రాజెక్టులు రద్దుచేసిన జగన్

**ఇరిగేషన్ ప్రాజెక్టులపై చంద్రబాబు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్**

**అమరావతి, జులై 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర చరిత్రంలో ఏ ముఖ్యమంత్రి చేయనంత ద్రోహం జగన్ రాయలసీమకు చేశారని, జగన్‌రెడ్డి ముమ్మాటికీ రాయలసీమ ద్రోహి అని అనటానికి ఆ ప్రాంతంలోని ప్రాజెక్టుల్లో నాలుగేళ్లలో జరిగిన పనులే నిదర్శనమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు.. జగన్ పోవాలి సీమలో సిరులు పండాలని అన్నారు. ఒళ్లు చించుకుని నోటికొచ్చినట్టు మాట్లాడటం కాదని, సీమకు చేసిన అన్యాయంపై సమధానం చెప్పాలనిఅన్నారు.. కరువుప్రాంతాన్ని కరువు ప్రాంతంగా చూడకుండా, కులాలు, ≫5





అర్హులైన 357 మంది విద్యార్థులకు రూ. 45.53 కోట్లను నేడు బటన్ నొక్కి వారి ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

గడిచిన 6 నెలల్లో "జగనన్న విదేశీ విద్యా దీవెన" క్రింద అందించిన ఆర్థిక సాయం రూ. 65.48 కోట్లు..



QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ / టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ ప్రకారం ఇంజనీరింగ్, మెడిసిన్, లా, జర్నలిజం మొదలైన 21 ఫ్యాకల్టీలకు సంబంధించి టాప్ 50 ర్యాంకులు సాధించిన యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25 కోట్ల వరకు, ఇతర విద్యార్థులకు రూ.1 కోటి వరకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్.. విమాన ప్రయాణం, వీసా ఖర్చులతో సహా.. దీని ద్వారా ప్రపంచంలోని 320కి పైగా ఉత్తమ కళాశాలల్లో ఉచితంగా చదువుకునేందుకు మన రాష్ట్ర విద్యార్థులకు అవకాశం..



| గత ప్రభుత్వంలో.. | మనందరి జగనన్న ప్రభుత్వంలో.. |
| --- | --- |
| ఇచ్చిందే అరకొర, అదీ కొందరికే..! ఎంపిక ప్రక్రియలో అవినీతి, సిఫార్సులకే పెద్దపీట.. | అర్హులైన విద్యార్థులందరికీ సంతృప్త స్థాయిలో "జగనన్న విదేశీ విద్యా దీవెన".. ప్రతి ఏడాది 2 సీజన్లలో విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు.. సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల నేతృత్వంలోని రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ ద్వారా పూర్తి పారదర్శకంగా ఎంపిక.. |
| విదేశీ విద్యా సంస్థల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. పేలవమైన ర్యాంకున్న సంస్థల ఎంపికతో నాణ్యమైన విద్య అందని దుస్థితి... | నాణ్యమైన విద్యకు పట్టం కడుతూ QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్/ టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ ప్రకారం ఎంపిక చేయబడ్డ 21 ఫ్యాకల్టీలకు సంబంధించి టాప్ - 50 యూనివర్సిటీల ఎంపిక.. |
| అరకొరగా ఆర్థిక సాయం.. ఎస్సీ, ఎస్టీలకు కేవలం రూ. 15 లక్షలు.. ఇతరులకు కేవలం రూ.10 లక్షలు.. | పూర్తి ఆర్థిక సాయం.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ. 1.25 కోట్ల వరకు, మిగిలిన వారికి గరిష్టంగా రూ.1 కోటి వరకు ఎంతైతే అంత 100% ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్.. విమాన, వీసా ఛార్జీలు సైతం రీయింబర్స్‌మెంట్.. |
| ఫీజుల చెల్లింపులో పెద్దఎత్తున బకాయిలు పెట్టిన వైనం.. 2016-17 సంవత్సరం నుండి 3,326 మంది విద్యార్థులకు సంబంధించిన రూ. 318 కోట్ల ఫీజులకు ఎగనామం.. తద్వారా స్కీం మూసివేత.. | విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకునేలా వారి చదువులు ఒక్కో మెట్టు ఎక్కే కొద్ది 4 వాయిదాల్లో స్కాలర్ షిప్స్ మంజూరు.. ఇమ్మిగ్రేషన్ కార్డు (ఐ-94) పొందాక తొలి వాయిదా, మొదటి సెమిస్టర్ ఫలితాల తర్వాత 2వ వాయిదా, 2వ సెమిస్టర్ ఫలితాల తర్వాత 3వ వాయిదా, విజయవంతంగా 4వ సెమిస్టర్ పూర్తి చేసి మార్క్స్ షీట్ ఆన్‌లైన్ పోర్టల్ లో అప్‌లోడ్ చేశాక చివరి వాయిదా చెల్లింపు.. |
| కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి రూ. 6 లక్షల్లోపు ఉన్న వారు మాత్రమే అర్హులు.. కొద్ది మందికే ప్రయోజనం.. | కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి అర్హతను రూ. 8 లక్షలకు పెంచడం ద్వారా ఎక్కువ మందికి ప్రయోజనం.. |

"జగనన్న విదేశీ విద్యా దీవెన"కు సంబంధించిన సహాయం, ఫిర్యాదుల కొరకు జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నంబర్

మరిన్ని వివరాల కోసం https://jnanabhumi.ap.gov.in ను సందర్శించండి..

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "జగనన్న విదేశీ విద్యా దీవెన" ఆర్థిక సాయాన్ని 27 జూలై, 2023 న ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానల్ల లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

27-07Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:05 AM Page 1





విశాఖపట్నంలో భారీవర్షాలకు చెరువులను తలపిస్తున్న రోడ్లు



బుట్టాయగూడెం మండలం కెఆర్‌పురంలో రహదారిపై పొంగి ప్రవహిస్తున్న తూర్పు కాలువ



నందిగామ ఆర్టీసి బస్టాండ్‌లో భారీగా చేరిన వరదనీరు

# కుండపోత

≫ కలు నిలిచిపోయాయి. ప్రకాశం బ్యారేజీ నుంచి 7400 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆనకట్టకు భారీగా వరద నీరు వచ్చిచేరుతుంది. జిల్లాలో వత్సవాయి, పెనుగంచి ప్రోలు శివారుల్లో మున్నేరు పొంగిపోర్లుతుంది. వత్సవాయి మండలం పోలంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ఉధృతి పెరుగుతుంది. ఉమ్మడి గోదావరి జిల్లాలో గోదావరి నది ఉప్పొంగుతుంది. అల్లూరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా నేడు భారీ వర్షాలు కురవచ్చునని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ బీఆర్ అంబేద్కర్ తెలిపారు.

విజయవాడ నగరంలో వర్షం భారీగా కురుస్తుంది. నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో వాననీటిలో మునిగి ఉన్నాయి, కారల్‌మార్క్స్, మహాత్మాగాంధీ రోడ్లు క్రాస్‌ల వద్ద అక్కడ వాన నీరు రోడ్డు మీదకు చేరుతుంది. రాష్ట్రంలో గుంటూరు, విశాఖ, ఏలూరు. కాకినాడ, శ్రీకాకుళం, భీమవరం, రాజమండ్రి నగరాలపై వర్షం ప్రభావం కన్పించింది.

# మచిలీపట్టణంలో మహిళా డాక్టర్ హత్య



హత్యకు గురైన ముచ్చెర్ల రాధ (ఫైల్)

**విజయవాడ, జూలై26, ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్టణం నగరంలో పిల్లల వైద్యనిపుణురాలుగా మంచి గుర్తింపు ఉన్న ముచ్చెర్ల రాధ హత్యకు గురయ్యారు. డాక్టర్ రాధ, తన భర్త డాక్టర్ ఉమామహేశ్వరరావుతో కలిసి నగరంలోని జవ్వారుపేట జంక్షన్‌లో నివాసముంటున్నారు. అక్కడే చిన్నపిల్ల వైద్యశాలను నిర్వహిస్తున్నారు, గత రాత్రి ఆమెను గుర్తు తెలియని దుండగులు గొంతు కోసి అతికిరాతకంగా హత్య చేసారని బుధవారం ఎస్పీ రవి ప్రకాష్ తెలిపారు. మంగళవారం రాత్రి ఆస్పత్రిలోని కిందిఅంతస్తులో ఓపీ(అవుట్ పెషెంట్)లను చూస్తున్నారు. తన భార్య ఎంతకు కిందకు రాకపోవడంతో ఫోన్ చేసారు. అయినప్పటికి ఆమె స్పందించలేదు.

ఉమామహేశ్వరరావు మొదటి అంతస్తుకు వెళ్లి చూడగా, తల, గొంతు భాగంలో తీవ్రగాయాలతో రాధ రక్తపు మడుగులో పడి ఉంది. దీంతో వెంటనే ఆయన పోలీసులను ఫిర్యాదు చేసారు. ఇంట్లో కారంపొడి చల్లి ఉండటంతో పాటు, రాధ ఒంటిపై ఉన్న బంగారు నగలు అపహరణకు గురయ్యాయని చెప్పారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు క్లూస్‌టీం సాయంతో ఆధారాలు సేకరించే ప్రయత్నం చేసారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారన్నారు. ఘటన స్థలానికి క్లూస్ టీమ్ చేరుకుంది. డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించినట్లు పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి ఆధారాలు సేకరిస్తున్నా రన్నారు, హత్య జరిగిన ప్రదేశాన్ని ఎస్పీ రవి ప్రకాశ్, డీఎస్పీ మాధవరెడ్డిలు పరిశీలించారు. ఇంటికి సమీపంలోని సీసీ పుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు

# సంక్షేమ హాస్టళ్లు డిజిటల్

≫పాయాలతో పాటుగా హాస్టళ్లలో డిజిలైటేషన్, విద్యార్థులకు ఉపకరించే రీతిలో కంప్యూటర్ల ఏర్పాటు చేసే దిశలో ఆలోచన చేస్తుంది. సమాచార, ప్రజాసంబంధ వ్యవహారాలశాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో వసతి గృహాల్లో అన్ని మెరుగైన పరిస్థితులుండాలనే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది, ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు. సంక్షేమ హాస్టళ్ళ కీలకంగాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్ధిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు, నాడు-నేడు రెండో విడుత కార్యక్రమాలను అమలుచేసి, సంక్షేమ హాస్టళ్లను అభివృద్ధి చేయాలనుకుంటుంది. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్లలో 4,84,862 మంది విద్యార్థులున్నారని అధికారుల నివేదికలను అనుసరించిన సమాచారం. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఆ హాస్టళ్లలో మార్పులు జరుగుతున్నాయని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. విద్యవ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. అనేక విధాలుగా విద్యవ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గోరుముద్ద, కంటివెలుగు, చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు. గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు నాడు-నేడులో భాగంగా హాస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు.

అన్ని హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్న పిల్లల అవసరతలపై పూర్తి అధ్యయనం, అవగాహన ఉండాలన్నారు. అక్కడ మంచి వాతావరణం, మంచినీటి వసతి, టాయిలెట్స్, మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏది చెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు కచ్చితంగా ఎప్పటికప్పుడు హాస్టళ్లపై అప్డేట్ సమాచారాన్ని తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి సమగ్ర అవగాహన కోసం జిల్లా కలెక్టర్లు ఒక షెడ్యూల్ నిర్ణయించుకుని హాస్టళ్లపై ఆకస్మిక దాడులు చేయాలన్నారు.

అవసరాన్ని బట్టి హాస్టళ్లలో నిద్రచేయాలన్నారు. హాస్టల్స్ లో వైద్య సదుపాయాలు విషయంలో అధికారులు పూర్తి శ్రద్ధపట్టాలన్నారు. విధిగా ఆరోగ్యకార్యకర్తలు సంక్షేమ వసతి గృహాలకు వెళ్లి వైద్యపరీక్షలు అందించాలన్నారు. బి-12 వంటి విటమిన్‌లు అందించాలన్నారు. కీలకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు విధిగా హాస్టల్స్‌కు నిర్దేశిత ప్రణాళికను అనుసరించి వెళ్ళాలన్నారు. అదే విధంగా ప్రతి సంక్షేమ హాస్టల్స్‌లో టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలన్నారు. హాస్టల్స్ వాతావరణం పరిశుభ్రంగా ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యస్థితిగతులపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలన్నారు.

# అవిశ్వాస తీర్మానానికి స్పీకర్ అనుమతి

≫ మధ్యాహ్నం 12 గంటల తర్వాత సమావేశమైన లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు అనుమతి ఇచ్చారు. అవిశ్వాస తీర్మానాన్ని గగోయ్ సభలో ప్రవేశపెట్టారు. అందుకు స్పీకర్ స్పందిస్తూ త్వరలో చర్చ, తేదీ, సమయాన్ని వెల్లడించనున్నట్లు చెప్పారు. మణిపూర్ అంశంపై చర్చకు సిద్ధమే అని కేంద్రం అంటోంది. కానీ చర్చను తీసుకురావడం లేదని కాంగ్రెస్ ఎంపి కె సురేశ్ తెలిపారు. ప్రధాని మోడీ సభకు రావడం లేదని, ఆయన తన ఛాంబర్‌లో కూర్చుంటున్నారని, కేవలం మీడియాతో మాత్రమే మాట్లాడుతున్నారని ఎంపి సురేశ్ ఆరోపించారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు తమ వద్ద కావాల్సిన సంఖ్యాబలం ఉందన్నారు. బిఎస్పీ ఎంపి మాలూక్‌నగర్ లోక్‌సభలో మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానంపైచర్చిస్తామన్నారు. మణిపూర్‌పై పూర్తిస్థాయిలో చర్చ జరుగుతుందన్నారు. సిఎంను మార్చాలని డిమాండ్ చేశామన్నారు. రాజస్థాన్‌లో దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల గురించి కూడా చర్చించాలన్నారు.

మణిపూర్ అంశంపై పార్లమెంట్‌లో విపక్షాల ఆందోళన కొనసాగుతోంది. మణిపూర్‌పై ప్రధాని మోడీ మాట్లాడాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపిలు నిరసనకు దిగారు. ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. విపక్షాల ఆందోళన నడుమ లోక్‌సభను స్పీకర్ బుధవారం ఉదయం వాయిదా వేశారు. ప్రధానమంత్రి పార్లమెంటును గౌరవించాలి. ఇది రాష్ట్రపతి పాలన కాదు, ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లోక్‌సభ స్పీకర్ ఆమోదించిన అవిశ్వాస తీర్మానంపై కాంగ్రెస్ ఎంపి కార్తీ చిదంబరం మాట్లాడారు. ఢిల్లీ పాలనాధికారాల బిల్లుపై కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లు విప్ జారీ చేశాయి. లోక్‌సభ ఎంపిలు సభకు తప్పనిసరిగా హాజరుకావాలని విప్‌జారీ చేశారు. ఢిల్లీ పాలనాధికారాల బిల్లుకు వ్యతిరేకంగా ఓటేయాలంటూ విప్‌లో పేర్కొన్నారు. మణిపూర్ అంశంపై పార్లమెంట్‌లో నెలకొంటున్న గందరగోళంపై రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జునఖర్గే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. ప్రధాని మోడీ వచ్చి మాట్లాడమని మేం కోరుతున్నాం. ఆయన మౌనం ఆయన ప్రతిష్టకే భంగం కలిగిస్తుంది. దేశ ప్రజలకు మేం కట్టుబడి ఉన్నాం. అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటాం అంటూ లేఖలో పేర్కొన్నారు. ప్రధాని మోడీ గైర్హాజరు విపక్ష సభ్యులు నిలదీయడంతో సభలో గందరగోళం నెలకొనగా లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. బిఆర్‌ఎస్ ఎంపిల అవిశ్వాస తీర్మానంపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సంతకం చేశారు. రాజ్యసభలో కాంగ్రెస్ నేత మల్లిఖార్జునఖర్గే మైక్‌ను ఆపేశారంటూ ప్రతిపక్షాలు నిరసనకు దిగాయి. మైక్ ఆపేయడం వల్ల తన ఆత్మగౌరవం దెబ్బతిందని వాదించారాయన. అయితే తాను మైక్ ఆపలేదని చైర్మన్ ధన్‌ఖడ్ స్పష్టం చేశారు. అయినా ఆ వివరణతో ప్రతిపక్ష సభ్యులు సంతృప్తి చెందక నిరసన కొనసాగిస్తున్నారు. రాజ్యసభలోనూవిపక్షాల మొండిపట్టు. మణిపూర్‌పై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. మణిపైర్ పరిస్థితులపై ప్రధాని మోడీ స్పందించాలని బిఆర్‌ఎస్ ఎంపిలు డిమాండ్ చేశాయి. లోక్‌సభలో ఎన్డీయే కూటమి బలం 330, ఇండియా కూటమి బలం 141, ఏ కూటమిలో లేని మరో 64 మంది ఎంపిలు. ఆరు ఎంపి స్థానాలు ఖాళీ ఉన్నాయి. అవిశ్వాస తీర్మానంపై 50 మంది ఎంపిలు సంతకం చేశారు. వీగిపోతుందని తెలిసికూడా. అవిశ్వాసంతో మణిపూర్ అంశంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చే దిశగా విపక్షకూటమి ప్రయత్నిస్తోంది. మణిపూర్ అంశంపై విపక్ష కూటమి ప్రభుత్వంపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను అడ్డుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రధాని చర్చకు రావాలన్న డిమాండ్‌కు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేయడం లేదు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 965830
2nd Prize Rs.7000/- 37358
3rd Prize Rs.3500/-
08020 15746 23397 42944 45683
45963 64446 85633 89789 90962
4th Prize Rs.200/-
0453 0477 2704 3186 4367 5268 5505
8160 9037 9875
5th Prize Rs.100/-
1237 1820 2104 3180 5779 7124 7600
8205 8936 9960
6th Prize Rs.50/-
0245 1572 3406 4525 6436 8474 9635
0320 1789 3420 4588 6498 8560 9650
0361 1812 3480 4611 6601 8591 9733
0386 1823 3533 4702 6611 8660 9764
0494 2093 3705 4781 6837 8867 9806
0627 2144 3737 4788 6840 8893 9872
0711 2227 3873 5048 6985 8932 9897
1309 2327 3877 5329 7429 8939 9908
1330 2582 3916 5342 7545 8963 9910
1331 2707 3962 5442 7603 9016 9953
1407 3014 4178 5466 7615 9054
1420 3016 4187 5787 7754 9117
1466 3071 4273 5826 7978 9297
1502 3072 4396 5829 8159 9369
1556 3216 4409 6348 8164 9428

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 253459
2nd Prize Rs.7000/- 16405
3rd Prize Rs.3500/-
01346 10403 18242 43523 58854
62672 67535 84444 90639 91827
4th Prize Rs.200/-
1046 1282 1864 1880 5105 5506 6045
6193 7565 9984
5th Prize Rs.100/-
0529 1561 3217 4666 6467 6948 7362
7598 8000 9387
6th Prize Rs.50/-
0223 1188 2230 3210 5613 7224 8704
0388 1201 2289 3400 5730 7289 8776
0496 1231 2650 3498 5912 7299 8959
0543 1298 2662 3546 6170 7373 8998
0558 1314 2847 3695 6302 7417 9021
0596 1393 2851 4178 6468 7447 9133
0663 1674 2889 4320 6516 7458 9465
0865 1717 2915 4322 6565 7597 9670
0894 1754 2920 4359 6618 7631 9685
0944 1775 3000 4376 6786 7721 9779
0948 2058 3021 4405 6955 7764
1068 2097 3074 4483 7005 7784
1096 2139 3116 4720 7026 7870
1138 2167 3165 5276 7047 8145
1143 2198 3180 5458 7145 8363

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 594593
2nd Prize Rs.7000/- 25617
3rd Prize Rs.3500/-
12518 39334 46287 50507 56979
61998 78425 80789 86859 89032
4th Prize Rs.200/-
0040 0504 0923 2577 3606 4232 4751
5136 6453 6526
5th Prize Rs.100/-
0006 1917 2653 3547 4396 4890 7637
7897 9013 9644
6th Prize Rs.50/-
0127 1778 4037 5580 6507 7604 9224
0137 1907 4055 5703 6582 7646 9239
0188 2563 4111 5751 6835 7675 9348
0280 2695 4120 5800 6852 7691 9387
0518 2722 4239 5890 6929 7766 9397
0631 2906 4248 5892 7033 7843 9572
0688 2989 4714 5980 7135 8041 9648
0756 3037 4862 6090 7247 8194 9752
0775 3052 4884 6095 7336 8231 9783
0930 3281 4930 6134 7338 8316 9809
1003 3402 5006 6199 7399 8387
1084 3587 5238 6290 7440 8819
1235 3659 5377 6356 7544 8830
1567 3832 5406 6456 7587 9150
1574 3840 5541 6459 7597 9218

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 193428
2nd Prize Rs.7000/- 52605
3rd Prize Rs.3500/-
01090 14444 17014 49468 50234
69397 71824 71920 74491 90484
4th Prize Rs.200/-
0006 0419 0714 1674 2421 2665 3634
4638 5203 8574
5th Prize Rs.100/-
1360 3998 4026 4063 4350 4960 6417
8126 8256 8828
6th Prize Rs.50/-
0007 1387 2640 4989 6680 7847 9047
0105 1577 2710 5131 6685 7851 9144
0115 1591 2842 5160 6879 7903 9255
0215 1854 2858 5298 6909 7968 9302
0297 2003 2965 5583 6934 8222 9335
0330 2058 2971 5710 6962 8223 9378
0394 2071 3139 5750 7036 8368 9587
0423 2077 3300 5789 7272 8386 9791
0450 2151 3469 5826 7331 8516 9828
0700 2262 3503 5974 7351 8619 9998
0744 2272 3534 6034 7517 8808
1049 2337 4037 6057 7522 8819
1281 2488 4354 6066 7559 8841
1342 2494 4800 6483 7675 8897
1345 2495 4850 6585 7778 9021

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 738176
2nd Prize Rs.7000/- 30713
3rd Prize Rs.3500/-
01604 04267 06162 15528 18322
27993 48446 75609 89752 99671
4th Prize Rs.200/-
1417 2689 3278 3972 4388 6118 7579
7761 8195 9921
5th Prize Rs.100/-
0199 1226 1853 2605 2643 3251 4913
8116 9746 9879
6th Prize Rs.50/-
0051 1190 2683 4221 6202 7973 9315
0208 1244 2805 4243 6261 8048 9348
0209 1367 2821 4504 6330 8300 9525
0269 1369 2870 4655 6450 8306 9574
0389 1412 2878 4664 6665 8375 9604
0543 1424 3061 4836 6803 8677 9609
0654 1464 3077 4900 7030 8693 9638
0682 1487 3142 4959 7065 8776 9806
0772 1602 3236 5001 7110 8812 9820
0854 1683 3315 5225 7128 8986 9904
0868 1837 3454 5429 7625 8993
0870 1935 3590 5906 7629 9071
1048 2231 3593 6002 7744 9153
1096 2678 3868 6057 7762 9242
1109 2681 4105 6194 7924 9265

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 417385
2nd Prize Rs.7000/- 42608
3rd Prize Rs.3500/-
29783 35077 48632 64163 79350
84454 90972 91788 96409 97416
4th Prize Rs.200/-
1857 2556 4799 4819 6109 6399 6747
7379 8046 8126
5th Prize Rs.100/-
0595 0845 2819 3299 4124 5365 5409
5987 6427 8651
6th Prize Rs.50/-
0206 2342 3522 4884 6449 7793 9088
0330 2372 3546 4897 6504 7798 9196
0598 2398 3637 4903 6652 7827 9398
0795 2400 3765 4960 6703 7909 9553
1043 2698 3780 4979 6713 7956 9574
1104 2745 3852 5065 6715 7976 9580
1109 2800 3941 5194 6802 8272 9611
1596 2936 3980 5200 6819 8311 9760
1760 3023 3998 5610 7311 8411 9911
1793 3072 4017 5611 7497 8628 9997
1871 3136 4058 5884 7570 8662
1873 3158 4135 6006 7581 8827
1935 3271 4274 6086 7711 8879
1990 3296 4446 6142 7722 9070
2102 3460 4625 6421 7734 9085

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 792172
2nd Prize Rs.7000/- 94543
3rd Prize Rs.3500/-
09042 38200 62210 64499 73131
76986 78433 79795 86399 94036
4th Prize Rs.200/-
2493 3270 3481 4092 5947 6301 6451
6741 8849 9626
5th Prize Rs.100/-
0770 0924 2877 3055 5106 6718 6912
9441 9477 9786
6th Prize Rs.50/-
0063 1445 3011 4509 6274 8022 9002
0210 1597 3053 4574 6444 8123 9035
0282 1616 3144 4882 6595 8146 9184
0432 1754 3152 4960 6656 8155 9230
0846 1920 3332 5043 6785 8269 9269
0977 2084 4052 5119 6836 8475 9493
0981 2241 4109 5213 6860 8643 9522
1037 2503 4110 5458 6870 8673 9590
1118 2512 4153 5483 6883 8681 9817
1158 2559 4208 5577 7138 8747 9842
1200 2604 4252 5689 7146 8775
1262 2855 4298 5821 7167 8839
1298 2942 4308 6156 7422 8873
1312 2944 4340 6182 7444 8965
1423 2978 4438 6217 7805 8975

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 943696
2nd Prize Rs.7000/- 08967
3rd Prize Rs.3500/-
21164 40626 43220 48768 63880
80079 80302 87898 91106 93643
4th Prize Rs.200/-
0379 1459 4322 4449 4502 5511 6024
6784 8815 9619
5th Prize Rs.100/-
0684 2908 3438 4161 5460 6003 6955
7173 8867 9786
6th Prize Rs.50/-
0038 1465 3250 4526 5913 6780 8726
0130 1682 3299 4633 5918 7018 9173
0170 1835 3414 4846 5996 7040 9198
0233 1889 3419 4874 6450 7051 9301
0486 1895 3476 4927 6460 7391 9417
0530 1936 3502 5231 6481 7431 9624
0607 2257 3513 5366 6533 7490 9633
0637 2328 3771 5426 6561 7971 9644
0662 2436 4097 5440 6576 8030 9861
0803 2491 4177 5452 6602 8079 9999
0929 2669 4264 5554 6607 8097
1136 2759 4328 5583 6655 8198
1297 2886 4401 5653 6703 8258
1426 3045 4431 5707 6711 8266
1456 3144 4471 5751 6768 8670

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 633928
2nd Prize Rs.7000/- 48112
3rd Prize Rs.3500/-
19401 26182 40130 43896 61663
72641 74990 82178 85913 88886
4th Prize Rs.200/-
1906 1935 2169 3414 3918 4089 5855
7273 7710 9076
5th Prize Rs.100/-
1643 2409 3381 4627 5062 5680 5828
6083 6251 6360
6th Prize Rs.50/-
0079 1133 2597 4762 6634 7298 8592
0127 1182 2619 4863 6724 7383 8646
0218 1272 3016 4911 6796 7518 8675
0224 1430 3056 5023 6834 7618 9188
0528 1568 3191 5118 6884 7689 9397
0538 1753 3261 5247 6908 7722 9508
0610 1881 3354 5345 6919 7802 9740
0659 2041 3805 5357 6960 7909 9795
0717 2049 3914 5394 6966 7995 9910
0792 2104 4290 5460 6978 8028 9950
0851 2255 4320 5506 7047 8045
0948 2345 4461 5812 7061 8057
1051 2357 4463 5822 7122 8143
1090 2378 4549 5988 7164 8216
1118 2400 4550 6058 7216 8416

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 846577
2nd Prize Rs.7000/- 54686
3rd Prize Rs.3500/-
20030 20597 33886 34342 37773
38189 39292 60926 68237 88497
4th Prize Rs.200/-
2658 3430 3673 4066 5277 6168 6560
7706 9784 9871
5th Prize Rs.100/-
0646 2144 2202 3353 4307 6439 7108
7130 9324 9789
6th Prize Rs.50/-
0019 1858 3035 3911 5118 6782 8735
0038 1864 3144 3996 5191 6817 8865
0123 1889 3211 4122 5198 6871 9101
0169 1893 3212 4188 5439 7242 9179
0198 2120 3219 4190 5463 7456 9281
0254 2266 3268 4200 5610 7560 9344
0559 2483 3347 4205 5708 7590 9528
0578 2527 3349 4245 5985 7869 9668
0594 2710 3424 4326 6094 8149 9928
0595 2715 3515 4389 6210 8235 9975
0900 2734 3567 4631 6227 8357
1233 2743 3728 4714 6270 8480
1599 2823 3786 4844 6496 8533
1762 2834 3818 4874 6612 8534
1848 2964 3879 4972 6726 8676

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 672117
2nd Prize Rs.7000/- 26827
3rd Prize Rs.3500/-
15606 26514 48129 59149 59932
61314 72408 72735 83219 94856
4th Prize Rs.200/-
0972 1171 1542 1545 1561 3913 5728
6849 7575 9584
5th Prize Rs.100/-
0938 1723 2390 3594 4063 4729 6275
8469 8497 9257
6th Prize Rs.50/-
0185 1588 3265 4764 6558 7473 9223
0250 1633 3355 5258 6561 7489 9245
0353 1725 3484 5445 6645 7490 9277
0395 1815 3528 5469 6649 7625 9523
0552 1847 3561 5493 6656 7692 9524
0663 1961 3672 5524 6834 8114 9583
0733 1975 3701 5736 6919 8205 9635
0786 1979 3837 5939 6980 8290 9646
0811 2554 4148 6193 7007 8335 9938
1119 2644 4364 6254 7040 8383 9992
1174 2779 4389 6318 7138 8701
1215 2809 4417 6470 7172 8952
1233 2839 4649 6476 7306 9041
1290 2880 4703 6490 7374 9068
1454 3228 4721 6539 7406 9122

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 647677
2nd Prize Rs.7000/- 58872
3rd Prize Rs.3500/-
14342 25266 36350 36818 47224
58249 69589 71644 82715 93513
4th Prize Rs.200/-
0488 3854 4224 5707 6492 6838 7125
7195 7380 9112
5th Prize Rs.100/-
0041 0306 3714 4092 4121 4135 5789
6294 7128 9607
6th Prize Rs.50/-
0022 1649 2899 4563 5680 7105 8813
0044 1688 3244 4779 5693 7140 8855
0227 1700 3316 4847 5695 7241 9045
0491 1821 3380 4862 5714 7397 9177
0510 2006 3609 5061 5881 7433 9380
0632 2026 3683 5077 5966 7502 9755
0753 2153 4138 5089 6049 7559 9867
0809 2165 4158 5119 6122 7844 9912
0834 2361 4285 5140 6176 8284 9915
0894 2430 4366 5141 6328 8302 9964
1093 2460 4427 5395 6429 8444
1137 2530 4456 5604 6472 8465
1492 2664 4490 5620 6558 8745
1498 2671 4500 5632 6931 8753
1525 2831 4510 5656 6994 8782

# గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం


## పొంచి ఉన్న మరో అల్పపీడనం

## నీటమునిగిన భద్రాచలం-కూనవరం రహదారి

**చింతూరు జులై26 ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కుండపోతగా వర్షం కురుస్తుంది. దాంతో గోదావరి-శబరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. భద్రాచలంవద్ద గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 48 అడుగులు దాటగా చింతూరు వద్ద శబరినది నీటిమట్టం 33 అడుగులు దాటింది. గత వారం రోజులుగా గోదావరి-శబరి నదుల్లో వరద ఉదృతి దోబూచులాడుతుండగా తాజాగా గత రాత్రి నుండి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న కుంభ వృష్టితో గంటల వ్యవధిలో గోదావరి-శబరి నదుల్లో 3అడుగులు మేర వరద ఉదృతి పెరగటం గమనార్హం. బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనంతో పాటు మరో అల్పపీడనం పొంచి ఉన్నట్టు వాతావరణ శాఖ సూచిస్తుంది. భద్రాచలం వద్ద 2వ ప్రమాద హెచ్చరికకు చేరువలో గోదావరి నీటి మట్టం ఉండటంతో భద్రాచలం-కూనవరంల మధ్య రహదారి నీట మునిగింది. గంటల వ్యవధిలో గోదావరి-శబరి నదుల్లో మూడు అడుగులు మేర పెరగటంతో ముంపుప్రాంతాల్లో అలజడి మొదలైంది. గత ఏడాది పరిస్థితి పునరావృతం అవుతుందేమోనన్న భయం లోతట్టు ప్రాంతాల ప్రజల గుండెల్లో రైళ్ళు పరుగెట్టిస్తుంది. గోదావరి, శబరి ఎగువ ప్రాంతాల్లో ఉన్న ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సాల్లో 86.4మిల్లిమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. ఛత్తీస్‌ఘడ్‌లో భారీ వర్షాల కారణంగా చర్ల మండలంలో ఉన్న తాలిపేరు ప్రాజెక్టుకు వరద ఉదృతి పెరగటంతో దాదాపు 25గేట్లను ఎత్తి సుమారు 2లక్షల క్యూసెక్కుల వరద నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. దాంతో భద్రాచలం-చర్ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ఏడాదిలో తాలిపేరు నుండి 2లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదలటం ఇదె తొలిసారి. తెలంగాణాలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తం అయ్యారు. తెలంగాణాలోని ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో కుంభ వృష్టితో వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. దాంతో భద్రాచలం దగ్గర గోదావరికి వరద ఉదృతితో ఉరకలేస్తుంది. దాదాపు 11లక్షల క్యూసెక్కుల వరద నీరు క్రిందకు వెళ్ళుతున్నట్టు అంచనా వేస్తుంది సిడ్ల్యుసి. చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం గంట గంటకు పెరుగుతుంది. ఉదయం చింతూరు వద్ద 29 అడుగులు మాత్రమే ఉన్న శబరి గంటల వ్యధిలో నాలుగు అడుగులు పెరిగింది. దాంతో చింతూరు నుండి ఒరిస్సాను కలిపే రహదారి నీటి మునిగింది. చింతూరు నుంచి వి.ఆర్.పురం మండలాలను కలిపే రహదారి మొత్తం వాగులు పొంగి పొర్లుతుండటంతో వంతెనలు మునిగిపోయి రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ఏడాది శబరి నది నీటి మట్టం తొలిసారిగా 33 అడుగులు దాటింది. శబరి నది ఎగువ ప్రాంతాలైన ఛత్తీస్‌ఘడ్ లోని సుకుమాలో 87మిల్లీమీటర్లు, మల్కనగిరిలో 49మిల్లిమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సీలేరు ఎగువ ప్రాంతాల్లో కుంభ వృష్టితో సీలేరు కాంప్లెక్స్‌లోని జలశయాల్లోకి వరదనీరు వచ్చి చేరుతుంది. దాంతో విద్యుత్ ఉత్పత్తిని రికార్డు స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నారు. ఒక్క సీలేరు కాంప్లేక్స్‌లోని వివిధ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో 99855మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి రికార్డును తిరగరాశారు. ప్రస్తుతం సీలేరు నదికి ఎగువ భాగంలో ఉన్న జోలపూట్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 2750అడుగులు కాగా ప్రస్తుతం 2702 అడుగుల వద్ద పెరుగుతుంది. బలిమేల (ఒరిస్సా) ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1510 అడుగులు కాగా ప్రస్తుతం 1464 అడుగుల వద్ద పెరుగుతుంది. సీలేరు డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 1360 అడుగులు కాగా ప్రస్తుతం 1341 అడుగుల వద్ద పెరుగుతుంది. డొంకరాయి డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 1037 అడుగులు కాగా 960 అడుగుల వద్ద పెరుగుతుంది. ఇది సీలేరు నదిపై ఉన్న ప్రాజెక్టుల్లో పరిస్ధితి. ఇక శబరి నది ఎగువ ఉన్న ఇంద్రావతి నదిలో కాస్త వరద ఉదృతి తగ్గినట్టు తెలిసింది. పరిస్దితిని దృష్టిలో పెట్టు కొని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు ఎవరి వారు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటం శ్రేయస్కరం. మరో రెండు రోజులు వర్షాలు ఇలానే కురిసే అవకాశం ఉన్నట్టు వాతవరణ శాఖ హెచ్చరిస్తుంది.

# తోటపల్లి కుడి కాలువకు గండి

**బొబ్బిలి, జులై 26, ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం అలజంగి గ్రామం వద్ద తోటపల్లి ఇరిగేష్‌ప్రోజెక్టు కుడికాలువ గండి పడింది. కాలువ గండి పడడంతో కాలువ క్రిందున్న నారుమడులు కొట్టుకు పోయాయి. దీనితో 50 ఎకరాలు భూమి పంటనష్టం జరిగినట్లు రైతులు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు వద్ద గోడు వినిపించుకొన్నారు. ఆయన గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించి నీటిపారుదల శాఖ అధికార్లు, మండల రెవిన్యూ అధికార్లువీటిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈకాలువ పటిష్టతకోసం జిల్లా కలెక్టర్, మంత్రిదృష్టికి తీసుకువెల్లితామని అన్నారు. పంటనష్టం కట్టి రైతులు నష్టపరిహారం వచ్చే విదంగా చర్యలుతీసుకొవాలని అన్నారు. సిమెంట్



కట్టడాలే ఇలా గరిపడ్డాదంటే నాసిరం పనులే దీనికి ప్రధాన కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. డిఈ కుమార్‌ను వివరణ కోరగా 31.625దగ్గర గండి పడిందని ,గతంలో రేక్ హోల్స్ వల్లగండి పడ్డాదని అన్నారు. ఇప్పుడు లైనింగ్‌వద్ద గండి పడిందని అన్నారు.

## వారం - వర్జ్యం

**27-7-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి

నవమి ఉ.09-59; విశాఖ రా.09-08

వర్జ్యం రా.01-07 ల 02-42

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. పని వత్తిడి అధికంగా ఉంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** సమస్యలు తీర ప్రశాంతత ఏర్పడుతుంది. వ్యాపారులకు లాభాలు.

**మిథునం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** ఆర్థికాభివృద్ధి బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** సామాన్య ధన లాభం. ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**తుల:** అన్ని వ్యవహారాల్లో విజయం. ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

**ధనుస్సు:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. స్త్రీలకు శుభ యోగం.

**మకరం:** రుణాలు తీరుస్తారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** ఉద్యోగులకు సమస్యలు ఉంటాయి. వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణం చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అభివృద్ధి దిశగా విద్యావిధానం

## విద్యార్థుల అభిరుచికి తగిన సాంకేతిక విద్య

### తిరుపతి ఐఐటిటి డైరెక్టర్ సత్యనారాయణ



మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి, జులై 26 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిటిలో విద్యార్థుల అభిరుచికి తగిన విద్యను అందించటమే కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధిదిశగా పయనించేవిద్యావిధానాన్ని రూపొందించినట్లు డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం డైరెక్టర్ సత్యనారాయణ ప్రభాతవార్తతో మాట్లాడుతూ భవిష్యత్తు కోసం ఒక విజన్‌ను రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు. కొత్తగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఐఐటిటిలో సకల సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. పూర్తి స్థాయి తరగతులు, హాస్టల్ సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. జాతీయ స్థాయిలో ఐఐటిటికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావటానికి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. సహకారం, జ్ఞాన మార్పిడి బహుళ విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించే శక్తి వంతమైన, చైతన్యవంతమైన విద్యా, పర్యావరణ వ్యవస్థను రూపొందించటానికి కృషి చేస్తున్నామని వివరించారు.

**2020 ఎన్ఇపి సూత్రాలతో విద్యావిధానం:**
కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎన్ఇపి 2020 సూత్రాలను స్వీకరించటం ద్వారా, విద్యాసమూహాలను ఏర్పాటు చేయటం ద్వారా విద్యాసంస్థలో విద్యార్థులకు వారు ఎంచుకున్న రంగాలలో రాణించటానికి, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనటానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని సమకూర్చటం ద్వారా విద్యార్థులకు సంపన్నమైన విద్యావిధానాన్ని, అనుభవాన్ని అందించుటకు లక్ష్యంగా రూపొందించినట్లు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.
తమ సంస్థ ప్రాంతీయ అభివృద్ధికి, సమ్మిళిత విద్యకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర మరియు స్థానిక విశ్వవిద్యాలయాకల సహకారం ద్వారా సంస్థ చురుకుగా ఆంధ్రప్రదేశ్ స్థానిక క్లస్టర్‌గా అభివృద్ధి చెందుతుంది. ఈ చౌరవ బోధన, అభ్యాస పద్ధతులను మెరుగుపరచుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని సత్యనారాయణ వివరించారు.

**ఎడ్యుకేషన్ క్లస్టర్ల ఏర్పాటు:**
తిరుపతి ఐఐటిటి విద్యాక్లస్టర్లను ఏర్పాటు చేయటం ద్వారా సమీకృత బోధన, అభ్యాసాన్ని మెరుగుపరచటానికి చురుకైన చర్యలు తీసుకుంటుందన్నారు. తిరుపతి ఐసర్ మధ్య విజ్ఞానం, క్రెడిట్‌లను బదిలి చేయటానికి విద్యార్థులకు సమగ్ర విద్యా అనుభవాన్ని ప్రోత్సహించటానికి ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ వివరించారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ) మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ డిజైన్ వంటి ఇతర విద్యా సంస్థలతో కూడా ఇలాంటి సహకారాలు చేయబడుతున్నాయని ఆయన వివరించారు. పాఠ్యప్రణాళిక సంస్కరణలతో పాటు పరిశోధన-కేంద్రీకృత అభ్యాసం దూర విద్య అవకాశాలను ప్రోత్సహించటంపై చురుకుగా దృష్టి సారించింది. సెంటర్ ఫర్ స్పాన్సర్డ్ రిసెర్చ్ సెల్ స్థాపన పరిశోధన కార్యక్రమాలను ప్రోత్సహించే పరిశ్రమ, అంతర్జాతీయ సహకారాలతో సహకారాన్ని సులభతరం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంచే స్పాన్సర్ చేయబడిన ఇండియన్ నాలెడ్జ్ సెంటర్, భారతీయ సైన్స్, టెక్నాలజీ, కళలు, సంస్కృతికి సంబంధించిన ప్రాజెక్టులను చేపడుతుందని వివరించారు.

**అందుబాటులో ఉన్న కోర్సులు:**
ఐఐటిటి తన విద్యాక్రమాలలో జాతీయ విద్యా విధానం తీసుకురావటానికి అమలు చేస్తున్నట్లు డైరెక్టర్ సత్యనారాయణరావు వివరించారు. బిటెక్ పాఠ్యాంశాల్లో గణనీయమైన మార్పులు చేసిందని వివరించారు.
ప్రస్తుతం ఐఐటిటిలో అండర్ గ్ర్యాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందన్నారు. బిటెక్ ప్రోగ్రామంలో కంప్యూటర్ సైన్స్, మెకానికల్‌ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్ సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీర్‌లతో పాటు ఇన్‌స్టిట్యూట్ అన్ని ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లతో ఎంటెక్, ఎంఎస్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందన్నారు.
ఎంఎస్‌సి గణితం, భౌతిక శాస్త్రం మరియు రసాయన శాస్త్రంలో పబ్లిక్ పాలసీల్లో ఎం.ఫిల్ పిహెచ్‌డి అన్ని విభాగాలలో కార్యక్రమాలను రూపొందించినట్లు వివరించారు. భారత దేశంలో తిరుపతి ఐఐటిటి(ఏర్పేడు)ని అత్యున్నత విద్యాసంస్థగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నట్లు వివరించారు. విద్యార్థులకు ఆకర్షణీయమైన హాస్టల్ వసతి కల్పించినట్లు వివరించారు. రాబోవు రోజుల్లో శివయ్య పాదాల చెంత వెలసిన ఐఐటిటి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నట్లు వివరించారు.



హీట్ షీల్డ్‌లో సింగపూర్ ఉపగ్రహాల అమరిక

## కమ్మర్షియల్ రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధం

### షార్‌లో లాంచ్ రిహార్సల్స్ ప్రారంభం

**శ్రీహరికోట (తడ), జూలై 26 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో పక్కా కమర్షియల్ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 30న ఉదయం 6.30 గంటలకు పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా సింగపూర్‌కు చెందిన ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి పంపుతున్నారు. డిఎస్-సార్ శాటిలైట్ ఇందులో ప్రధానమైనది. ఇది కాకుండా వెలాక్స్ ఎఎం, ఆర్కేడ్, స్కూబ్-2, నులియన్, గెలాసియా-2, ఓఆర్‌బి-12 ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో ఉదయం పూట రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి సందర్శకులను ఆహ్వానించారు. ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా పలువురు పేర్లు నమోదు చేసుకున్నారు. పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 58వది. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై లాంచ్ రిహార్సల్స్ కొనసాగుతున్నాయి. నాలుగు దశల పిఎస్ఎల్‌వి రాకెట్‌ను ఈ సారి స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా కోర్ అలాన్ తరహాలో రూపొందించారు. ప్రస్తుతం ఉపగ్రహాలను రాకెట్ శీర్షభాగంలోని హీట్ షీల్డ్ మధ్య అమర్చారు. ఈనెల 28న లాంచ్ ఆథరైజేషన్ బోర్డు, మిషన్ రెడీనెస్ రివ్యూ సమావేశాలు నిర్వహించి ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. అయితే ప్రస్తుతానికి 30న ఉదయం 6.30 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రయోగం ద్వారా భారత్‌కు లాభాలు ఆర్జించే అవకాశం ఉంది.

## పవన్ పెళ్లిళ్ల కంటే బాబాయ్ హత్య తప్పు

### జగన్‌కు నారాయణ కౌంటర్

**అమరావతి, జులై 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పదేపదే పవన్ కల్యాణ్ మూడు పెళ్లిళ్ల గురించి ప్రస్తావించడం ఆయన సిఎం హోదాను మరిచి మాట్లాడుతున్నట్లు ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. మణిపూర్ అల్లర్లకు సంబంధించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హోదాను మరిచి వ్యాఖ్యానాలు చేయడం దురదృష్టకరమని అన్నారు. మూడు పెళ్లిళ్ల కంటే బాబాయ్‌ను చంపడం పెద్ద తప్పుగా ఆయన చెప్పారు. పవన్ కల్యాణ్ ముగ్గురితో కాపురం చేయడ లేదని, విడాకులు ఇచ్చారని ఆయన అన్నారు. వివేకానందరెడ్డి హత్యను పరోక్షంగా ప్రస్తావిస్తూ మూడు పెళ్లిళ్లు చేసుకుంటే జగన్‌కు ఏం సమస్య అని ప్రశ్నించారు. మూడు పెళ్లిళ్లు తప్పా, బాబాయ్‌ని హత్య చేయడం తప్పా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. బాబాయ్‌ను చంపడం తప్పు కాదని జగన్ చెబుతారా అని ఆయన అన్నారు. సిఎం హోదాను మరిచి దిగజారి మాట్లాడటం సరికాదని ఆయన చెప్పారు. రాజకీయపరంగా ఎవరినైనా ప్రశ్నించవచ్చని, అయితే వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని ఆయన జగన్‌కు హితవు పలికారు. రాజకీయంగా విమర్శించడానికి ఏమీ లేకపోవడం వల్ల జగన్మోహన్‌రెడ్డి ఇలాంటి విమర్శలు చేస్తున్నారని నారాయణ అభిప్రాయపడ్డారు. జగన్మోహన్‌రెడ్డి ఇటీవల తిరుపతి జిల్లా వెంకటగిరిలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ వివాహాల గురించి ప్రస్తావించి విమర్శలు చేశారు. దీనితో నారాయణ ఇలాంటి విమర్శలు చేయడం సరికాదని చెప్పారు.



## వేంకటేశ్వరస్వామి దయతో ప్రజలు ఆయురారోగ్యాలతోఉండాలి

### మాజీ ఎంపి లగడపాటి

**తిరుమల, జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ తెలిపారు. చాలా రోజుల తరు వాత కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చానని, ఉదయం దేవదేవుని దర్శనం చేసుకున్నానన్నారు. దేవుని దర్శనం కోసం వచ్చానని, సన్నిధిలో రాజకీయాలు మాట్లాడబోనని అన్నారు. బుధవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న లగడపాటి రాజగోపాల్ ఆలయంలోనికి చేరుకున్నారు. ఇష్టదైవం వెంకన్నను దర్శించుకున్నారు.

## 28నుంచి వారణాశిలో చతుర్వేద హావనం



**తిరుమల,జులై 26 ప్రభాతవార్తప్రతినిధి:** వారణాశి లోని శివాల ప్రాంతంల సమీపంలో ధాట్‌సింగ్ పోర్ట్ వద్ద జులై 28నుండి ఆగస్టు 3వతేదీ వరకు ఎస్వీ ఉన్నత వేదాధ్యయనసంస్థ ఆధ్వర్యంలో శ్రీనివాస చతేుర్వేద హవనం నిర్వహిస్తున్నారు. లోకక్షేమం, ఆరోగ్యం, ఐశ్వర్య వృద్ధికోసం అలాగే అతివృష్టి. అనావృష్టి నుంచి ప్రపంచాన్ని కాపాడాలని వేడుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ చతుర్వేద హవనానికి హోమ గుండాలు ఏర్పాటుచేసి, ఏడు రోజులపాటు నాలుగువేదాల్లోని అన్ని మంత్రాలను పఠించి యజ్ఞేశ్వరునికి సమర్పణ చేస్తారు.



## భక్తులకు అందుబాటులోకి అగ్రసేన్ విశ్రాంతి భవనం

**తిరుమల, జులై 26ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో యాత్రికుల వసతి సౌకర్యం కోసం హైదరాబాద్‌కు చెందిన ఓమ్‌ప్రకాశ్ అగర్వాల్, సునీత అగర్వాల్ సంయుక్తంగా నిర్మించిన జగదీశ్ నారాయణి రెస్ట్ హౌస్(అగ్రసేన్)ను బుధవారం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. నూతనంగా ఆధునీకరించిన ఈ భవనాన్ని దాతలతో కలసి ఛైర్మన్ యాత్రికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ (ఆర్ 1)పి.హరీంధ్రనాథ్, ఓఎస్‌డి రామకృష్ణ, విజిఒ బాలిరెడ్డి, గిరిధర్ పాల్గొన్నారు

# 2024లో అధికారం మాదే

## కేసులెక్కువ ఉన్నవారికే నామినేటెడ్ పదవులు!

## శాసనసభ సాక్షిగా మా కుటుంబాన్ని అవమానించారు

### ఒంగోలు భారీ బహిరంగసభలో నారా లోకేష్



బుధవారం ఒంగోలు బహిరంగసభలో మాట్లాడుతున్న లోకేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధీమా వ్యక్తంచేశారు. లోకేష్ యువగళం పాదయాత్ర ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు కొనసాగింది. పాదయాత్ర అనంతరం మంగమూరు డొంకలో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన భారీ బహిరంగసభలో ఆయన మాట్లాడారు. కష్టకాలంలో టిడిపి జెండామోసిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుట్టామని, టిడిపి నాయకులను, కార్యకర్తలను వేధించిన ఏ ఒక్కరిని ఒదిలిపెట్టనని ఆయన పేర్కొన్నారు. కేసులెక్కువున్నవారే పార్టీ కోసం పోరాడినట్లని అదికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరుగుతుందని స్పష్టంచేశారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌ది జైల్ లైఫ్ అని.. నాది కాలేజీ లైఫ్ అని ఎద్దేవా చేశారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రాస్ టిడిపి అయితే..దోపిడికి కేరాఫ్ వైఎస్సార్సీ అని ఆయన ఆరోపించారు. జగన్ చడ్డీలు వేసుకునే టైంలోనే దేశానికి సంక్షేమం పరిచయం చేసింది టిడిపి అని పేర్కొన్నారు. రెండు రూపాయలకే బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు నిర్మించింది దివంగత నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. సెంటుస్థలం పేరుతో 7వేలకోట్లు రూపాయల ప్రజాధనం లూటీ చేసింది జగనేనని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు అందరికి ఉచితంగా ఇళ్లు కట్టిస్తానన్నాడని, ప్రస్తుతం అప్పుచేసి ఇళ్లు కట్టకపోతే పట్టా లాక్కుంటున్నాడని ధ్వజమెత్తారు. అమరావతిలో 6నెలల్లో ఇళ్లు కడతానంటున్న జగన్ 4ఏళ్ల 3 నెలల్లో పేదలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లు ఎందుకు నిర్మించలేదని ధ్వజమెత్తారు. 5 ఏళ్లలో తమ ప్రభుత్వం పేదవాడికి కట్టిన ఇళ్లు కట్టాలంటే జగన్ వంద జన్మలేత్తాలన్నారు. బాహుబలి సినిమాలో కుంతల రాజ్యాం చూసామని, జగన్ పాలనలో గుంతల పాలన చూస్తున్నామన్నారు. జగన్ రోడ్లపై ఒక్క గుంతకూడా పూడ్చలేదని ఆరోపించారు. రోడ్లపై ఉన్న గుంతల్లో మంచాలు వేసుకుని కొందరు, వరినాట్లు వెస్తూ కొందరు, చాపలు పడుతూ కొందరు నిరసన తెలుపుతున్నారని ఆయన ఆరోపించారు. శాసనసభ సాక్షిగా తన తల్లి భువనేశ్వరి, తన భార్య బ్రాహ్మణిని అవమానించారని, తనను కూడా అనేక సార్లు అవమానించారని, ఆసమయంలో ముఖ్యమంత్రి జగన్ నవ్వుకున్నాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారతిరెడ్డి గురించి, జగన్ ఇద్దరు కుమార్తెల గురించి మాట్లాడాలంటే నిమిషం పట్టదని, వాళ్లని విమర్శిస్తే జగన్ ఇలాగే నవ్వుకుంటాడా అని ప్రశ్నించాడు.
మహిళలంటే తమకు ఎంతో గౌరవమని అది గుర్తుపెట్టుకోవాలని ఆరోపించారు. జిల్లాలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి మంత్రి పదవి ఎందుకు పీకేశడో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి అడిగినందుకు పీకేశాడా..లేక అవినీతి హావాలా కుంభకోణాల గురించి పీకేశాడో చెప్పాలన్నారు. జగన్ పాలనలో ఒంగోలుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు. ఒంగోలుకు చెందిన కుప్పం ప్రసాద్‌ను వైశ్యకార్పొరేషన్ ఛైర్మన్‌ను చేసి 1000 కోట్లు ఇస్తానని జగన్ ప్రకటించాడని, ఆ నిధులు ఇచ్చాడా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించి, ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామన్నారు. ఒంగోలులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుచేస్తామని, కొత్తపట్నం రోడ్‌లోని బకింగ్‌హాం కెనాల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలను ఫార్మహబ్బుగా తయారు చేస్తామన్నారు. టిడిపి నాయకులను, కార్యకర్తలను వేధించిన ఏఒక్కరిని ఒదిలిపెట్టనని లోకేష్ స్పష్టంచేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిందన్నారు. జగన్ అదికారంలోకి వచ్చి కులానికో కుర్చి ఏర్పాటుచేసి అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. గుండ్లకమ్మను నాశనం చేశారని, ఆ ప్రాజెక్టు ప్రమాదంలో పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో జనార్ధన్ భారీ మెజార్టీతో గెలిపించాలని లోకేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఒంగోలు అభివృద్ధి చేసింది దామచర్ల జనార్ధనేని పేర్కొన్నారు. ఈ భారీ బహిరంగ సభలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, వైపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, దర్శి టిడిపి నాయకులు నారపుశెట్టి పాపారావు, కందుకూరు ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎంపి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆడికృత్తిక మహోత్సవాలకు కుమారస్వామి కొండ ముస్తాబు

### ఆగస్టు 4 నుంచి ప్రారంభం



కుమారస్వామి కొండ దృశ్యం

**శ్రీకాళహస్తి,జూలై 26 ప్రభాతవార్త:** వచ్చేనెల 4 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెపథ్యంలో ఆగస్టు 4 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో అంకుర్పారణతో ప్రారంభం అయ్యే ఉత్సవాలు కుమారస్వామితిప్పపై భక్తుల బాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్‌తో చర్చించారు. ఆయన వచ్చేనెల 4నుంచి ఉత్సవాలు ప్రారంభమౌతాయని వివరించారు.

**సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనాలని ధర్మకర్తల మండలిఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నెల నెలా ఓ ఉత్సవంతో నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళకళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి కన్ను ఉంటుందన్నారు. ఇక్కడి పాలన పారదర్శకంగా సాగాలన్నారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనంతప్ప మిగిలిన అన్ని ఉత్సవాలు కూడా జనంతో సంబంధం ఉన్నవే అన్నారు ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిపిన అధికారులు అదే స్పూర్తితో రాబోవు ఆడికృత్తిక మహోత్సవాల్ని ఇంకా బాగా జరపాలని ఛైర్మెన్ అధికారులను కోరారు. గత ఏడాది ధర్మరాజుల బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన వెంటనే ఆడికృత్తిక వచ్చిందని ఈ ఏడాది సుమారు నెల వ్యవధి రావటంతో ఇంకా బాగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామని శ్రీనివాసులు వివరించారు.

**ఉత్సవాలతో సందడి:**
'శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెలనెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. జూలై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞాన గిరిపై వెలసిప కుమారస్వామి మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. కాబట్టి ఇక్కడ వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.
ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వస్తారన్నారు. పట్టణంలోనూ పరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికి పైగా తమిళ సొదరులున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్ళె వారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నారని వివరించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజులఉత్సవాలు ఎలాంటి విమర్శలు, ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వ హించారు. ఇందుకు దేవస్థానం పోలీసు, మున్సిపల్ అధికారులు సిబ్బందిని అభినందించాలి. ఆగస్టు 4 నుంచి ఆలయంలోనూ, 8 నుంచి విజ్ఞానగిరిపై జరిగే మహోత్సవాలను కూడా అంతే ప్రణాళికతో పోలీసుల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు. తాను ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన తరువాత నిర్వహిస్తున్న ఉత్సవాల్లో జవాబుదారితనంతో మంచి పేరు వస్తుం దన్నారు. అలాగే ఈ ఏడాది ఆడికృత్తిక మహోత్సవాల్ని కూడా గతంలో నిర్వహించని రీతిలో నిర్వహించాలని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి సూచించారని ఈ మేరకు అధికారులకు ఏర్పాట్ల గురించి వివరించామన్నారు.

## సకాలంలో కర్ణాటక సత్రాల నిర్మాణం పూర్తిచేయాలి

### అవసరమైన డిజైన్లను అందించండి

### కర్ణాటక మంత్రితో టిటిడి ఇఒ ధర్మారెడ్డి సమీక్ష



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తిరుమలలో నిర్మిస్తున్న సత్రాలను సకాలంలో పూర్తిచేసేందుకు, అవసరమైన డిజైన్లను అందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కోరారు. బ్లాక్ ఎ,బి భవనాలు, కల్యాణమండపంలో గదుల వివరాలతో తయారుచేసిన ప్రణాళికను తెలియజేశారు. 2021 డిసెంబర్ 27వతేదీ 220కోట్ల రూపాయల వ్యయంతో కర్ణాటక ప్రభుత్వం కర్ణాటక సత్రాల అభివృద్ధి కోసం తిరుమలలో స్థలాన్ని టిటిడికి అప్పగించింది. ఈ భవనంలో మొత్తం 242 గదులతో రెండు బ్లాక్‌లు, 12 డార్మిటరీలు, ఒక కల్యాణమండపం, ఒక సూట్‌బ్లాక్, 86గదులతో పాత బ్లాక్ ఉన్నాయి. తిరుమలలో కర్ణాటక సత్రాల పురోగతిపై బుధవారం ఉదయం కర్ణాటకరాష్ట్ర రవాణా, దేవాదాయశాఖ మంత్రి రామలింగారెడ్డితో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. టిటిడి సిఇ నాగేశ్వరరావు, కర్ణాటక దేవాదాయశాఖ కార్యదర్శి రాజేంద్ర కటారియా, కమిషనర్ డాక్టర్ బసవరాజ్ అధికారుల బృందం, టిటిడి డిఇ ఎలక్ట్రికల్ రవిశంకర్‌రెడ్డి, డిప్యూటీ ఇఇ సుధాకర్‌తో కలసి కర్నాటక సత్రాల నిర్మాణం పనుల పురోగతిని వివరించారు.

## కర్ణాటకలో ప్రభుత్వానికి ఎలాంటి ధోకా లేదు

### తిరుమలలో కర్ణాటక దేవాదాయశాఖమంత్రి రామలింగారెడ్డి

**తిరుమల, జులై 26, ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటకలో 135మంది ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ళపాటు అధికారంలో ఉంటుందని, మా ప్రభుత్వానికి ఎలాంటి ధోకా లేదని ఆరాష్ట్ర దేవాదాయశాఖమంత్రి రామలింగారెడ్డి విశ్వాసం వెలిబుచ్చారు. ప్రభుత్వంలో 30మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారనేది బిజెపి కుట్రలో భాగమేనన్నారు. ఫోర్జరీ లేఖను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని కూల్చేందుకు సింగపూర్‌కేంద్రంగా కుట్ర జరుగుతోందని డికె వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో బిజెపి నాయకులను ప్రజలు నమ్మలేక కాంగ్రెస్‌ను ఆదరించారన్నారు. కుయుక్తులు చేయడంలో బిజెపి తన గోతిలో తానే పడినచందంగా ఓటర్లు వ్యతిరేకించారన్నారు.
ఇంకా పూర్తిస్థాయి మెజార్టీతో పాలన సాగిస్తున్న అధికార ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని ఆరోపణలు చేయడం, దుష్ప్రచారం చేయడం బిజెపికి తెలిసిన విద్య అన్నారు. బుధవారం ఉదయం అనుచరులతో, దేవాదాయశాఖ అధికారు లతో కలసి తిరుమలకు వచ్చిన కర్ణాటక దేవాదాయ మంత్రి రామలింగారెడ్డి ఆలయం వద్దకు చేరుకు న్నారు. విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పలు ప్రత్యేక రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల మీదుగా, దక్షిణ మధ్యరైల్వే వివిధ ప్రాంతాలకు నడుపుతున్న పలు వారాంతపు ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల గడువును పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి మంగళవారం హైదరాబాద్ నుంచి కటక్‌కు బయల్దేరే నెంబర్ 07165 ప్రత్యేక ఎక్సప్రెస్ రైలు సర్వీసును సెప్టెంబర్ 26 వరకు పొడిగించారు. అలాగే ప్రతి బుధవారం కటక్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్07166 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 27 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి జాల్నాకు బయల్దేరే నెంబర్ 07413 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును సెప్టెంబర్ 26 వరకు, ప్రతి ఆదివారం జాల్నా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07414 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు పొడిగించారు. ప్రతి బుధవారం జాల్నా నుంచి ఛాప్రాకు బయల్దేరే నెంబర్08651 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 27 వరకు, ప్రతి శుక్రవారం ఛాప్రా నుంచి జాల్నకు బయల్దేరే నెంబర్ 07652 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి శుక్రవారం హైదరాబాద్‌నుంచి గోరఖ్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 02575 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి ఆదివారం గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 02576వీక్లీ సూపర్ ఫాస్ట్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లను అక్టోబర్ 01 వరకు పొడిగించామన్నారు.

27-7Pg4 :Layout 1 1/1/02 6:08 AM Page 1



వార్త

మాటకేగాని మౌనానికి సాక్షులుండరు.

- ఆల్డస్ హక్స్‌లీ

# కాలుష్యకాసారంలో నగరాలు!

ఊదుతూ ఉంటే దురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్లు ఉంది కాలుష్యం విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విషవలయం నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలపై చట్టాలు చేస్తున్నా,ఎందరిపై చర్యలు తీసుకుంటున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే విషయం.ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యం, నిర్లక్ష్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలి కాకతప్పదని పర్యావరణశాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్యనియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా ఇవేవీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగి ఇప్పుడు నగరాల పరిసర ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం జనాభా నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగరాల జనాభా అదనంగా మూడువందల కోట్లకుపెరుగుతుందని అధికారులఅంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు శాతానికి మించకపోయినా కాలుష్యంలో మాత్రం అది ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపించే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉన్నదంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో చెప్పనవసరం లేదు. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుంటే మరొకపక్క పట్టణాలు, నగరాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా దాదాపు 29 కోట్లు ఉండగా ఇప్పుడది నలభైఐదు కోట్లకుపైగా పెరిగిపోయింది. అయితే ఈ వలసలు ఆపేందుకు ఎన్నో పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్నా అవి ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో కాలుష్య నివారణకు చేపడుతున్న పథకాలు కూడా ఆశించిన ప్రయోజనాలను చేకూర్చలేకపోతున్నాయి. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయపట్టణ నవీకరణ పథకం (జెఎన్ఎన్‌యుఆర్ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనంకల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాకు అనుగుణంగా అవి అందుకోలేకపోతున్నాయి. భారత్‌లో ఆరు మెట్రో నగరాల్లో ఢిల్లీ, చెన్నై,కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూర్ తదితర నగరాల్లో ఒక ప్రైవేట్‌సంస్థ సర్వే నిర్వహించింది. పర్యావరణం గాలినాణ్యత, నీటినాణ్యత, అటవీ విస్తీర్ణం, పచ్చదనం, వాతావరణ మార్పులు, చెత్తనిర్వహణ ప్రాతిపదికగా ఈసర్వే నిర్వహించారు. విస్తరణ, తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నది.ముఖ్యంగానగరాల్లో ఎక్కడికక్కడ ఒక పథకం, ప్రణాళిక లేకుండా కాలనీలు విస్తరించడంతోపాటు మురికివాడలు కూడా పెరిగిపోతున్నాయి. ఫలితంగా నగరాల్లో నీటి కాలుష్యంతో పాటు వాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తున్నదని ఆనివేదికలో వెల్లడైంది. చెన్నై, కోల్‌కోతా, ముంబాయిలలో వాహనకాలుష్యం తీవ్రంగాఉంది.తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యానిది. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది.అక్కడ వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరినట్లు ఒక సర్వేలో బయట పడింది. ఇక వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలోఉంది.నిర్మాణ రంగం వల్ల పీల్చే గాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ నగరంలో వాయుకాలుష్యానికి నీటికాలుష్యం తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. నగరశివారులో పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపు లేకుండాపోవడం దురదృష్టకరం. ముఖ్యంగా విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలుశుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంతమాత్రంగానే ఉండడంతో మూసీపరివాహక ప్రాంతమంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. వాస్తవానికి ఈ సమస్య ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చింది కాకపోయినా ప్రభుత్వ విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత అంతులేని నిర్లక్ష్యం కారణంగా సమస్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఒక్క మూసీయే కాదు ఎన్నో చెరువులు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఇంకా మారుతూనేఉన్నాయి. ఇక హైదరాబాద్‌లోనే కాదు అటు విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు తదితర ఆంధ్రప్రదేశ్‌లోని అనేక పట్టణాలతో పాటు తెలంగాణలోని వరంగల్, కరీంనగర్ లాంటి పట్టణాల పరిస్థితి కూడాఇందుకు భిన్నంగా లేదు. ముఖ్యంగా నీటికాలుష్యంతో మనిషి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతున్నది. భారతదేశంలో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సినస్థాయి కన్నా ఐదురెట్లు అధికంగా ఉండడంతో శ్వాస సమస్యనుంచి కేన్సర్ దాకా అనేక రోగాలబారినపడుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు.ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలు పంచుకోకపోతే జాతీయ మానవాళి అభివృద్ధి పథంలో పయనం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్య సమితి మానవాభివృద్ధికార్యక్రమంలో వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది.

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

# పోలవరం ప్రాజెక్టు ప్రశ్నార్థకమేనా?

**పార్లమెంటు ఆమోదించిన చట్టానికి కేంద్ర మంత్రివర్గం సవరణ చేసే అధికారంలేదని విభజన చట్టం మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగే పరిస్థితి లేదు. ఇద్దరూ కలసి అడ్డదిడ్డమైన అంగీకారానికి వచ్చి దానికి 'తొలిదశ' అని నామకరణం చేసి మొత్తం ప్రాజెక్టును గోదావరిలో ముంచేస్తున్నారు.మరీ కొసమెరుపు ఏ మంటే తొలిదశ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 17,144 కోట్లు అవసరమని కోరితే వరదలకు దెబ్బతిన్న పనుల మరమ్మతులకు రెండువేల కోట్ల రూపాయల కలుపుకొని 12,911 కోట్లుమాత్రమే ఇచ్చేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది.**

**వి.శంకరయ్య**

యావత్తు అవశేష ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు గురించి కొన్ని ప్రాంతాల్లో సరైన అవగాహన లేకపోవడం విచారకరమే. ముందు తరాల వారికి అటు ఉత్తరాంధ్ర ఇటు రాయలసీమ జిల్లాలకు గోదావరి నీళ్ల దప్పిక తీర్చే అవకాశం ఉంది. దేశంలో గల పెద్ద నదుల్లో గోదావరి రెండు, మూడు స్థానాలు ఆక్రమిస్తుంది. ఇలాంటి జీవనాడిపై నిర్మింపబడుతున్న పోలవరం ప్రాజెక్టుకు గ్రహణం పడుతుంటే రాజకీయపార్టీలే కాకుండా మేధావులు, కవులు కళాకారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడమే నేటి విషాదం. తమిళనాడులో కేవలం నాలుగైదు జిల్లాలకే పరిమితమయ్యే కావేరీ నదీ జలాల అంశంలో అందరూ ఏకకంఠంతో డిమాండ్ చేశారు.తుదకు శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం కాగా నీటి కేటాయింపులు తన పరిధి కాకున్నా సుప్రీంకోర్టు జోక్యం చేసుకొన్నది.కాని ఈ పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో కన్పించడం లేదు. రాజ్యసభలో గతవారం కేంద్ర జలవనరుల శాఖ మంత్రి షెకావత్ సహాయమంత్రి బిశ్వేశ్వర్ సభ్యుల ప్రశ్నలకిచ్చిన సమాధానాలు పరిశీలిస్తే ప్రత్యేకహోదా దుమ్ములో కలసినట్లే పోలవరం ప్రాజెక్టు గోదావరి వరదలకు కొట్టుకుపోతున్నట్లు భావించాలి. ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమని కేంద్ర మంత్రులు ఇచ్చిన సమాధానం ఆంధ్రప్రదేశ్‌కు శరాఘాతమే! పోలవరం ప్రాజెక్టుకు అన్ని వైపుల నుండి సమస్యలు చుట్టుముడుతున్నాయి. నిర్వాసితుల సమస్య క్లిష్టమైనది. ఇప్పటికి జరిగిన హెడ్‌వర్క్స్ పనుల్లో లొసుగులు సరిదిద్దడం సాంకేతికంగా మరీ ఇబ్బందిగా ఉంది. పోలవరం ప్రాజెక్టుకు కీలకమైనవి రెండే. ఒకటి స్పిల్‌వే కాగా రెండవది డయాఫ్రమ్ వాల్. వరదలకు దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ గురించి ఇంకా ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. దీనికితోడు కేంద్రం నిధులు కొసరి కొసరి ఇస్తోంది. రెండవ డిపిఆర్ ఇంతవరకు అధికారయుతంగా ఆమోదించలేదు. పైగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణలకు చెంది కోర్టు కేసులున్నాయి. ఈ ఏడు గోదావరికి వరద పోటెత్తుతున్న తీరు పరిశీలించితే నిర్వాసితుల ఘోష భాషకు అందకపోవచ్చు. 2020–21 సంవత్సరాల్లో వచ్చిన వరదలతోనే ప్రాజెక్టు నిర్మాణం కుంటుపడిందని కేంద్ర మంత్రి చెప్పారు. ఈ అనుభవం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నట్లు లేదు. తొలిదశ అని పేరు పెట్టి కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇంకా 5449 కుటుంబాలను తరలించి పునరావాసం కల్పించవలసి ఉంది. పునరావాస కార్యక్రమాలను బట్టి ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ జరగాలి. పునరావాసం ఆలస్యమయ్యే కొద్దీ హెడ్‌వర్క్స్ ఆలస్యమవడమే కాకుండా నిర్మాణ వ్యయం పెరిగి తడిసి మోపెడవుతుంది. మున్ముందు వచ్చే వరదలకు నిర్వాసితుల పరిస్థితి అనూహ్యం. ఇది ఒక లెక్క మాత్రమే. దురదృష్టం కొద్దీ వరద మరింతగా వెల్లువెత్తితే పూర్తి రిజర్వాయర్ కాంటూరు 45.72 మీటర్లకు మించి ముంపు ఉండవచ్చు. ఎంతగా సహాయ చర్యలు చేపట్టినా గోదావరి వరద తీరు ఎవరి చేతుల్లోనూ ఉండక పోగా ప్రభుత్వ యంత్రాంగంలో ఉండే రెడ్ టేపిజంతో వాటిల్లే నష్టం అపారంగా ఉండవచ్చు. సహజంగా ఏ సాగునీటి పథకం చేపట్టినా తద్వారా సర్వం కోల్పోయే మొదటి లబ్ధిదారులు నిర్వాసితులే. కానీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఈ సహజ న్యాయ సూత్రం నిస్సిగ్గుగా ఉల్లంఘించబడింది. ఎవరు మాట్లాడినా హెడ్‌వర్క్స్ నిర్మాణ పురోగతి గురించి శాతాల్లో చెబుతుంటారు. కాని నిర్వాసితులు గురించి మాట్లాడరు. ఇక హెడ్‌వర్క్స్ నిర్మాణ పురోగతి అంతంత మాత్రంగానే ఉంది. ఇప్పటికే నిర్మింపబడిన వివిధ విభాగాల్లో బయటపడిన లొసుగులను ఎలా సరిదిద్దాలో అని పరిశీలించి వెళ్లిన నిపుణులు సూచనలు ఇప్పటికీ ఇవ్వలేదు. స్పిల్‌వేకు దన్నుగా ఉండే గైడ్ బండ్ కుంగిపోయింది. ఎగువ కాఫర్ డ్యాం




నుండి సాధారణ పరిమితులకు మించి సిపేజీ రావడానికి తోడు దిగువ కాఫర్ డ్యాం నుండి వరద ఎగదన్ని హెడ్‌వర్క్స్ నిర్మాణ ప్రాంతమంతా జలమయమైంది. ప్రస్తుతం అనూహ్యమైన వరదలు వస్తే హెడ్‌వర్క్స్ ప్రాంతంలో పనులు చేయడం కుదరదు. కొత్త నిర్మాణాలు అటుంచి దెబ్బతిన్న డయాఫ్రమ్‌వాల్ పరిస్థితి అగమ్యగోచరమై ఈ ఏడు గడిచిపోతుంది. 2023 సంవత్సరం పూర్తిగా మల్లగుల్లాలతోనే ముగుస్తుంది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు 2024 జూన్‌కు ప్రాజెక్టు తొలి దశ కూడా నిర్మాణ సాధ్యంకాదు. అందుకే రాజ్యసభలో కేంద్ర సహాయ మంత్రి ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తి అవుతుందో చెప్పలేమనిచేతులెత్తేశారు. పోలవరం ప్రాజెక్టుకు ఈ గతి పట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత ఎంత ఉందో కేంద్ర ప్రభుత్వ వైఖరి అంతకన్నా రెట్టింపుగా ఉంది. దేశంలో నిర్మింపబడే జాతీయ ప్రాజెక్టులకు కేంద్రం 90శాతం నిధులు ఇవ్వగా ఆయా రాష్ట్రాలు పది శాతం నిధులు సమకూర్చవలసి ఉంది. కానీ పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర విభజన చట్టం మేరకు నిర్మాణం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా నిధులు ఇవ్వాలి. అటవీ పర్యావరణ అనుమతులు కేంద్రమే తీసుకురావడమే కాకుండా నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరించాలి. పైగా ఫలానా సంవత్సరం షెడ్యూల్ రేట్ల ప్రకారం అని కూడా విభజన చట్టంలో లేదు. కానీ కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గం ఆమోదించినదని ముద్రవేసి 2013–14 నాటి షెడ్యూల్ రేట్లకే నిధులు ఇస్తామని మొండికేస్తోంది. అదైనా తెగేసి చెప్పదు. అందులోనూ సాగునీటి వ్యయం మాత్రమే భరిస్తానని షరతు పెడుతోంది.పార్లమెంటు ఆమోదించిన చట్టానికి కేంద్ర మంత్రివర్గం సవరణ చేసే అధికారం లేదని విభజన చట్టం మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగే పరిస్థితి లేదు. ఇద్దరూ కలసి అడ్డదిడ్డమైన అంగీకారానికి వచ్చి దానికి 'తొలిదశ' అని నామకరణం చేసి మొత్తం ప్రాజెక్టును గోదావరిలో ముంచేస్తున్నారు. మరీ కొసమెరుపు ఏమంటే తొలిదశ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 17,144 కోట్లు అవసరమని కోరితే వరదలకు దెబ్బతిన్న పనుల మరమ్మతులకు రెండువేల కోట్ల రూపాయల కలుపుకొని 12,911 కోట్లు మాత్రమే ఇచ్చేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది. వాస్తవం ఇదైతే కేంద్ర మంత్రులు తరచూ వచ్చిపోయే నిపుణులు మొదలు కొని రాష్ట్ర నేతల వరకు ఈ దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వాన్ని బోనులో నిలబెడుతుంటే నిధులు సమకూర్చకపోవడం, అడిగిన నిధులు కొసరి కొసరి ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు చెప్పలేని స్థితిలో ఉన్నారు. ఈ కారణంగానే ఎప్పటికప్పుడు కేంద్రం వేలెత్తి చూపుతుంటే రాష్ట్ర ప్రభుత్వం అచేతనంగా ఉంటోంది. రాజ్యసభలో మంత్రులు చెప్పిన దాన్ని బట్టి చూస్తే ప్రాజెక్టుకు కీలకమైన రెండవ డిపిఆర్ ఆమోదం గురించి రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు లేదు. ఇది ప్రాజెక్టు ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోంది. కేవలం తొలి దశ 41.15 మీటర్ల వరకు పూర్తి చేయడానికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కోరినట్లు వెల్లడించారు. అదే జరిగితే ప్రాజెక్టులో 92 టియంసిలు మాత్రమే నిల్వ చేయగలరు. ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 194.60 టియంసిలు. అంటే లైవ్ కెపాసిటీ 75.20 టియంసిలు గురించి మరచిపోవాల్సి ఉంటుంది. యండిడియల్ లెవల్ 41.15 మీటర్లు కాబట్టి ఆ లెవల్‌లో కుడి, ఎడమ కాలువలకు గ్రావెటీ ద్వారా నీరు తరలించలేరు. కుడి కాలువ సిల్‌లెవల్ 40.242 మీటర్లు. ఎడమ కాలువ సిల్ లెవల్ 40.54మీటర్లు. కాబట్టి ప్రాజెక్టు నిర్మించి ఎత్తిపోతలు పెట్టుకోవలసినదే. గ్రావెటీతో నీళ్ల తరలించడం కుదరదు. ఈ యేడాది గడిచిపోతే రాష్ట్ర ప్రభుత్వం కోరిన నిధులతో కూడా తొలిదశ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాదు.పైగా రేపు ఎన్నికల లోపు నిర్మాణం అసలే కుదరదు. వచ్చే సాధారణ ఎన్నికలలోపు పోలవరం ద్వారా వైసిపి పార్టీ పొందేలబ్ధి ఏమీ ఉండక పోగా ప్రతిపక్షాలకు ప్రచార అస్త్రంగా మిగులుతుందేమో! ●

**(రచయిత: విశ్రాంత పాత్రికేయులు)**

# ఈ సమావేశాల్లో బిసి బిల్లుకు మోక్షం లభించేనా?

**కైలసాని శివప్రసాద్**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా వెనుకబడిన తరగతి జాతుల జీవితాలలో నామమాత్రపు అభివృద్ధి కూడా మన పాలకులు సాధించలేకపోవడం దురదృష్టకరం. అదే సమయంలో బిసిల జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న జనాభాలో బిసిలు 54శాతం ఉన్నారు. అయినా విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో బిసిలు ఇప్పటి వరకు కేవలం 14 శాతం మంది మాత్రమే అవకాశాలు పొందడం గమనార్హం. ఆర్టికల్ 46 ప్రకారం విద్యారంగంలో, ఆర్థిక రంగంలో వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వం తగిన ప్రయోజనాలు కల్పించే వెసులుబాటు రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచబడింది. అదే విధంగా ఆర్టికల్ 16(4) ప్రకారం, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు కల్పించే బాధ్యతను కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించబడింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో బిసిలకు నాలుగు దశాబ్దాల క్రితం రూపొందించిన రిజర్వేషన్లు నేటికీ అమలు చేస్తుండడం గమనార్హం.నాలుగు దశాబ్దాల నుంచి జనాభా మూడింతలు పెరిగినా రాజకీయ రంగంలో గతంలో కన్నా చట్టప్రకారం తెలుగు రాష్ట్రాలు ఇంకా తగ్గించడం బాధాకరం. ఆర్టికల్ 164 ప్రకారం వెనుకబడిన తరగతుల వారి అభ్యున్నతికి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయమని రాజ్యాంగంలో పొందుపరిచినా మన పాలకులు గత ఏడు దశాబ్దాలుగా ఈ విషయంపై ఇంతవరకు దృష్టి సారించకపోవడం ఆశ్చర్యకరం. ఇటువంటి విషయాలతోపాటు బిసిల జనగణన కొరకు, జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించేబిల్లును పార్లమెంటుఉభయ సభలలో ప్రవేశపెట్టమని రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని బిసిలంతా ముక్తకంఠంతో కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నారు. 102వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా జాతీయ బిసి కమిషన్‌కు కేంద్రప్రభుత్వం 2018లో చట్టబద్ధత కల్పించింది.




అదే విధంగా బిసి జనగణన, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని దేశవ్యాప్తంగా ఉన్న బిసిలు మోడీపై గంపెడు ఆశలుపెట్టుకున్నారు. బిసి జనగణనపై, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్ట డంపై కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం బిసిలను తీవ్ర నిరుత్సాహానికి గురిచేస్తూ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలు, దేశంలోని అన్నీ రాజకీయ పార్టీలు ఉభయ సభల్లో తమకు ఉన్న సభ్యులద్వారా తమ గళంగట్టిగా వినిపించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినప్పుడే బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లుకు మోక్షం లభించేటట్లు స్పష్టంగా అర్థమవుతుంది. వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం మూడు సంవత్సరాల వ్యవధిలోనే బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లకల్పన ప్రైవేట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టడం గమనార్హం. 35 సంవత్సరాలు బిసిల ఓట్లతో మనుగడ సాధించి ఇప్పటికీ బిసిల పార్టీగా చెప్పుకునే తెలుగు దేశంపార్టీ ఈ నాలుగు దశాబ్దాల కాలంలో ఏనాడూ బిసిల సమస్యల గురించి పార్లమెంటులో ఉచ్చరించిన దాఖలాలు లేవు. తెలుగుదేశం పార్టీ కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే బిసిల గురించి ఉచ్చరిస్తూ వారిని ఎన్నికల్లో పావులుగా ఉపయోగించుకున్నట్లు బిసిలకు స్పష్టంగా అర్థమైంది. అందువల్లే బిసిలంతా ఏకపక్షంగా జగన్‌పార్టీతో మమేకమైనట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశంలోని రాజకీయ పార్టీలన్ని ఏక తాటిపైకివచ్చి బిసిబిల్లు గూర్చికేంద్రంపై ఒత్తిడి తేవలసిన అవశ్య కత అన్ని పార్టీలపైఉంది. బిసి బిల్లుకొరకు పార్లమెంటులో గళం ఎత్తుతున్న పార్టీలకు బిసిలు ఏకపక్షంగా మద్దతు ఇస్తారనడంలో ఎటువంటి సందేహంలేదు. రాజ్యాధికారంతోనే అణగారుతున్న తమ జీవన ప్రమాణాలు పెరుగుతాయని బిసిలు గట్టిగా నమ్ముతున్నారు. అందులో భాగంగానే చట్టసభల్లో బిసిరిజర్వేషన్ల బిల్లుకొరకు వెనుకబడిన తరగతుల వారు దశాబ్దాల తరబడి అలు పెరగని పోరాటం చేస్తున్నారు. ఈ బిసి బిల్లును ఉభయసభల్లో ఆమోదింపచేస్తే ఖచ్చితంగా బిజెపి పార్టీకి బిసిలు శాశ్వత ఓటర్లుగా మారుతారానడంలో ఎటువంటి సందేహంలేదు.కనుక నానాటికీ దిగజారుతున్న బిసిల బతుకులకు భరోసా కల్పించేందుకు కేంద్రప్రభుత్వం బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెడతారని ఆశిద్దాం. ●

# ప్రజావాక్కు

## అనుమతిలేని డయాగ్నోస్టిక్ సెంటర్లు

శ్రీకాకుళంలో నాణ్యతప్రమాణాలను గాలికొదిలేసి అనేక డయాగ్నోస్టిక్ సెంటర్ ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్నాయి.కనీస నిబంధనలు, పూర్తిస్థాయి అనుమతి పత్రాలు,అర్హతా ప్రమాణాలు పాటించకుండానే చాలామంది ల్యాబ్‌లు నిర్వహిస్తూ రోగులను పీల్చిపిప్పి చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్కానింగ్ సెంటర్లు, మెడికల్ ల్యాబ్‌ల్లో స్కానింగ్, రక్త ఇతర పరీక్షలకు ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు ఎక్కడా అమలు చేయడం లేదు. కొన్ని యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా రేట్లు వసూలు చేస్తుండడంతోపాటు ఏ పరీక్షకు ఎంతధర చెల్లించాలో కనీసం బోర్డునూ కూడా ప్రదర్శించడం లేదు. ఇక డయాగ్నోస్టిక్ సెంటర్లు గ్రామప్రాంతాలలో కొందరు నకిలీలు లాబ్ టెక్నీషియన్లు చెలామణి అవుతూ అమాయక పేద ప్రజలను మోసం చేస్తున్నారు. ఇక్కడి నుండి పెద్ద సంఖ్యలో మహిళలు పక్కనే ఉన్న ఒడిశా రాష్ట్రానికి వెళ్లి గర్భస్థ పిండం తని ఖీలు చేయించుకుంటూ ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్లు చేయించుకుంటున్నారన్న వార్తలు మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## రైతుకు దళారీ పోటు

రైతుపొలంలో విత్తు వేసినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు ఆరుగాలం కష్టపడి తీరా పంట చేతికి వచ్చే సరికి దళారుల బెడద ఎక్కువ అవుతోంది. రైతు పంటను అమ్మడానికి వెళ్తే దళారులు అంతా కుమ్మక్కై పంటకు ధర లేకుండా చేస్తున్నారు.దీనితో రైతులు తీవ్రంగానష్టపోతున్నారు.రైతు కుటుంబంలో ఉన్న అందరూ పంటమీద ఆధారపడి కష్టపడి పనిచేస్తే రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదు. కానీ దళారీలు మాత్రం రైతు పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దళారీ వ్యవస్థను రద్దు చేయాలి. రైతులను ఆదుకోవాలి.

-జాకీర్ మురవని, కర్నూల్

## ఎందుకీ బలప్రదర్శన

మా నాయకుడు మోడీ సింహం లాంటి వారని, చాలా బలమైనవారని ప్రతిపక్షాల వారేమోలేళ్లు, దుప్పిలు, గుర్రాలు, జీబ్రాలు, కుక్కల వంటి వారని వీరంతా ఏకమైనా మోడీని ఏమీ చేయలేరని, నరేంద్రమోడీ సింహం లా సింగిల్ లాగానే పోరాడి వారిని ఓడిస్తారని బీరాలు పలికిన వారు ఇప్పుడు 38 చిన్న చితక పార్టీల మద్దతు ఎందుకు తీసుకుంటున్నారు? వారితో కలిసి ఈభారీ బలప్రదర్శన .

-మిథునం, హైదరాబాద్

## చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప, చారిత్రక కట్టడాలు శిధిలావస్థకు చేరువలో ఉన్నాయి.అనేక కోటలు,బురుజుల కాలగమనంలో కలిసిపోతున్నాయి. కరీంనగర్‌లోని ఎలాగంధుల ఖిల్లా, వరంగల్‌లో రాతి స్థంభాలు, రామప్పవేయి స్థంభాల గుడి ఇలా ఎన్నో అపురూప శిల్పకళాసంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఈ కట్టడాన్ని ప్రభుత్వం, పురావస్తు శాఖ పునర్నిర్మించాలని అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చారిత్రాత్మక, సుందరమైన కట్టడాలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఎంతగానో ఉన్నది. తక్షణమే శిధిలా వస్థకు చేరుకున్న పురాతన కట్టడాలను గుర్తించి దానిని మరమ్మతు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## రేషనలైజేషన్ పేరుతో భారీ కోత

రాష్ట్ర ప్రభుత్వం 80వేల ఉద్యోగాలను భర్తీచేస్తామని గత సంవత్సరం అసెంబ్లీలో మార్చి9 ప్రకటించారు. సియం స్వయంగా లెక్కలు చూపెట్టి విభాగాల వారీగా ఖాళీలు వెల్లడించారు. ఈ ఖాళీలు వెంటనే ఆర్థికశాఖ అనుమతి ఇచ్చి నోటిఫికేషన్లు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. 80వేల ఉద్యోగాల్లో 13,500 ఖాళీలుపాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉన్నాయని చూపించారు. టీచింగ్ నాన్ టీచింగ్ మోడల్ స్కూల్ పరిధిలో ఈ ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో 9400 పోస్టులు, యస్జిటి స్కూల్ అసిస్టెంట్, పిఈటీ, పండిట్ పోస్టులు ఉన్నాయని ఆర్థికశాఖ అనుమతి కోసం ఫైల్‌పంపినారు. ఉమ్మడి రాష్ట్రంలో నాలుగుసార్లు, తెలంగాణలో మూడుసార్లు టెట్ పరీక్షలు నిర్వహించగా నాలుగు లక్షలమంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. టీచర్ పోస్టులకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయలేదు.

-రావుల రామ్మోహన్ రెడ్డి, వరంగల్‌జిల్లా

## కఠినమైన చట్టాలు అవసరం

దేశంలో ఏదైనా పెద్ద అత్యాచారం జరగగానే ఒక కొత్త చట్టం తీసుకురావడం అలవాటుగా మారింది.చట్టాలు దేశంలోని హంతకులలో ఎలాంటిభయాన్ని తీసుకురాలేకపోతున్నాయి. మణిపూర్ ఘటన ఎంతటి అమానుష్యమో అందరికి తెలుసు. ఈ క్రమంలో దేశానికి కఠినమైన చట్టాలు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మత్స్యకారులకు రాష్ట్రప్రభుత్వం చేయూత

**మోటె చిరంజీవి**

రాష్ట్రంలో నిండుకుండలా నదులు, చెరువులు, కాలువలు కనబడుతున్నాయి. కాకతీయులు, రెడ్డి రాజులు అందించిన చెరువులు మధ్యతరహా రిజర్వాయర్ల ఆసరాతో తెలంగాణ రాష్ట్రంలోని చెరువులలో మత్స్య పరిశ్రమ దినదినం అభివృద్ధి చెందుతుంది. దీనితో మత్స్యకారుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ప్రతి సంవత్సరం 11 లక్షల టన్నుల చేపల ఉత్పత్తిలో ఐదువేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే కీలక ఆదాయ వనరుగా మత్స్య పరిశ్రమను తీర్చిదిద్దింది రాష్ట్ర ప్రభుత్వం. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది. రాష్ట్రంలో మత్స్యసంపద అభివృద్ధికి అద్భుత అవకాశాలున్నాయని గ్రహించిన సిఎం మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఫిషరీస్ కార్పొరేషన్ ద్వారా చేప పిల్లల పెంపకం, అమ్మకాలు జరిపి నిర్వహణ ఖర్చుపోగా మిగిలిన ఆదాయాన్ని మత్స్యకారులకే అందచేస్తున్నారు. దేశీయంగా ఆహార భద్రతలో మత్స్య రంగం కీలకపాత్ర పోషిస్తూ ప్రపంచ మత్స్య ఉత్పత్తిలో భారత్ వాటా 7.6 శాతం ఉంది. ప్రపంచంలోనే ఇండియా నాలుగో అతిపెద్ద మత్స్య ఎగుమతిదారుగా ఉంది. భారత్‌లో దాదాపు మూడు కోట్ల మంది మత్స్యరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రపంచ మత్స్య ఉత్పత్తిలో భారత్‌రెండోస్థానంలో నిలుస్తుంది. దేశీయంగా కోట్ల సంఖ్యలో ప్రజలు ఈరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. చేపలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, ప్రకృతి విపత్తుల వంటి సమస్యలు మత్స్యకారులనుపట్టి పీడిస్తున్నాయి. అవన్నీ ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర మత్స్య కార్మిక సొసైటీలో ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తూ ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పటిష్టమైన ప్రణాళికతో, పకడ్బందీగా మత్స్య పరిశ్రమనుఅభివృద్ధి చేస్తున్నారు. ఇందుకోసం సీనియర్ అధికారులు, బ్యూరోక్రాట్లు, ఆర్థిక శాస్త్రవేత్తలతో చర్చలు జరిపి, సాధ్యాసాధ్యాలు ఆలోచించి మనకున్న ఆర్థిక వనరులను అర్థం చేసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తుంది తెలంగాణ రాష్ట్రం. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఒక భాగంగా ఉన్నప్పుడు సముద్ర తీరం వెంట ఉన్నవారే మత్స్యకారులు అన్నట్లుగా ఉండేది. తెలంగాణపై దృష్టి సాధించక పోగా ఇక్కడి మత్స్యరంగాన్ని ధ్వంసం చేశారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని భూగర్భ జలాలు పెరిగి, ఏ ఊరిలో చూసినా నిండుకుండలా మారాయి చెరువులు. సముద్రతీరం లేకపోయినా కాకతీయులు, రెడ్డి రాజుల కాలంలో నిర్మించిన మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ గొప్పవరంగా ఉంది.



తద్వారా చేపల పెంపకానికి అద్భుత అవకాశాలు ఉన్నాయి. అప్పట్లో 75వేల చెరువులు ఉంటే అవన్నీ నాశనమై, చివరకు ఇప్పుడు 46,500 చెరువులు మిగిలాయి దేశంలో మరే రాష్ట్రంలో ఇన్ని చెరువులు లేవు. మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని తీసుకొని 15 నుంచి 16వేల చెరువులను బాగు చేయడం ద్వారా మత్స్య పరిశ్రమ అద్భుత ప్రగతిని సాధిస్తుంది. నాలుగున్నర నుంచి ఐదున్నర వేల కోట్ల రూపాయల విలువ చేసే చేపలను తెలంగాణ రాష్ట్రం ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నట్టు ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఆ లక్ష్యాన్ని కూడా మనం అతి త్వరలోనే చేరుతామని అంటున్నారు. దక్షిణ తెలంగాణలోని జురాల దగ్గర మొదలు పెట్టుకుంటే శ్రీశైలం, నాగార్జునసాగర్, టెయిల్‌పాండు, పులిచింతల, నల్గొండ జిల్లా మూసి ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ కోయిల్ సాగర్, కొత్తగా వచ్చిన సంఘం బండ రిజర్వాయర్, ఉత్తర తెలంగాణ వైపు చూస్తే సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టు, ఎస్ఆర్ఎస్‌పి, ఎల్లంపల్లి, కడెం రిజర్వాయర్, ఆదిలాబాద్‌లో ఉండే అన్ని ప్రాజెక్టులు, ఎల్లంపల్లిలోయర్ మానేరు, మిడ్ మానేరు, అప్పర్‌మానేరు డ్యాంలు, వరంగల్‌లో పాకాల, గణపురం, రామప్ప లక్నవరం, ఖమ్మంలో లంకసాగర్, వైరా పాలేరు రిజర్వాయర్లు మనకు ఇలా చాలా ఉన్నాయి. మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని అనుకున్న లక్ష్యాలను చేరవచ్చు. చేప పిల్లలను ఉచితంగా ఇవ్వడం ద్వారా కూడా మత్స్య పరిశ్రమ అభివృద్ధి జరుగుతుంది. మన రాష్ట్రంలో మామూలుగా వచ్చే సాధారణ చేపల దిగుబడి యేడాదికి లక్ష టన్నుల వరకు ఉంటుంది. చేప విత్తనం వేసి పెంచడం ద్వారా మరో లక్ష టన్నుల ఉత్పత్తి అదనంగా వస్తుంది. భారత్‌లో గత పదేళ్లలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా అంతర్గతంగా ఉన్న జలాల నుంచి సమకూరుస్తున్న మత్స్య సంపద 55 శాతం అధికమైంది. ఆక్వాకల్చర్ విశ్వవ్యాప్తం కావడం దీనికి ప్రధాన కారణం. చేపల్లో కాల్షియం, మినరల్స్, ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఆహారంలో వాటి వినియోగం పెరిగింది. వినియోగదారుల అభిరుచి మేరకు మత్స్య సంపదకు వివిధ రూపాల్లో విలువ జోడించి విక్రయిస్తున్నారు. మత్స్యకారుల్లో అధిక శాతం పెద్దగా చదువుకోని వారే ఈ పని చేస్తా ఉంటారు. ఒకప్పుడు మన రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్యకారులు ఇక్కడ ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలస వెళ్లి ఉపాధి పొందేవారు. దేశీయంగా చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన నిలుస్తుంది. పశ్చిమబెంగాల్, గుజరాత్, కేరళ, తమిళనాడు తర్వాత స్థానాల్లో నిలుస్తాయి. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం కూడా తక్కువేమీ కాదన్నట్లుగా చేపల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రభాగంలో ఉంది. మత్స్యకారులు ప్రకృతి ఆటుపోట్లను తట్టుకుంటూ చేపలు పడితేనే ఆదాయం లేకుంటే నిరాశనిస్పృహలకు గురవుతూ అనిశ్చితితో వారు వారి జీవితాలను వెళ్లదీసుకుంటారు. మత్స్యకార మహిళల్లో చాలా మంది వీధుల్లో తిరుగుతూ చేపలను ఇళ్లముందుకు తెచ్చి విక్రయిస్తున్నారు. అందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి టూ వీలర్స్ సబ్సిడీగా ఇచ్చి ఆదుకుంటున్నది. ●

27-07Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:10 AM Page 1





# తిరుమలలో జడివాన

**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:**బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తిరుమలను జడివాన వీడలేదు. బుధవారం ఉదయం నుంచి కూడా అడపాదడపా చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. సాయంత్రం అర్ధగంటపాటు చిరుజల్లులతో జడివాన కురిసింది. వరుసగా కురుస్తున్న వర్షాలకు తిరుమలలో చలితీవ్రత పెరిగింది. చల్లటిగాలులు వీస్తున్నాయి. భక్తులు ఉదయం నుంచే గదుల నుంచి బయటకు రావాలంటే చలికి వణుకుతున్నారు.

# తప్పిపోయిన మహిళల్లో చాలా మందిని గుర్తించాం

## ఎన్‌సీఆర్‌బీ డేటా ప్రకారం 26 వేల మంది మిస్ అయితే 23,300 మంది ఇళ్లకు చేరారు: డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

**కర్నూలు, జూలై 26, ప్రభాతవార్త :** జాతీయ నేర గణాంకాల విభాగం లెక్కల మేరకు రాష్ట్రంలో 26వేల మంది మహిళలు మిస్ అయ్యారు... వారిలో 23,300 మంది ఇళ్లకు చేరారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి వివరించారు. ఈ విషయంలో పోలీసు శాఖ అప్రమత్త ంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. బుదవారం ఆయన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు, నంద్యాల జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహిం చారు. నేర నియంత్రణకు తీసుకోవలసిన విషయాల పై ఉమ్మడి జిల్లా అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు ,సిఐలకు పలు సూచనలు , సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. అనంతరం రాష్ట్ర డిజిపి కెవి రాజేంధ్రనాథ్ రెడ్డి కర్నూలు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీరారెడ్డిలతో కలిసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. రాష్ట్రంలో మిస్సింగ్ కేసులలో 26వేల మందిలో 23,300 మందిని గుర్తించి ఇళ్ళకు చేర్చామన్నారు. నేరాలు తగ్గించడమే ముఖ్య లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, గత 3 సంవత్సరాలతో పోలీస్తే 6 నెలల కాలంలో నేరాలు గణనీయంగా తగ్గా యన్నారు. అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని, కర్నూలు, నంద్యాల జిల్లాలో గత 6 నెలల కాలంలో క్రైమ్ ఏవిధంగా




కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

ఉందో పరిశీలించామన్నారు. గత 3 సంవ త్సరాలతో పోల్చి చూశామన్నారు. గణనీయంగా నేరాలు తగ్గాయన్నారు. బాడీలీ ఆఫెన్స్, మర్డర్, డౌరీ డెత్, హత్యప్రయత్నాలు మొదలగు గ్రేవ్ క్రైమ్ కర్నూలు జిల్లాలో 27శాతం తగ్గాయన్నారు.బాడీలీ ఆఫెన్స్ నంద్యాల జిల్లాలో 25 శాతం తగ్గాయన్నారు. మహిళల పై నేరాలు కర్నూలు జిల్లా లో 46 శాతం, నంద్యాల జిల్లాలో 65 శాతం తగ్గాయన్నారు. రోడ్డు ప్రమాదాలు కర్నూలు జిల్లాలో 39శాతం, నంద్యాలలో 36 శాతం తగ్గాయన్నారు. ఎస్సీ ఎస్టీ నేరాలలో 27 శాతం తగ్గాయన్నారు. దిశా యాప్ తో ముఖ్యంగా మహిళల పై నేరాలు చాలా వరకు తగ్గాయన్నారు. దిశా యాప్ కు ఫిర్యాదులు బాగా వస్తున్నాయన్నారు. వాటిని పరిష్కరించడం తో నేరాల తగ్గుదల కనిపించిందన్నారు. గత సంవత్సరంలో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ ఏర్పాటు చేశామన్నారు. దానితో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. మేజర్ గ్రేవ్ కేసులలో 120 కేసులకు గాను, 100 కేసులలో ఫలితాలు వచ్చాయన్నారు. డెత్ పెనాల్టీ మరియు, 30 ఏళ్ళ నుండి 40 ఏళ్ళ వరకు కూడా జైలు శిక్షలు విధించడం జరిగిందన్నారు. క్రైమ్ తగ్గడంతో పాటు, కంట్రోల్ లో ఉందన్నారు. రౌడీ మూకల పై గట్టి నిఘా ఉంచామ్నారు. పోలీసు యంత్రాంగం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందన్నారు. గత సంవత్సరం లో రౌడీ మూకలపై, అక్రమ మద్యం రవాణా చేసే గ్యాంగ్ ల పై పీడీ యాక్టు క్రింద 35 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా పిడి యాక్టులు సిద్ధం చేశామన్నారు. గత సంవత్సరాలలో పోలీసులు చేసిన పని విధానాన్ని అందరికి వర్తింపజేసామన్నారు. డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు ఆయా పోలీసు స్టేషన్ లలోని ప్రాధాన్యత గల కేసులలో ప్రతి పోలీసు అధికారికి 10 కేసుల చొప్పున కేటాయించి అన్ని కేసులు పరిష్కరిస్తున్నామన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా 13 వేల కేసులు అందజేస్తే 1400 కేసులు ట్రయల్ పూర్తయి 62 శాతం రికార్డు స్థాయిలో కన్విక్షన్ వచ్చిందన్నారు. ఎస్సైలకు పదోన్నతులు రావడం లేదని వినతి పత్రం అందజేశారన్నారు. సానుకూలంగా పరిశీలించామన్నారు. పోలీసుశాఖలోని ఎస్సైలకు సిఐలుగా పదోన్నతులు కల్పిస్తున్నామన్నారు. సూపర్ న్యూమరి డిఎస్పీలను రెగ్యూ లర్ డిఎస్పీలుగా పదోన్నతులు కల్పించామన్నారు. గత 3 సంవత్సరాలలో ఎన్‌సీఆర్‌బీ డేటా ప్రకారం మిస్సింగ్ కేసులలో 26 వేల మందిలో 23,300 మంది ట్రేస్ అయి ఇళ్ళకు చేరుకున్నారన్నారు. ట్రేస్ అయ్యే కొద్ది కేసులు పూర్తిగా తగ్గుతూ వస్తాయన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎండియు ఆపరేటర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్‌కుమార్

# రేషన్ షాప్ డీలర్ల ఆరోపణల్లో వాస్తవం లేదు

## ఒక్క గింజ తేడా లేకుండా కార్డుదారులకు సరఫరా చేస్తున్నాం

## ఎండియు ఆపరేటర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్‌కుమార్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 26 ప్రభాతవార్త:**మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్స్(ఎండియు) ఆపరేటర్ల వ్యవస్థతో తమకు నష్టం వాటిల్లుతోందని గతంలో విజయవాడలో జరిగిన సమావేశంలో రేషన్ షాప్ డీలర్లు తమపై చేసిన ఆరోపణలో ఏమాత్రం వాస్తవం లేదని ఎండియు ఆపరేటర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్‌కుమార్ ఖండించారు.మంగళవారం సాయంత్రం ఆయన యూనియన్ నాయకులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఎండియు ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్‌ను విజయవాడలోని ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందచేసి సమస్యలను వివరించారు.దీనికి స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రమాద బారిన పడి మరణించిన 58 మంది ఎండియు ఆపరేటర్లకు ఒక్కొక్కరికి లక్ష రూ॥ల చొప్పున ఇచ్చేలాగా సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చూస్తానన్నారు.ఇన్సూరెన్స్ పేపర్సలోని తప్పులను సరిదిద్దుతూ కొత్త ఇన్సూరెన్స్ పేపర్లను ఎండియు ఆపరేటర్లకు అందచేస్తామన్నారు.అలాగే వాహన మిత్ర డబ్బులను అందరికీ వచ్చేలాగా చేస్తామని,ఎండియు ఆపరేటర్ల వాహనాలకు ఫిట్‌నెస్ అపరాధం లేకుండా చేస్తామన్నారు.ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషోర్‌కుమార్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రౌతు సూర్యనారాయణతో కలిసి మాట్లాడుతూ రేషన్ డీలర్లు తమ ఎండియు ఆపరేటర్లపై చేసినవి నిరాధార ఆరోపణలని ఖండించారు.తాము ఒక్క గింజ కూడా తేడా లేకుండా కార్డుదారులకు బియ్యం సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.కరోనా లాంటి విపత్కర సమయంలో సైతం ఒక్కో ఆపరేటర్ 1500 నుండి 2 వేల ఇండ్లకు రేషన్ అందించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.డీలర్లకున్న సమస్యలను ప్రభుత్వం ముందు చెప్పుకోవచ్చు కానీ..తమ ఎండియు ఆపరేటర్లపై నిందలు వేయడం సరికాదన్నారు.ఎండియు ఆపరేటర్ల విధానం రాకముందు రేషన్ డీలర్లు 100 శాతం కార్డుదారులకు బియ్యం ఇచ్చేవారా అని ప్రశ్నించారు.ఇకనైనా తమ ఆరోపణలు చేయడం మానుకోవాలని రేషన్ డీలర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,కోశాధికారి సాంబశివరావు,సుధాకర్‌రెడ్డి, వేణు, అరవింద్,రామాంజనేయులు, దేవ,హేమంత్, తోట కుమార్, చిరంజీవి, అలాగే 26 జిల్లాల ఎండియు ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీమ ప్రాజెక్టులు రద్దుచేసిన జగన్

>> మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రాజేస్తున్నారని అన్నారు.. యువగళం పాదయాత్రలో లోకేష్ రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేసేలా ఒక ప్రణాళిక ప్రకటించారని, అవకాశాలు గని అయిన రాయలసీమను అభివృద్ధి చేస్తే రాష్ట్రం రూపురేఖలే మారిపోతాయన్నారు..గతంలో నీటికోసం తలెత్తిన సమస్యలను చాలా వరకు పరిష్కరించామని చంద్రబాబు వెల్లడించారు.. బుధవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై చంద్రబాబు సుదీర్ఘమైన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మీడియాకు వివరాలు అందించారు. రాష్ట్రంలో రాయలసీమ తీవ్ర నీటి ఎద్దడి ఉంటుందని, ఈ కారణంగా సీమ నీటికష్టాలు తీర్చటానికి ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టును తీసుకొచ్చారన్నారు. కృష్ణా మిగులు జలాలను కరువు ప్రాంతానికి అందించటంకోసం, నలుగురు సిఎంలను ఒప్పించారన్నారు. ఆ ప్రాజెక్టుతో తమిళనాడుకు కూడ మంచినీరు అందించారని తెలిపారు. తెలుగుగంగ తర్వాత గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులతో మొత్తం రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఎన్టీఆర్ తలచారని అన్నారు. తాను వచ్చాక పట్టిసీమ నిర్మించి, కృష్ణాజలాలను సీమకు అందించానని అన్నారు. దేశమంతా ఆలోచిస్తున్న నదుల అనుసంధానం ప్రాజెక్టులో ఇదొక తొలి అడుగు అన్నారు.. నదుల అనుసంధానం చేయగలిగితే రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వవచ్చని ఆలోచించి దానికి అనుగుణంగా ఒక బ్లూప్రింట్ తయారు చేశామన్నారు.. గోదావరి, కృష్ణా, వంశధార, నాగావళి, పెన్నా నదులతో కలిపి మొత్తం రాష్ట్రంలో చిన్నవి పెద్దవి 69 నదులు ఉన్నాయన్నారు. గోదావరిపై నిర్మించిన పోలవరం ప్రాజెక్టు పూర్తయితే, ఆ నీటిని నేనరుగా వివిధ మార్గాల్లో ఇచ్ఛాపురం వరకు అందించేలా ప్రణాళికలు చేశామని తెలిపారు. అదే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు మరోపక్క పోలవరం కుడికాలువ ద్వారా ప్రకాశం బ్యారేజీకి నీటిని తరలించి, శ్రీశైలంలోని కృష్ణానీటిని రాయలసీమకు తరలించేలా ప్రణాళికలు తయారుచేశామని తెలిపారు. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి వచ్చే కృష్ణానీటిని వైకుంఠపురంలో ఒక బ్యారేజీ కట్టి అక్కడి నుంచి పల్నాడుజిల్లా నకిరికల్లులోని నాగార్జునసాగర్ కుడికాలువకు కలపాలని ఆలోచించామన్నారు.. దీనికి సంబంధించిన పనులకు టెండర్లు కూడ పిలవటం జరిగిందన్నారు. అదే సమయంలో బొల్లాపల్లిలో రిజర్వాయర్ కట్టి, నల్లమల ఫారెస్ట్‌లో ఒక 35 కిమీ టన్నెల్ నిర్మిస్తే, గోదావరి నీరు నేరుగా పెన్నానదికి వెళ్తుందన్నారు. అక్కడ నుంచి నేరుగా రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లకు కేంద్రబిందువైన బనకచర్ల రిజర్వాయర్‌కు నీటిని తరలిస్తే, అక్కడి నుంచి కండలేరు, సోమశిల వరకు నీటిని పంపవచ్చన్నారు. ఈ మొత్తం ప్రణాళికతో నదుల అనుసంధానం మొత్తం పూర్తవుతుందన్నారు. ఈ విధమైన ఆలోచన, దూరదృష్టితో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ఆలోచించానని అన్నారు.

సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి టిడిపి పదేళ్లలో రూ.68,293 కోట్లు ఖర్చుపెడితే, వైకాపా నాలుగేళ్లలో రూ.22,165 కోట్లు మాత్రమే వెచ్చించిందని అన్నారు. తెదేపా ప్రభుత్వం మొత్తం రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి 2014-19 లో రూ.68,293 కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. ఈప్రభుత్వం రూ.22,165 కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. మొత్తం బడ్జెట్‌లో తెదేపా ప్రభుత్వం 9.63 శాతం నిధులను సాగునీటి రంగానికి ఖర్చుపెడితే, ఈ ప్రభుత్వం 2.35 శాతమే ఖర్చుపెట్టిందన్నారు.ఆ నిధులు, పనులు చేయటానికి కాదని, కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టు సంస్థలకు దోచిపెట్టారన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్య ఈ సిఎంకు తెలియదు అని అన్నారు. నాటకాలు ఆడాడని, మొదటిసారి అసెంబ్లీలో మాట్లాడుతూ, గోదావరి నీటిని శ్రీశైలానికి తీసుకొస్తానని ప్రగల్భాలు పలికారని, తెలంగాణ సిఎం ఒప్పుకున్నారని గొప్పలుచెప్పారన్నారు. తాను అపుడే చెప్పానని, మీ ఆలోచనలు సాధ్యం కావని, తెలుగుగంగ అనుభవంతో ఏం చేయాలో అదిచేయండని అన్నారు. తెదేపా ప్రభుత్వంలో సాగునీటిరంగానికి జరిగిన కేటాయింపులు, వెచ్చించిన నిధులు గురించి వివరిస్తూ బడ్జెట్‌లో పెట్టింది రూ.43,572 కోట్లు అయితే ఖర్చుపెట్టింది రూ.55,893.71 కోట్లు అని తెలిపారు. అదే తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధి అన్నారు. అదనంగా నీరు-ప్రగతి కార్యక్రమం కింద 12,400.23కోట్లు ఖర్చుపెట్టామన్నారు.. అదేవిధంగా రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణానికి తెదేపా ప్రభుత్వం, వైకాపా చేసిన ఖర్చును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా చంద్రబాబు వివరించారు. రాయలసీమకు సాగునీటిని అందించే అతిముఖ్యమైన తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం 2014-19లో రూ.504 కోట్లు ఖర్చుపెడితే వైఎస్సార్సీ ప్రభుత్వం రూ.383 కోట్లు ఖర్చుచేసిందన్నారు..అంతేకాకుండాఈ నాలుగేళ్లలో అదనపు ఆయకట్టు పెంచటానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మొత్తం ప్రాజెక్టు 2020 నాటికి పూర్తిచేస్తామన్నారని, ఇంతవరకు అతీగతీ లేదన్నారు.

హంద్రీనీవా మొత్తం ఆయకట్టు 5,33,417 ఎకరాలని, టిడిపి ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.4,162 కోట్లుకాగా, వైఎస్సార్సీ ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం రూ.515 కోట్లు మాత్రమే అనానరు. టిడిపి హయాంలో ఫేజ్1 కింద 84శాతం పనులు జరిగితే, ఫేజ్2లో 75శాతం పనులు జరిగాయన్నారు. ఈ ప్రభుత్వం ఈప్రాజెక్టును 2020 జూన్‌నాటికి పూర్తిచేస్తామని ప్రగల్భాలు పలికిందని, ఇంతవరకు ఏమీ పూర్తికాలేదన్నారు. మడకశిర బ్రాంచి కెనాల్ ఆయకట్టు విస్తీర్ణం 80వేల ఎకరాలని, తెదేపా హయాంలో రూ.1942 కోట్ల పనులకు టెండర్లు పిలిచామని, వైకాపా ప్రభుత్వం వచ్చాన టిడిపి హయాంలో జరిగిన పనులకు పైసా ఇవ్వలేదన్నారు.అదేవిధంగా గాలేరునగరి ఫేజ్1, ఫేజ్2 మొత్తం ఆయకట్టు 2,58,500 ఎకరాలని, తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.1546 కోట్లు ఖర్చుపెట్టామని, వైకాపా ప్రభుత్వం రూ.443.43 కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. దీన్నికూడ 2020 జూన్ నాటికి పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్సార్సీ ప్రభుత్వం ఎక్కడిపనులను అక్కడే ఆపేసిందన్నారు.

**రాయలసీమంలో 102 ప్రాజెక్టులను ప్రీక్లోజర్ చేసిన జగన్**

**సీమద్రోహి:** వైఎస్సార్సీ ప్రభుత్వం 102ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్లు మొత్తాన్ని ప్రీక్లోజర్ చేసిందని అన్నారు.. వీటిలో ప్రధానంగా కర్నూరులో 9ప్రాజెక్టులు, చిత్తూరులో 29, కడపలో 14, అనంతపురంలో 38, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు 16 ఉన్నాయన్నారు. మొత్తం రాయలసీమలోని 102 ప్రాజెక్టుల పనులు ఆపేసి, కాంట్రాక్టు సంస్థలకు బ్యాంక్ గ్యారంటీలు వెనక్కు ఇచ్చేశారన్నారు. సీమ ప్రాజెక్టుల పనులు ఆపేసిన వారు రాయలసీమ ద్రోహి కాక రక్షకుడు అవుతాడా? అనిప్రశ్నించారు. నేడు రాయలసీమ ప్రాజెక్టుల దుస్థితిని ప్రజల ముందు ఉంచానని, రేపు ఆంధ్రా ప్రాజెక్టులతోపాటు పోలవరం దుస్థితిని తెలియజేస్తానని అన్నారు. వైకాపా దుర్మార్గాలపై ప్రజలందరూ ఆలోచించాలని అన్నారు.

**5కోట్ల ప్రజల తరపున అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది:**

5 కోట్ల ప్రజల తరపున అడిగినవాటికి సమాధానం చెప్పాలని, బాధ్యత కలిగిన ప్రభుత్వమైతే సమాధానం చెబుతుందని అన్నారు. స్పందించకపోతే అభివృద్ధి వ్యతిరేకమైన ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపటానికి ప్రజలంతా సిద్ధం కావాలని అన్నారు. టిడిపి ప్రభుత్వం రాగేనే రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులను నదుల అనుసంధానంలో భాగంగా పూర్తిచేసి, ప్రతి ఎకరాకు నీళ్లిస్తామన్నారు. జగన్ ప్రీక్లోజర్ చేసిన 102 ప్రాజెక్టులను మళ్లీ ఓపెన్‌చేసి అన్నీ పూర్తిచేస్తామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 64 ప్రాజెక్టులు ఉంటే,, తెదేపా ప్రభుత్వమే 24 పూర్తిచేసిందని మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చంద్రబాబు స్పందించారు. రాయలసీమకు ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా కీలకమని, ఒకప్పుడు నీళ్లు లేక పశువులను కాపాడటానికి ప్రత్యేక క్యాంపులు పెట్టామన్నారు.అలాంటి పరిస్థితిని చాలా వరకు మార్చామన్నారు.టిడిపి ప్రభుత్వంరాయలసీమ ప్రాజెక్టులకు రూ.12,441 కోట్లు ఖర్చుపెడితే, ఈ ప్రభుత్వం రూ.2,011 కోట్లు ఖర్చుపె ట్టిందన్నారు. సీమకు ఇంత అన్యాయం చేసినందుకు సిగ్గుతో తలవంచుకొని రాయలసీమ వాసులకు, రైతు లకు, యువతకు క్షమాపణలుచెప్పాలన్నారు.. చేతగాక పోతే దిగిపోవాలి తప్ప ఇలా ద్రోహం చేయటం సరికాదన్నారు.



మాదిగల ఐక్యత చాటుతున్న దృశ్యం

# మాదిగల ద్రోహి బిజెపి

## ఎస్సీ వర్గీకరణపై కాలయాపన: ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు నాగరాజు

**శ్రీకాళహస్తి, జూలై 26 ప్రభాతవార్త:** మాదిగల ద్రోహి బిజెపి ప్రభుత్వం అని, అందుకే షెడ్యూల్ కులాల వర్గీకరణ చట్టాన్ని తీసుకురావడంలో కాలయాపన చేస్తోందంటూ ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు ధ్వజమెత్తారు.స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ సమాజాన్ని ఓటు బ్యాంకుగా చూస్తున్న రాజకీయ పార్టీలకు 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ళయిన పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై ప్రతిపాదన తేలేదన్నారు. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయని గత 30 ఏళ్ళుగా ఎస్సీ వర్గీకరణపై హామీలు గుప్పించిన ఏఒక్క రాజకీయ పార్టీ కూడా ఎస్సీ కులాల వర్గీకరణకు చట్టభద్రత కల్పించాలన్న డిమాండ్‌ను తెరపైకి తీసుకురాలేదని వాపోయారు. అడగకుండానే ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370, అయోధ్యరామ మందిర నిర్మాణం, జీఎస్టీ, అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించిన మోడీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు మాత్రం ఎందుకు ముందడుగు వేయడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ చట్టం తన తండ్రి కల అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న మాదిగల్లో నేను పెద్ద మాదిగనవుతానన్న చంద్రబాబు, మాతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమన్న కాంగ్రెస్ పార్టీలు ఎందుకు మౌనం వహిస్తున్నాయని నిలదీశారు. తరతరాలుగా మాదిగ సమాజానిన రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటూ అటు కర్ణాటక ప్రభుత్వం ఇటు తెలంగాణా ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపగా జగన్ ప్రభుత్వం మాత్రం మౌనం వహించడం వెనుక ఆంతర్యమేమిటన్నారు. ఆగస్టు రెండోవారంలో హైదరాబాదు వేదికగా 20లక్షల మంది మాదిగలతో విశ్వరూపం మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇర్లరాజ, జి.మధు, చంద్ర, గిరి, వెంకటముని, బాలరాజు, ఈశ్వర్, యువరాజు, బలరాం, మధు, మాతయ్య, తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లు-మద్దికెర మధ్య పూర్తి అయిన డబ్లింగ్, విద్యుద్దీకరణ మార్గం

# రాష్ట్రంలో మరోకీలక సెక్షన్‌లో డబ్లింగ్, విద్యుద్దీకరణ పూర్తి: జి.ఎం.అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలుమార్గంలో అంతర్భాగమైన డోన్-గుంతకల్లు మధ్య డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు పూర్తి కావడంతో, ఈమార్గంలో రైళ్ల నిర్వహణను ప్రారంభించినట్లు జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రకటించారు.రాష్ట్రంలోని గుంటూరు,పల్నాడు, ప్రకాశం, నంద్యాల,కర్నూలుజిల్లాలను కలిపే గుంటూరు-గుంతకల్లు, గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని 401 కిలోమీటర్ల రైలు మార్గాన్ని డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టును చేపట్టేందుకు 2016-17 ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖ రూ.3,887 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దీంతో గుం టూరు-పాతలూరుల మధ్య 32కిలోమీటర్లను, మద్దికెర- డోన్-57 కిలోమీ టర్లు, బేతంచెర్ల-మల్కాపురం-23 కి.మీలు, మునుమాక- శావల్యపురం-22 కి.మీలు, జగ్గంబోట్ల కృష్ణాపురం-చీకటిగల పాలెం-87 కి.మీలు, తాజాగా మద్దికెర-గుంతకల్లు-10.7 కి.మీలు వెరసి మొత్తం 232.4 కిలోమీటర్ల మేర డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనులను తమ సిబ్బంది చిత్తశుద్ధి, నిబద్ధతతో నిర్ణీత కాలవ్యవధిలో గానే పూర్తి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీంతో గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో నిరంతరాయంగా రైళ్ల రాకపోకలు నిర్వహించేందుకు మార్గం సుగమం అయిందన్నారు. ప్రస్తుతం కంబం-జగ్గంబోట్ల కృష్ణాపురం- సోమిదేవిపల్లిల మధ్య డబ్లింగ్, విద్యుదీకరణ పనులు శరవేగంగా జరుగుతు న్నాయన్నారు.


# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల నుండి గోవా వెళ్లే రైళ్ల రద్దు

## మరికొన్ని పాక్షికంగా రద్దు..

**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్తం** తెలుగు రాష్ట్రాల నుంచి గోవా వెళ్లే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను గురు శుక్రవారాల్లో రెండు రోజులపాటు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ లోండా-వాస్కోడిగామా సెక్షన్‌లోని క్యాసల్‌రాక్-కరంజోన్ రైల్వే స్టేషన్ల మధ్య బ్రగాంజ ఘాట్‌లో రైలు మార్గంపై కొండచరియలు విరిగి పడుతుండటంతో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రైల్వే శాఖ రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నేడు (ఈ నెల 27న గురువారం) తిరుపతి నుంచి వాస్కోడిగామాకు బయల్దేరే నెంబర్ 17419 ఎక్స్‌ప్రెస్‌ను, హైదరాబాద్ నుంచి వాస్కోడిగామాకు బయల్దేరే నెంబర్ 17021 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు. ఈ నెల 28న శుక్రవారం వాస్కోడిగామా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 17420 ఎక్స్‌ప్రెస్‌ను, వాస్కోడిగామా నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 17022 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు. అలాగే ఈనెల 28న, వాసో ్కడిగామా నుంచి జసిధికి బయల్దేరే నెంబర్ 17321 ఎక్స్‌ప్రెస్‌ను, వాస్కోడిగామా నుంచి షాలిమార్‌కు బయల్దేరే నెంబర్ 18048 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను, వాస్కోడిగామా నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 18048/17604 లింక్ ఎక్స్‌ప్రెస్ బోగీలను వాస్కోడిగామా-హుబ్లీల మధ్య పాక్షికంగా రద్దు చేశామన్నారు.

# నిర్దేశిత వ్యవధిలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి: జవహర్‌రెడ్డి

**విజయవాడ.జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు జలవనరుల శాఖ కీలకంగా వ్యవహరించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం పోలవరం ప్రాజెక్టులతో పాటు ఇతర ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు.ఆయా ప్రాజెక్టులపై సమీక్షలో కీలకంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టు సనులు, పునరావాస ప్యాకేజీ పనుల వివరాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాజెక్టు సంబంధించి కేంద్రం ప్రకటించిన నిధుల విడుదల తదితరం శాల్లో అధికార యంత్రాంగంపరంగా కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఈ విషయంలో అవసరమైన అన్ని ప్రతిపాదనలను కేంద్రానికి అందించాలన్నారు.ఈ ఏడాది చివరికి 5 ప్రాధాన్య ప్రాజెక్టులను పూర్తి చేసి,ఈ ఏడాది అంతానికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా స్పష్టం చేసారు.నిర్దేశిత గడువు ప్రకారం పనులు పూర్తి చేసేందుకు



తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రాజెక్టుల నిర్మాణం పనుల్లో జాప్యాన్ని కారణాన్ని అన్వేషించి,వాటిని సరిదిద్దుకుంటూ వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్ట్ పనుల విషయంలో త్వరగా పూర్తి కావడం,నిర్దేశిత ఆయకట్టు ప్రాంతానికి ప్రయోజనం కలిగించడం ముఖ్యమన్నారు.పోలవరం ప్రాజెక్టు తొలిదశ నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నట్లు పార్లమెంటు సాక్షిగా కేంద్రం ప్రభుత్వం ప్రకటించింది.ప్రాజెక్టను 2024 నాటికి పూర్తి చేయలేకపోయినా, త్వరతిగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుం టామని తెలిపారు.ఈ క్రమంలో ప్రాజెక్టల నిర్మాణంపై ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి సమీక్షను నిర్వహించారు.

# జగ్గయ్యపేటలో గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు అరెస్ట్

## 1.200ల కిలోగ్రాముల గంజాయి స్వాధీనం

**జగ్గయ్యపేట, జూలై 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆటోలో గంజాయి రవాణాచేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్‌చేసి వారి నుండి 1.200 కిలోగ్రాముల గంజాయిని స్వాధీనపర్చుకున్నారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నందిగామ ఏసిపి కె జనార్ధన్ నాయుడు కేసు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని విజయవాడ రోడ్‌లోగల వైఎస్‌ఆర్ విగ్రహ కూడలివద్ద ఎన్‌టిఆర్ జిల్లా సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో రూరల్ డిసిపి వి అజిత, పర్యవేక్షణలో వాహనాలను పోలీసులు తనిఖీచేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తూ పోలీసులను చూసిపారిపోతుండటంతో ఎస్ఐ బి వెంకటరామారావు, సిబ్బంది వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 1.200 కిలోగ్రాముల గంజాయిని స్వాధీనర్చుకున్నారు. జగ్గయ్యపేట ధనంబోడు కాలనీకి చెందిన షేక్ షాబుద్దీన్, విజయవాడ వైఎస్‌ఆర్ కాలనీకి చెందిన పోలంపల్లి రవికుమార్, మాచవరం కార్మిక నగర్‌కు చెందిన గరికపాటి బాబు లను అరెస్ట్‌చేశారు. ఆటోను సీజ్‌చేశారు. ఈసందర్భంగా సిఐ ఎం జానకీరామ్, ఎస్ఐ బివి రామారావుతో పాటు సిబ్బందిని ఏసిపి కె జనార్ధన్ నాయుడు అభినందించారు.



గంజాయి రవాణాచేస్తూ పట్టుబడిన నిందితులతో నందిగామ ఏసిపి కె జనార్ధ నాయుడు, జగ్గయ్యపేట సిఐ ఎం జానకిరామ్, ఎస్ఐ బివి రామారావు

# ఫైబర్‌నెట్ వేదికగా వెబ్‌సిరీస్‌లు, షార్ట్ ఫిల్మ్‌లు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహిం చాలన్న ఉద్దేశంతో మరో వారం రోజుల్లో ఫైబర్‌నెట్ వేదికగా వెబ్‌సిరిస్‌లు, షార్ట్ ఫిల్మ్ ప్రారంభిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్(ఏపీఎస్‌ఎఫ్‌ఎల్) డాక్టర్ పి,గౌతమరెడ్డి తెలిపారు. విజయవాడలోని ఏపీ ఫైబర్‌నెట్ కార్యాలయంలో" కాస్ట్లీకోరికలు" అనే చిత్రం విడుదల చేసారు.చిత్రానికి సంబంధించి పోస్టర్లును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆ చిత్ర బృందంతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.ఫైబర్‌నెట్ ద్వారా" కాస్ట్లీ కోరికలు" అనే సినిమాను రూ.40కే విడుదల చేస్తున్నామన్నారు.కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగిన ఒక యధార్థ ఘటన ఆధారంగా సస్పెన్ థ్రిలర్‌ను కెక్కిందన్నారు.కొత్త తరహా కాన్సెప్ట్ కావడం, హీరోయిన్ లేకుండా కేవలం యంగ్ స్టర్స్‌తో మాత్రమే తీసిన సినిమా కావడంతో ప్రేక్షకులు కుడా చూసేందుకు ఆసక్తి ఉన్నారన్నారు.ఈ చిత్రాన్ని ఈస్ట్‌వెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై బ్లాక్ స్పేస్ ప్రొడక్షన్‌లె ఎస్వీ ఝూన్సీలక్ష్మి నిర్మాతగా, ఎస్వీవీ సాయికుమార్ రాజు దర్శకత్వంలో తెరకెక్కించారు.గతంలో తొలి సినిమాను రూ.100కు అందించిన ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ ఈ చిత్రాన్ని కేవలం రూ.40కే అందిస్తున్న విషయాన్ని గౌతమ్‌రెడ్డి గుర్తు చేసారు.ఔత్సాహిక కళాకారులకు ఏపీ ఫైబర్ నెట్ సరైన వేదిక అని గౌతమ్‌రెడ్డి తెలిపారు.




కాస్ట్లీ కోరికలు చిత్రం పోస్టరును ఆవిష్కరిస్తున్న గౌతమరెడ్డి

## మధురవాడలో ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం



పీఎం పాలెం, జూలై 26, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, 7వ వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ, ఏడవ వార్డు అధ్యక్షులు పిల్ల నరసింహ రావు ఆదేశాల మేరకు మధురవాడలో ఆదిత్య నగర్, స్వతంత్రనగర్ నాగోతి సూర్యప్రకాష్ యూనిట్ ఇన్ చార్జి ఆధ్వర్యంలో 310,312 బూత్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం జరిగింది. బూత్ కన్వీనర్లు శ్రీను, బైపిల్లి శ్రీరామ్ మూర్తి, బిఎల్ఓలు మల్లికార్జున్, రూప రేఖ సమక్షంలో వాటర్ వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా (టిఎన్‌టియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమం

యలమంచిలి, జూలై 26, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 20వ వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎర్ర వరం సచివాలయం కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, మున్సి పల్ చైర్‌పర్సన్ రమాకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదుపు గోవింద్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వి.రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం జగనన్న సురక్ష కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కార్యాలయం చుట్టూ తిరిగి అవసరం లేకుండా వాలం టీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఈ వ్యవస్థ ద్వారా 90 శాతం మంది మహిళలకు ఉపాధి లభించిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష ద్వారా దీర్ఘకాలంగా ఆఫీసులు చుట్టే తిరిగే పని లేకుండా సత్వరం ధృవపత్రాలను అందించే మహత్తర కార్యక్రమమని అన్నారు. అనంతరం లబ్ధిదారు లకు పూర్తయిన ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, తహశీల్దార్ రాణి అమ్మాజీ కమిషనర్ వీరయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, యలమంచిలి వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొర, 20 వార్డ కౌన్సిలర్ దాసరి చిన్నమ్మలు, దాసరి కుమార్ వైసిపి నాయకులు త్రినాథ్, బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ, దాసరి గణేష్ కోడిగుడ్ల రమణ, రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## కుండపోత వర్షాలు... కూడు లేక అవస్థలు

### భారీ వర్షాలతో బాధలు -కరువు మండలాలుగా ప్రకటించాలని పలువురు డిమాండ్ -క్రమంగా పెరుగుతున్న గోదావరి...ఆందోళనలో ప్రజలు

ఎటపాక, జూలై 26, ప్రభాతవార్త

ఇటీవల కాలంలో ఋతు పవనాలల్లో మార్పులు వల్లన ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో గ్రామీణ ప్రాంత ప్రజలు వ్యవసాయ పనులు ఇతరత్ర పనులు ఏమి లేక పూట గడవడమే కష్టంగా ఉం దని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఉద్యోగులు, ప్రయాణీకులు బయటకు రావడానికి కష్టంగా ఉంది. ఒక పక్క దోబూచులాట ఆడుతున్న గోదారమ్మ...మరో ప్రక్క కుండపోత వర్షాలు కురుస్తుం డడంతో దినసరి కూలీల పరిస్థితి మారి దారుణంగా ఉంది. ఏజన్సీ ప్రాంతాల్లో గత రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా పత్తి పంటలు, మిర్చి నారు ఇప్పటికే చాలా వరకు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయి ఉన్నారు. అధికారులు స్పందించి ముంపు మండలాలను కరువు మండలాలుగా ప్రక టించి రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని రైతులు ఏజన్సీ ప్రాంత వాసులు కోరుతున్నారు.

**భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు...**



భారీ వర్షాల కారణంగా పత్తి పంటలకు మిర్చినారుకు ఎర్ర కుళ్ళు పండు ఆకు వచ్చి చాలా వరకు దెబ్బతిన్నాయి. కాబట్టి ఉన్నత స్థాయి అధికారులు ఈ ప్రాంత రైతులను వ్యవసాయ కూలీలను ఆదుకొని పరిహారం అందించాలని కోరారు.

**-చంద్ర శ్రీను, మాజీ ఆదర్శ రైతు, నెల్లిపాక**



**భయాందోళనలో రైతులు...**

ఒక ప్రక్క గోదావరి మరో పక్క భారీ వర్షాలతో రైతులు, మండల వాసులు భయాందోళన చెందుతున్నారు. మిర్చినారు, పత్తి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకొని పరిహారం చెల్లించాలని కోరారు. అలాగే ఇటువంటి సమయంలో వ్యవసాయ శాఖ అధికా రులు రైతులకు పంటలపై సూచనలు సలహాలతో పాటు అవగాహన కల్పించాలని అన్నారు. గోదావరి వరదలను అధికారులు దృష్టిలో పెట్టుకొని తగిన సహాయం చేయాలని కోరారు.

**-కానురి బుల్లబ్బాయి, టిడిపి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు**

## ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ఎటపాక, జూలై 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2023-2024 విద్య సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదట రెండవ సంవత్సరానికి బైపిసి ఎంపిసి సిఇసి హెచ్ఇసి గ్రూప్‌ల్లో తెలుగు ఇంగ్లీష్ మీడియం నుంచి దరఖాసులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగుల్ మీరా బుధవారం తెలిపారు. దరఖాస్తుదారులు ఆగస్టు 17 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## వరద బాధితులకు అండగా ఉంటాం : సీపీఎం

ఎటపాక, జూలై 26, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం వర్షాలు కురిసేటే పంటలు పండేవి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన కాపర్ డ్యాం వలన గత సంవత్సరం నుండి సాధారణ వరదలకు కూడా గ్రామాల్లోకి వరద నీరు వచ్చి ప్రజలు ఇళ్లు, పంటలు నష్టపోతున్నారు. పాలక వర్గం నిర్లక్ష్యం వలన గోదావరి ముంపు ప్రాంత ప్రజలంతా అందరం బాధలు పడుతున్నామని అంయితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వరద బాధిత ప్రజలకు అండగా ఉంటామని అన్నిరకాల పోరాటాలకు, సహాయ కార్యక్రమాలకు ప్రజలంతా సహకరించాలని సిపిఎం పార్టీ ఎటపాక మండల కార్యదర్శి ఐ.వి.బుధవారం తెలిపారు. అలాగే మండలంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, వరద తాకిడి లేని చోట పునరావాసం ఏర్పాటు చేయాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మే నెలలోనే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎటపాక మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద వరద ముందస్తు చర్యలు చేపట్టాలని ధర్నా చేసి తహశీల్దార్‌కు దరఖాస్తు ఇవ్వటం జరిగింది అని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## బిర్రిగుడ బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించిన సర్పంచ్ కొర్ర



ముంచంగిపుట్టు, జూలై 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధి బిర్రిగుడ బ్రిడ్జి నిర్మాణం పనులు సర్పంచ్ కొర్ర త్రినాథ్, సెక్రెటరీ బి.ప్రశాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా త్రినాథ్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో అనేక సార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు వినతులు ఇచ్చి, వివిధ రకాలుగా పోరాటం చేయడం జరిగిందని దానికి స్పందించిన ప్రభుత్వం ఎట్టకేలకు మంజూరు చేసి పనులు ప్రారంభం అయిందని, ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే ఆంధ్ర, ఒరిశా రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. బ్రిడ్జి మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయుటకు సహకరిస్తున్న అధికారులకు, ప్రజా ప్రతినిధులు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

## మహిళల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

### టీడీపీ మండల అధ్యక్షుడు కిల్లో బలరాం, మండల మహిళా అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ

ముంచంగిపుట్టు, జూలై 26, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మహాశక్తి మినీ మేనిఫెస్టో కార్యక్రమం మండల అధ్యక్షుడు కిల్లో బలరాం ఆధ్వర్యంలో జరిగింది. మండల అధ్యక్షురాలు కిల్లో సన్యా సమ్మ మాట్లాడుతూ గతంలో మహిళల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలకు ఎన్నో కార్యక్రమాలు చేశామని డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనని రాబోయే 2024వ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందని తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్న వారికి రూ.15వేలు అందిస్తామని ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకి రూ.1500 అందిస్తామని భవిష్యత్తులో మహిళల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు టీడీపీ చేస్తుందని టీడీపీ కి మహిళ లందరు అండగా ఉండాలని తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని మహిళ శక్తి కిల్లో సన్యాసమ్మ మహిళలకు పిలుపునిచ్చారు. టీడీపీ సీనియర్ నాయకులు చెండా గోపాల్, మహిళలు పాల్గొన్నారు.

## మానభంగం కేసులో 20సం. జైలు.. రూ. 10వేలు జరిమానా విధించిన కోర్టు: సిఐ రమేష్

చింతపల్లి, జూలై 26, ప్రభాతవార్త



మానభంగం కేసులో నిందితుడైనటువంటి వ్యక్తికి శిక్ష పడేలా నాటి ఎఎస్‌పి తుషార్ డూడి, నేటి ఎఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్‌లు దర్యాప్తు నిర్వహించారని స్థానిక సిఐ రమేష్ అన్నారు. బుధవారం ఆయన ఈ కేసుకు సంబంధించిన క్రైమ్ నెం.20/2022 పిఓసిఎస్ఓ కేసు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొమ్మంగి పంచాయితీ, రౌరింతాడ గ్రామం, తోట మామిడి వీధికి చెందిన డిప్పల సూరిబాబు గత ఏడాది అదే గ్రామానికి చెందిన అమ్మాయిని మానభంగం చేశాడన్నారు. నిందితుడికి న్యాయ స్థానం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 10 వేలు జరిమానా విధించిందన్నారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని త్వరగా కోర్టులో తీర్పు వచ్చేలా చర్యలు తీసుకుని సకాలంలో సాక్షులను న్యాయ స్థానంలో ప్రవేశపెట్టి ముద్దాయికి శిక్ష పడేలా ఎఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ కృషి చేశారని తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు ఒరిగిందేమి లేదు

### వయో పరిమితి దాటిపోయింది.. ఉద్యోగ అవకాశాలు లేవు.. మహాశక్తి కార్యక్రమంలో టీడీపీ డివిజన్ నాయకుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



ముంచంగిపుట్టు, జూలై 26, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచా యితీ బంగారుమెట్ట గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో బలరాం ఆధ్వర్యంలో మహా శక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు ఒరిగిందేమి లేదని నిరుద్యోగులకు వయోపరిమితి దాటిపోయి ఉద్యోగ అవకాశాలు లేకుండా అనేక మంది చదువుకుని నిరుద్యోగులుగా మిగిలిపోయిన పరిస్థితి ఏర్పడిందని గత తెలుగుదేశం పార్టీ హయాంలో చదువుకుని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించేవరాని ఇప్పటి వైసీపీ ప్రభుత్వం దానిని తుంగలో తొక్కేసిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని జీవో నెంబర్.3 రద్దు చేయడం వల్ల గిరిజన ప్రాం తంలో కనీసం ఔట్ సోర్సింగ్ ఉద్యోగానికి కూడా అర్హత లేకుండా చేసిన దుర్మార్గ జగన్ ప్రభుత్వమని నిరుద్యోగులను ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలో నిరుద్యోగులు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని జగన్ గిరిజన ప్రాంతంలో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కల్పించిన దాఖలాలు లేవని జీవో నెంబర్.3 వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ఏడు నియోజకవర్గం ఎమ్మెల్యేలు ఒక ఎంపీ కనీసం జీవో నెంబర్.3 కోసం కనీసం కోర్టులో రివ్యూ పిటిషన్ కూడా వేయలేని దుర్మార్గ ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో జగన్ ప్రభుత్వం చేసిందేమి లేదని గిరిజన ప్రాంతంలో గత తెలుగుదేశం పార్టీ అమలోకి తెచ్చిన జీవో నెంబర్.3 నిర్వీర్యం చేయడం చాలా దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తేనే నిరుద్యోగ సమస్యలు తిరుతాయని టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిల్లో బలరాం, మండల ఉపాధ్యక్షుడు సామల బాబ్జి, అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి కిల్లో సన్యాసమ్మ, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బాలన్న, చెండా గోపాల్ మోహన్, త్రినాథ్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బహిరంగ వేలం వేయండి : వైకాపా మండల అధ్యక్షుడు రవి

చింతపల్లి, జూలై 26, ప్రభాతవార్త



ఎన్నో ఏళ్ల నుంచి విలువైన టేకు వృక్షాలను కొంతమంది అక్రమార్కులు అక్రమ మార్గంలో దక్కించుకొని తరలించడానికి చూస్తున్నారని వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉద్యానవన శాఖ (హెచ్ఎంటీసీ), స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహం ఆవరణలో ఎన్నో ఏళ్ల నుంచి పెరుగుతున్న టేకు చెట్లను కొంతమంది అక్రమార్కులు అక్రమార్గంగా అటవీ శాఖ అధికారులతో కుమ్మక్కై నరికి మైదాన ప్రాంతాలకు తరలించేందుకు సతవిధాల ప్రయత్నాలు చేస్తున్నట్లు తనకు తెలిసిందని తెలిపారు. టేకు చెట్లను తొలగించే ఉద్దేశం అటవీశాఖ అధికారులకు ఉన్నట్లయితే ముందుగా పత్రిక ముఖంగా వెల్లడించి బహిరంగ వేలం నిర్వహించి వాటిని గిరిజనులకే దక్కేలా చూడాలని ఆయన తెలిపారు.

## గృహ నిర్మాణ ముడి సరుకుతో దర్శనమిస్తున్న బస్సుషెల్టర్



చింతపల్లి, జూలై 26, ప్రభాతవార్త

ప్రయాణీకుల విశ్రాంతి కోసం నిర్మించిన బస్సు షెల్టర్లు ప్రైవేట్ వ్యక్తులు గృహ నిర్మాణాలకు ముడి సరుకు నిల్వ చేసుకునే కేంద్రాలుగా మారాయి. వివరాల్లోకి వెళ్తే మండ లంలోని అన్నవరం, చిట్రాల గొప్పు, రాజుపాకలతోపాటు మిగిలిన కొన్ని గ్రామాలలో ప్రభుత్వం నిర్మించిన బస్ షెల్టర్లు ప్రయాణీకులకు విశ్రాంతి భవనాల కంటే ప్రైవేటు వ్యక్తుల ముడి సరుకు నిల్వ చేసుకునే కేంద్రాలుగా తయారయ్యాయి. ఈ చిత్రంలో కనిపిస్తున్న అన్నవరం కేంద్రంలోని బస్సు షెల్టర్ ఎదురుగా రాళ్లు, ఇసుక నిల్వ చేయడంతో ప్రయాణీకులు ఆ విశ్రాంతి మందిరంలో బస్సుల కొరకు వేచి ఉండేందుకు ఇబ్బంది కరంగా తయారైంది. అదే క్రమంలో చిట్రాలగొప్పులో గల బస్సు షెల్టర్ ఫలసాయాన్ని నిల్వ చేసుకునేం దుకు వ్యాపారులు వినియోగించుకుంటున్నారు. రాజుపాకల గ్రామంలో ఉన్న బస్‌షెల్టర్ సిమెంట్ బస్తాలు నిల్వ చేసుకునే కేంద్రంగా తయారై ఆ సిమెంట్ బస్తాలు నిరుపయోగంగా మారడంతో వాటిని తొలగిం చేందుకు గుత్తేదారుడు, అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో అక్కడ కూడా ప్రయాణీకులు వేచి ఉండేందుకు వీలు లేని పరిస్థితి దాపురించింది ఇదే క్రమంలో లోతుగడ్డ కూడలిలో గల రెండు బస్ షెల్ట ర్లు శిథిలావస్థకు చేరి ప్రయాణీకులు వేచి ఉండేందుకు బీతిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన బస్సు షెల్టర్‌లను మరమ్మత్తులు చేయడంతో పాటు, బస్‌షెల్టర్‌ల వద్ద ముడిసరుకులు భద్రపరిచే వ్యక్తులపై చర్యలు చేపట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## రెండు గ్రామాలలో జగనన్న సురక్ష



మాడుగుల, జూలై 26, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాలలో భాగంగా బుధవారం మాడుగుల మండలం గాదిరాయి జేడీపేట గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో నిర్వహించారు. తహశీల్దార్ పీవీ రత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన సభలలో రెండు చోట్ల కలిసి 1500 సురక్ష పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు టీవీ రాజారాం, గాదిరాయి సర్పంచ్ పి.జగన్నాథరావు, జేడీపేట సర్పంచ్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. తహశీల్దార్ రత్నం మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేనివిధంగా ప్రజలకు అవసరమయ్యే 11 రకాల ధృవపత్రాలను నేరుగా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## రాష్ట్ర యోగ పోటీలకు చోడవరం విద్యార్థులు ఎంపిక

మాడుగుల, జూలై 26, ప్రభాతవార్త



ఈనెల 25న పరవాడ మండలం వెన్నెలపాలెంలో జరిగిన జిల్లాస్థాయి యోగ పోటీల్లో చోడవరం విద్యా ర్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అనకా పల్లి జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో జరిగిన ఈ జిల్లా స్థాయి యోగ పోటీల్లో చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న 9 నుండి 14సం.ల బాలురు విభాగంలో వి.హరిదుర్గ సిల్వర్ మెడల్ జి.హేమంత్ శ్రీను నాలుగవ స్థానం ధనుష్ 5వ స్థానం 14 నుండి 18 సంవత్సరాల బాలురు విభాగంలో పి.క్రాంతి సాగర్ గోల్డ్ మెడల్ జి.లయ వర్ధన్ సిల్వర్ మెడల్ పి.పవన్ కుమార్ బ్రాంజ్ మెడల్ వి.పూర్ణచంద్రరావు నాలుగవ స్థానం 14 నుంచి 18సం.ల బాలికల విభాగంలో పి.వెన్నెల శ్రీ సిల్వర్ మెడల్ రిథమిక యోగాలో మల్ల శ్రీహిత సిల్వర్ మెడల్ 18 నుండి 28సం.ల బాలుర విభాగంలో కొట్టాపు హరి కిరణ్ గోల్డ్ మెడల్ సాధించి ఆగస్టులో విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్లు యోగ గురువు సతీష్ బుధవారం తెలిపారు. విజేతలను యోగా కేంద్రం అధ్యక్షులు పసుమర్తి అశోక్, యోగా టీచర్ బోగవిల్లి గణేష్, న్యాయవాది శ్రీనివాస్, రెడ్డి అప్పారావు, బోగవిల్లి రవితేజ, యోగా కేంద్ర సభ్యులు చోడవరం ప్రముఖులు ప్రజలు అభినందించారు.



## సబ్సిడీపై చాఫ్ కట్టర్లు

మాడుగుల, జూలై 26, ప్రభాతవార్త

గడ్డి కోత యంత్రాలు (చాప్ కట్టర్లు) 40% సబ్సిడీపై సరఫరాకు అందు బాటులో ఉన్నట్టు మాడుగుల ప్రాంతీయ పశు వైద్య సహాయ సంచాలకులు డా.వి.చిట్టినాయుడు బుధవారం ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల రైతులు వెంటనే తమను సంప్రదించాలన్నారు. యూనిట్ ఖరీదు 33970 కాగా 40% సబ్సిడీ 13588 పోగా రైతు 20382 చెల్లించాలన్నారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు మాడుగుల ఏరియా పశు వైద్యశాల పరిధిలోని మాడుగుల, చీడికాడ మండలంలోని 20 మంది పాడి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడమైనదని సహాయ ఆయన తెలిపారు. ఆసక్తి గల రైతులు తమ గ్రామ రైతు భరోసా కేంద్రంలోని పశు సంవర్ధక సహాయకులను గాని, దగ్గర్లోని పశు వైద్యశాలను గాని సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రోడ్డు నిర్మించాలంటూ రహదారి గోతులలో వరి నాట్లు వేస్తూ సిపిఐ ఎంఎల్ నిరసన



అడ్డతీగల, జూలై 26, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం గొంటువానిపాలెం నుండి ఏలేశ్వరం మండలం రమణయ్యపేట వరకు ఉన్న మెయిన్ రోడ్డు గోతులలో ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రజలు భయభ్రాంతులతో వెళుతున్నారని ఈ రోడ్డుకి నిధులు మంజూరైన రోడ్డును వేయ కుండా కాలయాపన చేస్తూ వస్తున్నారని సిపిఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు కొసిరెడ్డి గణేష్ అన్నారు. అడ్డతీగల నుండి ఏలేశ్వరం వెళ్ళే ప్రధాన రహదారిలో రోడ్డు వేయకపోవడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే రోడ్డు వేయాలని నిరసిస్తూ రహ దారిపై ఏర్పడిన గుంతలలో వరినాట్లు వేసి బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ రోడ్డుని పట్టించుకో వడం లేదని ఈ రోడ్డుపై ప్రతినిత్యం నర్సీపట్నం నుండి రంపచోడవరం వై.రామ వరం మన్యం ప్రజలకు ప్రధాన రహదారిని ఎందుకు వేయటం లేదనేది తెలియడం లేదని తక్షణమే ఈ రోడ్డుపై ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించకపోతే రోడ్డుకి అడ్డంగా 10 గ్రామాల ప్రజలతో అడ్డుగా గోడ కట్టే పరిస్థితి ఏర్పడుతుందని గణేష్ హెచ్చరించారు. తక్షణం ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సోమలకు, నాగులపల్లి అర్జునుడు, కందుల కృపా ప్రసాద్, గుమ్మడి రమణ, కాకర అర్జున్, కోన గంగాధర్, పప్పుల రాజు, సి.రాయవరం సత్తిబాబు, పందిరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భార్య ఆత్మహత్య కేసులో భర్తకు ఏడేళ్లు జైలు శిక్ష

### రూ.2వేలు జరిమాన విధించిన చోడవరం కోర్టు

చోడవరం, జూలై 26, ప్రభాతవార్త

భగవంతుని సాక్షిగా పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్న భార్యను పిల్లలు లేరన్న సాకుతో పదేపదే వేధిస్తూ హింసించి ఆమె ఆత్మహత్యకు కారకుడైన మృతురాలు భర్తకు ఏడు సంవత్సరాలు జైలు శిక్ష రూ.2వేలు జరిమానా విధిస్తూ బుధవారం చోడవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు తీర్పు చెప్పింది. ఇందుకు సంబంధించి 2021 ఫిబ్రవరి 9న జరిగిన సంఘటనకు సంబంధించి కోర్టు వర్గాలు అందించిన వివ రాలు ప్రకారం పాడేరు సర్కిల్ హుకుంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ కేసులో ముద్దాయిలుగా పడమట లక్ష్మణరావు, పడమట తిరుపతి గుప్తా, పడమట కన్యాకుమారి, పడ మట సత్యనారాయణ, వుడ శ్రీనివాసరావులు ఉన్నారు. మృతురాలు మాధవి తండ్రి కొత్త కామరాజు ఈ సంఘటనపై పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాది కుమార్తె అయిన పడమట మాధవికు పడమట లక్ష్మణరావుతో 2015 మే 5న పెద్దలు కుదిర్చిన వివాహం పాడేరులో జరిగింది. అయితే పడమట మాధవి లక్ష్మణ్ రావుల కాపురం కొన్ని సంవత్సరములు సాఫీగానే జరిగింది. తదుపరి పడమట మాధవికు పిల్లలు పుట్టడం లేదని భర్త, అత్తమామలు వుడా శ్రీనివాసరావులు ప్రతి దినం మాధవినీ చిన్న మామ సత్యనారాయణ ఇంట్లో నువ్వు గొడ్రాలివని మానసికంగా, శారీరకంగా హింసించి కొడుతుండే వారు అయితే 2020 సెప్టెంబర్ 16న అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మహిళా పోలీస్ స్టేషన్లో వారు ఇద్దరిని కౌన్సిలింగ్ చేసి పంపించారు. కొద్దిరోజుల తర్వాత మరల యధావిధిగా హింసించడం చేసేవారు. అయితే 2021 ఫిబ్రవరి 7వ తేదీ సాయంత్రం 7గం.ల సమయంలో పడమట సత్యనారాయణ ఇంట్లో పైన తెలిపిన ముద్దాయిలు అందరూ కలిసి నువ్వు ఇల్లు వదిలి వెళ్ళిపోతే నీ భర్త అయినా పడమట లక్ష్మణరావుకు వేరే పెళ్లి చేస్తామని మాధవిని వేధిస్తూ అందరూ కలిసి కొట్టారు. దాంతో మాధవి తన తండ్రి అయిన ఫిర్యాది కొత్త కామరాజుకు ఫోన్ ద్వారా తెలియపరిచింది. ఆరోజు రాత్రి అందరూ బంధువులు వచ్చి మాట్లాడుకుని కొన్ని రోజులు తల్లిదండ్రుల దగ్గర ఉంటే గొడవలు సర్దు మణుగుతాయని చెప్పి వెళ్లిపోయారు. మరుసటి రోజు పడమట లక్ష్మణరావు తన భార్య అయిన మాధవిని తీసుకుని హుకుంపేటలో అత్తవారింటి దగ్గర వదిలి వెళ్ళి పోయాడు. ఆరోజు మాధవి తన తల్లిదండ్రుల కు అన్నదమ్ములకు వాళ్లు పెట్టిన బాధలు చెబుతూ బాధపడి మానసికంగా ఇబ్బంది పడుతున్న అని చెప్పింది. అయితే 2021 ఫిబ్రవరి 9న ఫిర్యాది గుర్తురాలు తండ్రి కుటుంబ సభ్యులు బయట వారి పనికి వెళ్లి పని ముగించుకొని సుమారు సాయంత్రం 4:30గం.కు తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంట్లో బెడ్ రూమ్ తలుపులు వేసి ఉండడానికి గమనించి తలుపులు తీసి చూడగా మాధవి ఉరివేసుకొని వేలాడుతూ కనిపించినది దీంతో ఆమెను కిందకు దించి హుకుంపేట హాస్పిటల్‌కి తరలించగా డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు ధృవీకరించారు. వెంటనే పాడేరు పోలీసులకు ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ కేసు నమోదు చేసి ముద్దాయిలపై 306, 498-ఏ ఆర్/డబ్ల్యు 34 ఐపీసీ ప్రకారం కోర్టులో కేసు ఫైల్ చేశారు. ఈ కేసు విచారణలో చోడవరం సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ కేసులో సాక్షులను విచారణ చేసి ముద్దాయి ఏ-1 పడమట లక్ష్మణరావుపై నేరం రుజువైనందున 7సం.లు జైలు శిక్ష, రూ.2వేలు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. ఈ కేసులో మిగిలిన ముద్దాయిలైన ఏ-2 నుంచి ఏ-5 ముద్దాయిలపై నేరం నిరూపణ కానందున ఎటువంటి శిక్ష విధించలేదని తెలియజేశారు. ఈ కేసులో ప్రభుత్వ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేచలపు వెంకటరావు కేసును వాదించారు.

## మానవత్వం చాటుకున్న ఆల్వేస్ హెల్ప్ ఫర్ అథెర్స్ ఫౌండేషన్



కోటవురట్ల, జూలై 26, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం రాట్నాలపాలెం గ్రామంకి చెందిన ఎత్తుల సందీప్ రెండు సంవత్సరాల నుంచి బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం పత్రిక ప్రకటన ద్వారా తెలుసుకొన్న ఆల్వేస్ హెల్ప్ ఫర్ ఆథెర్స్ సంస్థ సభ్యులు ఆ నిరుపేద కుటుంబానికి రూ.5వేలు, అలాగే తుని నాని నెలకు సరిపడా గ్రోసరీస్, రైస్ బాగ్ అందజేశారు. ఇంకా దాతలు ముందుకు రావాలని ఆ సంస్థ ప్రతినిధులు దాతలను కోరారు. అతను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే వైజాగ్ టీంఏహెచ్ఓ రమ్య, తన ఫ్రెండ్స్ ఎవరికి తోచిన సహాయం వాళ్ళు ఈ సంస్థకి చేశారని వారు వివరించారు.

## బొరిగుడ గ్రామంలో పిడుగుపాటుకు గిరిజన రైతు, నాలుగు ఆవులు మృతి

అరకులోయ, జూలై 26, ప్రభాతవార్త



అరకులోయ మండలం, మాదల పంచాయితీ పరిధి లోకి వచ్చే బొరిగుడ గ్రామ సమీపంలో బుధవారం పిడుగుపాటుకు గుబాయి రాజు(50) అనే గిరిజన రైతు మృతి చెందాడు. అలాగే ఈ సంఘటనలో నాలు గు ఆవులు కూడా మృత్యువాత పడ్డాయి. దీనికి సం బంధించి ఆ పంచాయితీ ఎంపీటీసీ స్వామి రామచం దర్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలంలో మధ్యాహ్నం సుమారు మూడు గం టల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆ సమయంలో గుబాయి రాజు అనే గిరిజన రైతు, నాలుగు ఆవులు తీసుకుని గ్రామ సమీపంలోకి వెళ్ళాడు. అయితే ఆ సమయం లో పెద్ద శబ్దం చేస్తూ పిడుగు పడడంతో గిరిజన రైతు అక్కడికక్కడే మృతి చెందగా, నాలుగు ఆవులు కూడా మృత్యువాత పడ్డాయి. కాగా విషయం తెలుసుకున్న ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న బృందం సంఘటన స్థలానికి వెళ్లి వివరాలను తెలుసుకుని, మృతి చెందిన రాజు కుటుంబాన్ని పరామర్శించారు. రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పిడుగుపాటుకు మృతి చెందిన గిరిజన రైతు గుబాయి రాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆ పంచాయితీ ఎంపీటీసీ స్వామి రామచందర్, వైసిపి సీనియర్ నాయకుడు ఎం.బాలరాజు, గ్రామస్తులు కోరారు.

## అరకులోయలో విభిన్న వాతావరణం

### మధ్యాహ్నం వరకు దోబూచులాడిన ఎండ -తర్వాత కుండపోత వర్షం



అరకులోయ, జూలై 26, ప్రభాతవార్త

అరకులోయ పట్టణంలో బుధవారం విభిన్న వాతావరణ చోటుచేసుకుంది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎండ దోబూచు లాడగా, తర్వాత వాతావరణంలో ఒక్క సారిగా మార్పులు చోటుచేసుకుని కుండపోత వర్షం కురి సింది. రాష్ట్రంలో బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో అల్లూరి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే మధ్యాహ్నం వరకు వర్షం లేకపోవడం దానికి తోడు మధ్య మధ్యలో ఎండ కాయడంతో స్థానికులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే మధ్యాహ్నం సుమారుగా మూడు గంటల తర్వాత వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకుని కుండపోత వర్షం కురిసింది. కాగా భారీ వర్షానికి మండలంలోని మాదల పంచాయితీ బొరిగుడ గ్రామంలో పిడుగు పడి గుబాయి రాజు అనే గిరిజన రైతు మృతి చెందగా, నాలుగు ఆవులు మృత్యువాత పడ్డాయి.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి.. భీముడుపాకలు గ్రామంలో విషాదఛాయలు

అడ్డతీగల, జూలై 26, ప్రభాతవార్త



తూర్పు ఏజెన్సీ ప్రాంతం రంపచోడవరం నియోజవర్గం అడ్డతీగల మండలంలోని భీముడుపాకలు గ్రామానికి చెందిన నేబుల సత్తిబాబు అనే గిరిజన యువకుడు బుధవారం ఉదయం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. ఏజెన్సీ ప్రాంతంలో గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తన పెంకుటిల్లు పైకప్పు నుండి నీరు కారడంతో దానిని టార్పాలిన్‌తో కప్పేందుకు ప్రయత్నిస్తుండగా తన ఇంటి విద్యుత్ సర్వీస్ వైర్లు విద్యుత్ షాక్ తగలడంతో క్రింద పడిపోయాడు. దీనిని గమ నించిన కుటుంబ సభ్యులు వెంటనే అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అందించే లోపే మరణించినట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. సత్తిబాబు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మునీరుగా విలపిస్తున్నారు. భీముడుపాకలు గ్రామం అంతా విషాద ఛాయలు అలము కున్నాయి. మృతుడు సత్తిబాబుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.




## హుండీ లెక్కింపులో ఆర్యవైశ్య ప్రతినిధులు

నక్కపల్లి, జూలై 26, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణానికి చెందిన ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు బుధ వారం తూర్పుగోదావరి జిల్లా వాడపల్లి వెంకటేశ్వర స్వామి కానుకుల లెక్కింపులో పాల్గొన్నారు. ఆర్యవైశ్య ప్రతినిధులు కక్కిరాల సురేష్ సారధ్యంలో కొత్త భగవాన్, నున్న కాశి విశ్వనాథ్, సత్తికొండ, పి. నగేష్, కే.నానాజీ, ఎం.కామరాజు, అడ్డురోడ్డు ప్రాంతానికి చెందిన ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు ఆధార్ కార్డులు జారీ చేయండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 26, ప్రభాతవార్త



జిల్లాలో మారుమూల గ్రామాల గిరిజనుల కు ఆధార్ కార్డులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. విద్యాశాఖ సౌజ న్యంతో కొత్తగా సరఫరా చేసిన పదిహేను ఆధార్ మొబైల్ కిట్లను బుధవారం ఆయన కార్యాలయంలో ఆధార్ మొబైల్ యూనిట్ ఆపరేటర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తుగా షెడ్యూలు వేసుకుని అనంతగిరి మండలం నుండి సీలేరు వరకు మారుమూల గ్రామాల్లో ఆధార్ మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతీ ఒక్కరికి ఆధార్ కార్డు జారీ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పాడేరు డివిజన్‌లో 334, రంప చోడవరం డివిజన్‌లో 11, చింతూరు డివిజన్‌లో 5 మొబైల్ ఆధార్ కిట్లు ఉన్నాయని పి.ఎం.యు ప్రోగ్రాం అధికారి రాంగోపాల్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటి వరకు 35 మొబైల్ ఆధార్ కిట్లు వినియోగంలో ఉన్నాయని, కొత్తగా మరో 15 మొబైల్ ఆధార్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఆపరేటర్లను ఎలా నియమిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బ్లాటీ ఐటి సొల్యూషన్స్ రీజనల్ మేనేజర్ డేవిడ్ కమలాకర్, కో-ఆర్డినేటర్లు ఒ.నాగరాజు, డేవిడ్, ఆపరేటర్లు పాల్గొన్నారు.




## చతుర్వేద సహిత పూర్వక అతి రుద్ర మహాయాగంలో పాల్గొన్న గంటా

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు బుధవారం భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం గిడిజాల పంచాయితీ దిబ్బలపాలెం గ్రామంలో గల ఘట్టమనేని చతుర్వేద సహిత పూర్వక అతి రుద్ర మహాయాగం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు... టీడీపీ విజయం ఖాయం

### దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీ



విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

ప్రజలు మార్పు కోరుకుంటున్నారని టీడీపీ విజయం ఖాయమని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ అన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు మిగతా 11లో

## సాహితీ ఫార్మా మృతుల కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం

### ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల సహాయం అందజేసిన మంత్రి అమర్నాథ్




11లో

## పకడ్బందీగా కామన్ వర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్

### రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

కామన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట (సీయూఈటీ) ఎలాంటి లోపాలకు తావు లేకుండా అత్యంత పకడ్బందీగా జరుగుతుందని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుభాష్‌సర్కార్ తెలిపారు. రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సీయూటీఏ) సీయూఈటీని నిర్వహిస్తుందని తెలిపారు. సీయూఈటీ తాత్కాలిక ఆన్సర్ కీలో పొందపరచిన అనేక జవాబులు తప్పులు తడకగా ఉన్న విషయం వాస్తవమేనా అంటూ విజయసాయిరరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సుదీర్ఘ వివరన ఇచ్చారు. ఉమ్మడి యూనివర్సిటీ ప్రవేశ పరీక్షకు సంబంధించి వెబ్‌సైట్‌లో అప్లలోడ్ చేసిన తాత్కాలిక ఆన్సర్ కీలో 570 జవాబులను సబ్జెక్టు నిపుణులు పరిష్కరించి జవాబులను సవరించినట్లు ఆయన వెల్లడించారు. కామన్ వర్సిటీ ఎంట్రెన్స్ లో మొత్తం 61 సబ్జెక్టులకు సంబంధించి 2305 ప్రశ్నపత్రాల్లో 1, 48,520 ప్రశ్నలు మిగతా 11లో

## వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్తగా వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలతో పాటు అరుకు లోక్‌సభ స్థానం పరిధిలోని అరుకు, పాడేరు, శాసనసభ స్థానాలకు వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్తగా టీటీడీ చైర్మన్ వై. వి.సుబ్బారెడ్డిని నియమించారు. రాష్ట్ర సీఎం వైఎస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వై. వి.సుబ్బారెడ్డి ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించినట్టు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

## ముత్తంశెట్టి చొరవతో చంద్రపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం ముందడుగు



11లో

## 58వ వార్డులో టిడ్కో ఇళ్లను పరిశీలించిన ఆడారి ఆనంద్‌కుమార్





విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

జీవీఎంసీ సిబ్బంది 58వ వార్డు ములగాడలోని టిడ్కో ఇల్లులను వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జి ఆడారి ఆనంద్‌కుమార్ బుధవారం సందర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 336 గృహాలను ఆయన సందర్శించారు. నిర్మాణం జరుగుతున్న తీరును కాంట్రాక్టర్లను అధాకారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రతినిధులు నాయకులు, జీవీఎంసీ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియానా రాష్ట్రంలో గల కార్మేల్ నగరంను సిస్టర్ సిటీస్‌గా కలిపి ముందుకు వెళ్లడానికి అవగాహన ఒప్పందం



11లో

## మంత్రి అమర్నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పరిశ్రమల కార్యదర్శి యువరాజ్



11లో

## మునగపాక సచివాలయం 1, 2లో జగనన్న సురక్ష కార్యక్రమం

### యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు




11లో

## వైసీపీ ప్రభుత్వం హౌసింగ్‌ను నిర్లక్ష్యం చేసింది

### టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం హౌసింగ్‌ని నిర్లక్ష్యం చేసింది అని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హౌసింగ్‌ను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. సీఎం జగన్‌కు అవగాహన లేకపోవడం వల్లె పేదవారి సొంతింటి కళ నెరవేర్చలేకపోయారని ఎద్దేవా చేశారు. పేదవాడ సొంతింటి కళను నేరవేర్చింది. టీడీపీ మాత్రమేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో టీడీపీ హాయంలో సుమారు 12 లక్షల 56 వేలు ఇల్లు మంజూరు చేసామన్నారు. అమరావతిలోని ఆర్ 5 జోన్‌లో ఐసీఎం జగన్ ఉత్తరాంధ్రను మిగతా 11లో

## ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన జివిఎంసీ కమిషనర్



11లో

## ర్యాగింగ్ వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలపై విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమం




11లో

## నేడే ప్రధానిమోది చేతులమీదుగా రైతుసంక్షేమ కార్యక్రమాలు ప్రారంభం

**క్రిసాన్‌మోర్చా ఉత్తరాంధ్రాజోనల్ ఇంచార్జి పాకలపాటి రవిరాజు**

పాయకరావుపేట, జూలై 26 ప్రభాతవార్త



భారతదేశప్రధానమంత్రి నరేంద్రమోది ఈనెల 27వతేదీన రాజస్థాన్ రాష్ట్రంలో సికార్‌నుంచి రైతు సంక్షేమకార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు బిజెపి కిసాన్‌మోర్చా ఉత్తరాంధ్రాజోనల్ ఇంచార్జి పాకలపాటి రవిరాజు బుధవారం తెలియచేసారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్‌ద్వారా 8.5కోట్లమంది రైతులకు కిసాన్‌సమ్మాన్‌నిధి 14విడతను రైతులఖాతాలలో జమచేయనున్నట్లు చెప్పారు. ఇప్పటివరకూ 13విడతలుగా రూ2లక్షల40వేలకోట్లు రైతులకుఅందచేసిన విషయం రవిరాజు ఈసందర్భంగా గుర్తుచేసారు. అలాగే ప్రధానిమోదీనూతనంగా అభివృద్ధిచేసిన సల్ఫర్‌పూతతో కూడిన యూరియాను రైతులకు అంకితంచేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ రెండురకాల యూరియాలు మాత్రమే మనకుతెలుసునని అన్నారు. ఇది మూడవరకంగా నానోయూరియా అలాగే వేపపూతతో కూడిన యూరియాగా చెప్పారు. సల్ఫర్‌పూతవున్న యూరియా నెమ్మదిగా కరుగుతుందనిదీనికారణంగా నత్రజని పోలంలో 80శాతం వరకూ సమర్ధవంతంగా ఉపయోగించబడుతున్నట్లుతెలిపారు. దీనివల్ల యూరియా వినియోగం ఎక్కువగా ఉండదన్నారు. ఇదేకార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 1.25లక్షల కిసాన్ సమృద్ది కేంద్రాలను రైతులకు అంకితంచేయనున్నట్లు తెలిపారు. కిసాన్ సమృద్దికేంద్రాలలో రైతులకు విత్తనాలు, పురుగుమందులు, పంటల యొక్క వ్యాదులకు సంబంధించిన పరీక్షలు, ప్రభుత్వం చేపట్టే రైతు సంక్షేమ పథకాలనురైతులు ఏవిధంగా సద్వినియోగం చేసుకోవడంతోపాటుగా వారిదృష్టికితీసుకువెళ్లే అస్కారం ఉంటుందన్నారు. భూసారపరీక్షలు చేయించుకుని సౌలభ్యంకూడా అందుబాటులోఉందన్నారు. ఈకేంద్రాలు రాష్ట్రంలోని కృషి విజ్ఞానకేంద్రాలు అలాగే వ్యవసాయవిశ్వవిద్యాలయంతో నేరుగా అనుసంధానించబడనున్నట్లు రవిరాజు ఈ సందర్భంగా తెలియచేసారు.

## కష్టాల్లో ప్రతిఒక్కరినీ ఆదుకునే నాయకుడు.. తోట

**సౌత్‌సెంట్రల్‌రైల్వేమెంబర్ బోడపాటిశ్రీను**

పాయకరావుపేట, జూలై 26 ప్రభాతవార్త



రాజకీయపార్టీలకు అతీతంగా కష్టాల్లో ఉన్న ప్రతిఒక్కరినీ ఆదుకునే ఏకైక నాయకుడు పాయకరావుపేటకు చెందిన తోటనగేష్ అని సౌత్‌సెంట్రల్‌రైల్వే జెడ్‌ఆర్‌యుసిసిమెంబర్ బోడపాటిశ్రీను అన్నారు. బోర్డుమెంబర్ అయిన శ్రీను తోటనగేష్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో అభినందనలు తెలియచేసారు. అనంతరం నగేష్ బోడపాటిశ్రీనునుఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనంలోనే ఓమంచిరాజకీయనాయకుడిగా ఎదిగిన వ్యక్తి శ్రీను అని కొనియాడారు. బోడపాటిశ్రీను తండ్రికూడా చాలామంచి వ్యక్తిఅని అతనిఅడుగుజాడల్లోనే శ్రీను నడిచి ఉన్నతశిఖరాలకు అధిరోహించాలని అన్నారు. బోడపాటిశ్రీనుకుఆభగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ఐశ్వర్యం కలిగించి ఉన్నతస్థానంలో నిలబెట్టాలని తోటనగేష్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బోడపాటిశ్రీనుతోపాటు పలువురు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి యోగాపోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థులు ఎంపిక



పాయకరావుపేటరూరల్, జూలై 26 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి యోగాపోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థులు ఎంపికైనట్లు శ్రీప్రకాష్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మూర్తి తెలిపారు. నేషనల్‌యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియావారిచే వరవాడమండలం వెన్నెలపాలెం గ్రామంలో జూలై 25వతేదీన నిర్వహించిన అండర్-14 యోగాపోటీలనందు 7వతరగతి విద్యార్థిబిదేవార్చనాయుడు 5వతరగతి విద్యార్థి పిసోహాన్ చక్కని ప్రతిభకనపరచి రాష్ట్రస్థాయియోగాపోటీలకు అర్హతసాధించినట్లు తెలియచేసారు. బిదేవార్చనాయుడు సాంప్రదాయ యోగావిభాగంలో అలాగే రిథమిక్‌యోగా విభాగంలో మొదటిస్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. పిసోహాన్ సాంప్రదాయయోగావిభాగంలో తృతీయస్థానాన్ని రిథమిక్‌యోగా విభాగంలో ద్వితీయస్థానాన్ని సాధించినట్లుతెలిపారు. ప్రతిభకనపరచిన విద్యార్థులను సంస్థయాజమాన్యం సిహెచ్‌వి నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయ్‌ప్రకాష్, హెచ్ఎం అవర్ల, నీలావేణి, సంధ్యారాణి, యోగాగురువు సురేష్, జయంతి విద్యార్థుల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

కశింకోట జూలై 26 ప్రభాతవార్త



తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కసింకోట మండల విద్యాశాఖ అధికారి కె.చిట్టిబాబు తెలిపారు. మంగళవారం మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కశింకోట అనకాపల్లి మండలాల్లో గల తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ చిట్టిబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని సూచించారు. అందుకుగాను బోధన ఉపకరణాలు తయారు చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల యొక్క నోట్ పుస్తకాలను ఎప్పటికప్పుడు దిద్దాలని తెలిపారు. అలాగే ఎప్పటికప్పుడు తమ యొక్క రికార్డులను సరి చేసుకోవాలని ఆయన తెలిపారు. బయ్యవరం హైస్కూల్ హెచ్.ఎమ్ జి.వెంకటరమణ మాట్లాడుతూ అలాంటి సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు బోధనకు చర్చలు జరుపుకోవచ్చని తద్వారా బోధనలో మెలకువలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యవరం పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు సీహెచ్ ఏసుదాసు, బి.రామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ హింసలకు నిరసనగా శాంతి ర్యాలీ



రాజవొమ్మంగి, జూలై 26, ప్రభాతవార్త

మణిపూర్ హింసలకు నిరసనగా బుధవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ సంఘాలు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, అల్లూరి జంక్షన్ వద్ద మానవహారాన్ని నిర్వహించారు. భారత రాష్ట్రపతికి మణిపూర్‌లో జరిగిన హింసకు సమస్యను పరిష్కరించాలంటూ లేఖ పంపుతూ పలు అంశాలను పేర్కొన్నారు. ఇండియాలో మణిపూర్ రాష్ట్ర మహిళలకు, ప్రజలు, పిల్లలకు రక్షణ కల్పించాలని, అక్కడ తక్షణం శాంతిని కలుగ జేయాలని, గృహాలు కోల్పోయిన వారికి గృహాలు నిర్మించాలని, పాఠశాలలు, కళాశాలలు పున: ప్రారంభించాలని, హిందూ దేవాలయాలు, చర్చిలు, మసీదులు కూల్చివేసిన వాటి స్థానంలో నూతనంగా నిర్మించాలని, అఖిలపక్ష రాజకీయ నాయకులు, పౌరహక్కుల నాయకులు మణిపూర్ రాష్ట్రానికి పంపాలని అన్ని మతాల పెద్దలకు కమిటీగా ఏర్పాటు చేసి పంపాలని పలుఅంశాలను పేర్కొన్నారు. ఈ లేఖ ప్రతిని సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు, జాతీయ మానవహక్కుల సంఘం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, అల్లూరి జిల్లాకలెక్టర్, మండల తహశీల్దారులకు పంపుతున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో బిషప్ డి.డి.యస్.మనోహరరావు, బి.ప్రేమకుమారు, మహ్మద్ ఆలీ, ఆదివాసీ యూనియన్ సభ్యులు వెంకటరమణ, చికిలింత సర్పంచ్ కొండ్ల సూరిబాబు, పి.జోషప్, డి.సిహెచ్.రూబెన్, బిషప్ వంటిబాబు, బషీర, దావూద్,హైదర్, షేక్ నూరీ, హిందూ, క్రైస్తవ, ముస్లిం సంఘాలవారు బారీ ఎత్తున పాల్గొన్నారు.

## పివిఎండి పాలెం రోడ్డులో కొట్టుకుపోయిన కల్వర్టు



**తక్షణం మరమ్మత్తు చేస్తాం : జెడ్పీటీసీ**

గొలుగొండ జూలై 26, ప్రభాతవార్త

మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు పుత్తడిగెరపేట పంచాయితీ శివారు పప్పులనాగన్నదొరపాలెం వెళ్ళే రోడ్డులో చెరువు వద్ద కల్వర్టు కొట్టుకుపోయింది. దీంతో నిలిచిన రాకపోకలపై స్పందించిన సర్పంచ్ పత్తి రమణ సమస్యను జెడ్పీటీసీ సుర్ల వెంకటగిరిబాబు దృష్టికి తీసుకెళ్ళారు. కూలిన కల్వర్టును పరిశీలించి తక్షణం పునర్నిర్మాణం కు కృషి చేస్తామన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ దృష్టికితీసుకొని వెళ్లి జిల్లా కలెక్టర్ ద్వారా పరిష్కారం చేస్తామన్నారు. ఈ కల్వర్టు కూలిపోవడంతో లోపల ఉన్న గ్రామాల నుండి రాకపోకలు నిలిచిపోయిన గ్రామాల ప్రజలు జెడ్పీటీసీకి వివరించారు. సమస్యను త్వరగా పరిష్కారం జరిగేలా చూస్తామని అన్నారు. అనంతరం మాట్లాడుతూ భారీ వర్షాలకు కల్వర్టు కొట్టుకు పోయిందని విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కారం చేస్తామని అన్నారు. కల్వర్టు నిర్మాణం కాకపోతే లోపల ఉన్న గ్రామాల నుంచి నిత్యావసర పనులకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు.

## కోలా గురువులును మర్యాదపూర్వకంగా కలిసిన చినతల్లి దంపతులు

గాజువాక, జూలై26, ప్రభాతవార్త



వెస్‌ఆర్‌సిపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా ఇటీవల పదవి చేపట్టిన కోలా గురువులను గాజువాక ప్రాంతానికి చెందిన డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, పల్లా పెంటారావు దంపతులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటువంటి మరిన్ని పదవులు వరించాలని ఆధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.

## స్కూల్ కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ

రాజవొమ్మంగి, జూలై 26, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం సింగంపల్లి గ్రామ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో బుధవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యేశ్వరి అద్యక్షతన కాంప్లెక్స్ సెక్రటరీ పి.వెంకట సుబ్బారావు ఆద్వర్యంలో ఉపాధ్యాయులకు రెండో రోజు శిక్షణ జరిగింది. కొత్త పద్ధతిలో విద్యార్ధినులకు అర్ధమయ్యేరీతిలో ఉపాధ్యాయులు తిరుమలేష్, సుబ్బారావులు గణితం, తెలుగులను బోదించారు. ఎప్ఎల్ఎన్, టీచ్‌టూల్స్, టియల్.యం. ఓరియంటేషన్ కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు పి.సుబ్రమణ్యేశ్వరి, సిఆర్పీ చవల సతీష్, సుబ్బారావు, 16 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇక్రాప్ నమోదుపై అవగాహన కార్యక్రమం



రాజవొమ్మంగి, జూలై 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల తహశీల్ధారు కార్యాలయంలో బుధవారం మండల వ్యవసాయాధికారి డా.పెరవలి రమేష్‌నాయుడు అద్యక్షతన ఖరీప్..2023 ఈక్రాప్ నమోదుపై విఆర్వోలు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. అగష్టు మొదటివారంలో ప్రారంభమయ్యే ఈక్రాప్ నమోదులో పాటించాల్సిన జాగ్రత్తలను తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి విఆర్వోలు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు వివరించారు. పంట, సాగుదారుని వివరాలను విఆర్వోలు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు క్షేత్రస్ధాయిలో పరిశీలించి నమోదు చేయాలన్నారు. ఇక్రాప్ నమోదుపై రైతులకు వివరించాలన్నారు. తప్పులు లేకుండా నమోదు జరగాలన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, మండల వ్యవసాయాధికారి డా.పెరవలి రమేష్‌నాయుడు, విఆర్వోలు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వాగులు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**ఎస్ఐ టి.గోపి నరేంద్రప్రసాద్**

రాజవొమ్మంగి, జూలై 26, ప్రభాతవార్త



ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలు వలన గ్రామాలకు చేరే సమయంలో వాగులు దాటేటప్పుడు తగుజాగ్రత్తలను పాటించాలని రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ప్రజలకు సూచిస్తున్నారు. నెల్లిమెట్ల..నెల్లిమెట్లకాలనీ మద్య వాగు దాటేటప్పుడు వాహనాలు, బైక్‌లు, పశువులు కాపర్లు చాలా ప్రవాహానికి కొట్టుకుని పోయి సురక్షితంగా బయటపడ్డారని, పోలీసులకు సమాచారం తెలిసిన వెంటనే స్పందించి స్ధానికులుతో కలిసి సహాయకచర్యలను అందించడం జరిగిందన్నారు. వట్టిగడ్డ..ఎర్రంపాడు మద్య వాగు, అప్పలరాజుపేట దాటిన తరువాత వాగు, శాంతినగర్ సమీప వాగుల ప్రవాహాన్ని గమనించి వెళ్ళాలన్నారు. వాహనాలు వేగంగా వెళ్ళినా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. వర్షాకాలంలో చెరువులు, కాలువలు వద్ద పిల్లలు వెళ్ళకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని ఎస్ఐ గోపి నరేంద్రప్రసాద్ సూచిస్తున్నారు.

## ఓటర్ల జాబిత ఇంటింటి పరిశీలనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి



**ఎన్నికల అధికారి రామలక్ష్మి**

నక్కపల్లి, జూలై 26, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో ఓటర్ల జాబిత పరిశీలన విషయమై ఇంటింటికి జరుగుతున్న ఈ కార్యక్రమం విషయంలో రాజకీయ పార్టీలు సహకరించాలని ల్యాండ్ డిప్యూటీ కలెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గపు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.వి. రామలక్ష్మి రాజకీయ పక్షాలకు కోరారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ అంబేద్కర్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ ఓటర్ల జాబిత పరిశీలన విషయమై ఏవిధంగా సహకరించాలని అనేది చర్చించారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో డోర్ టు డోర్ పరిశీలన జరుగుతుందని, అర్హత కలిగిన ఎవరైనా ఉంటే ఓటరుగా నమోదు చేయించుకునేందుకు చైతన్యవంతులను చేయాలని కోరారు. సమావేశంలో తహశీల్దార్ పి.వి.జి.కుమార్, కె.జయప్రకాష్, కె.జానకమ్మలతో పాటు రాజకీయ పార్టీల నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, ఎ. అబద్దం, జె.శ్రీను, పి. మూర్తి, తిరుమలరావు, వి. అప్పారావు (టీడీపీ) , కె.వి.ఎస్.ఎస్. శ్రీనివాసరావు, డి. తిరుమలేశ్వర్రావు, డి. మహేష్, డి.సాయిబాబు, శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు, ఎస్.నారాయణరావు(వైసీపీ) , ఎం.సత్యనారాయణ (సీపీఎం), కోసూరి శ్రీను (బీజేపీ ) తదితరులు పాల్గొన్న ఈసమావేశంలో డి.టి. నీరజ, ఎన్నికల డి.టి తాతాచార్యులు, బంగారు పాప, ఆర్.ఐ శివ ఉన్నారు.

## సి.ఐ అప్పన్నబాబును కలిసిన మత్స్యకార నాయకులు

నక్కపల్లి, జూలై 26, ప్రభాతవార్త



నక్కపల్లి సర్కిల్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జి. అప్పన్నబాబును నక్కపల్లి మండలం పెదతీనార్లకు చెందిన కొంతమంది మత్స్యకార నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నక్కపల్లి సర్కిల్‌కు సమర్ధవంతంగా పనిచేసే ఇన్‌స్పెక్టర్ రావడం మనందరి అదృష్టమంటూ ఆయన్ను సత్కరించారు. ఆయన్ను కలసిన వారిలో ఆ గ్రామ ఎంపిటిసి మేరుగ నాగేశ్వర్రావు, మత్స్యకార నాయకులు వాసుపల్లి శ్రీను, దేముడు తదితరులు ఉన్నారు.

**సి.ఐ అప్పన్నబాబును సత్కరించిన జెడ్పీటిసి కాసులమ్మ**

నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జి. అప్పన్నబాబును జెడ్పీటిసి గోసల కాసులమ్మ ఘనంగా సత్కరించారు. ఆమెతోపాటు మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వర్రావు, రేబాక సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, ఎజ్జల అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## ఆయుర్వేద వైద్యంతో పేదలు సేవే నా లక్ష్యం



**విలేకరుల సమావేశంలో డా॥జమాల్‌ఖాన్**

చింతూరు జూలై 26 ప్రభాతవార్త

ఆయుర్వేద వైద్యంతో పేద ప్రజలకు సేవచేటమే తన లక్ష్యమని చింతూరు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డా॥జమాల్‌ఖాన్ అన్నారు. ఇటీవల పాలిస్టిక్ మెడిసిన్ రిసెర్చ్ ఫౌండేషన ఆధ్వర్యంలో వరల్డ్ కాంగ్రేస్ ట్రెడిషనల్ మెడిసిన్ మహాసభ ఢీల్లీలో డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగింది. ఈ సభలో డా॥జమాల్‌ఖాన్‌కు రాష్ట్రీయ వైద్య సన్మాన్ అవార్డు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన బుధవారం చింతూరులో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 20సం॥ చింతూరు వలస వచ్చిన తనకు చింతూరుతో పాటు పరిసర ప్రాంతాల మీడియా,స్దానిక ప్రజలు అండగా నిలబడటంతో తాను ఈస్దాయికి ఎదిగానని, పేదలకు ,బడుగులకు సహాయ సహకారాలు అందిస్తూ తనకు వచ్చిన ఆయుర్వేద వైద్యంతో సేవచేస్తూ ఆయురారోగ్యాలు ప్రసాదించటమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఆయుర్వేత వైద్యంలో అంచెలంచెలుగా ఎదితి తన గ్రామం పేరు ఢీల్లీ స్దాయిలో తీసుకొని వెళ్ళటం తనకు ఎంతో గర్వంగా ఉందని, తండ్రి, తాతల నుండి నేర్చుకున్న వైద్యం నేడు తనకు ఎంతో ఉపయోగపడిందని ఆయన అన్నారు. నిరుపేదలకు ఫీజులు లేకుండా భోజనాలు పెడుతూ వైద్యం అందిస్తున్నాని, కరోనా కాలంలో ఎందరికో వైద్యం చేశానని, గత ఏడాది వరదలు సంభవిస్తె వేలమంది సర్వం కోల్పోయారని, అటువంటి వారికి తనవంతు సహాయంగా నాలుగు రాష్ట్రాల్లోని వేలమంది భాధితులకు సహాయసహకారాలు అందిజేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 11న ఢీల్లీలో తనను 600 మంది మద్య 11 దేశాల నుంచి వచ్చిన 3వ ప్రపంచస్దాయి మహాసభలో తనకు రాష్ట్రీయ వైద్య సన్మాన్ అవార్డు అందజేయటం జీవితంలో మర్చిపోలేనని ఆయన అన్నారు. దీనంతటికి ఈ ప్రాంత ప్రజలు, మీడియా చేసిన ప్రచారమేనని ఆయన అన్నారు.

**చింతూరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జమాల్‌ఖాన్‌కు సన్మానం**

ఢీల్లీలో 11 దేశాల ప్రతినిధులు పాల్గొన్న వేదికపై అవార్డు అందుకోని చింతూరు పేరును ఢీల్లీతో పాటు ప్రపంచ దేశాల్లో మారుమ్రోగేలా అవార్డు సాధించిన జామాల్‌ఖాన్‌కు చింతూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేఖరుల బృందం బుధవారం శాలువాతో సన్మానించింది. ఈ కార్యక్రమములో సీనియర్ విలేఖరులు చదవాడ విజ్‌కుమార్, మంత్రి సత్యానారయణ, యండి షౌకత్‌అలి, యస్.కె.మస్తాన్‌జాని, యం.బి.చారి, బి.నరేష్, షాజహాన్, దేముడు, మురళి, జీవన్, బి.శ్రీనివాస్. ఈశ్వరచారి, రియాజ్, శ్రీను, జీవన్, రామారావు,

## రవీంద్రభారతిలో కార్గిల్ విజయ దినోత్సవం

గాజువాక, జులై26, ప్రభాతవార్త.



గాజువాక చైతన్యనగర్ నందున్న రవీంద్రభారతి పాఠశాలలో బుధవారం కార్గిల్ విజయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ దినోత్సవం గురించి విద్యార్థులకు ప్రిన్సిపాల్ తెలుపుతూ 1999జులై 26న భారత సైన్యం పాకిస్థాన్ సైన్యం పై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ రోజు జరుపుతారని దాదాపు 60రోజుల పాటూ జరిగిన ఈ యుద్ధంలో 527మంది భారత సైనికులు అమరులయ్యారని తెలిపారు. ఈ వీరులులాగే మనం కూడా దేశానికి సేవ చెయ్యాలని విద్యార్థులకు చెప్పారు. కార్యక్రమంలో ఏజీఎం వంశీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నారుబడులలో పొడతెగులు యాజమాన్యం

**శాస్త్రవేత్తల బృందం క్షేత్రపర్యటన**

నక్కపల్లి, జూలై 26 ప్రభాతవార్త



ప్రస్తుత నారుమడులలో పాము పొడతెగులు తొలిదశలో ఉండటం గమనించినట్లుఎలమంచిలి వ్యవసాయ పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎఅప్పలస్వామిఅన్నారు. బుధవారం నక్కపల్లి పాయకరావుపేట మండలంలోని గుల్లిపాడు, డొంకాడగొడ్డిచెర్ల, నామవరం, మంగవరం గ్రామాలలోని వరినాడుమడులను శాస్త్రవేత్తలబృందం పర్యటించింది. ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ అప్పలస్వామి ఆధ్వర్యంలో వ్యవసాయశాఖసంయుక్తసహకారంతో వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్ బిసిటి కృషివిజ్ఞానకేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రామడుగు ప్రవీణ్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయఅధికారిణి వితులసిమణిలతో కూడిన బృందం ప్రస్తుత పంటలను పరిశీలించారు. వరినారుమడులలో అక్కడక్కడ గుంపులు గుంపులుగా నారుమడి చనిపోతుందని నారులాగిచూస్తేమొదలు కుళ్ళిపోయి ఎండిపోయినట్లుగా ఉంటుందని ఇది పొడతెగులు లక్షణమని రైతులకు వివరించారు. ఈతెగులు ఉదృతిపెరగకుండా నారుమడి కాపాడుకోవడం కోసం ప్రతిలీటర్‌నీటికి 2మిల్లీలీటర్లు చొప్పున హెక్సాకొనజోల్ మందును కలిపి ఒక ఎకరానారుమడికి కనీసం ఒకట్యాంకు పిచికారీ చేయడం ద్వారా తెగులును అదుపులో ఉంచవచ్చునని అన్నారు. ఇప్పటికే 15రోజులు దాటిన నారుమళ్ళలో అంబటికాడ, తుంగవంటిగడ్డిజాతికలుపుమొక్కలు ఉన్నాయని వీటి నియంత్రణకు బిస్‌ఫైరీబ్యాక్ సోడియం కలుప మందును ప్రతిపదిలీటర్ నీటికి 5మిల్లీలీటర్ల చొప్పున కలుపుకుని 5సెంట్లనారుమడిలో ఒక ట్యాంకు చొప్పున పిచికారీచేస్తే అన్నిరకాల కలుపుమొక్కలు చనిపోతాయని వరిమొక్కకు ఏమీకాదని అన్నారు. వరినారు ఎదుగుదల సరిగ్గా లేనిచోట 19-19-19 పొడిమందునులీటర్ నీటికి 5గ్రాముల చొప్పున కలుపుకుని ఒకసారి పిచికారీ చేయవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామరైతులతోపాటు సహాయవ్యవసాయ అధికారులు సత్యనారాయణ, సురేంద్ర, రాజేష్, రజిత, రుపియా తదితరులు పాల్గొన్నారు.

## హైమానేత్రాలయం ఆధ్వర్యంలో దేవవరంలో ఉచితకంటివైద్యశిబిరం

నక్కపల్లి, జూలై 26 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా నక్కపల్లిమండలం దేవవరంగ్రామంలో పాయకరావుపేట హైమానేత్రాలయం ఆరోగ్య శ్రీ ఇహెచ్ఎస్ సూపర్‌స్పెషాలిటీ కంటిఆసుపత్రివారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహించారు. వైద్యశిభిరంలో కంటిపరీక్షలలో భాగంగా కంటిసమస్యలనుగుర్తించి వాటికి తగినట్లుగా ఉచితంగా మందులు అందచేసారు. ఆపరేషన్ అవసరంఅయ్యేవారిని గుర్తించి ఆరోగ్యశ్రీద్వారా పాయకరావుపేటలోగల హైమానేత్రాలయం నందు ఉచితంగా ఆపరేషన్‌లు చేయడంతో పాటుగా 3రోజులకు సరిపడే మందులుఅలాగే ప్రయాణపు ఖర్చులు ఈప్రక్రియలో భాగంగా ఇవ్వడం జరుగుతున్నట్లుతెలిపారు. ఇప్పటికే 1600ఆపరేషన్‌లను హైమానేత్రలయం వైద్యాధికారిశివరాజప్రసాద్ సక్సెస్‌పుల్‌గా చేసినట్లు తెలియచేసారు. సర్పంచ్ గొర్లరాఘవకుమారి, మండలపరిషత్‌మాజీ ఉపాధ్యక్షులు గొర్లనరసింహామూర్తిచేతులమీదుగా ఉచితకంటివైద్యశిబిరంలో అవసరార్దులకుమందులను పంపిణీచేసారు.

## 'విధి'కై తప్పని తిప్పలు.. వైద్యసిబ్బంది అవస్థలు

**బురదలో కదలని అంబులెన్సు-కాలినడకనే గర్భిణీ తరలింపు**



కొయ్యూరు, జూలై26, ప్రభాతవార్త

మారుమూల గ్రామాలరోడ్లు పరిస్థితి రోజురోజుకూ మరింత అధ్వాన్నంగా తయారవుతోంది. కనీసం గర్భిణీలను, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నవారిని ఆసుపత్రులకు తరలించలేని పరిస్తితి ఏర్పడింది. ఇటీవల కాకులమామిడి గ్రామానికి చెందిన ఒక గర్భిణీని వై.రామవరం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో రోడ్డుమురదలో జీపు చిక్కుకుపోవడంతో బంధువులు ఆ గర్భిణీని మరొక ఆటోలో తరలించిన విషయం తెలిసిందే. మరలా బుధవారం మండలంలోని యు.చీడిపాలెం పిహెచ్‌సి పరిధిలోని ఉల్లిగుంట గ్రామానికిచెందిన గర్భిణీ చెదల రమాదేవిని ఆసుపత్రికి తరలించడానికి ఎఎన్ఎం తులసి, అంబులెన్సుడ్రైవర్ రామకృష్ణ, ఫీడర్‌అంబులెన్సుడ్రైవర్ విజయ్ తదితరులు అంబులెన్సుపై గ్రామంవెళ్లడానికి ప్రయత్నించగా, వర్షాలతో మురదమయమైన రోడ్డులో అంబులెన్సు ముందుకు కదలక చేసేదిలేక కాలినడకనే ఆ గర్భిణీని పిహెచ్‌సికి తరలించారు. ఇటువంటి పరిస్థితి మండలంలోని చాలా గ్రామాల్లో ఉంది. ప్రజాప్రతినిధులు ముందుగా రోడ్ల నిర్మాణాలపైనే దృష్టిసారించాలని, లేదంటే తమ కష్టాలు ఇలాగే కొనసాగుతూనే ఉంటాయని పలువురు మారుమూల గిరిజనులు, ఆ గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వసిబ్బంది వాపోతున్నారు.

## గాజువాకలో పవన్‌సాయి ఆటోకన్సల్టెన్సీ నిర్వాహకం

**రెండు నెలల వాయిదా చెల్లించలేదని ఓ ద్విచక్రవాహన దారున్ని సెల్లార్‌లో బంధించిన యాజమాన్యం**

**ఆరు గంటల పాటూ నరక యాతన**

**డయల్ 100కి కాల్ చేసిన బాధితుడు**



గాజువాక, జులై 26, ప్రభాతవార్త

వాయిదా పద్దతిలో ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసిన చోదకుడు రెండు నెలలకు సంబంధించి వాయిదా సొమ్ము చెల్లించలేదని గాజువాక పంతులుగారి మేడ సమీపంలోని పవన్ సాయి ఆటో కన్సల్టెన్సీ యాజమాన్యం గాజువాక హైస్కూల్ రోడ్డు ప్రాంతానికి చెందిన వ్యఇక్తని తమ కార్యాలయానికి పిలిపించి షోరూం కింద భాగాన సెల్లార్‌లో అతన్ని బంధించి తాళం వేశారు. కొద్ది రోజుల్లో వాయిదా సొమ్ము చెల్లిస్తానని మొరపెట్టుకున్నా యాజమాన్య ప్రతినిధులు వినకుండా అతన్ని బంధించారు. చేసేది లేక తన మొబైల్ నుండి డయల్ 100కి కాల్ చేయగా రంగంలోకి దిగిన గాజువాక పోలీసులు అతన్ని సెల్లార్లో నుంచి బయటకు తీసుకొచ్చారు. సుమారు 6గంటల పాటూ నరకం చూసానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. పవన్‌సాయి కన్సల్టెన్సీ లాంటి యాజమాన్యాల పై తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండు చేస్తున్నాయి.

## గురుకులాల్లో ఉపాధ్యాయ, అధ్యాపక ఖాళీ పోస్టులు



**గిరిజన నిరుద్యోగులచే భర్తీ చేయాలి**

**ఉత్తర్వులు తక్షణమే నిలుపుదల చేయాలి**

**టిడిపి రాష్ట్ర ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం**

పాడేరు, జూలై 26, ప్రభాతవార్త

గురుకుల కళాశాల్లో ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టుల భర్తీకి విడుదల చేసిన ఉత్తర్వులను తక్షణమే నిలుపుదల చేయాలని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ కు వినతి పత్రంఅందజేసినట్టు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం తెలిపారు. గురుకులాల్లో కళాశాల్లో ఉపాధ్యాయ, అధ్యాపకుల ఖాళీ పోస్టులు భర్తీ నిమిత్తం విడుదల చేసిన ఉత్తర్వుల్లో ఎస్సీ, బిసి, ఒసి అభ్యర్ధులను కూడా ఆహ్వానిస్తూ ఉత్తర్వులు విడుదల చేయడంతో గిరిజన ప్రాంతంలో ఉన్న అర్హత కలిగిన గిరిజన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరగనుందని కావునా గిరిజనేతరులకు గురుకుల ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టుల్లో అవకాశం కల్పించకుండా గిరిజన నిరుద్యోగులతో గురుకులాల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం కోరారు.

## భార్య మృతికి కారణమైన భర్తకు ఏడేళ్ళ జైలు శిక్ష

**రెండు వేల రూపాయలు జరిమానా**

**చోదవరం సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ తీర్పు వెల్లడి**

పాడేరు, జూలై 26, ప్రభాతవార్త

పిల్లలు పుట్టలేదంటూ తరుచూ వేధిస్తూ మానసిక క్షోభకు గురిచేస్తూ జీవితంపై విరక్తితో భార్య ఉరిపోసుకుని ఆత్మహత్యకు కారణమైన భర్తకు ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ చోడవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ తీర్పు ఇచ్చారని పాడేరు పోలీస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ స్థానిక విలేకరులకు తెలియజేసారు. సిఐ సుధాకర్ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హుకుంపేట మండల కేంద్రంలో ఉంటున్న పడమట లక్ష్మణరావు కు మాధవి అనే యువతితో వివాహం జరిగింది. అయితే వివాహం జరిగి కొన్ని సంవత్సరాలు అవతున్నా మాధవికి పిల్లలు పుట్టకపోవడంతో భర్త లక్ష్మణరావుతో పాటు కుటుంబ సభ్యులు మాధవిని వేదించడంతో పలురకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ వస్తున్నారు. అయితే భర్త వేధింపులను గ్రామ పెద్దలకు ఫిర్యాధు చేసినా భర్త లక్ష్మణరావు పట్టించుకోకుండా భార్య మధవిని శారీరకంగా ,మానసికంగా ఇబ్బందులు పెడుతూ పిల్లలు పుట్టకపోవడంతో తరుచూ వేధిస్తూ ఉంటూ వస్తున్నాడు. దీంతో భార్య మాధవి మానసిక క్షోభకు గురై జీవితంపై విరక్తి చెంది 2021 సంవత్సరం ఫిబ్రవరి 8వ తేదీన ఇంట్లో ఉరిపోసుకుని ఆత్మ హత్య చేసుకుని మృతి చెందింది. దీంతో మాధవి తల్లిదండ్రులు భర్త వేదింపులు తాళలేక తమ కుమార్తె ఉరిపోసుకుని మృతి చెందిందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ సంఘటనపై సిఐ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ సీటువేసి పడమట లక్ష్మణరావు నేరం చేసినట్టు రుజువు కావడంతో చోడవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ సాక్షులను విచారించి నేరం రుజువుకావడంతో లక్ష్మణరావుకు ఏడు సంవత్సరాలు జైలు శిక్ష తో పాటు రెండు వేల రూపాయలు జరిమానా విధించినట్టు సిఐ సుధాకర్ తెలిపారు. ఈ కేసును ప్రభుత్వం తరుపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేచలపు వెంకటరావు వాదించారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

గాజువాక, జులై26, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధి వడ్లపూడి నిర్వాశిత కాలనీ వడ్లపూడి పెట్రోల్ బంక్ వెనుక నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులు బుధవారం స్దానిక కార్పొరేటర్ బొండా జగన్నాధం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత తప్పనిసరిగా పాటించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్‌పెక్టర్ నాయుడు, స్దానిక నాయకులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ వితరణ.. 100 మంది గర్భిణీలు, తల్లులకు ప్రోటీన్ పౌడర్, ఐరన్ టానిక్ పంపిణీ

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త



రోటరీ క్లబ్ విశాఖపట్నం సౌత్ ఆధ్వర్యంలో అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో గర్భిణీలు తల్లు ప్రోటీన్ పౌడర్, ఐరన్ టానిక్ పంపిణీ చేయడం జరిగింది. గర్భిణులకు పౌష్టికాహార లోపమువలన వచ్చే ఇబ్బందులను దృష్టిలో వుంచుకొనిఆహారపుకారిత పౌరులు మన పుడమి మీదకు రావడానికి కారకులు అయిన తల్లుల అందరికీ మన రోటరీ తరుపున సహాయం చేయడం చాలా ఆనందంగా ఉందని క్లబ్ ప్రెసిడెంట్ ఉమా మహేశ్వరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహాయం చేసిన గనిసెట్టి ఉమా మహేశ్వరావుకి క్లబ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. క్లబ్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరెడ్డి, ఆర్ వి రాజశేఖర్, కిషోర్ కుమార్, రమేష్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## ఆకాష్ బైజూస్ అత్యంత ప్రతిష్టాత్మక జాతీయ టాలెంట్ హంట్ పరీక్ష యాన్‌తే ప్రారంభం

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త



ఆకాష్ ఇన్స్టిట్యూట్ జాతీయ స్కాలర్‌షిప్ పరీక్ష 10, ఇంటర్ తరగతి విద్యార్థుల కోసం అక్టోబర్ 7 నుంచి 15 మధ్య ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహించబడుతుం దని ఎంత్ రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది. ఎంత్ ఆన్‌లైన్ అన్ని పరీక్ష రోజులలో 10 గంటల నుంచి 9 గంటల మధ్య నిర్వహించబడుతుంది. ఆఫ్‌లైన్ పరీక్షలు దేశవ్యాప్తంగా ఆకాష్ బైజూస్ 315 కేంద్రాలలో అక్టోబర్ 8 మరియు 15, 2023లో రెండు షిఫ్టులలో 10.30 గంటల నుంచి 11.30 వరకు మరల 4 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించబడతాయి. విద్యార్థులు తమకు అనుకూలమైన ఒక గంట స్లాట్‌ను ఎంచుకోవచ్చు. ఎంత్ మొత్తం 90 మార్కులతో ఒక గంట పరీక్షగా ఉంటుంది. ఆన్‌లైన్ పరీక్ష ప్రారంభానికి మూడు రోజుల ముందు, ఆఫ్‌లైన్ పరీక్షకు ఏడు రోజుల ముందు వరకూ తమ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించవచ్చు. పరీక్ష రుసుము ఆఫ్‌లైన్ మోడ్‌కు ఐఎన్ఆర్ 100, ఆన్‌లైన్ మోడ్‌కు ఉచితం నమోదు చేసుకోవచ్చు. వంద శాతం స్కాలర్‌షిప్‌లు అందించబడతాయి. 700 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించబడతాయి. గతేడాది 16.5 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాసి రికార్డు సృష్టించారు వైజాగ్ ఆకాష్ బైజూస్ బ్రాంచ్‌లో లాంఛనంగా సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్, ఏరియా బిజినెస్ హెడ్ పింకు ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఈశ్వర్‌ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ రాజేశ్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జాతీయ స్థాయి పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మందుబాబులకు జరిమానాలు

ఆరిలోవ, జూలై 26, ప్రభాతవార్త



ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు గత వారం రోజులుగా హనుమంతవాక జంక్షన్, జోడు గుళ్ళపాలెం తదితర ముఖ్య కూడళ్ళల్లో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 40 మంది మందుబాబులకు స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ అండ్ సెకండ్ క్లాస్ ఎక్సైజ్ కోర్టులో బుధవారం హాజరుపరచగా సెక్షన్ 185 ఎం.వి. ఎక్ట్ ప్రకారం 46,500 రూపాయలు జరిమాన విధించినట్లు ట్రాఫిక్ ఎస్.ఐ ఆర్.వి.హెచ్.ఎన్.వి.కుమార్ తెలిపారు.

## ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చినవారికి ఉచితంగా ప్లాట్ల రిజిస్ట్రేషన్

**-గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్**

అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త



పాపాయపాలెం గ్రామంలోని సంతపాలెంకు చెందిన 75 మంది 2020 సంవత్సరంలో ల్యాండ్‌పూలింగ్‌లో భూములు ఇచ్చారు. వారికి కోడూరుగ్రామంలో ప్రత్యామ్నాయ స్థలాలు ఇస్తున్నామనిఈ స్థలాలు రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయిస్తామని రాష్ట్రపరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియచేసారు. అనకాపల్లి మండలం కొండుపాలెం, సంతపాలెం, పాపయ్యపాలెం గ్రామాల్లో బుధవారం జరిగిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొని లబ్దిదారులకుసంక్షేమ పథకాలను అందచేసారు. ప్రతి ఇంటికి వెలబ్బ మంజూరైనసంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందచేసారు. ఈ గ్రామాలో ముఖ్యంగారోడ్లు,కాలువలు,విద్యుత్ సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కొన్నిప్రాంతాల్లో స్పీడ్‌బ్రేకర్లు నిర్మించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని అక్కడి ప్రజలు మంత్రినిఅభ్యర్థించారు.అలాగే పాపాయపాలెం అమ్మవారి ఆలయం వద్ద ఉన్న గృహాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని అక్కడి మహిళలు మంత్రిఅమర్నాథ్‌ను కోరారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిచి ఆప్రాంతంలో బోర్వెల్ ఏర్పాటుచేయమని ఆదేశాలుజారీచేసారు. ఇదేగ్రామంలో అక్కడక్కడ పూర్తిగా రోడ్లు సౌకర్యం లేదన్న విషయంతెల్సుకున్న మంత్రి అమర్నాథ్ రెవెన్యూ అధికారులను పిలిపించి ఆయా ప్రాంతాల్లో సర్వే చూసి, ప్రభుత్వ భూమి ఎంత ఉందో నిర్ధారించుకుని రోడ్లు వేయాలని ఆదేశించారు. ఈ గ్రామంలో 18.31 లక్షల రూపాయలతో నాడు-నేడు కింద అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఆ పాఠశాలలో చిన్నారులు ముఖ్యమంత్రి అందచేస్తున్న పథకాలను అనర్గళంగా చెప్పడంతో మంత్రి అమర్నాద్ పిల్లలను అభినందించారు. అధేవిధంగా కొంతమంది మంత్రి వద్ద తమ వ్యక్తిగత సమస్యలను తెలియచేయగా ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అమర్నాథ్ మాట్లాడుతూ గ్రామాలలో గతంలో ఎన్నడూ లేని విధంగా మౌళిక సదుపాయాలు కలి ్పస్తునానమని చెప్పారు. అలాగే ముఖ ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాల వలన రాష్ట్రంలో పేదరికం చాలా వరకు తగ్గిందని ఆయన చెప్పారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి తీసుకోలేని చారిత్రాత్మక నిర్ణయాలు సిఎంజగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్నారని, ఇవిరాష్ట్ర ప్రజల జీవితాలలో ఆనందాన్ని నింపుతున్నాయని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

## మారుమూల గ్రామమైనా..మండల కేంద్రమైనా..!

**అభివృద్ధే వైసిపి ప్రభుత్వ లక్ష్యం -బూదరాళ్ల 'సురక్ష'లో ఎంపిపి రమేష్**

కొయ్యూరు, జూలై26, ప్రభాతవార్త



మారుమూల గ్రామమైనా, మండలకేంద్రమైనా ప్రాంతబేధం లేకుండా అభివృద్ధిచేయడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి బడుగు రమేష్ పునరుద్ఘాటించారు. బుధ వారం మండలంలోని మారుమూల బూద రాళ్లగ్రామ సచివాలయం పరిధిలో జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, హాజరైన ఎంపిపి రమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, పిఎసిఎస్ చైర్మన్ సుమర్ల సూరిబాబు, వైసిపిసీనియర్‌నేత గాడిసత్య నారాయణ, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, మండల సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, వార్డుమెంబర్ సాగినసంజీవ్ తదితరులు ముందుగా జనరేట్‌చేసిన 1545మందిలో 1349మందికి వివిధ ధృవపత్రాలను అందజేసారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ మారు మూల గ్రామాలను సైతం అభివృద్ధిపధాన నడిపించాలన్న ధ్యేయంతో మండలంలోని ఎం.భీమ వరం, యు.చీడిపాలెం, అంతాడ, బూదరాళ్ల వంటి మారుమూల గ్రామపంచాయితీల్లోని గ్రామాల్లో సైతం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి, అక్కడ సమస్యలను తెలుసుకోవడం జరి గిందన్నారు. మండలకేంద్రప్రజలకు ప్రభుత్వం నుండి ఎటువంటి సేవలు అందుతున్నాయో? మారు మూల గ్రామాలప్రజలకు సైతం అవే సేవలు అందాలన్న సదుద్ధేశ్యంతో గ్రామసచివాలయవ్యవస్థను సిఎం జగన్ అమల్లోనికి తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో వ్యవస్థ చిన్నది, ప్రజావసరాలు ఎక్కువగా ఉండటంతో ప్రజలకు సకాలంలో సేవలు అందేవికావని, అయితే ఇప్పుడు గ్రామసచివాలయ, వాలంటీర్ వ్యవస్థలవలన ప్రజలముంగిటకే ప్రభుత్వసేవలు వస్తున్నాయన్నారు. నవరత్నాలపేరుతో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం మరే ప్రభుత్వం చేపట్టలేదన్నారు. ఎటువంటి వివక్షకు తావు లేకుండా అర్హులందరికీ సంక్షేమం అందిస్తున్న ఏకైకప్రభుత్వం వైసిపి అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ ఒక చరిత్రగా అభివర్ణించారు. అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కాఇళ్లు మం జూరుచేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డీ ఆర్‌పి నాయుడు, వైసిపినేత పొట్టికపోతురాజు, చీడిపాలెంసర్పంచ్ నత్తూరుసోమన్నదొర, పొత్తూరుతాతారావు, కాళ్లవనంబాబు, కోడారాజు, ఉల్లి రామ్మూర్తి, తిరుపతి,నారాయణ, సచివాలయకార్యదర్శి శ్రీను, రెవెన్యూసిబ్బంది, గ్రామసచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కార్బన కాలుష్యాన్ని ఇంధనంగా మార్చవచ్చు

**గీతంలో ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ సూర్యప్రకాష్**

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త



పరిశ్రమలు వాహనాలు నుంచి నిత్యం వెలువడే కర్బన్ కాలుష్యం నుంచి ఇంధనాన్ని తయారు చేసుకుని ప్రపంచ ఎదుర్కొంటున్న గ్రీన్ హౌష్ వాయువలు సమస్యలకు చెక్ చెప్పవచ్చునని ప్రపంచ ప్రఖ్యాతి రసాయన శాస్త్రవేత్త అమెరికాలోని లాస్ ఏంజల్స్ లో గల లాకర హైడ్రోకార్బన్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి కె సూర్యప్రకాష్ వెల్లడించారు. నోబుల్ బహుమతి గ్రహీతలతో కలిసి మీధేవ ఎకానమీ పై ప్రఖ్యాత గ్రంధాల రచనలో పాలు పంచుకున్న ఆయన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్బన సమస్యకు కార్బన్ తో పరిష్కారం మీథేస్ ఎకానమీ అనే అంశంపై ప్రసంగించారు. ప్రపంచ పారిశ్రామిక విప్లవం తరువాత కర్బన్ ఉద్యారాల శాతం క్రమేపి పెరిగి నేడు మానవాళి మనుగడకే ముపుపగా పరిణమించిందన్నారు. మరో వైపు సహజ వనరులను ఇంధనం కోసం వాడటం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతిని చమురు వాయి వనరులు అడుగంటుతున్నాయన్నారు. సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగ శాతం పెరుగుతున్న శక్తి అవసరాలను తీర్చలేదన్నారు. ఈనేపథ్యంలో కాలుష్యకారక కార్బన్ వాయివునుంచి ఇంధన తయారు చేసే తమ పరిశోధనలు తృలితాలను ఇచ్చాయని ఆయ వెల్లడించారు నీరు సౌరశక్తిని ఉపయోగించి కార్బన్ డయాక్సైడ్ వాయవు నుంచి మిధనాల్ ను తయారు చేయడం ఇంధనంగా వాడుకోవడం గురించిన సాంకేతిక అంశాలు వివరించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం అధ్యక్షతను జరిగిన ఈ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీస్ ప్రొపెసర్ కె ఎస్ కృష్ణ, ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ విభాగం డైరెక్టర ప్రొఫెసర్ జి వి ఆర్ శర్మ ఇన్చిర్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి తదితరులు పాల్గొన్నారు.

## రస హృదయాలను తాకిన మధుర స్వరాలు

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త



ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ విశాఖ సకల కళాకారుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కే ంద్రంలో ప్రత్యేక సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఇందులో ఎం త్రినాధరావు, ఎం రమణీ, కె లోకేష్ లక్ష్మి స్వరూప, బంగారాజు, సావిత్రి, రారారావు వానలక్ష్మి, పెమ్మరాజు రామ్, నూకల రామ నరసింహం, జగదీష తదితరులు కొత్త పాత పాటలు పాడి ప్రేక్షకులును ఆకట్టుకున్నారు. తొలుత వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమల రావు మాట్లాడుతూ కళలతో అందర్నీ వినోదన్నా పంచుతున్న కళాకారులను ప్రభుత్వాలు జీవన ఉపాధి కల్పించాలని కోరారు. సాంస్కృతిక రాజధానిగా ఖ్యాతి గాంచిన విశాఖలో కళాకారులంతా ఐక్యమత్యం తో ముందుకు రావాని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాసంసథల ప్రతనిధులు ఫణిస్వామి, జెఎం ఆర్ నెహ్రూ మెలోడీ సత్యనారాయణ, ఎమ్మెస్, మాధవ, వైవీ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ నాగజగదీష్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, ముఖ్యనేతలు -భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ములు**

అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జిల్లాఅధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీష్ జన్మదినవేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం పెంటకోట కన్వెన్షన్ హాల్లో వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో, సభ్యులు,మాజీ మంత్రివర్యులుచింతకాయల అయ్యన్నపాత్రుడు, నాగజగదీష్‌ను గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీలో అంకితభావంతో పనిచేస్తూ కార్యదీక్షతో, ఉన్ననేతగా జగదీష్‌ను కొనియాడారు. జిల్లాలో అందరినీ కలుపుకుంటు పార్టీప్రతిష్టకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూ సమస్యలపై పోరాడుతున్నారన్నారు.చంద్రబాబునాయుడు ఆదేశాలుకనుగునంగా ఎప్పటి కప్పుడు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. రానున్నరోజుల్లో జగదీష్‌కు మంచి భవిష్యత్ ఉందన్నారు. మాజీ మంత్రి బండారుసత్యనారాయణమూర్తిమాట్లాడుతూ కార్యకర్తలకు గుర్తి ంపు ఉంటుందని అనడానికిజగదీష్ ఎమ్మెల్సీ పదవేనని ఆయన అన్నారు. ఎమె ్మల్యే గణబాబు మాట్లాడుతూ తన తండ్రి ఎంపిగా ఉన్నప్పుడుజగదీష్ ఒక కార్యకర్తగా ఎనలేని, కృషి చేసారన్నారు. మున్సిపల్‌కౌన్సి లర్‌గా, మున్సిపల్ విపక్షనేతగా కాంగ్రెస్ విధానాల పట్లపోరాటాలుచేసారు. శాసనమండలి నేతగా వైసిపి విధానాలపై పోరాడారని ఆయన కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీస్ మాట్లాడుతూ పార్టీకోసం ఎంతో అంకితభావంతో పనిచేసానని, పార్టీకూడా నన్ను అంతేగౌరవించిందన్నారు.రానున్న ఎన్నికల్లో అనకాపల్లి జిల్లాలో అన్నిస్థానాలు గెలపునకు కృషిచేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే పీలాగోవింద సత్యనారాయణ, పివిజికుమార్,ప్రగాడ నాగేశ్వరరావు, గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదు, బొలిశెట్టి శ్రీనివాసరావు, సబ్బవరం గణేస్, సాలాపు మోహన, కోట్ల రామకృష్ణ, నమ్మిరామారావు, అధికసంఖ్యలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధారాలు ఉంటేనే ఓటు తొలగింపు

**-జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ -బిఎల్‌ఒతో వాలంటీర్లు, పార్టీ నాయకులు వెళ్ళరాదు**

అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త



ఓటును తొలగించాలంటే స్పష్టమైన పూర్తిఆధారాలు ఉండాలని జిల్లా అదనపు ఎన్నికల అధికారి, డిఆర్ఒ పి.వెంకటరమణ తెలిపారు. బుధవారం కలెక్టర్‌కార్యాలంలో నిర్వహించినరాజకీయ పార్టీలసమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్‌స్థాయి ఏజెంట్ ఖచ్చితంగా ఆ బూత్‌లో ఓటరై ఉండాలన్నారు. బిఎల్ఒ వెంట రాజకీయ పార్టీల వాళుళ, వాలంటీర్లు వెళ్ళరాదన్నారు. ఓటు రద్దుచేయడానికి కుటుంబ సభ్యుల సంతకంతో ఫారమ్7 తప్పక తీసుకోవాల న్నారు. నోటీసు సంబంధిత ఇంటికి,సచివాలయంలో అంటించడం జరుగుతుందన్నారు. ఆధార్ నెంబర్ లేకపోయినా నివాసమున్న చోట బ్యాంక్‌ఎకౌంట్,గ్యాస్‌నెంబర్,ఎలక్ట్రిక్ బిల్లు మొదలైన వాటితో ఓటు నమోదుచేసుకోవచ్చన్నారు. పట్టణాల్లో అపార్ట్‌మెంట్ డోర్‌నెంబర్‌కుసంబంధించి వివరణ ఇస్తూ డోర్‌నెంబర్ తర్వాత 1ఎ, 1డి క్రమంలో ఇళ్ళను జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సూపరింటెం డెంట్ లక్ష్మీదేవి,డిటిరవికుమార్, రాజకీయపార్టీల ప్రతినిధులు గొర్లెసూరిబాబు (వైఎస్సార్సీపి) ఎస్‌వివి రామచంద్రరావు (బిఎస్పీ) బొలిశెట్టిశ్రీనివాసరావు (టిడిపి) కొణతాల హరినాధబాబు (ఆమ్ ఆద్మీ) డి.సంతోష్ (కాంగ్రెస్) సి.నాగేశ్వరరావు (బిజెపి) తదితరులు పాల్గొన్నారు.

## అలసత్వం వహిస్తున్నారు

**-బిఎల్ఒ ఓటరు వెరిఫికేషన్ పక్షపాతం లేకుండా జరపాలి**
**-అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కి లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద**

అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త



అనకాపల్లి నియోజక వర్గంలో నేటికి ఓటరు వెరిఫికేషన్‌లో పాల్గొనని బిఎల్‌ఒలపై చర్యలు తీసుకోవాలని మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్య నారాయణ డిమాండ్ చేసారు. అనకాపల్లి నియోజకవర్గంలో 0,0-0,00 వంటి డోర్ నెంబర్లపై 2640 ఓట్లు నమోదు దారుణం అన్నారు. నియోజకవ్గంలో 20మందిబిఎల్‌ఒలు విధులలో అలసత్వం వహిస్తున్నారని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, వారిస్థానంలో ఇతరులను నియమించాలని కోరారు. ఈ రోజు 'అనకాపల్లి' జిల్లాకలెక్టర్‌కు ఆయన లేఖరాసారు. బిఎల్ఒ ఓటరు వెరిఫికేషన్ పక్షపాతం లేకుండా జరపాలని కోరారు. 21.7.23 నుండి 21.8.23 వరకు 30 రోజులపాటు ఓటరు వెరిఫికేషన్ చేయా లని చెప్పినప్పటికి అనకాపల్లి నియోజకవర్గంలో కొంతమందిబూత్‌లెవల్ ఆఫీసర్ (బిఎల్ఒ) అలసత్వం వలన నేటికి బూత్‌లలో వెరిఫికేషన్ ప్రారంభం కాలేదన్నారు.ఉదాహరణకు నియోజకవర్గంలోని బూత్ నెంబర్ 119, 120, 121,122,123,111,112,153,184,ల బిఎల్‌ఒలు ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ ఇంకా ప్రారంభించలేదన్నారు. వాస్తవానికి ఎక్కడా కూడా 0-0 అనే నెంబర్ గల గృహాలు లేవని టిడిపి కార్యకర్తలు నిర్వహించిన సర్వేలో తేలిందని,కానీ వేలాది ఓట్లు 0డోర్‌నెంబర్‌పై నమోదు అయ్యాయని అన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీనాయకులు కొణతాల శ్రీనివాసరావు, పచ్చికూర రాము,కర్రిబాబీ, తలారి కాశీ నాయుడు, నందారపు సూరిబాబు, గంగా శ్రీను, రాకోటిఅప్పారావు, కరణంరమణ, గంటా సత్యరామకృష్ణ, పట్నాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలన ఓ నూతన అధ్యాయంకి శ్రీకారం అంటున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి నియోజక వర్గం పద్మనాభం మండలం అయినాడ నేరళ్ళవలస పంచాయితీ లలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముత్తంశెట్టి శ్రీనివాసరావు జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలని పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి గెలిచాక నవరత్నాలతో పాటు చాలా సంక్షేమ పథకాలు పెట్టి వాటిని ఎలాంటి మధ్య వర్తిత్వం లేకుండా ప్రజలకు నేరుగ ఆఅందించి పేదలు కళ్ళలో ఆనందం చూసి పాలనలో నూతన విప్లవానికి మార్పు తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అందించిన ఆ పాలనతో ఇంకా సంతృప్తి చెందక నేడు జగనన్న సురక్ష అనే కార్యక్రమంకి రూపకల్పన చేసి అర్హత ఉన్న ఆ ఒక్క శాతం లబ్ధిదారు కూడా పథకాలు అందకుండా ఉండకూడదని ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వాలంటీర్లు అధికారులను సచివాలయం సిబ్బంది ని నేరుగా మీ వద్దకే పంపి మీ సమస్యలను గుర్తించి 11రకాల సర్టిఫికేట్లు అందింవ్వడం జరుగుతుంది ఇలాంటి మంచి పాలన మీకు మరల అందించాల్సిన్నదే జగనన్న ఆలోచన మీకు తెలుసు గత పాలనకు జగనన్న పాలనకు మధ్య తేడా ఉందో అని మీకు అన్నం పెట్టే జగనన్న కావాలి గాని సున్నం పెట్టే గత పాలకులు లాంటి వారు కాదు కనుక పేదలు సంతోషంగా బ్రతకాలి అంటే మళ్ళీ మీరంతా అభిమానాన్ని వైసీపీ పార్టీపై చూపి 2024లో జగనన్న ని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పద్మనాభం మండలం వైసీపీ శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్న వార్డు సచివాలయాం కన్వినర్లు గృహసారథులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దైనందిక జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలి

**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం - పశ్చిమ నియోజకవర్గం ఆడారి ఆనంద్‌కుమార్**



విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 60వ వార్డు జవహర్ నగర్‌లో ప్రతీజీ పిరమిడ్ స్పిర్చువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భానుసన్ రైస్ పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని వైఎస్ ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వ యకర్త ఆడారి ఆనంద్ కుమార్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మన దైనిందిక జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని ఆయన సందర్భంగా అభిప్రాయపడ్డారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. యోగాతో ఏకాగ్రత మనశ్శాంతి కలుగుతుందని ఈ సందర్భంగా ఆన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీధర్, బద్రీనాథ్, వార్డు నాయకులు బల్లా లక్ష్మణ్‌రావు గుండమ్మ నాగేశ్వరరావు, అంగ రాంప్రసాద్ పిల్లా కనబాబు రావు నరేష్, హరీష్, బొగవెల్లి నాగభూషణం, మల్ల ధనలత, 63వ వార్డు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు

ఆరిలోవ, జూలై 26, ప్రభాతవార్త



గత మూడు రోజులుగా విశాఖ జిల్లాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా అన్ని పాఠశాలలకు జిల్లా కలెక్టర్ మల్లికార్జున అదేశాలు మేరకు గురువారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధి కారిణి ఎల్.చంద్రకళ తెలిపారు. ఎట్టి పరిస్థితిలో పాఠశాల యాజమన్యం స్కూలు తెరిచినట్లేయితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వివేకానంద సంస్థలో నిరుపేదలకు పాదరక్షలు పంపిణీ

**-వస్త్రాదానం, అన్నదానం**



జగదాంబ, జూలై 26,ప్రభాతవార్త

స్వర్గీయ చోడిపిల్లి కృష్ణవేణి జ్ఞాపకార్థం వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్. సిఎంఎ జహీర్ అహ్మద్ పేదలకు వివేకా నంద సంస్థఆధ్వర్యంలో పేదలకు పారా గాన్ పాదరక్షలను పంపిణి చేసారు అనం తరం అన్నసమారాధన నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ వివేకానంద సంస్థ ఎల్లప్పుడూ నిత్యాన్నదానం, వస్త్రదానం నిర్వహిస్తుంటారని, ఈరోజు నిరుపేదలకు పాదరక్షలు పంపిచేయడం కూడా ఒక గొప్ప సేవా కార్యక్రమం అని కొనియాడారు. చోడిపిల్లి అప్పారావు, సంస్థ అధ్యక్షులు అప్పారావు,సభ్యులు సత్తిబాబు, పైడిరాజు,కొండ, ఈశ్వరరావు,దానయ్య, త్రినాధరావు, లక్ష్మణరావు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి

**-సంఘం అధ్యక్షుడు భయ్యా శ్రీనివాస్‌కు సత్కారం**

జగదాంబ,జూలై 26,ప్రభాతవార్త



నగరంలోని ద్వారకానగర్ పౌరగ్రంథా లయం కాన్ఫరెన్స్ హాల్లో 'పాటే మీ,మా ప్రాణం' సంగీతసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని అలరించింది. సంస్థ గాయనీ, గాయకులు పలు సినీ గీతాలను మధురంగా ఆలపించారు. ముందుగా వినాయకుడి చిత్రపటానికి సన్‌మూర్తి, భయ్యాశ్రీనివాస్, వెంకటేష్‌మాస్టార్, ఫణిస్వామి పూలమాలలు వేసి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గాయకులు వాగులాపల్లివెంకటేశ్వరరావు, జగదీశ్వరరావు తదితరులు గాయనీమణులతోకలిసి పలు సినీ గీతాలు ఆలపించారు.ఈ సందర్భంగా విశాఖ గాయనీ, గాయకుల సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు భయ్యాశ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు.

## అప్పన్నబాబును కలసిన వేంపాడు టీడీపీ నాయకులు



నక్కపల్లి,జూలై26,ప్రభాతవార్త

నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అప్పన్నబాబును మండలంలోని వేంపాడుకు చెందిన టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు. ఆయన్ను కలసిన వారిలో ఆ గ్రామ ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, ఎంపిటిసి కుంచే మధు, పల్లా రాంబాబు, దారబాల నర్సింహమూర్తి తదితరులు ఉన్నారు.

## సత్వర న్యాయంకోసం మానవ హక్కుల కోర్టులను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలి

**రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్**

జగదాంబ, జూలై 26,ప్రభాతవార్త



సత్వర న్యాయంకోసం మానవ హక్కుల కోర్టులను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం విజయనగరానికి సంబంధించిన హ్యూమ న్‌రైట్స్ కౌన్సిల్ డిఫెండర్ల సమావేశం స్థానిక రైల్వే ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించారు. రానున్న కాలంలో విజయనగరం జిల్లాలో మానవ హక్కుల కోసం ఎలాంటి యాక్టివిటీలు చేయాలి, ఎలా ప్రజలకు మానవ హక్కులపట్ల అవగాహన కల్పించాలి అనే అంశంపై విజయనగరం టీమ్‌తో మంత్రి శ్యామ్ ప్రసాద్ సమావేశం న్విహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుండి 21 వరకు పౌరులకు స్వేఛ్చా సమానత్వం జీవించే హక్కు తదితర హక్కులు ఉన్నప్పటికీ హక్కులు ఉల్లంఘన యధేచ్ఛగా స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తికావస్తున్న దేశంలో పేదరికం, నిరక్షరాస్యత, కులమత వివక్షత విభేధాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక ్యం చేశారు. గ్రామీణ గిరిజనప్రాంతాల్లో విద్య, వైద్యసౌకర్యాలు పైరులందరికి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమ య్యాయని శ్యామ్‌ప్రసాద్ ఆరోపించారు. పాలకుల దోపిడీతో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలుదేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ఉన్నాయని ఇప్పటికీ అందరికి ఉపాధి, నివాసాలు లేవన్నారు. గ్రామీణ ఆదివాసీ ప్రాంతాల నుండి వలసలు ఉన్నాయని అన్నారు. మానవ హక్కుల కౌన్సిల్ నుండి పౌరుల హక్కులు, భాధ్యతలు చట్టలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.అవినీతి,పదవీ వ్యామోహాలకు మనదేశానికి శాపంగా మారిందని మంత్రిశ్యామ్ ప్రసాద్ అన్నారు.అందరికీ న్యాయం జరగాలంటే ప్రజా ప్రతినిధులకు అర్హతలు ఉండాలన్నారు. సత్వర న్యాయం కోసం మానవ హక్కుల కోర్టులను ఏర్పాటు చేయాలని మంత్రి శ్యామ్‌ప్రసాద్ విజ్ఞప్తి చేసారు.ఈ సమావేశంలో మానవ హక్కుల కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు ప్రసాద్, రావాడ నాయుడు, కొరుప్రోలు సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి 28న విశాఖపట్నం రాక

పాడేరు, జూలై26, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఈ నెల 28న విశాఖలో జరగనున్న ఉత్తరాంధ్ర జోనల్ సమావేశంకు మొదటిసారి అధ్యక్షురాలుగా అయినా తరువాత వస్తున్న సందర్భంగా ఎయిర్ పోర్ట్ నుండి భారీ కాన్వాయ్‌తో జిల్లా పార్టీ కార్యాలయంకు చేరుకోనున్నారని కావునా అల్లూరి జిల్లా నుండి అధిక సంఖ్యల్లో బిజెపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని బిజెపి అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు పేర్కొన్నారు. 28న ఉదయం 7గం.కు చేరుకునే విధంగా రావాలని సమావేశం రావాలనీ జిల్లా ఆఫీస్ బేరర్స్, పై స్థాయి బాధ్యత ఉన్నవారు అనగా వివిధ మోర్చలు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర నాయకులు తప్పక జోనల్ మీటింగ్‌కు హాజరు కావాలని రాజారావు కోరారు. పై కార్యక్రమం విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా కమిటీ తరపున రాజారావు విజ్ఞప్తి చేశారు.

## ధృవపత్రాలు మంజూరు -2,640, పంపిణీ 1,433 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,జూలై 26,ప్రభాతవార్త

బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 1,433 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 03 మండలాల పరిధిలోని 04 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 3,514 గృహాల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 3,449 వినతులు రాగా, 2,937 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 2,640 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 1,433 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 01 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన సర్టిఫికెట్లు రానున్న రెండు, మూడు రోజుల్లో వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందని కలక్టర్ వివరించారు.

## ఈ నాలుగేళ్లలో గిరిజనుల్లో ఆర్థిక సామర్థ్యాలు పెరిగాయి

### పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, జూలై 26, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని చూడగలుగుతున్నామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. గిరిజనుల ఆర్థిక సామర్థ్యాలు పెంచే దిశగా జగనన్న పాలన ఉందని తెలిపారు. ఐదేళ్ల క్రితానికి ఇప్పటికీ చూసుకుంటే గిరిజనుల్లో కొనుగోలు సామర్థ్యాలు పెరిగాయని పేర్కొన్నారు. పాడేరు మండలం దేవాపురం సచివాలయం పరిధిలోని అంటిలోవ, జీలుగుపాడు, పందిగంట, దప్పాడ, తరగం, దేవాపురం -కాంగెడ్డ, డి.కొత్తూరు, వలస మామిడి గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై 330 గడపలను సందర్శించారు. ఆమె సందర్శించిన ప్రతి గడపలోనూ సాదరంగా ప్రజలు ఆహ్వానించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. ప్రభుత్వం నుంచి పొందుతున్న లబ్ధిని లబ్ధిదారుల స్వయంగా శాసనసభ్యులకు వివరించడం విశేషం. ప్రతి గడపలోనూ ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వ అందించిన సాయాన్ని గణాంకాలతో సహా వివరించి మరోసారి జగన్మోహన్ రెడ్డికి ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గిరిజనుల పక్షపాతి అని దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాదిరిగానే జగన్మోహన్ రెడ్డి కూడా గిరిజనులకు మేలు జరిగే విధంగా అనేక కార్యక్రమాలను చేపట్టారన్నారు. అందులో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, పాడేరుకు మెడికల్ కళాశాల, బాక్సైట్ గనుల రద్దు వంటి అనేక విధాలుగా గిరిజలకు మేలు జరిగే కార్యక్రమాలను శ్రీకారం చుట్టారన్నారు. పేదల కష్టాలు తెలిసిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ మనమంతా కలిసి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, స్థానిక సర్పంచ్ కిల్లు పరమేశ్వరి, వైస్ సర్పంచ్ వంజరంగి రమణమ్మ, ఏఎంసీ చైర్మన్ కే.సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాం బాబు, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు గబ్బాడి చిట్టిబాబు, సర్పంచులు వంతల రాంబాబు, పాంగి రాంబాబు, గెమ్మిలి అప్పలకొండ బాబు, ఒఉుగు బసవన్న దొర, ఎంపిటిసిలు చిప్పాడ మీనా, తూపూరు ఎర్రయ్యమ్మ, లకే రామకృష్ణ పాత్రుడు, దూసూరు సన్యాసిరావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, మోద బాబురావు, మినుముల కన్నా పాత్రుడు, జీలుగుబోయిన ఈశ్వరరావు, కిల్లు కృష్ణ, కిల్లు రవి, వంజంగి నూకరాజు, దూసురు గంగరాజు, రొబ్బా కృష్ణారావు, సిరగం దశమూర్తి, దన్నేటి పలాసి రాంబాబు, పాంగి చిట్టిబాబు, వేమల గోపి, కోరాబు కృష్ణమ నాయుడు, మాదెల బొజ్జమ్మ, కొండపల్లి కాంతారావు, వైస్సార్సీపీ పాడేరు సోషల్ మీడియా కన్వినర్ అల్లాడ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండండి

### వడ్డిగూడెం ప్రజలకు అధికారుల సూచన



వి.ఆర్.పురం, జూలై 26, ప్రభాతవార్త

గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిందిగా, తహశీల్దార్ శ్రీధర్, ఎస్ఐ దుర్గాప్రసాద్‌లు వడ్డిగూడెం ప్రజలకు సూచించారు. బుధవారం వడ్డిగూడెం గ్రామాన్ని సందర్శించిన అధికారులు, వరద మరింతగా పెరిగితే సురక్షిత ప్రాంతానికి తరలి వెళ్ళాలని, అందుకు అవసరమైన బోట్, మరపడవలను అందుబాటులో ఉంచామని చెప్పారు. ఎవరు ఆందోళన చెందనవ సరం లేదని, వారు గ్రామ ప్రజలకు ధైర్యం చెప్పారు. భద్రాలచలం వద్ద గోదావరి 45 అడుగుల మేర పొంగి ప్రవహించటంతో, మండలంలోని లోతట్టు గ్రామాలైన వడ్డిగూడెం, శ్రీరామగిరి, గుండుగూడెం, చింతరేవుపల్లి, ప్రత్తిపాక, తృష్టివారిగూడెం, అడవి వెంకన్నగూడెం, లక్ష్మీనగర్, సోములగూడెం, రామ వరం, రామవరంపాడు, కారంగుంపు, చొప్పల్లి గ్రామాలు మళ్ళీ జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. సంబంధిత గ్రామాలకు వెళ్ళే రోడ్లన్నీ నీట మునగటంతో, రాకపోకలు మళ్ళి పూర్తిగా స్దంభించాయి.

## పోలవరం ప్రాజక్ట్ బ్యాక్ వాటర్‌తో ఉగ్రరూపం దాల్చిన గోదావరి

### -వారం రోజులుగా వరద గుప్పెట్లో పరివాహక గ్రామాలు

వి.ఆర్.పురం, జూలై 26, ప్రభాతవార్త



పోలవరం ప్రాజక్ట్ బ్యాక్ వాటర్‌తో, మండలంలోని పోచవరం, తుమ్మిలేరు, కొండేపుడి, కొల్లూరు, గొందూరు గ్రామాల వైపు గోదావరి ఉగ్రరూపం దాల్చింది. తెలుగు రాష్ట్రాల్లో గడిచిన వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకుతోడు, ఎగువ రాష్ట్రల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది బుధవారం రాత్రి భద్రాచలం వద్ద 46.70 అడుగుల మేర పొంగి ప్రవహించింది. ఫలితంగా గోదావరి, శభరి నదుల లోతట్టు ప్రాంతమైన మండలంలోని తుమ్మిలేరు గ్రామ పంచాయితీ పరిదిలోని, పై గ్రామాల వద్ద గోదావరి వరద పోటెత్తింది. బుధవారం నాటికే పై గ్రామాల ప్రజలకు వారం క్రితమే బాహ్య ప్రపంచంతో సంభంధాలు తెగిపోయాయి. దీంతో ఆయా గ్రామాల గిరిజన, కొండరెడ్ల ప్రజలు వరద గుప్పెట్లోనే మగ్గుతున్నారు. మంగళవారం అధికారులు ఆయా గ్రామాల్లోని ప్రజలకు బఫర్ స్టాక్ సరఫరా చేశారు. గోదావరినది సంభందిత మార్గంలో ప్రమాదకరంగా ప్రవహిస్తుంది. దీంతో ఆయా గ్రామాల వైపు వెళ్ళేందుకు కాని, అక్కడి ప్రజలు మండల కేంద్రానికి వచ్చేందుకు కాని ఎవరు సహాసించటం లేదు. ఇదిలా ఉండగా రానున్న రెండు రోజులపాటు గోదావరినది ఎగువ రాష్ట్రమైన తెలంగాణాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావర్ణ శాఖ ప్రకటించింది. దీంతో లోతట్టు ప్రాంతమైన మండలంలోని గోదావరినది పరివాహక గ్రామాలపై వరద మరింత ప్రభావం చూపే ప్రమాదం ఉండొచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.

## మళ్లీ ఉగ్రరూపం దాల్చిన గోదావరి, శబరి

### మొదటి ప్రమాద హెచ్చరిక దాటి రెండవ ప్రమాద హెచ్చరిక చేరువలో ప్రవహిస్తున్న గోదావరి -భయంతో సురక్షిత ప్రాంతాలకు స్వచ్ఛందంగా తరలి వెళ్తున్న బాధితులు -ఎడతెరిపులేని వర్షాలు.. స్తంభించిన జనజీవనం -ఉధృతంగా పొంగు పొర్లుతున్న వాగులు వరద నీటితో రాకపోకలకు అంతరాయం

కూనవరం, జూలై 26, ప్రభాతవార్త



భారీ వర్షాల కారణంగా గోదావరి, శబరి నదులు మళ్లీ ఉగ్రరూపం దాల్చాయి. రెండు రోజుల క్రితం శాంతించిన గోదావరి భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి స్థాయిలో ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతమైన భద్రాచలంలో బుధవారం సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులకు దాటి రెండవ ప్రమాద హెచ్చరిక చేరువలో ఉంది. ప్రస్తుతం కూనవరం వద్ద గోదావరి నీటి మట్టం 17.80 మీటర్ల మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుంది. ఈ నెలలో మూడుసార్లు మొదటి ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి వరదలు రావటం గమనార్హం. గోదావరి ఉధృతంగా రావడంతో సురక్షిత ప్రాంతాలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వెళ్తున్నారు. కొందరు తెలంగాణలోని భద్రాచలంలో ఇండ్లు అద్దెలకు తీసుకొని తరలి వెళ్తున్నారు. గత ఏడాది వరదలతో తీవ్ర నష్టాలు అనుభవించిన బాధితులు స్వచ్ఛందంగా సురక్షిత ప్రాంతా లకు విలువైన సామాగ్రితో వెళుతున్నారు. గోదావరికి వరద పెరగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారిపై వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపో యాయి. పోలిపాక, మురుమూరు, రహదారిపై వరద నీరు ప్రవహించడంతో భద్రాచలంకు రాక పోకలు నిలిచిపోయాయి. స్థానికంగా ఉన్న ఉదయ భాస్కర్ కాలనీ వాసులు పునరావాసంలో తలదాచుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా గోదావరి పరివాహక ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని వరద భయంతో విలీన మండలాల వాసులు భయం గుప్పెట్లో కాలం గడుపు తున్నారు. పనులు లేక రెక్కాడితే గాని డొక్కాడని వ్యవసాయ కూలీలు, చిరు వ్యాపారస్తులు, మధ్య తరగతి వర్గాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతు న్నారు. ప్రభుత్వం బాధితులకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని పలు రాజకీయ పార్టీలు కోరుతున్నాయి.

## గొట్టిపల్లి విలేజ్‌ను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పిఎం పాలెం, జూలై 26, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గొట్టిపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్‌ను కుటుంబ డాక్టర్ విధానంలో భాగంగా సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఫీవర్ సర్వే, ఈహెచ్ఆర్ ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణీ (ఎఎన్‌సి)లను గుర్తించి టి.టి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. ఎఎన్ఎంలు ఎన్‌సిడి సిడి సర్వే శతశాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులు ఆభా ఐడిఎస్ మాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. తదుపరి ఫార్మసీ స్టాక్ రిజిస్టర్, పరిశీలించి పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్మెంట్ రిజిస్టర్ లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెనని ఆదేశించారు. తదుపరి నేషనల్ ఫీవర్ హెల్త్ సర్వే గురించి మిగిలిన అన్ని యాప్స్ అప్లోడ్ గురించి వైద్యాధికారులకు ఎఎన్ఎంలుకు పలు సూచనలు చేశారు. తదుపరి నమ్మిదొడ్డి పట్టణ ఆరోగ్య కేంద్రం, దేవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అక్కడ సిబ్బందితో పై అన్ని కార్యక్రమాల గురించి సమీక్షించారు. ఈ సందర్శనలో ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, డా.ఉమావతి, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో పేదప్రజల సమస్యలు పరిష్కారం

హుకుంపేట, జూలై 26, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్షతో పేదప్రజల సమస్యలు పరిష్కారంలో సులభతరంగా మారిందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. బుధవారం మండలంలోని తాడిపుట్టు సచివాలయ కేంద్రంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నేపధ్యంలో 449మందికి ధృవ పత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గిరిజనుల సమస్యలు తెలుసుకున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారంలో సులభతరంగా మారిందని ఇటువంటి ప్రభుత్వం ప్రజలకు వరంగా మారిందని మరాల జగన్‌నే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తేలిపారు. గిరిజనులు ఏ విధమైన సమస్యలతో ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో ఈ సురక్ష పథకం ఏర్పాటు చేశారన్నారు. ఈ పథకం ద్వారా 11రకాల ధృవపత్రాలు పంపిణి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మట్టుజోరు సచివాలయంలో నిర్వహించిన సురక్ష కార్యక్ర మంలో జేడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం పాల్గొని జెడ్పిటిసి చేతుల మీదుగా 189 ధృవపత్రాలు పంపిణీ చేశారు. తహశీల్దార్ రాజలక్ష్మి ఎంపిడీవో వెంకటరావు, ఈవోపీఆర్డి అశోక్, అర్ఐ రంరగారవు, పంచాయతీ రాజ్ ఏఈ ఎస్.సంజీవరావు, ఐసి డిఎస్ సిడిపిఓ బాలచంద్ర మణిదేవి, ఎస్‌సిఎస్ మండల ఇన్‌చార్జి కే.రామకృష్ణ, ఎంపీటీసీ సింహాచలం, సర్పంచులు సాంబ, సోమేలి సత్యవతి, సచివాలయ సిబ్బంది నాయకులు కే.చిన్నబి, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హుకుంపేట, జూలై 26, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సర్పంచ్ వెంకట పూర్ణిమ కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నపుడే వ్యాధులను నివారించవచ్చని అలాగే వేడి చేసి కాచిన నీటిని తాగాలని తెలిపారు. ఇందులో భాగంగానే పంచాయితీలో పారిశుధ్య పనులు చేపడుతున్నామని చెప్పారు. అలాగే పలుచోట్ల డస్ట్ బిన్లు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు చెత్తను ఆ డస్ట్ బిన్లలో వేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణంలోని ప్రతీ దుకాణం వద్ద డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని దుకాణాల యజమానులకు సూచించారు. దుకాణాల వద్ద డస్ట్ బిన్లు లేకపోవడం వల్ల, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను డ్రైనేజీల్లో వేస్తున్నారని, దీనివల్ల ఎప్పటికప్పుడు పారిశుధ్య సమస్య ఏర్పడుతుందని పేర్కొన్నారు. దుకాణదారులు ఖచ్చితంగా తమ దుకాణాల వద్ద డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున పంచాయతీ ప్రజలు సహకరించి తమ పరిసాల పరిశుభ్రంగా ఉంచుకొని అనారోగ్యాల నుండి కాపాడుకోవాలని కోరారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

హుకుంపేట, జూలై 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల జిపిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ వద్ద పాడేరు ఫైర్‌స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి మెళకువలు పాటించాలి. ఆ సమయంలో అగ్ని ప్రమాదాన్ని నివారించే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా గ్యాస్ గోడౌన్లలో గ్యాస్ లీక్ అయినప్పుడు లేక సిలిండర్లు ఫైర్ అయినప్పుడు ఏ విధంగా వాటిని అదుపు చేయాలో తదితర అంశాలపై ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని ఫైర్ స్టేషన్ అధికారి కే.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మెలకువలు పాటించి వాటి అదుపు చేయడానికి మీకు దగ్గరలో ఉన్న అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించినట్లయితే తప్పకుండా ప్రమాదాల నుండి కాపాడగలుగుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ కెపి నాయుడు, డిఓపి శివరాజ్, బాలకృష్ణ ఫైర్ మాన్‌లు రవితేజ, త్రినాథ్, శివ, రాంబాబులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా ప్రయాణాలు చేస్తే కఠిన చర్యలు



హుకుంపేట, జూలై 26, ప్రభాతవార్త

హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా ప్రయాణాలు సాగిస్తూ రోడ్డు మీదకు కనిపిస్తే చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ సతీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రాంలోని అరుకు-పాడేరు ప్రధాన రహదారి రాళ్ల గెడ్డ వంతెన వద్ద ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఒక వాహనంలో ముగ్గురు ప్రయాణిం చిన, కనీసం 18సం.లు నిండకుండా వాహనాలు నడుపు వారిని వాహనాలు అడ్డుకుని హెచ్చరించారు. ఇకపై రోడ్డు మీదకు వచ్చేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ఒక వాహనంలో ముగ్గురు చొప్పున ప్రయాణించరాదని లేదంటే కఠిన చర్యలు తప్పనవి ఆయన తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాలు - గ్రామ స్వరాజ్య పాలనకు నిలయాలు : మాజీ మంత్రి అవంతి

భీమునిపట్నం, జూలై 26, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గడప గడపకు నేరుగా వారి వద్దకే పాలన అందించాలనే లక్ష్యంతో సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) అంచనా విలువ రూ.40 లక్షలు నిధులతో పద్మనాభం మండలం అయినాడ పంచాయితీలో నూతన సచివాలయ భవనం నిర్మాణం చేపట్టగా బుధవారం మాజీ మంత్రి భీమిలి నియోజక వర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేశారు.

## గుర్తింపు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై అధికారులు దృష్టిసారించాలి

జగదాంబ, జూలై 26,ప్రభాతవార్త



ప్రభుత్వ గుర్తింపు లేకుండా విశాఖ జిల్లాలో తరగతులు నిర్వహిస్తున్న వివిధ పాఠశాలపై విద్యాశాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంజ్రదప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండుసీతారాం పేర్కొన్నారు. ఇటీవల నగరంలోని ఎవిపిసి కాలనీలో గల రాళ్ళాబెళ్ళ ఇంర్నేషనల్ స్కూల్లో 8,9,10వ తరగతులకు ప్రభుత్వ అనుమతి లేకుండా తరగతులు నిర్వహిస్తూ బాలల హక్కులను ఉల్లంఘిస్తున్న వైనాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఆధారాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. దీనికిస్పందించిన కమిషన్ సభ్యుడు గొండుసీతారాం బుధవారం విద్యాశాఖాధికారులు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు,జిల్లా బాలల సంరక్షణ అధికారులు, వార్డ్ సచివాలయాల మహిళా సంరక్షణ, సంక్షేమ, శానిటేషన్ కార్యదర్శులతో కలిసి పాఠశాలను సందర్శించారు.పాఠశాల ప్రతినిధులు నుండి స్కూల్ గుర్తింపు పత్రాలపై ఆరా తీశారు.ఏడోతరగతి వరకు మాత్రమే అనుమతులున్నాయని తెలిపారు. ఆ పై తరగతులకు గుర్తింపు పత్రాలు లేకుండా సిబిఎస్ఇ విధానంలో తరగతులునిర్వహిస్తూ అత్యధిక ఫీజులు వసూళ్ళు చేస్తూ పిల్లలను వేధింపులకు గురి చేస్తున్నట్టు అక్కడే ఉన్న తల్లిదండ్రులు ఆధారాలతోపాటు వివరించారు. పాఠశా లలో డిప్యూటీ డిఇఒ గౌరీశంకర్, సీతమ్మధార మండల విద్యాశాఖాధికారి రామారావులతో కలియ తిరుగుతూ సీతారాం తరగతి గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరాతీశారు.గుర్తింపులేని తరగతుల్లో అభ్యసిం చినా వాటికి గుర్తింపు ఉండదని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలని డా.గొండుసీతారామ్ పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం సమర్పించిన ధృవీకరణ పత్రాలకు అనుగుణంగా త్వరితగతిన చర్యలకు ఇటు జిల్లా అధికారులకు, రాష్ట్ర ఉన్నతాధికారుల కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు సారథ్యంలో సిఫారసులు చేయనున్నామని తెలిపారు. ఈ పర్యటనలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరి, ఐసిడిఎస్‌చైల్డ డెవలప్మెంట్ ప్రోజెక్ట్అధికారి ఎలత, జిల్లా బాలల సంరక్షణ అధికారి రమేష్, ఐసిపియు ప్రతినిధి ఆనంద్,వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి జి.దుర్గ, సంక్షేమ కార్యదర్శి ఎస్.తిరుపతిదొర,ఎడ్యుకేషన్ సెక్రటరీ మురళీకృష్ణ, ఎమినిటి సెక్రటరీ కె.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేద్దాం...

### ఆరోగ్య వంతమైన పంటలు పండిద్దాం : మాజీ మంత్రి అవంతి

భీమునిపట్నం, జూలై 26, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ సంఘ నిర్వాహక ప్రకృతి వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్) వారి ఆధ్వర్యంలో రాష్ట్ర రెల్లి కార్పొరేషన్ చైర్మన్ ముఖ్యఅతిథిగా విత్తన గుళిక అనే కార్యక్రమం తర్లువాడ పంచాయితీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవంతి శ్రీనివాసరావు అంబేద్కర్ విగ్రహంకి పూలమాలలు వేసి సుమాంజలి ఘటించి జైభీమ్ నినాదాలు పలికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో వ్యవసాయం దండుగ అనేకునే పరిస్థితులను జగనన్న ప్రభుత్వంలో రైతే రాజు అనేలా వ్యవసాయం దండులా చేసుకునే విధంగా వ్యవసాయ రంగంలో మునుపు ఏ ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు చేయని విధంగా వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి మేలైన విత్తనాలు ఎరువులు రసాయనాలు కోసం రైతులు ఎక్కడెక్కడ వెళ్ళి తెచ్చుకునే పరిస్థితి లెకుండా సొంత ఊరిలోనే అందించడంతో పాటుగా, రైతులకు రైతు భరోసా పథకం ఏర్పాటు చేసి చేయూతగా నిలిచారని, వ్యవసాయ పరికరాలను అందించారని, పండించిన పంట (వరి-మొక్కజొన్న) రైతులు నుంచి రైతు భరోసా కేంద్రాలు ద్వారా మిల్లు యజమానులు కొనుగోలు చేసేలా చేసారని, పొలం బడి ద్వారా భూసార పరీక్ష చేసి మట్టి ఏ పంటకు అనుగుణంగా ఉందో ఆ పంట వేసి పండించేలా రైతులకు వివరించడం చేస్తున్నారని ఈ విధంగా జగనన్న ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలు వలన రైతులకు విస్తృత ప్రయోజనాలు అందుతున్నాయి. సకల మానవాళికి ప్రాణానికి వాయువు ఎంత అవసరమో బ్రతకడానికి ఆహారం అంతే అవసరం అది పండించి మన నోటికి అందించే అన్నదాత రైతు అలాంటి రైతులకు వ్యవసాయం ఎలా చేయడానికి తోడ్పాటు లేకపోతే మనకు అన్నం ఎలా పెట్టాలో మన అమ్మకు కూడా తెలియదని, రైతన్నల బాధలు ఎరిగిన జగనన్న రైతుల పాలిట రైతు బాంధువుడై వ్యవసాయ రంగంలో రాష్ట్రాన్ని హరితాంధ్ర ప్రదేశ్ చేశారని, జై కిసాన్ అనే పదానికి నూతన ఒరవడులు తీసుకు వచ్చారని, మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్య దేవోభవ అనే భారత దేశంలో రైతు దేవోభవ అనే రోజు రావాలని కోరుకుంటున్నానని మాట్లాడారు. భీమిలి నియోజకవర్గంలో ఉన్న షెడ్యూల్ కమ్యూనిటీ చెందిన 290 మంది రైతులకు చిరుధాన్యాలు సబ్సిడీలో అవంతి శ్రీనివాస రావు, రెల్లి కార్పోరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదన రావు ఆధ్వర్యంలో విత్తన గుళికలు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ సంక్షేమ శాఖ చైర్మన్ కొమ్మరి కనకరావు, ప్రభుత్వ అధికారులు ఆనందపురం మండలం వైసిపి శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో మాజీ మంత్రి



భీమునిపట్నం, జూలై 26, ప్రభాతవార్త

పద్మనాభం మండలం ఎంపిపి కంటుభోతు రాం బాబు ఆధ్వర్యంలో శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా మండల పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్యసమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా అవంతి శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటుతో ఈ నాలుగు ఏళ్ళలో పద్మనాభం మండలంలో ప్రజలకు అందించిన సంక్షేమంతో పాటు చేసిన పలు అభివృద్ధి పనులకు వివరించారు. అనంతరం కంటుభోతు రాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో విలాస్ ఖాన్ పాలెం గ్రామం మరకమ్మ చెరువు చుట్టు పక్కల పొలాలు ఎప్పుడూ ముంపుకు గురి అయ్యేలని దీని రైతులకు ఎంతో నష్టం కలిగేది స్థానికులకు కూడా సమస్యగా ఉండేది అవంతి చొరవతో ఎంపిపిగా సమస్యకు శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందని, కొంత మంది భూ ఆక్రమణ దారులు వలన ఆ సమస్య పునరావృతం అయిందని మరల అలాంటి పరిస్థితులు రాకుండా రెవెన్యూ శాఖ చట్ట పరంగా తగు చర్యలు తీసుకోవాలని ఎంఆర్వోకి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నాలుగు ఏళ్ళలో మునుపెన్నడూ లేని విధంగా వాలంటీర్ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రతీ గడపకు ఏదో ఒక పథకం అందేలా చేసారని, గత పాలకులులా కాకుండా కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా పాలన అందించారని మన వంతుగా మనం ఆయన అందించిన పాలనను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసే బాధ్యత మన అందరిపై ఉందని, అప్పుడే ఆయన అందించిన పాలనకు ఓ అర్థం ఉంటుందని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ నాలుగు ఏళ్ళలో పద్మనాభం మండలంలో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సౌకర్యం ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అంతే కాక ప్రజలు సమస్యలు పరిష్కారం విషయంలో ఎవరు ఎలాంటి అలసత్వం చూపిన సహించేది లేదని అందరూ బాధ్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండలం వైసిపి పార్టీ శ్రేణులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ బలవంతపు వసూళ్లు చేయొద్దు

### స్వాభిమాన్ టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సీపీ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ బలవంతపు వసూళ్లు చేయొద్దని విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ అన్నారు. ఆంధ్రప్రదేశ్ నేర పరిశోధన విభాగం (సీఐడీ) స్వాభిమాన్ ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ ప్రొటెక్షన్ హెల్ప్‌లైన్ నంబర్ 1091ను ఈ నెల 19న ప్రారంభించిన నేపద్యంలో బుధవా రం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో సీపీ స్వాభిమాన్ టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్సజెండర్ పర్సన్స్ ఏదైనా సమస్యతో పోలీస్ స్టేషన్‌కు వచ్చినా వెంటనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ట్రాన్స్‌జెండర్ పర్సన్స్‌కు ఏ సమస్య వచ్చినా స్వాభిమాన్ టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలనీ తెలిపారు. నీ తోడు సొసైటి ఫర్ ట్రాన్సజెండర్ పర్సన్స్ డా.సిస్టర్ అమితా మాట్లాడుతూ ప్రతి మనిషికి గౌరవంగా జీవించే హక్కు ఉందని, ట్రాన్సజెండర్ పర్సన్స్ కూడా సమాజంలో భాగమని, వారి పరిరక్షణ స్వాభిమాన్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. వారు ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొని పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదుకు వస్తే వారి జెండర్ అడగకుండా వెంటనే సమస్యకు తగుచర్యలు తీసుకోవాలని తెలిపారు. నగర పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, స్టేషన్ ఎస్.హెచ్.ఓలు, ట్రాన్సజెండర్ పర్సన్స్ పాల్గొన్నారు.

## దోపిడీ దొంగలకు ఏడేళ్ల జైలు శిక్ష

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

వ్యక్తిని అడ్డగించి దాడి చేసి దోపిడీకి పాల్పడిన ఇద్దరు ముద్దాయిలకు ఏడేళ్ల జైలు శిక్ష విధించిన విశాఖపట్నం ఫస్ట్ అడిషనల్ మెట్రోపోలీటన్ సెషన్స్ కోర్టు జడ్జి ఎం.వెంకట రమణ తీర్పునిచ్చారు. ముద్దాయిలు వాడముదుల సతీష్, బాకురి మోహన రాజు అలియాస్ పొట్టి మోహన్‌లు 2014లో మద్యం తాగి బీచ్ రొడ్డూ వైఎంసీఏ వద్ద నాయర్ సునీల్ కుమార్ అను వ్యక్తిని అడ్డగించి కొట్టి గాయపరిచి దోచుకున్నారు. దీంతో బాధితుని ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ క్రైమ్ పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 284/2014 సెక్షన్ 397,411 ఐపీసీ కేసు నమోదు చేశారు. దీనిపై ఎస్.సి 67/14 నందు విచారణ ముగిసిన తర్వాత ఇద్దరు ముద్దాయిలైన వాడముదుల సతీష్, బాకురి మోహన రాజులకు 7సం.ల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో ముద్దాయిలకు కన్విక్షన్ పడుట లో ప్రతిభ కనబరుస్తూ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పైడి పాపారావు ప్రాసిక్యూషన్ తరుపున వాదించగా, కేసు ట్రయిల్ జరడంలో పురోగతి చూపించిన కోర్ట్ సీఎంఎస్, ఉమెన్ హెచ్.సి భవాని, పీ.సీ భగత్ కుమార్‌ను నగర పోలీసు కమిషనర్ డా.సి.ఎం. త్రివిక్రమ వర్మ అభినందించారు. కోర్టు ట్రైల్స్‌లో విశేష సేవలు అందించినందుకు గాను అభినంధించారు. డి.జి.పి అదేశాలను అనుసరించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రయారిటీ కేసుల నందు కోర్టులో ట్రయిల్‌కు వచ్చి కన్విక్షన్ పడేంత వరకూ ఉన్నతాధికారులు ప్రతీ కేసును కన్విక్షన్ పడే వరకూ పూర్తి మోనటరింగ్ చేయాలని, ప్రతీ ఉన్నతాధికారి 5 కేసులు మోనిటరింగ్ చేసే విధముగా అదేశాలు ఇచ్చామనీ, కేసుల విషయంలో క్రమం తప్పకుండా స్టేషన్ ఇన్స్‌పెక్టర్లతో మాట్లాడుతూ ఉండాలని, ఎక్కువ కేసులు గల రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్‌పై నిరంతరం దృష్టి పెట్టాలని తెలిపారు, ప్రతీ నెలా కన్విక్షన్ పడుతున్న కేసుల సంఖ్య మునుపటి నెలతో పోల్చినప్పుడు పెరుగుదల కనిపించాలని తెలిపారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

దేవీపట్నం, జూలై 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవిపట్నం మండలంలో కొండ మొదలు సచివాలయం పరిధిలో కొండమొదలు ఆర్ అండ్ ఆర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి పాల్గొన్నారు. ఈ గ్రామలలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ మూడు న్నర ఏళ్లలో మన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరి స్తూ ఆయా పథకాల ద్వారా లబ్ధిదారులకు నగదు ఎంత వచ్చిందో కూడా తెలియజేశారు. రానున్న కాలంలో కూడా ఈ సంక్షేమ పథకాలను మరింత పకడ్బందీగా అమలు చేస్తామని తెలియజేశారు. అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారికి, సరిచేసి, అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవిపట్నం మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ ప్రెసిడెంట్, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ కోఆప్షన్ నెంబర్, మండల మహిళా అధ్యక్షురాలు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు గృహసారధులు, ఎక్స్ సర్పంచ్లు ఎక్స్ ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు... టీడీపీ విజయం ఖాయం

7వ పేజీ తరువాయి

చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహాశక్తి చైతన్య రథంని బుధవారం ఉదయం పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ గుడి దగ్గర గండి బాబ్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు ఉద్దేశించిన పథకాలు ప్రచారం ఈ రథం ద్వారా ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. మహిళా శక్తి మేనిఫెస్టో వాడవాడలా ప్రచారం చేస్తున్నాము వాటిని ఖచ్చితంగా అమలు చేస్తాము ఆడబిడ్డ నిధి తల్లికి వందనం దీపం ఉచిత బస్సు ప్రయాణం పథకాలకు మంచి స్పందన లభిస్తోంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి గనగళ్ళ సత్య వి తిరుమలదేవి వీ గాయిత్రి, ఫణికుమారి, పంపాన రాజ్యలక్ష్మి, పి రాజేశ్వరి, డి రామలక్ష్మి, రాగిణి వేణుకుమారి దేవి టీడీపీ వార్డు చెట్లు బొచ్చా రామిరెడ్డి, సీఎం రవణ తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ ఫార్మా మృతుల కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం

### - ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల సహాయం అందజేసిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త

సుమారు రెండు నెలల కిందట అచ్యుతాపురం ఫార్మసీటిలో సాహిత ఫార్మా కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంది. ఈ ప్రమాదంలో కంపెనీలో పనిచేస్తున్న ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే వెంటనే ప్రభుత్వం స్పందించి మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చొప్పున చెక్కులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సాహితీ ఫార్మాలో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన గురించి తెలిసిన వెంటనే తాను విజయవాడ నుంచి హుటాహుటిన విశాఖ చేరుకున్నారని క్షతగాత్రులను చూసిన తర్వాత ఇక్కడ పరిస్థితిని ముఖ్యమంత్రి వివరించగా ఆయన కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారు కోలుకుంటారని భావించినా ప్రమాద తీవ్రత ఎక్కువ ఉన్నందువలన వారు మరణించారని అమర్నాథ్ అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున పరిహారం ప్రకటించారని ఆయన తెలిపారు. ఎమె మ్మెల్యే కన్నబాబు రాజు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి కుటుంబాలలో ఒకరికి ఆ కంపెనీలోనే ఉద్యోగం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్య క్రమంలో కలెక్టర్ రవిపట్టన్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంశెట్టి చొరవతో చంద్రపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం ముందడుగు

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

చంద్రపాలెం హైస్కూల్ హైవే రోడ్డును అనుకొని ఉంది హైస్కూల్ 4500 మంది విద్యార్థులతో విస్తీర్ణంలో విశాలవంతమైన క్రీడా మైదానం కలిగి రాష్ట్రంలోనే ప్రపథమ అతి పెద్ద హైస్కూల్ విద్యార్థులు స్కూల్‌కు వచ్చేటప్పుడు తిరిగి వెళ్ళేటప్పుడు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. విద్యార్థులే కాక వీరిని తీసుకుని వచ్చే తల్లిదండ్రులు స్థానికులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఇలా ఎన్నో ఏళ్ళ నుంచి జరుగుతుంది. ఇక మీదట ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజాఅవసరం నిమిత్తం ఫుట్ ఓవర్ బ్రిడ్జి త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని జాతీయ రహదారి అధికారులతో చర్చలు జరిపి జాతీయ రహదారుల ప్రాజెక్ట డైరెక్టర ప్రభాకర్ అంజన్‌కి వినతి పత్రాన్ని మాజీ మంత్రి భీమిలి ఎమె మ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అందజేశారు. జాతీయ రహదారులు సానుకూలంగా స్పందించి బ్రిడ్జ్ నిర్మాణంకి సముఖత తెలపడం జరిగింది.

## ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన జివిఎంసీ కమిషనర్

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్లును త్వరతిగన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత వర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 5వ జోన్ 45వ వార్డు పరిధిలోని కైలాసపురం రోడ్లో ఏర్పాటు చేయనున్న ఇనార్బిట్ మాల్ నున రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనోమహన్‌రెడ్డిచే మన విశాఖ నగరంలో ఆగస్టు 1వ తేదీన శంకుస్థాపన ఏర్పాటు చేయడం కొరకు పనులు పరిశీలించామన్నారు. ప్రసుత్తం వర్షాలు పడుతున్నందున శంకుస్థాపన ప్రాంగణం పార్కింగ్ స్టేజి రెస్ట్ రూమ్ తదితర ప్రదేశాలలో వర్షపు నీరు నిలువ లేకుండా చూడాలని సమయం తక్కువగా ఉన్నందున పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశింస్తూ పలు సూచనలు చేశారు. ఈపర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన ఇంజనీరు రవికృష్ణరాజు, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్ ఎసిపి రఘునాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియానా రాష్ట్రంలో గల కార్మేల్ నగరంను సిస్టర్ సిటీస్‌గా కలిపి ముందుకు వెళ్లడానికి అవగాహన ఒప్పందం

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

విశాఖపట్నం, యుఎస్ఏలోని ఇండియానా రాష్ట్రంలో గల కార్మేల్ నగరం నుసిస్టర్ సిటీస్‌గా కలిపి ముందుకు వెళ్ళడానికి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి జీవీఎంసీ, కార్మెల్ నగరానికి చెందిన మేయర్ జేమ్స్ బ్రెయినార్డ్‌తో అవగాహన ఒప్పందం (మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్) పై సంతకం చేశారు. విశాఖపట్నం కార్మెల్ నగరాల మధ్య విజ్ఞాన సాంస్కృతిక విలువలను మార్పిడి చేసుకోవడానికి ఇది గొప్ప అవకాశం అని మేయర్ విశ్వసించారు. సోదర నగరాల విధానం ఒకరి నుంచి మరొకరు అనేక విషయాలను నేర్చుకోవడానికి మరిన్ని అవకాశాలు కల్పిస్తుంది సాంస్కృతిక మార్పిడి ఆర్థికాభివృద్ధి అంతర్జాతీయ సహకారానికి అవకాశాలను సృష్టించగలదని జీవీఎంసీ మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అవగాహన ఒప్పందం సామాజిక-ఆర్థిక అభివృద్ధి, భారతదేశంలోని ఇతర నగరాలకు విశాఖపట్నం ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని మేయర్ పేర్కొన్నారు. కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ కార్మెల్ నగర మేయర్ స్వాగతం పలికారు. ఈ ఒప్పందంపై సంతకం చేయడంతో రెండు నగరాల చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని కమిషనర్ పేర్కొన్నారు. కార్మెల్ నగరంలో ఉన్న మౌలిక సదుపాయాల ఆధునిక పరిజ్ఞానం ఇతర నగరాలలో అభివృద్ధికి ఉదాహరణగా పేర్కొన్నారు. వాతావరణ మార్పులకు ఎక్కువగా ప్రభావం అవుతున్న నగరంగా విశాఖపట్నం ఉందని అందుకు తగిన చర్యలను తీసుకోవాల్సిన ఆవశ్యకతను కమిషనర్ పేర్కొన్నారు. కార్మెల్ మేయర్ జేమ్స్ బ్రెయినార్డ్ ఆయన భారతదేశ పర్యటన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయుల రాజు చింతల, పవన్ వర్మ, ఇండియా-యుఎస్ఏ కౌన్సిల్ తరఫున పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం హౌసింగ్‌ను నిర్లక్ష్యం చేసింది

7వ పేజీ తరువాయి

నిర్లక్ష్యం చేస్తున్నారు. నగరానికి 25 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఇలుల కేటాయిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం ఉత్తరాంధ్రలో ఉన్న పేదలను మోసం చేస్తుందని అన్నారు. టిడ్కో ఇలు లబ్ధిదారులకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు అన్నారు. టీడీపీ హయాంలో టిడ్కో ఇల్లు నిర్మాణం చేస్తే వాటికి రంగులు వేసి మేమే నిర్మాణం చేశామని వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది అని అన్నారు. ఆర్థిక నెరగాడిని సీఎంను చేస్తే పరిస్థితి ఇలానే ఉంటుంది. లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు ఇవ్వకుండా సెంటు భూమి ఇచ్చి టిడ్కో ఇల్లును 10 లక్షలకు అమ్ముకున్నారు. రాబోయే రోజులలో జగన్‌కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగాఉన్నారని అన్నారు. సిరిపురం కూడలిలో రహదారిపై పార్కు తయారుచేయడం దారుణం అని అన్నారు దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్నాయని అన్నారు. జీవీఎంసీ వెంటనే సిరిపురం వద్ద ఏర్పాటు చేసిన పార్కును తొలగించాలని డిమాండ్ చేశారు. అసలు విశాఖను వైసీపీ నాయకులు ఎం చేద్దాం అనుకుంటున్నారో చెప్పాలి సిస్టం ను దుర్వినియోగం చేయడంలో సీఎం జగన్ దిట్ట విశాఖలో వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలు పై త్వరలో ఒక ఛార్జిసీట్ ను తయారు చేస్తాం అని అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద స్కాం టిడిఆర్‌లలో జరుగుతుంది అని ఆరోపించారు. త్వరలో మున్సిపల్ పరిపాలన రహదారి మీదకి రావడం ఖాయం అని అన్నారు. అధికారులు ఇబ్బందులు పడడం తప్పదని అన్నారు. శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం బాధ్యులు గండి బాబ్జీ మాట్లాడుతూ జగనన్న కాలనీలో లలో పరిస్థితులు దారునంగా ఉన్నాయని చెప్పారు. ఎవరి స్థలం ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఉంది. జగనన్న కాలనీలు వర్షపు నీటితో నిండిపోతున్నాయి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడు తుంది. సీఎం జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

## ర్యాగింగ్ వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలపై విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

ర్యాగింగ్ వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ విశాఖపట్నం జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీతో కలిసి వైవి ఎస్ మూర్తి ఆడిటోరియంలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (లీగల్ సర్వీస్స్ అథారిటీ) సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి యం వెంకట శేషమ్మ హాజరయ్యారు. ఆమె ఏపి ర్యాగింగ్ నిషేధం చట్టం 1997 పై విద్యార్థులకు క్షుణంగా దిశానిర్దేశం చేశారు. ర్యాగింగ్, సంబంధిత నేరాలపై తీసుకోబోయే చర్యలకు సంబంధించిన విలువైన సమాచారాన్ని విద్యార్థులకు అందించారు. వెంకట శేషమ్మ, విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్‌లో నిమగ్నమయ్యారు. ఇది ర్యాగింగ్ పర్యవసానాలపై సమగ్ర అవగాహనను ఏర్పరచడంలో వారికి బాగా సహాయపడింది. మోటారు వాహనాల చట్టంలో తాజా మార్పులతో పాటు డ్రగ్స్ ప్రతికూల ప్రభావం మాదకద్రవ్యాల దుర్వినియోగం, డ్రగ్స్ మెనెస్ నిర్మాలనపై కూడా ఆమె సుదీర్ఘంగా మాట్లాడారు అనంతరం గౌరవ అతిథిగా విశాఖ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు పి రాము, నగరంలోని ర్యాగింగ్ డ్రగ్స్‌కు సంబందించిన కేసులపై తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఎలాంటి నేర, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి కెరీర్‌ను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు విలువైన సలహాలు ఇచ్చారు. యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కల్పించేందుకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి శశిభూషణ్‌రావు మాట్లాడుతూ ఈ మొత్తం కార్యక్రమాన్ని యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్ కమిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎ ప్రసాద్, కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థుల సమన్వయకర్త ప్రొఫెసర్ ఎస్ పాల్ డగ్లస్ నిర్వహించారు.

## పకడ్బందీగా కామన్ వర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్

7వ పేజీ తరువాయి

ఉన్నటుల మంత్రి తెలిపారు. ఈ ప్రశ్నలకు సంబంధించి విడుదల చేసిన తాత్కాలిక ఆన్సర్ కీలను చాలెంజ్ చేశారు. తాత్కాలిక ఆన్సర్ కీలలో అభ్యర్థులు 3886 ఆన్సర్ కీలను చాలెంజ్ చేశారు. తాత్కాలిక ఆన్సర్ కీలపై అభ్యర్థుల నుంచి వచ్చిన చాలెంజ్‌లను పరిగనలోకి తీసుకొని సంబంధిత సబ్జెక్టు నిపుణులచే వాటిని పరిస్కరించి ఫైనల్ ఆన్సర్ కీలను పటిష్టంగా తయారు చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు. ప్రామాణిక పరీక్షా ప్రక్రియకు అనుగుణంగా ఆన్సర్ కీలను చాలెంజ్ చేసిన అభ్యర్థుల రెస్పాన్స్‌లన్నీ తాత్కాలిక ఆన్సర్ కీలతో సహా అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ అవుతాయి తప్పుడు జవాబులపై అభ్యర్థులు చేసిన చాలంజ్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నియమించిన సబ్జెక్టు నిపుణులు పరిష్కరించిన అనంతరం రూపొందించిన ఫైనల్ ఆన్సర్‌కు ఆధారంగా మాత్రమే ఫలితాల విడుదల జరుతుందని మంత్రి తెలిపారు. సమాచార బులిటెన్‌లో ముందస్తుగా ప్రకటించిన విధంగాను అలాగే అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించిన పబ్లిక్ నోటీస్ ప్రకారం అభ్యర్థులు ప్రాసెసింగ్ చార్జీల కింద ఒక్కో ప్రశ్నకు 200 రూపాయలు నాన్ రిఫండబుల్ రుసుం చెల్లించి తాత్కాలిక ఆన్సర్ కీని చాలెంజ్ చేసే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలిపారు. చాలెంజ్ చేసిన ఆన్సర్ కీలు సంబంధిత సబ్జెక్టు నిపుణులు పరిష్కరించే క్రమంలో అయ్యే ఖర్చును భరించేందుకే ప్రాసెసింగ్ ఫీజును అభ్యర్థుల నుంచి వసూలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## మంత్రి అమర్నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పరిశ్రమల కార్యదర్శి యువరాజ్

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర ఎన్ యువరాజ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.స్థానిక సర్క్యూట్ హౌస్‌లో మంత్రి అమర్నాథ్‌ను కలుసుకొని వివిధ అంశాలపై చర్చించారు.

## మునగపాక సచివాలయం 1, 2లో జగనన్న సురక్ష కార్యక్రమం

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక సచివాలయం 1, 2 లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్రకార్యదర్శి రొంగలి జగన్నాథం, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఇతర ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైె వారందరికీ క్యాస్ట, రెసిడెన్సి ఇన్కమ్, బర్త డెత్, మ్యారేజ్, ముటేషన్, ఫ్యామిలి మెంబర్స్ ఆధార్ మొబైల్ ఫోన్ నెంబర్ లింక్ సిసిఆర్‌సి పంట సాగు హక్కు నూతన రైస్ కార్డులు హౌస్ హోల్డ్ ఫ్యామిలి మెంబర్స్ స్ప్లిట్ మొత్తం 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అర్హులైన వారికి అందజేయడం జరిగినది. ఇంకా ఎవరైనా అప్లయ్ చేసుకోవాలని అనుకుంటే మీ వలంటీర్ మరియు సచివాలయ సిబ్బందిని సంప్రదించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆగస్టు 6వ తేదీన ఎపి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా శాఖ ఎన్నికలు

పాడేరు,జూలై 26,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా శాఖ ఎన్నికలు ఆగస్టు నెల 6వ తేదీన నిర్వహించనున్నామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ పేర్కొన్నారు.బుధవారం పాడేరులో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రతినిధులు,ఎన్నికల నిర్వాహణ కమిటీ సమావేశం నిర్వహించారు.సమావేశం అనంతరం గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ మాట్లాడుతూ జిల్లా సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలకు సంబందించిన షెడ్యూల్ ప్రకటించారు.అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ప్యానల్ విధానంలో రహస్య ఓటింగ్ పద్దతిలో ఉమ్మడి జిల్లా సంఘం ఎన్నికలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.

### ఎన్నికల షెడ్యూల్

ఈనెల 28వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నామని,ఈనెల 31వ తేదీన నామినేషన్లు స్వీకరణ,వచ్చే నెల ఆగస్టు 1వ తేదీన నామినేషన్లు స్క్రూట్నీ మరియు ఉపసంహరణ,పోటీ చేసే అభ్యర్థులు తుది జాబితా కూడా అదే రోజు ప్రకటించనున్నామని ఉమ్మడి జిల్లా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు ఆగస్టు 6వ తేదీన నిర్వహించనున్నామని రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ తెలిపారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పలాసి కృష్ణారావు,హెచ్ఎం ల అసోషియేషన్ గౌరవ అధ్యక్షులు రీమలి జాన్,ముఖ్య ఎన్నికల అధికారి జివివి ప్రసాద్,ఎన్నికల అధికారులు ముఖిశేషాద్రి,ఎం.అప్పారావు,ఎస్.సన్యాసిరావు,జిల్లా అధ్యక్షులు కుర్తాడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేస్తున్న వాలంటీర్లపై రాజకీయ పార్టీలు చేస్తున్న ఆరోపణలు సరికాదు

పాడేరు,జూలై 26,ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమ కోసం విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేస్తున్న వాలంటీర్లను రాజకీయ లబ్దికోసం రాజకీయ పార్టీలు చేస్తున్న ఆరోపణలు సరికాదని వాలంటీర్ల అసోషియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్ముసురేష్‌బాబు పేర్కొన్నారు.బుధవారం పాడేరు గిరిజన్ భవన్‌లో అల్లూరి జిల్లా వాలంటీర్ల అసోషియేషన్ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొమ్మురాంబాబు,బర్లు కొండబాబు అధ్యక్షతన జిల్లా కమిటీ వాలంటీర్ల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిదిగా హాజరైన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్ము సురేష్‌బాబు మాట్లాడుతూ వాలంటీర్లపై జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నిరూపణలేని ఆరోపణలు చేయడంతో గిరిజన ప్రా ంత మహిళా వాలంటీర్లు,అభిమాన వాలంటీర్లు ఆవేధనకు గురయ్యారన్నారు.వాలంటీర్ల వ్యవస్థ గొప్ప వ్యవస్థ అని నేడు ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా కొనియాడుగుతున్నారని వాలంటీర్ల అసోషియేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు వంతాల కొండమ్మ అన్నారు.డేటా చోరీ చేస్తున్నామని నిరూపించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని కొర్రా వసంతరాణి హెచ్చరించారు.ఈ సమావేశంలో వాలంటీర్ల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు మత స్యరాస కూర్మరాజు,గొల్లోరి దేవా,శెట్టి గిరి,ప్రసాద్, గిరి, బుక్క మోహన్,గిదోన్ జిల్లా అన్ని మండలాల నుంచి వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'చెడుపు' అనుమానమే ఆ హత్యకు దారితీసింది

### పోలీసులు పసిగట్టారు.. నిందితులు లొంగిపోయారు



కొయ్యూరు, జూలై 26, ప్రభాతవార్త

కేవలం చెడుపు అనే అనుమానమే ఆ మహిళ హత్యకు కారణమై ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తమైన నేపథ్యంలో, ఆ దిశగా విచారణనిర్వహించిన పోలీసులు, ఎట్టకేలకు నిందితులను పట్టుకుని కటాకటాలవెనక్కి పంపించిన అరుదైన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మంప పోలీసుస్టేషన్ పరిధిలోని బూదరాళ్ల పంచాయితీ, నల్లబిల్లి గ్రామానికి చెందిన పాంగిరస్మో అనే మహిళ మృతిచెందింది. అయితే ఆమె మరణంపై బంధువులు అనుమానం వ్యక్తంచేయడంతో మంప పోలీసుస్టేషన్‌లో అనుమానమృతిగా కేసునమోదుచేసారు. అటుపై కొయ్యూరు ఎ.స్వామినాయుడు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ విచారణ నిర్వహించగా, నల్లబిల్లి గ్రామానికిచెందిన పాంగిలక్ష్మణరావు, సీందెరి అప్పారావు అనే ఇద్దరు వ్యక్తులు మృతురాలు రష్మోకు చెడుపు ఉందని అనుమానించి హతమార్చినట్టు నిర్ధారణైంది. దీనితో ఇద్దరు నిందితులు బూదరాళ్ల విఆర్వో పూజారి గంగాధర్‌రావు వద్దకు వెళ్లి లొంగిపోవడంతో వారిని పోలీసులు అదుపులోనికి తీసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

## సంప్రదాయక అంశాలతో ఫియామా

ఆరిలోవ, జూలై 26, ప్రభాతవార్త

ఐటీసీ యొక్క ఫియామా ఈ మద్య కాలంలో ఫియామా శాండల్ ఫుడ్ అయిల్ ప్యాదాలీ జెల్ బార్లను ప్రారంభించిదని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ బిజినెస్ డివిజన్ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమీర్ సత్పతి మాట్లాడుతూ ఫియామా శాండల్ దాని వినూత్న జెల్ బార్ ఫార్మాట్ విశిష్టమైన పదార్థాల మిక్స్‌తో సరికొత్తగా రూపొందించబడిందని, శాండల్ సోప్ కేటగిరిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుందని అదే సమయంలో సంప్రదాయాన్ని కాపాడుతూ.. ఈ సెగ్మెంట్‌లో సంచలనం సృష్టిస్తుందన్నారు. బ్రాండ్ అంబాసిడర్, హీరోయిన్ రష్మిక మందాన్న నటించడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## మినిట్ మెయిడ్ పల్ప్ ఆరెంజ్ తాజా టీవీసీ విడుదల

అల్లిపురం, జూలై 26, ప్రభాతవార్త

కోకా కోలా కంపెనీ ఫ్రూట్ జ్యూస్ బ్రాండ్ అయిన మినిట్ మెయిడ్ పల్ప్ ఆరెంజ్ దాని తాజా టెలివిజన్ వాణిజ్యప్రకటన విడుదల చేసింది. దీనిని ఎలా గుజ్జు చేస్తారు అనే టా ్యగ్ లైన్ ఉపయోగించి టీవీసీ రూపొందించారు.బ్రాండ్ నిజమైన నారింజ రసం, రుచికరమైన నారింజ గుజ్జు అసమాన కలయికతో అత్యుత్తమ నారింజ సంతృప్తిని అందజేస్తుందని మినిట్ మేయిడ్ ప్రతినిధి చెప్పారు. టీవీ సీ నిజమైన నారింజ గుజ్జును కలిగి ఉనన దాని అంతర్గత ఆధారాలను హైలెట్ చేస్తుందని ఇది ఆకృతిని జోడిస్తుంది మొత్తంగా ఆస్వాదన అనుభవాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ప్రచారంపై వ్యాఖ్యానిస్తూ కోకాకోలా ఇండియా న్యూట్రీషన్ కేటగిరీ మార్కెటింగ్ డైరెక్టర్ అజయ్ కొనాలే మినిట్ మెయిడ్ పల్ప్ ఆరెంజ్ లో శ్రద్ధా కపూర్ ఎనర్జిటిక్ ప్రెజెన్స్ నానియొక్క వైబ్రేంట్ డైనమిక్ పర్సనాలిటి కలిసి బ్రాండ్‌ను సంపూర్ణ చేస్తాయన్నారు.

## ఎన్డిపిఎస్ రవాణా అడ్డుకట్టకు చర్యలు చేపట్టండి

### పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించండి

### -నెలవారీ సమీక్షా సమావేశంలో సీపీ త్రివిక్రమ వర్మ



(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

రహదారి భద్రతపై దృష్టి సారించి రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టేలా చర్యలు చేపట్టాలని నగర పోలీస్ కమిషనర్ డా.సి.ఎం. త్రివిక్రమ వర్మ అన్నారు. బుధవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నెల వారీ రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు. ఈ మీటింగులో ఆయన మాట్లాడుతూ ఎన్డిపిఎస్ రవాణాకు పూర్తి అడ్డుకట్ట వేయుటకు తగు చర్యలను తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా గంజాయి పెడ్లర్లను పూర్తిగా అరెస్టు చేయాలనీ తెలిపారు. నగరంలో గత నెల జరిగిన రోడ్డు ప్రమాదాల మరణాల సంఖ్య పరిశీలించి ఆయా రహదారుల వద్ద చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్‌గా ఉన్న రౌడీ షీటర్ల వివరాలు, వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు. మహిళల పైన వేధింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు. నైట్ బీట్స్, పెట్రోలింగ్ చేయు అధికారులు, సిబ్బంది ఎటువంటి స్పీడ్ డ్రైవింగ్ లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. పోక్సో కేసుల పైన ఆరా తీశారు. నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలని తెలిపారు. వివిఎంఎస్(విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్)ను పూర్తిగా లా అండ్ ఆర్డర్, క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగంగా గుర్తించాలని తెలిపారు. ఎస్.ఈ.బి టీంలుగా ఏర్పడి నగరంలో వున్న విద్యాసంస్థలు వద్ద నిఘా ఉండేలా ప్రముఖ ప్రాంతాల్లో డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై బ్యానర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వంటి కార్యకలాపాలు నగరంలో ఎక్కడ జరగకుండా నిరోధించాలని సూచించారు. సైబర్ క్రైమ్‌పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, పలు కొత్త సాఫ్ట్ వేర్‌లను తీసుకొని వినియోగించాలని సూచించారు. లోక్ అధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు. క్రైమ్, ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు. కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్‌లో ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధంగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి-1 (ఎల్ అండ్ ఓ) వి.విద్య సాగర్ నాయుడు, డి.సి.పి-2 (ఎల్ అండ్ ఓ) కే.ఆనంద రెడ్డితో పాటుగా ఏడీసీపీలు నుండి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జోరుగా పాడేరు ఏజెన్సీలో ముమ్మరంగా వ్యవసాయ పనులు

### 'గిడుగుల' రక్షణలో వరినాట్లు వేస్తున్న గిరిజన మహిళలు



పాడేరు, జూలై 26, ప్రభాతవార్త:

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీ లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుసు ్తన్న భారీ వర్షాలతో మన్యంలో ఖరీఫ్ వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. వరి, సామలు, వేరుశెనగ,అల్లం తదితర వాణిజ్య పంటలను వేసేందుకు వ్యవసాయ పనుల్లో గిరిజన రైతులు నిమగ్నమై ఉన్నారు. భారీగా వర్షాలు కురవడంతో గిరిజన రైతులు ఉదయాన్నే పంట పొలాల్లోకి వెళ్ళి దుక్కు దున్నిటం అలాగే వరినాట్లును తీసి కట్టలు కట్టడంతోపాటు దుక్కుదున్ని సిద్ధం చేసిన వరినాట్లు పొలాల్లో వరినాట్లను ఉడిసే పనిలో గిరిజన పురుషులు, ముఖ్యంగా గిరిజన మహిళలు ఎంతో బిజీగా ఉన్నారు. భోరున వర్షం పడుతున్నా లెక్క చేయకుండా గిడుగులు (అడ్డాకులతో తయారు చేసిన) ధరించి వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. గిడుగు ధరించిన మహిళలకు వర్షంలో తడవరు.. అంతేకాకుండా శరీరం అంతా కప్పినట్లు ఉండటంతో ఎంత వర్షం పడినా ఈదురుగాలులు వీచినా..చలి గాలులు వేసినా లోపల వెచ్చగా ఉంటుంది. దీంతో రైతులకు గిడుగు కవచంలా పని చేస్తుంది, వర్షాలు జోరుగా మన్యంలో కురుస్తుండటంతో మన్యంలో వరినాట్లు పనులు జోరందుకున్నాయి. అంతేకాకుండా కొంత మంది రైతులు యంత్రాలతో,పంట పొలాన్ని ట్రాక్టర్లతో వరి పంట పొలాలను దుక్కు దున్నె పనుల్లో నిమగ్నమై ఉన్నారు.మన్యంలో ఎక్కడ చూసినా ఏ పొలంలో చూసినా రైతులు వ్యవసాయ పనుల్లో బిజీ బిజీగా కనిపిస్తున్నారు.ఏజెన్సీలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా వని నాట్లు తీసి ఉడిసే పనులు సుమారు 80 శాతం వరకూ జరిగిపోయింది.

**వర్షాకాలంలో గిడుగులకు మంచి గిరాకీ...!**

వర్షాకాలంలో అడ్డాకులతో తయారు చేసే గిడుగుకు ఏజెన్సీ వారపు సంతల్లో మంచి గిరాకీ ఉంది. వర్షాలకు, చలి కాలానికి రైతులు రక్షణ కవచంగా ఉండే ఈ గిడుగుకు మంచి గిరాకీ ఉండటంతో వీటిని గిరిజన రైతులే తయారు చేసి వారపు సంతలకు తీసుకు వచ్చి మూడువందల నుంచి ఐదు వందల రూపాయల వరకు రైతులకు విక్రయిస్తారు. ఈ సీజన్‌లో అడ్డాకులతో తయారు చేసే గిడుగు (గొడుగు)కు మంచి గిరాకీ ఉండటంతో వారపు సంతల్లో హాట్ కేకుల్లా అమ్ముడుపోతుంటాయి.ఏదిఏమైనా మన్యంలో కురిసిన భారీ వర్షాలు రైతులకు ఖరీఫ్ వ్యవసాయానికి ఎంతగానో ఉపయోగ పడింది.

## కోరాపుట్ కొత్తవలస లైన్‌ను పరిశీలించిన డిఆర్‌ఎం



విశాఖపట్నం, జూలై 26,ప్రభాతవార్త

కోరాపుట్ కొత్తవలస లైన్ మధ్య 2వ రోజు డిఆర్ఎం ప్రసాద్ బుధవారం తనిఖీ కొనసాగించారు. కోరాపుట్, భేజా, అరకు, బొర్రగుహలు, శివలింగాపురం, తదితర రైల్వే స్టేషన్లలోని రైల్వే సంస్థలను ఆయన పరిశీలించారు. సొరంగాలు, ప్రధాన వంపులు, నిర్మాణంలో ఉన్న డబ్లింగ్ పనులు తదితరాలను పరిశీలించారు. ట్రాక్ వంపులు, వంతెనలు, పాయింట్లను తనిఖీ చేసేందుకు సెక్షన్‌లో విండో ట్రైలింగ్ తనిఖీ నిర్వహించారు.

## కొన్ని నెలల్లోనే జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం

### మహిళల గౌరవాన్ని నిలిపింది 'బాబే'-మహాశక్తి'లో మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి



కొయ్యూరు, జూలై26, ప్రభాతవార్త

ఇక కొద్దినెలల్లో జగన్‌రెడ్డి పాలనకు రాష్ట్రప్రజలు చరమగీతం పాడనున్నారని మాజీఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డిఈశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని డౌనూరులో టిడిపి నేతృత్వంలో నిర్వహించిన మహాశక్తి ప్రచారకార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా జోరువానలో కూడా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు సాధికారిత సాధించి, ఆత్మగౌరవం నిలుపుకునేలా చేసింది చంద్రబాబేనన్నారు. వైసిపిప్రభుత్వ వైఫల్యాలను టిడిపి కార్యకర్తలంతా ప్రజల్లోనికి తీసుకెళ్లాలన్నారు. నాలుగేళ్లపాలనలో తల్లికి,చెల్లికి ఏమీ చేయలేని జగన్‌రెడ్డి, రెండున్నరకోట్ల రాష్ట్ర మహిళలకు ఏంచేయగలడని? ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యాడన్నారు. అన్ని సంక్షేమపథకాల్లో కోతలు విధిస్తూ, రాష్ట్రంలోని ఏఒక్క వర్గానికి జగన్ న్యాయం చేయలేకపోయాడన్నారు. సైకోపాలనపోయి రాష్ట్రంలో సంక్షేమపాలన రావాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సి న బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మహానాడులో టిడిపి విడుదలచేసిన మేనిఫెస్టోచూసి వైసిపి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. టిడిపి మేనిఫెస్టోలోని తల్లికివందనం, ఉచితంగా గ్యాస్‌సిలిండర్‌లు మంజూరు తదితర ప్రాధాన్యతలను ఆమె వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో పాడేరులోనూ, రాష్ట్రంలోనూ టిడిపి జెండాను ఎగురవేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రాష్ట్రఎస్టీసెల్ కార్యదర్శి సోమెలచిట్టిబాబు, మండలపార్టీ అధ్యక్షుడు గొలిసింగిసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, మహాశక్తి మహిళలు బోనంగిసత్యవతి, ఏలూరురత్నం, కె.వరలక్ష్మి, నేతలు ఉల్లివెంకటేశ్వర్లు, బి.శివరామరాజు, ఐటిడిపి ఇన్‌చార్జి కురుజుశ్రీను, కొర్రరామమూర్తి, పుష్పలత, స్వామినాయుడు, జంపావెంకటరమణ, వారాకొండలరావు, సాలెబుసన్యాసిరావు పాల్గొన్నారు.

## గాజువాక యువతికి దక్కిన అరుదైన గౌరవం

### ఫరెవర్ మిస్టర్ ఇండియా పోటీల్లో విశాఖ నుంచి దివ్య ఎంపిక



గాజువాక, జులై26, ప్రభాతవార్త.

బెహరా దివ్య గాజువాక 70వ వార్డులో నివాసముంటున్నారు. ఈమె ఎంటెక్ వరుకు చదువుకున్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివి మిస్ ఏయూ 2013గా విజయం సాధించారు. ఫరెవర్ మిస్టర్ ఇండియా పోటీల్లో బెహరా దివ్య విశాఖపట్నం నుంచి ఒకరే ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. ఇటీవల రాజస్థాన్‌లో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో గాజువాక నుంచి దివ్య ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని కుటుంభ సభ్యులు తెలిపారు. ఫరెవర్ మిసెస్ ఇండియా 2023కి త్వరలో జరగనున్న పోటీకి విశాఖపట్నం నుండి శిష్టకర్ణాలకు చెందిన బెహరా వెంకటేశ్ కుమార్తె బెహరా దివ్య ఎంపికైనా సందర్బంగా గాజువాక డ్రైవర్స్ కాలనీలో నివాసం ఉంటున్న వారి నివాసానికి ఆ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బలివాడ సత్యారావు, జాసంగి తిరుపతిరావు, శ్రీయతులు, కరకవలస గౌరీప్రసాదరావు, నాగుమంత్రి వెంకటేశ్వరరావు పట్నాయక్, లకనాపురం రమణమూర్తి, హరి తదితరులు వెళ్లి ఆమె కుటుంభ సభ్యుల సమక్షంలో ఆమెకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలిపారు.

# గతుకులు మయంలో ఆనందపురం, చింతలపేట లింకు రోడ్డు

గుర్ల, జూలై 26 ప్రభాతవార్త



మండలంలో ఆనందపురం చింతలపేట రోడ్డు నరకాన్ని తలపిస్తోంది. గతంలో వేసిన తారు రోడ్డు నేడు పూర్తిగా గతుకులు మయం కావడంతో ఈ రోడ్డుపై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ఈ రోడ్డు ప్రయాణం చేయాలంటే ప్రమాదాలకు నెలవుగా ఉండటతో ప్రయాణీకులు ఆందోళన చెదుతున్నారు. లింకు రోడ్డు కావడంతో రోడ్డుపై ప్రయాణం చేయడానికి ప్రయాణీకులు, వాహన చోదకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ రోడ్డు గుండా చింతలపేట, ఆనందపురం, కోటగండ్రేడు మధుర పెదమజ్జిపేట తదతర గ్రామాల ప్రజలు నిత్యం గతుకుల రోడ్డుపైనే ప్రయాణం చేస్తున్నారు. పాలకులు మారినా రోడ్డు అభివృద్ధి పనులకు మోక్షం లేదని వాపోతున్నారు. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు బారని పడి ఆసుపత్రి పాలయ్యారని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకముందే రోడ్డు మరమ్మతు పనులు సకాలంలో చేయాలని కోరుతున్నారు. వర్షాకాలం కావడంతో రోడ్డుపై ప్రయాణం చేయడానికి ప్రయాణీకులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిదులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహణపై దృష్టి సారించాలి

శృంగవరపుకోట, జూలై 26 ప్రభాతవార్త



మండలంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై అధికారులు దృష్టి సారించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడి బంగారునాయుడు తెలిపారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు కారణంగా ఎక్కడకక్కడే అపారిశుద్ధ్యం నెలకొంటుందని అందువల్ల ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని లేకపోతే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని అందుకు సంబంధిత అదికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా అన్ని ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా మండలలో పక్కా కొండ ప్రాంతాల్లో ఉన్న దారపర్తి, మూలబొడ్డవర పంచాయతీలలోని గిరిజన ప్రాంతాల్లో వైద్య సిబ్బందిని పక్కగా అందుబాటులో ఉంచానలి గిరిజన ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సహాయాన్ని అందించాలని ఆయన తెలిపారు. ఇటీవలే కొండ ప్రాంతాలో ఉన్న బొడ్డుపాడు గిరిజన గ్రామానికి చెందిన ద్రాక్షయని అనే గిరిజన బాలిక తీవ్ర అనారోగ్యంతో ఉండగా మొబైల్ అంబులెన్స్‌లో ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలో ముబైల అంబులెన్స్‌లో వాహనాలకు పెట్రోల్ అయిపోయిందని దీంతో అంబులెన్స్ నిలిచిపోయిందని ఆసమయంలో అంబులెన్స్‌లో ఉన్న రోగి బాలికకు సమయానికి చికిత్స అందకపోతే ఆ బాలిక పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులు మళ్ళీ పునరావృతం కాకుండా సంబంధిత అదికారులు తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ కన్వీనర్ చీమల అచ్చిబాబు పాల్గొన్నారు.

# మడులు పీల్చు పురుగులు పెరుగుదలను అరికట్టవచ్చును

బలిజిపేట, జూలై 26 ప్రభాతవార్త



మిర్తివలస, బర్లి గ్రామంలో వరినారు మడులు పీల్చు పురుగులు పెట్టే గుడ్లు మొదటి దశలోనే నాశనం చేసి తొలగించడం చేయడం వల్ల తదుపరి రసీంపీల్చే పురుగులు పెరుగుదలను అరికట్టవచ్చును. ఈ విధంగా చేయడం వల్ల ఆకు ముడత పురుగు ఉద్రితి పంటపై చాలా తక్కువగా ఉంటుంది. రైతులు ప్రస్తుతం ఆ నారు నాటడానికి ఆకులు కట్టలు కడుతున్నప్పుడే చేతితో వరి చివర ఆకులను తుంచి పొలంలో వేయకుండా దూరంగా విసిరి వేయాలన్నారు. ఇది చాలా తక్కువ ఖర్చుతో కూడకున్న పని కాబట్టి రైతులు అందరూ ఈ పద్ధతిని తీసేటప్పుడు ఈ ఆకు చివరి బాగం తుంచి నాట్లు వేయాల్సిందిగా గట్టుపైన కందులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుల పొలంలో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు వావిలపల్లి గోవిందరావు, కె.లక్ష్మణరావు, పి.జగన్నాథం, వైవలపల్లి సన్యాసినాయుడు, మండల వ్యవసాయాధికారి ఎం.శ్రావణ్‌కుమార్, గ్రామ వ్యవసాయ సహయకులు ప్రశాంతి, చాందినీ, ప్రవీణ్ పాల్గొనడం జరిగింది.

# పారిశుద్ధ్య కార్మికులు సమ్మె

రామభద్రపురం, జూలై 26 ప్రభాతవార్త



పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గత 24 రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెపై సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు మెంర్లు ఈవోకి ఫిర్యాదు చేస్తూ కార్మికులను తొలగిస్తున్నట్లు గ్రామంలో అనారోగ్య పరిస్థితులకు కారణమని, పనులు చేయడం లేదని చర్చల ద్వారా పరిష్కారానికి రావలేదని ఆరోపిస్తున్నారు. దీనిని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోంది. కార్మికుల సమ్మె చేయకముందే పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులకు, మేము అనేక మార్లు మా డిమాండ్లపై వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ పరిష్కరించలేదు. అనివార్యంగా సమ్మెలోకి వెళ్ళాం. ఈ సమ్మె చేయడానికి పూర్తిగా కారణంగా అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమే కారణం. బుధవారం గ్రామంలో ప్రజారోగ్య పరిస్థితులు బాగోలేకపోవడానికి కారణం తప్ప కార్మికులు కాదు ఇప్పటికైనా చర్చలు జరిపి సమస్య పరిష్కరించుకునేందుకు కార్మికుల సిద్ధంగా ఉన్నారని తెలియజేసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.శంకరరావు,బలస శ్రీను, యూనియన్ ప్రెసిడెంట్ కె.రమేష్, కె.భవాని కార్మికులు పాల్గొన్నారు.

# కలుపు నివారణకు డాక్టర్ వైఎస్సార్ పొలంబడి దోహదపడుతుంది

పాచిపెంట, జూలై 26 ప్రభాతవార్త



వయ్యారిభామ కలుపు పశువులకు మనుషులకు వ్యాధులను కలుగజేయడమే కాకుండా జీవ వైవిధ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని పర్యావరణ పరిరక్షణ డాక్టర్ వైఎస్సార్ పొలంబడిలో ఒక భాగమని కాబట్టి సామూహిక నిర్మూలన పద్ధతుల ద్వారా పూత రాక ముందే వయ్యారి బామలు పూర్తిగా నిర్మూలించాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో బుధవారం కర్రివలస రైతు భరోసా కేంద్రం పరిధిలో అమ్మవలస గ్రామంలో పత్తిపంటపైరైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 వారాలపాటు నిర్వహించే డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ రైతులు కలుపు మొక్కలతో పాటు కలుపు మందులపై కూడా అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో దీనిపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. రసాయన ఎరువులు విచక్షణ రహితంగా వాడటంవల్ల భూమిలో జీవవైవిధ్యం దెబ్బతిని వానపాములు పూర్తిగా నిర్మూలించబడతాయని కాబట్టి రైతులు కేవలం రసాయన ఎరువులు మీద మాత్రమే ఆధారపడకుండా రసాయన సేంద్రీయ ఎరువులు సమ్మిళితంగా వాడుకోవాలని తెలిపారు.

**యూరియాతో వానపాములు చనిపోవు :**

విచక్షణారహితంగా ఎరువులు వాడటం ఎంత ప్రమాదకరమో తెలుపుతూ యూరియా తగిలిన పది సెకండ్లలోపే వానపాములు చనిపోయే ప్రయోగాన్ని రైతులకు చూపించి విచక్షణ రహితంగా రసాయనాలు వాడటం ఎంత ప్రమాదకరమో తెలిపారు.

**సేంద్రీయ ఎరువులతో పోటాష్ తయారీ :**

200 కిలోల పశువుల పెంటలో అరలీటరు పోటాష్ శాల్యూబలైజింగ్ బ్యాక్టీరియాను కలిపి పొలంలో కలియదున్నకోవడం ద్వారా భూమిలో ఉన్న కరగని పోటాష్‌ను కరిగించి మొక్కలకు అందేలా చేస్తుందని ప్రయోగాన్ని విఏఏ మోహనకృష్ణ ఆధ్వర్యంలో చేసి చూపించారు.

**చేప వ్యర్థాలు పంటలకు బలం :**

చేపవ్యర్థాలు, బెల్లం సమ నిష్పత్తిలో కలుపుకుని ఒక కుండలో 15 రోజులు పాటు నిల్వ ఉంచి ప్రతి రోజు ఉదయం సాయంత్రం కలుపుకుని 15వ రోజు వడగట్టి ఒక లీటరు నీటికి 2.5మిల్లీలీటర్ల మీనామృతాన్ని ఇవి కలుపుకుని అన్ని పంటలలో బలం కోసం ఆరోగ్యవంతమైన పంట కోసం పిచికారి చేసుకోవచ్చని ఏపిసిఎన్ఎఫ్ ఎఫ్ఎసిఆర్పి బాలకృష్ణ తెలిపారు. అనంతరం మీనామృతం తయారీ చూపించి గట్టుపై ఉన్న బైజర్ బామ కలుపును నిర్మూలించారు. ఈ కార్యక్రమంలో రైతు అప్పారావు, ఎనిఆర్పి విజయ్, రైతులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బంద్

సంతకవిటి, జూలై 26 ప్రభాతవార్త



విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం సంతకవిటి మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం బంద్ చేయడానికి రిక్వెస్ట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతకవిటి మండల టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం లీడర్ మీసాల సాయిప్రతాప్ తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాసరావు, వెంపటాపు మురళి, ఎం.రమేష్, భవాని, గెద్దవు జనార్ధనరావు, పొట్నూరు గోవిందరావు, బోనెల రమణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏండ్లుగా నడిచిన రహదారి బూచోడు కబ్జా

మెంటాడ, జూలై 26 ప్రభాతవార్త



మండలలోని జయతి రెవెన్యూ భూమి ఆక్రమణకు చెందిన రహదారిపై టేకు మొక్కలు వరి పొలానికి సిద్ధమవుతున్నారు. ఈ రహదారి లక్ష్మీపురం నుంచి పుల్లేటివలసకు,పొలాలకు దారి వెళ్ళాల్సిన రహదారిని కొంతమంది భూ కామాంధులు రోడ్డున ఆక్రమించుకుని టేకుమొక్కలు వరి పొలానికి సిద్ధమవుతున్నారు.ఈ రహదారి సుమారు 40 సంవత్సరాల నుంచి లక్ష్మీపురం నుంచి పుల్లేటి వలసకు ట్రాక్టర్లు, మనుషులు ఎడ్లబండ్లు తదితర వాహనాలు వెళుతూనే ఉన్నాయి. ఓ భూకామాంధుడు వచ్చి రహదారిని కబ్జా చేసి టేకు మొక్కలను మరోపక్క వరి పొలాలకు సిద్ధమవుతుంటే చుట్టుపక్కల భూమున్న రైతులు ఆందోళన చెందుతున్నారని బిఫారం భూములు కూడా వారి స్వాధీనం చేసుకున్నారని రైతులను కూడా విడిచి పెట్టకుండా తన ఇష్టాను సారంగా భూ కామాంధులు హల్‌చల్ చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. రెవెన్యూ కలుగజేసుకుని కొంతవరకు ఉన్న రహదారిని పరిశీలన చేసి మిగతాది కూడా రహదారి ఏర్పాటు చేస్తారని కోరుకుంటున్నాం

# అకాల వర్షాలకు కొట్టుకు పోయిన రహదారి

మెంటాడ, జూలై 26 ప్రభాతవార్త



మండలంలోని జగన్నాథపురం పంచాయతీ ఆనుకొని ఉన్న చంపావతి నది చినుకు పడితే ఎటు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు వర్షకాలం వచ్చిందంటే ఎటు వెళ్ళలేని పరిస్థితి. ఆసుపత్రికైనా, స్కూల్‌కైనా, కళాశాలకైనా ఎటువంటి కష్టసుఖాలకైనా ఈ చంపావతి నది తీరం దాటి వెళ్ళాల్సి ఉంటోంది. అయితే పంచాయతీ ప్రజలు కష్టాలను గత మూడు సంవత్సరాలు క్రితం గుడిసిదయ,జెర్రీ సింహచలం గర్భిణీతో విశాఖపట్నం కెజిహెచ్ నుంచి మృతదేహాన్ని తీసుకురావాలన్న ఈ నది ప్రమాదకరస్థాయిలో ప్రవహించింది. పత్రికలో వచ్చి ఉన్నది పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకపోయింది. మరీ పంచాయతీ ఆనుకొని ఉన్నగ్రామాలలో చాకివలస, పులే ్లటివలస,గజంగుడ్డువలస, మామిడివలస,రెడ్డివానివలస, లింగాలవలస తదితర గ్రామ ప్రజలు ఈ నది దాటి వెళ్ళాల్సి ఉంటోంది. అయితే అధికారుల దృష్టికి పెద్దల దష్టికి జగన్నాథపురం పంచాయతీలో ప్రజలకు రహదారిని అలాగే వంతెనను ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నారు. తొందరలోనే ఈ చంపావతి నది బ్రిడ్జిని ఏర్పాటు చేస్తారని గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు.

# పుట్టగొడుగులు తిని ముగ్గురికి రక్త వాంతులు

రేగిడి, జూలై 26 ప్రభాతవార్త



విషపూరితమైన పుట్టగొడుగులు తిని పలువురికి రక్తవాంతులు అయ్యాయని రేగిడి 108 సిబ్బంది తెలిపారు. వివరాల్లోకి వెళితే విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం రేగిడి మండలం దేవుదల గ్రామానికి చెందిన ఇనమల సుజాత, ఇనమల హరిబాబు, ఇనమల సరోజినిలు పుట్టగొడుగులు వండుకుని తిని పడుకున్నారని రాత్రి 1 గంట సమయంలో తీవ్ర వాంతులతో పాటు రక్తం పడడం తీవ్ర అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. అయితే గుర్తించిన బంధువులు 108కు సమాచారం ఇవ్వగా రేగిడి 108 సిబ్బంది సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని ఈఎంటి మీసాల ఈశ్వరరావు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. సకాలంలో ప్రథమ చికిత్స చేయడం వల్ల ప్రమాదం నుంచి బయట పడ్డారని బాధిత బంధువులు 108 సిబ్బంది ఈఎంటి మీసాల ఈశ్వరరావు, ఫైలెట్ గర్భాపు నారాయణరావులకు సుజాత అలాగే వారి బంధువులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# కొట్టుగుమ్మాడలో వేలాడుతున్న విద్యుత్ వైర్లు

## తరచూ జరుగుతున్న ప్రమాదాలు


వీరఘట్టం, జూలై 26 ప్రభాతవార్త



మండలంలోని కొట్టు గుమ్మాడ గ్రామంలో విద్యుత్ వైర్లు క్రిందకు వేలాడడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. చేతికి అందినంత ఎత్తులో విద్యుత్ వైర్లు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలాన్ని వెల్లబుచ్చుతున్నారు. గ్రామంలోనే రెండు చోట్ల ఈ వైర్లు కిందకి వేలాడడంతో చెట్లు కొమ్మలు తగిలి మంటలు చెలరేగుతున్నాయి. దీంఓ ప్రజలు మరింతగా బీతుల్లుతున్నారు. తాజాగా మంగళవారం విద్యుత్ వైర్లు చెట్లు కొమ్మలకు తగిలి పెద్ద మంటలు చెలరేగాయి. దీనిపై పలుమార్లు విద్యుత్‌శాఖ అధికారులకు తెలిపామని గ్రామస్తులు చెబుతున్నారు. భవిష్యత్తులో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తక్షణమే విద్యుత్‌శాఖ అధికారులు వేలాడుతున్న వైర్లును సరి చేసి ప్రమాదాలను అరికట్టాలని కొట్టుగుమ్మడు గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ద హువా కంపెనీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల టెక్నాలజీపై శిక్షణ కార్యక్రమం

రాజాం, జూలై 26 ప్రభాతవార్త



రాజాం పట్టణంలో మోర్ ఎదురుగా ఉన్న ఎస్ఎస్ ఎల్వి సీసీ టీవీ కార్యాలయంలో ద హువా టెక్నాలజీ కంపెనీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలపై అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించారు. రాజాం నియోజకవర్గంలో రాజాం, వంగర, సంతకవిటి, రేగిడి ఆమదాలవలస మండలాలతో పాటు విజయనగరం జిల్లాలో ఉన్న వృత్తి నిపుణులకు సీసీ కెమెరాల వినియోగంపై అవగాహన, వాటి వలన భవిష్యత్తులో ఉపయోగాలు, నిఘా కెమెరాలు చెడిపోతే వాటిని ఏ విధంగా సొల్యూషన్ చేయాలి, అలాంటి వాటిపై శిక్షణ తరగతులను ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో వెంకటేష్, మొగదాల మోహన్‌కుమార్, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.20 లక్షలతో తెట్టంగిలో అభివృద్ధి పనులు ప్రారంభం

వీరఘట్టం, జూలై 26 ప్రభాతవార్త



మండలంలోని తెట్టంగి గ్రామంలో 20లక్షల రూపాయల వ్యయంతో ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు నేతృత్వంలో వివిధ అభివృద్ధి పనులు జరిపించేందుకు శ్రీకారం చుట్టారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తెట్టంగి గ్రామానికి ప్రభుత్వం 20లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామంలో రెండు లక్షల రూపాయల వ్యయంతో విద్యుత్‌శాఖకు సంబంధించిన పనులను చేపట్టనున్నారు. అలాగే నాలుగు లక్షల 95వేల రూపాయలు వ్యయంతో స్మశాన వాటికలో నూతనంగా షెడ్‌ను నిర్మించనున్నారు. మిగిలిన 13లక్షల ఐదు వేల రూపాయలతో గ్రామంలోని సిమెంట్ రహదారులు, కాలువలు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. అనునిత్యం గ్రామ అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలకు ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, ఎంపీటీసీ సతివాడ వరలక్ష్మి, చిన్నంనాయుడు, సర్పంచ్ అలజంగి విజయమ్మ, వైస్ సర్పంచ్ పొట్నూరు పరిశినాయుడులతో పాటు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా తమ గ్రామానికి మరిన్ని నిధులు ఇచ్చి గ్రామాభివృద్ధికి మరింతగా సహకరించాలని తెట్టంగి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

రాజాం, జూలై 26 ప్రభాతవార్త



రాజాం మాధవ్ బజార్‌లో ఉన్న యూపీ స్కూల్‌లో పచ్చదనం పరిశుభ్రత, ఆవశ్యకతను వివరిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు వాసవి క్లబ్, మన రాజాం సారధి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. విద్యార్థి దశ నుంచి మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించుకుని ఉండాలని హితవు పలికారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గ్రంధి రవికుమార్, వాకచర్ల రాజా, అంబరీస్, చంటిబాయి, నగేష్, సుబ్బలక్ష్మి, స్కౌట్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ద్రోహి సీఎం జగన్

శృంగవరపుకోట, జూలై 26 ప్రభాతవార్త



విద్యార్థుల ద్రోహి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని విశాఖ పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ అధ్యఓఉడు ఎస్.రతన్‌కాంత్ తెలిపారు.బుధవారం ఎస్.కోట నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ దేవీబొమ్మ జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ ఎత్తున ర్యాలీ, దర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ కార్యదర్శి జీఎన్.నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు డెక్కా ఈశ్వరరావు, తెలుగు యువత తదతరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

# రైతు సహకార సంఘాల బలపేతానికి సహకరించాలి

లక్కవరపుకోట, జూలై 26 ప్రభాతవార్త



కొత్తవలస కేంద్రంగా ఎల్.కోట, వేపాడ, కొత్తవలస మండలాల్లో సబల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు సహకార సంఘాల (ఎఫ్‌పిఒ) బలోపేతానికి సహకరించాలని ఏపీ సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని అభ్యర్థించినట్లు సబల సంస్థ కోఆర్డినేటర్ కొమ్మోజు సరస్వతి తెలిపారు. మంగళవారం వెలగపూడిలో ఏపీ సీఎంని రేగ గ్రామంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల శుద్ధి కర్మాగారం విజువల్ మోడ్‌లో ప్రారంభించేందుకు ఆహ్వానించే కార్యక్రమంలో పాల్గొన్న ఆమె సీఎంని కలిసి ఆయనకు చిరుధాన్యాల చెల్లెమ్మల తరుపున కృతజ్ఞతలు తెలపడంతో పాటు సహకార రైతు సంఘాలను ఆర్‌బికెకు అనుసంధానం చేయాని కోరినట్లు ఆమె తెలిపారు. అలాగే చిరుధాన్యాల శుద్ధి కర్మాగారం ఏర్పాటు ద్వారా చిరుధాన్యాలకు మంచి దశ రానుందని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో మిల్లెట్స్ వినియోగించి ఆరోగ్యాన్ని పెంపొందించుకుంటారని సీఎం ఆశాభావం వ్యక్తం చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సబల సంస్థ ఉంచి మిల్లెట్ కిట్ మిల్లెట్ రెసిపి పుస్తకం సీఎంకి అందజేసినట్లు తెలిపారు. మిల్లెట్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించి జిల్లా కలెక్టర్‌కి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి జిల్లా అధికారులకు నాయకులకు ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రాపౌట్స్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి : కలెక్టర్

గజపతినగరం, జూలై 26 ప్రభాతవార్త



డ్రాపౌట్స్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మండలంలో జోరువానను సైతం లెక్కచేయకుండా విస్తృత పర్యటన చేపట్టారు. తొలుత ఆమె గంగచోళ్లపెంటలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జరుగుతున్న నాడు-నేడు పనులను తనిఖీ చేశారు. అనంతరం డ్రాపౌట్స్‌పై ఎంఇఒలు విమలమ్మ చక్రధర్‌లను ప్రశ్నించారు. స్కూల్ సమయం అరంతరం డ్రాపౌట్స్ విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రాపౌట్స్ విద్యార్థులకు కిట్లను అందజేశారు. పదోతరగతి క్లాస్‌రూమ్‌ను సందర్శించి పిల్లలతో హిందీ పాఠాన్ని చదివించి దాని ఆర్థాన్ని విద్యార్థులతో చెప్పించారు. అనంతరం పురిటిపెంటలో నిర్మాణం పూర్తయిన రెండవ సచివాలయ భవనాన్ని సందర్శించారు. చిన్న చిన్న పనులను వేగంగా పూర్తి చేసి ప్రారంభించానలి, వెంటనే హ్యాండ్ ఓవర్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సచివాలయానికి ప్రహరీగోడ లేదని గ్రామస్తులు అడుగుగా ప్రతిపాదనలు పంపాలని ఎంపిడిఒ కిశోర్‌కు సూచించారు. ఆర్.బి.కె భవనం నిర్మాణం ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించగా లింటల్ స్థాయిలో ఉందని ఎంపిడిఒ కిశోర్‌కుమార్ చెప్పగా త్వరగా పూర్తి చేయించాలన్నారు. అనంతరం ఎమ్మార్‌ో కార్యాలయాన్ని సందర్శించి తహశీల్దార్ అరుణ్‌కుమారితో సిబ్బందితో మాట్లాడి రీ సర్వేపై ఆరా తీవారు.విఆర్ఒ లాగిన్‌లో ఉన్నవి వెంటనే తహశీల్దార్ లాగిన్‌కు పంపాలని సూచించారు. జగనన్న సురక్ష, గడపగడపకు కార్యక్రమాలు జరుగుతున్న తీరుపై ఎంపిడిఒ కిశోర్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. గడపగడపకు పనుల బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని సూచించారు.ఆగస్టు మొదటి వారంలోగా ప్రాధాన్యత భవనాలన్నింటినీ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె తోపాటు బొబ్బిలి ఆర్డీఒ శేషశైలజ, జిల్లా సచివాలయాల సమన్వయకర్త నిర్మలాదేవి, ఎంపిడిఒ కిశోర్‌కుమార్, తహశీల్దార్ అరుణకుమారి, ఉప తహశీల్దార్ సత్యనారాయణ, ఎంఇఒలు ఎస్.విమలమ్మ, సాయిచక్రధర్,ఇంజనీరింగ్ అదికారులు, హౌసింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ వ్యవస్థతోనే రాష్ట్రంలో సుపరిపాలన

## ఎంఎల్ఎ బడ్డుకొండ, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల, జూలై 26 ప్రభాతవార్త



సచివాలయ వ్యవస్థతోనే రాష్ట్రంలో సుపరిపాలన అందుతున్నదని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని సీతారామునిపేట గ్రామ సచివాలయ భవనానికి ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజుతో కలిసి ఆయన బుధవారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. అలాగే అదే గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలకు కూడా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర ్భంగా ఎంఎల్ఎ బడ్డ ్కొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం జగన్మోహనరెడ్డి రూపొందించిన సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రజలు ఈ రెండు వ్యవస్థలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.రైతు భరోసా కేంద్రం ఏర్పాటుతో రైతులకు గ్రామంలోనే సాంకేతిక ప్రయోజనాలు కలుగుతున్నాయని అన్నారు. ఈ వ్యవస్థ ను విదేశాల వారు కూడా ప్రశంసించిన సందర్బాలు ఉన్నాయని బడ్డుకొండ, డాక్టర్ సురేష్‌బాబు అన్నారు.ప్రారంభోత్సవాల అనంతరం సీతారామునిపేట, జగ్గరాజుపేట, గొర్లెపేట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక వైపు కుండ పోత వర్షం పడుతున్నా లెక్కచేయకుండా గొడుగుల సహాయంతో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నుంచి అందిన ఆర్థిక సదుపాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ,రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు,మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు,నగర పంచాయితీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రాంబార్కి రామలక్ష్మి,నడుపూరు గౌరి, కొత్తపేట సర్పంచ్ అట్టాడ శ్రీనివాసరావు, ఎంపీటీసీ మిరప శాంతకుమారి, వైస్ ఎంపీపీ సారికి వైకుంతంనాయుడు, మాజీ సర ్పంచ్ రాంబార్కి రామారావు,బూర్లె సత్యం,ఉప సర్పంచ్ కళ్యాణపు వెంకటరమణ, వైసిపి నాయకులు నడుపూరు పరిశినాయుడు,మిరప నారాయణరావు, కర్రోతు వెంకటరమణ, వాళ్లె అప్పలనాయుడు,రేవళ్ల శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ,జమ్ము సత్తిబాబు, ఎంపీడీఓ జి,గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, ఇఓపిఆర్‌డి హెచ్.భానోజిరావు,సతివాడ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సాయిరాం, డాక్టర్ సాయి నందిని, సిహెచ్ఓ హిమబిందు, పంచాయితీ కార్యదర్శిలు ధరణిశ్రీ,శ్రీదేవి, కిరణ్‌కుమార్, విఆర్ఓ తాడుతూరి శివప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

# టీకా అవశ్యకతపై అవగాహన



పార్వతీపురం, జూలై 26 ప్రభాతవార్త

టీకా నిర్వహణకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక తప్పనిసరి అని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన 15,16 వార్డులకు చెందిన టీకా నిర్వహణ కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. టీకా వేయాల్సిన పిల్లలు, గర్భినీల అర్హుల జాబితా పరిశీలించారు. టీకా గడువు తేదీలను నమోదు చేయడం, ముందస్తు సమాచారం ఇవ్వడం, వేస్తున్న టీకా అశ్యకతను తల్లిదండ్రులకు వివరించడం తదితర అంశాలపై సిబ్బందిని ఆరా తీశారు. వైద్య సిబ్బంది వారి పరిధిలో ఉండే గర్భిణీలు అందరికీ టిడి వ్యాక్సిన్ షెడ్యూల్ ప్రకారం వేయడం పూర్తి చేయాలని అదేవిధంగా పిల్లలకు వేసిన ప్రతీ టీకా వివరాలు ఆర్చ్‌హెచ్ పోర్టల్‌లో అదేరోజు నమోదు చేయాలన్నారు. టీకా కార్డులను, రిజిష్టర్‌లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. నిర్వహించాల్సిన టీకా కార్యక్రమాల ముందస్తు ప్రణాళిక వేసుకోవాలని, విధిగా జిల్లా ఆరోగ్య కార్యాలయానికి పంపించాలన్నారు. అనంతరం సీజనల్ వ్యాధుల దృష్ట్యా పిల్లలు,గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో డెమో యోగీశ్వరరెడ్డి, సూపర్‌వైజర్ పుష్ప, ఏఎన్ఎంలు నారాయణమ్మ, రామలక్ష్మి, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# తోటపల్లి కుడి కాలువకు గండి

**తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే -ఇది రెండవ సారి అధికార్లు నిర్లక్ష్యమే కారణమా -నాసిరకం పనులే దీనికి కారణమని రైతులు ఆరోపణ**

బొబ్బిలి: 26ప్రభాతవార్త



విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పఇరిగేష్ ప్రోజెక్టు కుడికాలువ గండి పడింది. బుదవారం గత రాత్రి నుంచి కాలువ గండి పడదంతో కాలువ క్రిందున్న నారుమడులు కొట్టుకు పోయాయి. దీనితో 50 ఎకరాలు భూమి పంటనష్టం జరిగినట్లు రైతులు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు వద్ద గోడు వినిపించుకొన్నారు. ఆయన గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించి నీటిపారుదల శాఖ అధికార్లు, మండల రెవిన్యూ అధికార్లు వీటిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈకాలువ పటిష్టతకోసం జిల్లా కలెక్టర్, మంత్రిదృష్టికి తీసుకు వెల్లితామని అన్నారు. పంటనష్ట కట్టి రైతులు నష్టపరిహం వచ్చే విదంగా చర్యలుతీసుకోవాలని అన్నారు. సిమెంట్ కట్టడాలే ఇలా గరిపడ్డాదంటే నాసిరం పనులే దీనికి ప్రధాన కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. డిఈ కుమార్‌ను వివరణ కోరగా 31.625దగ్గర గండి పడిందని ,గతంలో రేక్ హెల్స్స్ వల్లగండి పడ్డాదని అన్నారు.ఇప్పుడు లైనింగ్‌వద్ద గండి పడిందని అన్నారు.

# టీడీపీ అండ్ కో పనిలేక విమర్శలు : డిప్యూటీ సీఎం



సాలూరు, జూలై 26 ప్రభాతవార్త

సాలూరు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఉదయం సూపరింటెండెంట్ డాక్టర్ రత్నకుమారి ఆధ్వర్యంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించగా ఉప ముఖ్య మంత్రి పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధికి ఎన్యూరెన్స్, కాయకల్ప విదివిదానాల ప్రకారం ప్రభుత్వ రోగులకు మెరుగైన సదుపాయాలు, సౌకర్యాలుకల్పించుటకు చేస్తున్న అభివృద్ధి 12 అంశాలతో కూడిన అజెండా ప్రతిపాదనలు డాక్టర్ రత్నకుమార్ వివరించారు. అనంతరం డిప్యూటీ సీఎం వంద పడకల ఆసుపత్రి నిర్మానాన్ని పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి కార్పోరేట్ ఆసుపత్రికి దీటుగా అభివృద్ధి కార్యకమాలు సౌకర్యాలు కల్పిస్తుంటే టిడిపి అండ్ కో ఆసుపత్రిలో మందులు లేవని రోగులకు బెడ్లు లేవని బురద చల్లుతున్నారని వాళ్లకుపని లేక ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు.అంతే కాకుండా 17 కోట్లతో వంద పండలక ఆసుపత్రికి నిర్మాణం యుద్ద ప్రాతిపదిక జరుగుతుందని అన్ని వైద్య విభాగాల డాక్టర్లరోగులకు వైద్యం అందిస్తున్నారన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఇది ప్రజలకు అన్యాయం చేస్తున్నట్లని సౌకర్యాలులేవని వైద్యం కోసం ప్రభుత్వం ఆసుపత్రులకు రోగులు రాకపోవడం వల్ల వారు అనారోగ్యం పాలవుతారని తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకరరావు,రాపాక మాధవరావు, బంకురు అప్పలనాయుడు, సింగారపు ఈశ్వరరావు,బాలాజీ, చొక్కాపు గోపి, కొల్లి వెంకటరమణ, హస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీలో డిపాజిట్లు చేయండి...

**అత్యధిక రాబడి పొందండి -చైర్మన్ చినరామునాయుడు విజ్ఞప్తి**



విజయనగరం కార్పొరేషన్, జూలై 26 ప్రభాతవార్త

జిల్లా సహకార కేంద్రబ్యాంకు (డీసీసీబీ)లో డిపాజిట్లు చేస్తే అత్యధిక రాబడిని పొందవచ్చనని చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం (ఎఫ్ఎల్‌సి)లో భాగంగా బ్యాంకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించేందుకు బుధవారం బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చినరామునాయుడు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా గ్రామీణ రైతాంగానికి మెరుగైన సేవలు అందించడంతో పాటు సహకార బ్యాంకు బ్రాంచ్‌లలో ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా బ్యాంకు డిపాజిట్లపై ఇతర వాణిజ్య బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీ ఇస్తున్నామన్నారు. మాన్‌సూన్ డిపాజిట్ల స్కీం ద్వారా 333 రోజులకు ఏడుశాతం, 666 రోజులకు 8.10 శాతం వడ్డీ అందించగా, స్పెషల్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ ద్వారా ఏడాది కాలపరిమితికి 7.25 శాతం, రెండు సంవత్సరాలకు 7.50, మూడు సంవత్సరాలకు ఎనిమిది శాతం వడ్డీ ఇస్తున్నామని చెప్పారు. అలాగే సీనియర్ సిటిజన్స్‌కు 0.60 శాతం అదనపు వడ్డీ అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ డీజీఎం సి.హెచ్.ఆర్.సి.ఎస్. బాలాజీరావు, డీసీసీబీ సీఈఓ కెంబూరు జనార్ధన, అప్కాబ్ జీఎం, డీసీసీబీ ఓఎస్‌డి జి.ఎస్.ఎన్.రాజు, డీసీసీబీ జనరల్ మేనేజర్ కంది చంద్రరావు, డీజీఎంలు కె.వి.వి.ఆర్.ఎన్ సత్యనారాయణ (వాసు), చిప్పాడ ఉమామహేశ్వరావు, ఏజీఎంలు పి.వి.రమణ, పి.వి.ఎస్.రామారావు, ఆరసాడ శ్రీనివాసనాయుడు, ఫ్యాక్స్ డెవలప్‌మెంటు ఏజిఎం బి.ఎస్.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 28న ఆర్థిక కార్యాలయాల సముదాయం ప్రారంభం

విజయనగరం, జూలై 28 ప్రభాతవార్త

నగరంలోని కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో కొత్తగా నిర్మించిన ఆర్థికమంత్రిత్వశాఖ కార్యాలయాల సముదాయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈ నెల 28వతేదీన ప్రారంభించనున్నట్లు ఖజానా అధికారి ఆర్.ఎ.ఎస్.కుమార్ వెల్లడించారు. ఆ రోజు ఉదయం 10.30గంటలకు జరిగే కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆధ్వక్షత వహిస్తారని జిల్లాకు చెదిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఖజానాశాఖ డైరెక్టర్ ఎస్.మోహనరావు పాల్గొంటారని తెలిపారు. రూ.14.30 కోట్ల వ్యయంతో మూడు అంతస్తుల్లో నిర్మించిన ఈ భవన సముదాయంలో జిల్లా ఖజానా అధికారి కార్యాలయంతో పాటు పే అండ్ అకౌంట్స్ కార్యాలయం ఏపి ప్రభుత్వం బీమా కార్యాలయం జిల్లా ఆడిట్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# జగనన్న సురక్ష శ్రీరామరక్ష



రేగిడి, జూలై 26 ప్రభాతవార్త

జగనన్న సురక్ష శ్రీరామరక్ష అని లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ కెంబూరు వెంకటేశ్వరరావు ఎంపీటీసీ ప్రతినిధి అప్పలనాయుడులు అన్నారు. మండలం లక్ష్మీపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీడీఓ నాగమణి, గ్రామసర్పంచ్ కె.వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీఓ నాగమణి, సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ ప్రతినిధి అప్పలనాయుడు పలు రకాల ధృవీకరణపత్రాలు అర్హులైన వారందరికీ పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ ప్రతినిధి అప్పలనాయుడులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ఎంతో మేలుకరమైన పథకం అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం వల్ల కార్యాలయాలు చెట్టు తిరగవల్సిన పని లేదని ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి అప్పలనాయుడు, గ్రామపెద్దలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం : మాజీ మంత్రి కొండ్రు

రాజాం, జూలూ 26 ప్రభాతవార్త



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌చార్జ్ కొండ్రు మురళీ మోహన్ అధ్యక్షతన భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి చైతన్య రధయాత్ర మరియు మహాశక్తి చైతన్య సదస్సు కార్యక్రమును గురావాం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న వంగర, సంతకవిటి, రేగిడి ఆమదాలవలస గ్రామీణ ప్రాంతాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తెలుగువేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరంగా తెలియజేయాలని మురళీమోహన్ ఈ సమావేశంలో తెలిపారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం మహిళలపై దాడులు, అఘాయిత్యాలు, దౌర్జన్యాలు చేస్తుందని, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. దిశా యాప్ ఒక బూటకమని ఇది మహిళలకు ఎటువంటి రక్షణ కల్పించడం లేదని ఈ విషయాన్ని మహిళలు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలు, ఇన్‌చార్జ్‌లు, అధ్యక్షులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# జిసిసి గ్యాస్ గోదాం సిబ్బందికి ఫైర్ అధికారుల అవగాహన

గుమ్మలక్ష్మీపురం, జూలై 26 ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎల్విన్‌పేటలో గిరిజన సహకార సంస్థకు చెందిన ఇండియన్ గ్యాస్ గోదాం నిర్వహణ సిబ్బందికి గ్యాస్ కారణంగా ప్రమాదవ శాత్తూ సంభవించిన అగ్ని ప్రమాదాల నివారణపై గుమ్మలక్ష్మీపురం అగ్నిమాపక అధికారులు బుధవారం వారికి అవగాహన కల్పించారు. ఈ అధికారులు ప్రమాదవశాత్తూ గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం సంభవిస్తే ఏ విధమైన నివారణ చర్యలు చేపట్టాలని క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా గ్యాస్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఒ వి.ప్రసాదరావు, ఎల్.ఎఫ్ఆర్.ఎర్నిబాబు, డిఒపిఎన్.రవి, ఎఫ్ఎంలు ఎస్.తవిటినాయుడు, ఎం.తిరుపతి రావు హెచ్.జి.బి.ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# ఎల్విన్‌పేటలో డెంగ్యూ కేసు నమోదు



గుమ్మలక్ష్మీపురం, జూలై 26 ప్రభాతవార్త

మండలంలోని ఎల్విన్‌పేట పంచాయతీ కేంద్రంలో గల ప్రతిభ భారతి కాలనీ ఒక డెంగ్యూ కేసు వెలువడిన నేపథ్యంలో బుధవారం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్యామ్‌కుమార్ ఆ ప్రాంతాన్ని పర్యటించి పరిశీలించారు. ఈ సందర ్బంగా డిఎంఒ ఇంటింటికి వెళ్ళి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, జ్వరాలపై అవగాహన కల్పించారు. వర్షకాలం సీజన్ కావడంతో మురుగునీరు నిల్వలు చెత్తాచెదారాలు ఇంటి పరిసరాల్లో లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ వేడి నీరు వేడి ఆహారపదార్థాలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు ఎట్టిపరిస్థితిల్లో తీసుకోకూడదన్నారు. అనంతరం డెంగ్యూ సోకిన ప్రాంతంలోని డిఎంఒ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.పద్మావతి, గ్రామ సర్పంచ్ ఆర్.ఎస్.చైతన్య స్రవంతి, గ్రామ కార్యదర్శి శ్యామల, వైద్య సిబ్బంది, సంయుక్తంగా సందర్శించి వారి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఎంఒ వెంట స్ యూనిట్ అధికారి జి.మోహన్, మలేరియా కన్సల్టెంట్ రామచంద్రరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల తొలగింపును తనిఖీ చేసిన ఆర్డీఒ

పార్వతీపురం రూరల్, జూలై 26 ప్రభాతవార్త



ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను పార్వతీపురం నియోజకవర్గ ఓటరునమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత బుధవారం తనిఖీ చేశారు. పార్వతీపురం మండలం పెద బొండపల్లి, కవిటి భద్ర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలు 74,92పరిధిలో తనిఖీ చేశారు. గ్రామస్తుల సమక్షంలో తొలగించిన ఓటర్ల జాబితా చదివి వినిపించారు. వారి వివరాలు తీశారు. దీర్ఘకాలికంగా గ్రామంలో లేకపోవడం లేదా మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. రెండు శాతం కంటే ఎక్కువ తొలగింపులు ఉంటే నిశితంగా పరిశీలంచాలని సహాయ ఓటరు నమోదు అధికారి, బూత్‌స్థాయి అధికారులను ఆదేశించారు. ఇంటింటి సర్వే పక్కాగా ఉండాలని, ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు ఉండరాదని ఆమె స్పష్టం చేశారు. ఇంటి నెంబర్లకు సంబంధించిన ఎంట్రీల సరవణ కోసం ఫారం 8 సేకరించాలని ఆమె తెలిపారు.

# గంజాయితో ముగ్గురు అరెస్టు : రూరల్ ఎస్.ఐ

సాలూరు, జూలై 26 ప్రభాతవార్త



సాలూరు మండలం దండిగాం జంక్షన్‌లో గంజాయ తరలిస్తుండగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశామని రూరల్ ఎస్.ఐ ప్రయోగ మూర్తి స్థానిక విలేకర్లకు తెలిపారు. బుధవారం ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. దండిగాం జంక్షన్‌లో ద్విచక్ర వాహనాల తనిఖీలు నిర్వహించగా మోటారు వాహనంపై గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి 34,54 గ్రాముల గంజాయి స్వాదీనం చేసుకుని ఆ వ్యక్తులను అరెస్టు చేసి బైకును సీజ్ చేశామన్నారు. ఈ గంజాయి ఒడిసా పొట్టంగా నుంచి దండిగాం రోడ్డు మీదుగా బొబ్బిలి చేరుకుని ట్రైన్‌పై జార్ఖండ్ చేరుస్తామని ప్రాథమిక విచారణలో ఎ.రబి అలియాస్ జోసెఫ్, జెమైరా అలియాస్ రితిష్, దీపుకుమార్ అలియాస్ మున్నా తెలిపారన్నారు. వారిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలిస్తామన్నారు. రూరల్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# జనప్రియ ప్రమాద బీమా చెక్కు అందజేసిన పులిరాజు

గుర్ల, జూలై 26 ప్రభాతవార్త

లక్ష రూపాయలు ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబానికి జిల్లా వెస్సార్ పార్టీ ప్రదానికార్యదర్శికె.వి. సూర్యనారాయణరాజు కల్లె సొసైటీ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ మేరకు సోలిపి గ్రామానికి చెందిన అలిఇల్లి సూర్యనారాయణ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. మృతునికి సొసైటీలో ఖాతా ఉండటంతో జనప్రియ బీమా మంజూరైంది. ఆయన కుటుంబ సభ్యులకు కెల్ల సొసైటీ అధ్యక్షుడు, వైఎస్సార్ సిపి జిల్లా ప్రదాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు (పులిరాజు) చేతుల మీదుగా రూ.లక్ష రూపాయలు బీమా చెక్కును అందజేశారు.

# మహాశక్తి చైతన్య రథంను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, జూలై 26 ప్రభాతవార్త



మండలంలోని ఎల్.కోట గ్రామంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి మహాశక్తి చైతన్య రథంను వారి నివాసం వద్ద సింహాచలం దేవస్థానం వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అదికారి కోళ్ళ వెంకటరమణ, టీడిపి రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, కొత్తవలస మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, కొత్తవలస మండల పార్టీ ప్రదాన కార్యదర్శి కనకాల శివ, విశాఖ టీడీపీ పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, ఎస్.కోట నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు, ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ళ భూపాల్ నాయుడు పాల్గొన్నారు.

# వంశధార శుద్ధ జలం ద్వారా కిడ్నీ వ్యాధికి చరమగీతం

హిరమండలం, జూలై 26 ప్రభాతవార్త

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఉద్దానం తాగునీటి ప్రాజెక్టును వచ్చే ఆగస్టు నెలలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బుధవారం పేర్కొన్నారు. హిరమండలం వద్ద ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు పనులను జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ, పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ నర్తు రామారావులతో కలిసి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ జిల్లాలో కిడ్నీ వ్యాధికి చరమగీతం పాడాలన్న ఉద్దేశ్యంతో వంశధార జలాలను ఉద్దానం ప్రాంతంలోని పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని ఏడు మండలాల పరిధిలో 809 గ్రామాల ప్రజలకు ప్రతి ఇంటికి శుద్ధ జలాలు అందించాలని ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు కోసం రూ.700 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందేనన్నారు. ఈ పనులు దాదాపుగా పూర్తయినట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ఉద్దానం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగానే పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలకు కూడా ఇంటింటి కుళాయిలు ద్వారా శుద్ధ జలాలను అందించాలనే ఉద్దేశ్యంతో కూడా రూ.265 కోట్లు జగనన్న మంజూరు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా హిరమండలం రిజర్వాయర్ నుంచి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు అధికారికంగా ట్రైల్‌రన్ నిర్వహించారు. వంశధార ప్రాజెక్ట్ ఎస్ఈ డోల తిరుమలరావు, ఈఈ ఎం.వెంకటరమణ, డీఈఈ మధుసూదనరావు, తహశీల్దార్ బి.మురళీమోహన్, వైకాపా మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ అందవరం సురేష్, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగపల్లి చిన్నారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వంశధార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మహిళలపై అత్యాచార దాడులు దుర్మార్గం

నెల్లిమర్ల, జూలై 26 ప్రభాతవార్త



మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై ఉన్మాదుల అత్యాచార దాడులు చేయడం దుర్మార్గమని సిఐటియు జిల్లా కమిటి కన్వీనర్ కిల్లంపల్లి రామారావు అన్నారు. బుధవారం ఆయన విద్యుత్ శాఖ జిల్లా స్టోర్స్ వద్ద హమాలీలను ఉద్దేశించి మాట్లాడారు. మణిపూర్‌లో మతోన్మాదులు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారంచేయడం దారుణమైన ఘటన అని పేర్కొన్నారు. ముఖ్యంగా మణిపూర్‌లో ఖనిజ సంపదను దోచుకోవడానికి బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సహాయంతో ఆదివాసీ మహిళలపై దాడులు, మతతత్వ అలజడులు రేపుతుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దళిత గిరిజన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. అంతే కాకుండా గత 6నెలలుగా మణిపూర్‌లో మతోన్మాదశక్తులు పేట్రేగి పోయి ప్రజలను భయాందోళనలకు గురి చేస్తుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూసి పట్టించుకోలేదని అన్నారు. మణిపూర్ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు పతివాడ లక్ష్మణరావు,కెల్ల గోవింద, మీసాల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్లండి



**రాష్ట్ర మహిళా సంఘాల కార్యదర్శి లలిత కుమారి**

వీరఘట్టం, జూలై26 ప్రభాతవార్త

టీడీపీ మేనిఫెస్టో ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా సంఘాల కార్యదర్శి కనుగుల లలితకుమారి అన్నారు. బుధవారం మండలంలోని కంబర గ్రామంలో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తియాత్ర మహిళ నేతలతో కలిసి ఆమె పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. ప్రతి కుటుంబంలో 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి స్త్రీనిధి కింద నెలకు 1500 రూపాయలను నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15వేలు వంతున తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుందన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తుందని, అలాగే ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా స్థానిక బస్సుల్లో మహిళలందరికీ టిక్కెట్టు లేని ప్రయాణ సౌకర్యం లభిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలిచ్చేందుకు టీడీపీ సంకల్పించిందన్నారు. అదే విధంగా ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు 2500 రూపాయలను ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ముందుగా సీనియర్ టీడీపీ నాయకులు మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు జెండా ఊపి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొదిలాపు విజయరమణి, సర్పంచ్ పిల్లి లుర్దుకుమారి, పంచాయతీ వార్డు సభ్యులు అలుగోలు వనజాక్షి, ఆబోతుల హైమావతి, కొండగొర్రి పార్వతి, పొదిలాపు రామలక్ష్మితో పాటు గుంట్రెడ్డి వెంకటలక్ష్మి, పల్లె విజయమ్మ, పూడి సిమలమ్మా, తెంటు అప్పమ్మా, మూడడ్ల లక్ష్మి, ఓడే శ్రీదేవి, జామి సరస్వతి, అధికారి శోభారాణి, అల్లు శ్రీదేవి, పులిటి గౌరమ్మ, పులిటి పద్మ, పొదిలాపు మంగమ్మ, అల్లు పార్వతి, అధికారి నారాయణమ్మ, అల్లు గంగమ్మతో పాటు వీరఘట్టం మండల మరియు స్థానిక మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.20లక్షలతో తెట్టంగిలో అభివృద్ధి పనులు ప్రారంభం

వీరఘట్టం, జూలై 26 ప్రభాతవార్త

మండలంలోని తెట్టంగి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు నేతృత్వంలో వివిధ అభివృద్ధి పనులు జరిపించేందుకు శ్రీకారం చుట్టారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తెట్టంగి గ్రామానికి ప్రభుత్వం 20లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామంలో రెండు లక్షల రూపాయలు వ్యయంతో విద్యుత్‌శాఖకు సంబంధించిన పనులను చేపట్టనున్నారు. అలాగే నాలుగు లక్షల 95వేల రూపాయల వ్యయంతో స్మశాన వాటికలో నూతనంగా షెడ్‌ను నిర్మించనున్నారు. మగిలిన 13 లక్షల ఐదు వేల రూపాయలతో గ్రామంలోని సిమెంట్ రహదారులు, కాలువలు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. అనునిత్యం గ్రామ అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలకు ఎఎంసి వైస్‌చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, ఎంపీటీసీ సతివాడ వరలక్ష్మి, చిన్నంనాయుడు, సర్పంచ్ అలజంగి విజయమ్మ, వైస్ సర్పంచ్ పొట్నూరు పరిశినాయుడులతో పాటు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా తమ గ్రామానికి మరిన్ని నిధులు ఇచ్చి గ్రామాభివృద్ధికి మరింతగా సహకరించాలని తెట్టంగి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అంబరాన్నంటిన సూర్య నమస్కారాలు

సంతకవిటి, జూలై 26 ప్రభాతవార్త



సంతకవిటి మండలం పోడలి గ్రామంలో వెలసిన శ్రీఅలివేలు పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మురపాక శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అరసవిల్లి గ్రామ పురోహితులు భాస్కరభట్ల చంద్రశేఖరశర్మ పర్యవేక్షణలో 11 మంది ఋత్వికులతో కలిసి లోక కళ్యాణార్థం మహాత్ పంచక శాంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గత రెండు రోజులుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసశర్మ, చంద్రశేఖర్ శర్మలు ప్రభాతవార్తతో మాట్లాడుతూ లోక కళ్యాణార్థం మహత్ పంచక శాంతి కార్యక్రమం లోక కళ్యాణార్థం నిర్వహించడం జరిగిందని అలాఏ ఈ కార్యక్రమంలో భాగంగా సూర్య నమస్కారాలు నిర్వహించామని తెలిపారు. శరత్ శర్మ నిర్వహించిన సూర్య నమస్కారాలు అందరిని ఆకట్టుకున్నాయి. మంగళవారం ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, మండప ఆరాధనలు, తదితర కార్యక్రమాలతో కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అలాగే సూర్య నమస్కారాలు, నమక చమక పారాయణ అనంతరం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే గురువారం మహా పూర్ణాహుతితో ఈ కార్యక్రమం ముగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి, విశాఖపట్నం, శ్రీకాకుళం, నుంచి పలువురు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు బాల భాస్కరశర్మ, తేజ శర్మ, శరత్ శర్మ, ప్రసాద్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవినాయక మెడికల్స్ ప్రారంభోత్సవంలో 'సిరిపురం'

పాతపట్నం, జూలై 26 ప్రభాతవార్త



పాతపట్నం మండలంలో శ్రీవినాయక మెడికల్స్ ప్రారంభోత్సవంలో అతిథిగా పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. ఆయనతో పాటు సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, పైల భాస్కరరావు, లింగాల వెంకటకృష్ణ, పడాల రాజారావు, మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ పలు కార్యక్రమాల్లో 'సిరిపురం'



కొత్తూరు, జూలై 26 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని కౌసల్య పురం గ్రామంలో బుధవారం జరిగిన విన్ ప్రో లైఫ్ షాప్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రసాయనాలకు బదులుగా సేంద్రీయ ఎరువులు వాడాలని పేర్కొంటూ సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. అనంతరం బలద గ్రామానికి చెందిన పెద్దకోట కమలమ్మ అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమెను సిరిపురం తేజేశ్వరరావు పరామర్శించారు. బలద గ్రామానికి చెందిన ఇరింజిలి ప్రభాకరరావు (జగది)ని సిరిపురం తేజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు లాయర్ రెడ్డి ఉమ, పొగిరి గోపాల్, పెద్దకోట కేశవరావు, తోట శంభు, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, ఎన్‌టిఆర్ మిత్రబృంద సభ్యులు బంటుపల్లి అఖిల్, సర్పంచ్ సీపాన అశోక్, పొన్నుటూరు సర్పంచ్ ప్రతినిధి సంతోష్, మార్కెటింగ్ డైరెక్టర్ మనోజ్, సీపాన అశోక్, సత్యవతి, సరాలి సర్పంచ్ షన్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు



నందిగాం, జూలై 26 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా 6500 స్థానాల్లో 27వ తేదీ గురువారం ప్రారంభించి దేశ రైతాంగాన్ని ఉద్దేశించి ఉదయం 10 గంటలకు ప్రసంగించనున్న భారత ప్రధాని నరేంద్రమోడీ. రైతులకు వ్యవసాయ రంగంపై కేంద్రం ఇస్తున్న రాయితీలతో కూడిన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారాలు, వివిధ పనిముట్లు,యంత్రాలు మొదలైన రైతు పనిముట్లు సైతం ఒకే ప్రదేశంలో లభ్యమయ్యే వెసులుబాటు సమృద్ధి కేంద్రంలో అందుబాటులోకి రానున్నాయని టెక్కలి నియోజకవర్గం నాయకులు డాక్టర్ హనుమంతు ఉదయ్‌భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లో వ్యవసాయానికి అవసరమైన సామాగ్రి, ఎరువులు మొదలైనవి ఒకే ప్రాంతంలో దొరకక రైతు సమకూర్చుకోవడం కష్టంగా ఉన్నందున మోదీ తీసుకున్న ఈ బృహత్తర నిర్ణయం దేశవ్యాప్తంగా 66 వేల కేంద్రాలు నెలకొల్పగా ఆంధ్రరాష్ట్రంలో సుమారు 3566 కేంద్రాలు ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం జిల్లాలో 144 నెలకొల్పగా టెక్కలి నియోజకవర్గంలో 13 సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేశారని ఉదయ్‌భాస్కర్ తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద 14వ విడత నిధులు ప్రధానమంత్రి విడుదల చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి ప్రసంగాన్ని వినవల్సిందిగా ఉదయ్‌భాస్కర్ సూచించారు.

27-7Pg 9cheli :Layout 1 1/1/02 6:11 AM Page 1



# కేన్సర్‌ను స్పర్శతో కనిపెడుతున్న అంధులు..




శరీరంలో పైకి కనిపించని రొమ్ము కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే వీరిద్దరూ స్పర్శతో గుర్తించగలరు. అలాగని వీరు వైద్య నిపుణులు కాదు. కంటి చూపూ లేదు. అయినా ఈ వ్యాధిని ఇట్టే కనిపెట్టి వేల మంది మహిళలనుప్రాణాపాయం నుంచి కాపాడుతున్నారు. మహిళారోగ్య సంరక్షణ వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహిస్తున్న మెడికల్ టెక్టైల్ పరీక్షకులు ఆయేషా బాను, నూరున్నీసా స్ఫూర్తి తెలుసుకుందాం..

బెంగళూరులోని నిట్టే మీనాక్షి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణమంతా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కిక్కిరిసిపోతుంటుంది. రొమ్ము కేన్సర్‌పై ప్రసంగించే ఆయేషా బాను, నూరున్నీసా అవగాహనా పాఠాల గురించి వినడానికి అందరూ అక్కడికి వస్తుంటారు. అంధులైన వీరిద్దరూ మెడికల్ టెక్టైల్ ఎగ్జామినర్స్ (ఎటిఈ)గా క్యాన్సర్‌ను ఎలా గుర్తించగలుగుతారు. దానివల్ల ప్రయోజనాలు చెబుతుంటే ఉత్సాహంగా వింటారు. ఈ పరీక్షను తాము నిర్వహిస్తామ న్నప్పుడు కొందరు మహిళలు తమతో సహకరించరంటారు 23 ఏళ్ల ఆయేషా. 'ఎనేబుల్ ఇండియా ఎన్జీవో అందించిన ఈ శిక్షణ తృప్తినిస్తోంది. మొదట్లో రోజుకి ఒక్కరినే టెస్ట్ చేయగలిగే నేనిప్పుడు ఏడెనిమిది మందికి చేయగలుగుతున్నా. క్యాన్సర్‌ను ముందుగా కనిపెట్టడంలో వైద్యులకు మేం సహాయకులం. రొమ్ముపై అదుముతూ కేవలం నాలుగు చేతి వేళ్లతో చేసే ఈ పరీక్షకు చాలామంది అభ్యంతరం తెలుపుతారు. వారికి అవగాహన కలిగిస్తాం. రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాంతక పరిస్థితి నుంచి బయట పడొచ్చని చెబుతాం. అలా అనుమానాస్పదమైన కణతులను మా చేతివేళ్ల చివర్లలోని హై టెక్టైల్ సెన్స్ ద్వారా గుర్తిస్తామంటున్నారీమె.

**దేశవ్యాప్తంగా....** క్యాన్సర్ ఆసుపత్రి సైట్‌కేర్‌లో ఆయేషాబాను, నూరున్నీసాలు విధులు నిర్వహిస్తూనే, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు, మారుమూల గ్రామీణ ప్రాంతాలంటూ దేశవ్యాప్తంగా పర్యటించి మహిళలకు అవగాహన కలిగిస్తున్నారు. దేశంలో 60శాతం మందికి నాలుగో స్టేజిలోనే గుర్తించగలుగుతున్నారు. దీంతో బయట పడేవారి సంఖ్యచాలా తక్కువ. మేం చేసే ఈ పరీక్షలో ముందుగా బ్రెయిలీ మార్క్‌డ్ డాక్యుమెంటేషన్ టేప్స్‌ను రొమ్ములపై ఉంచి ఆ ప్రాంతాన్నంతా నాలుగుభాగాలుగా విభజిస్తాం. ఆ తర్వాత చేతివేళ్ల స్పర్శద్వారా అసాధారణ కణతులున్నాయా అని ప్రతి సెంటీమీటర్‌నూ నాలుగువైపులా పరీక్షిస్తాం. అలా అరగంట నుంచి 40 నిమిషాలు చేసే స్పర్శ ద్వారా మార్క్‌చేసే డాక్యుమెంట్‌ను వైద్యుల పరిశీలనార్థం మెయిన్‌లో పంపుతాం. ఆ నివేదికను చూసి అవసరమైతే మామోగ్రఫీ లేదా అల్ట్రాసౌండ్ పరీక్షలను వైద్యులు సూచిస్తారని చెబుతారు 20 ఏళ్ల నూరున్నీసా, ఇప్పటివరకు వేలాదిమందికి పరీక్ష జరిపిన ఈ ఇరువురూ నిర్వహిస్తున్న విధులు అభినందదాయకం కదూ..

# రక్త హీనతతో బాధపడుతున్నారా ?

అలసట, బలహీనత, శ్వాస తీసుకోవడంతో ఇబ్బందులు, తరచుగా తలనొప్పి రావడం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఆకలి వేయకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటు న్నారా? ఇవన్నీ రక్తంలో హిమోగ్లోబిన్ (హెచ్‌బి) స్థాయులు తగ్గడం వల్లనే వస్తాయి అంటున్నారు నిపుణులు. పెరగాలంటే ఇలా చేసి చూడండి.



**ఫోలిక్ యాసిడ్..** రోజువారి ఆహారానికి ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్న పదార్థాలను జోడించండి. శరీరంలో ఇది లోపించినప్పుడే హిమోగ్లోబిన్ శాతం తగ్గుతుంది. అందుకే ఆకు కూరలు, వేరుశనగ, లివర్, మొలకలు, తృణధాన్యాలు, అరటిపండ్లను తినాలి.

**ఐరన్ :** రక్తంలో హిమోగ్లోబిన్ తగ్గడానికి ఐరన్ లోపం కూడా ప్రధాన కారణం. మాంసం, బచ్చలికూర, బాదం, ఖర్జూరం వంటివి ఐరన్ స్థాయుల్ని పెంచుతాయి. హెచ్‌బి శాతం మరీ తక్కువగా ఉంటే వైద్యున్ని సంప్రదించి ఐరన్ సప్లిమెంట్లనూ తీసుకోవచ్చు.

**విటమిన్ సి..** శరీరంలో విటమిన్ సి తగిన స్థాయిలో లేకపోవడం వల్ల కూడా హెచ్‌బి శాతం తగ్గుతుంది. నారింజ, నిమ్మ, స్ట్రాబెర్రీ, టొమాటో, ద్రాక్షపండ్లు, బొప్పాయి తినడం వల్ల ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.

**బీట్‌రూట్..** రక్తంలో హెచ్‌బి శాతంపెంచడంలో ఇది ఎక్కువగా సహాయపడుతుంది. దీనిలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, ఫైబర్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. రక్తహీనతతో బాధపడుతున్న వారు దీన్ని రోజూ జ్యూస్ చేసుకుని తాగితే మంచిది. సలాడ్‌లా తీసుకున్నా.. ఆరోగ్యమే.

# అందమైన వేలంత ఉంగరం !









హోల్ ఫింగర్ రింగ్స్, డబుల్ రింగ్.. వేలంతా నిండిపోయే ఉంగరాలు పాశ్చాత్య ఫ్యాషన్ ప్రపంచానికి సుపరిచితమే. కానీ.. వేడుకల్లో సంప్రదాయ నగలకే ఓటేసే మన అమ్మాయిలకు మాత్రం అవి అంతగా నప్పవు. ఈ విషయం తయారీదారులకీ తెలుసు. అందుకే మన మనసు దోచేలా వాటికీ ఇలా సంప్రదాయ హంగులద్దేశారు. కుందన్లు, పూసలు, రంగు రాళ్లతో చూపు దోచేలా.. చేతికి మరింత అందాన్ని అద్దేలా.. ఈ వేలంతా నిండిన ఉంగరాలు భలేగున్నాయి కదూ!











# పొట్ట కారాదు చెత్తబుట్ట !

ఆకలి ఉన్నా లేకపోయినా, మంచివైనా కాకపోయినా.. పొట్టలోకి అదే పనిగా ఏదో ఒకటి పంపిస్తుంటారు కొందరు. అయితే, ఆ ఆహారం ప్రభావం ప్రధానంగా మెదడు మీద పడుతుంది. అది అదుపు తప్పితే ఆందోళన కలిగిస్తుంది, ఏకాగ్రతను చెడగొడు తుంది. మొద్దుబారేలా చేస్తుంది. మరి పొట్ట ఆరోగ్యంగా ఉండాలంటే..

- పొట్టలో లక్షల సంఖ్యలో బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్, లంటి సూక్ష్మజీవులు ఉంటాయి. వాటిలో మంచివీ ఉంటాయి. అమెరికన్ గట్ ప్రాజెక్ట్ పరిశోధన ప్రకారం వారంలో 30 రకాల కూరగాయలూ, ఆకుకూరలూ, పండ్లూ తీసుకుంటే పొట్టలో మేలుచేసే సూక్ష్మజీవులకి మంచిది.
- మంచి బ్యాక్టీరియా రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గిస్తాయి. స్థూలకాయాన్ని తగ్గిస్తాయి. ఇవి విటమిన్-కె, షార్ట్-చెయిన్ ఫ్యాటీ ఆమ్లాల (ఎస్‌సిఎఫ్‌ఎ) ఉత్పత్తికీ సాయపడతాయి. ఈ ఎస్‌సిఎఫ్‌ఎలే పెద్దపేగు పనితీరులోనూ కీలకం. పొట్ట మెదడు మధ్య సమాచార మార్పిడిలోనూ వీటి పాత్ర ప్రధానం.
- మంచి బ్యాక్టీరియా కోసం పెరుగు, మజ్జిగలతోపాటు పులియబెట్టిన పిండితో చేసే ఇడ్లీ, దోశ, ఢోక్లా లాంటివీ తీసుకోవచ్చు. ఈ తరహా బ్యాక్టీరియా పెరుగుదలకు అవసరమయ్యే పదార్థాలు అరటి, ఆపిల్, ఓట్స్, ఉల్లి, వెల్లుల్లిలో ఎక్కువగా ఉంటాయి.
- ఆహారాన్ని నిల్వ చేసేందుకూ, రంగు కోసమూ, పురుగుమందుల నివారణకూ వాడే రసాయనాలవల్ల పొట్టలో మంచి బ్యాక్టీరియా చనిపోతుంది. ఆహారాన్ని నిల్వ చేసేందుకూ రంగు కోసమూ, పురుగుమందుల నివారణకూ వాడే రసాయనాలవల్ల పొట్టలో మంచి బ్యాక్టీరియా చనిపోతుంది.



- మద్యం ఎక్కువగా తీసుకున్నా అది మంచి బ్యాక్టీరియాని చంపేస్తుంది.
- మితాహారం, క్రమమైన ఉపవాసాలూ, వ్యాయామాలూ.. పొట్టకి మేలు చేస్తాయి.

## చెలి చిట్కా

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.

# పొటాటో పాప్‌కార్న్



**కావాల సినవి :** బంగాళ దుంపలు- 3 (తొక్కతీసి, చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకుని పెట్టుకోవాలి) చాట్ మసాలా- పావు టీస్పూన్, కార్న్ పౌడర్-1 టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, కారం - కొద్దిగా, నూనె - డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :**

- ముందుగా బంగాళదుంప ముక్కల్ని నీటిలో ఐదు నిమిషాల పాటు ఉడికించి.. ఒక ప్లేట్‌లోకి తీసుకోవాలి.
- చల్లారాక మెత్తటి క్లాత్‌తో పైన ఒత్తుకుని తడిలేకుండా చేసుకోవాలి.
- అనంతరం వాటిని ఒక బౌల్లో వేసుకుని కొద్దిగా ఉప్పు, చాట్ మసాలా, కార్న్ పౌడర్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బౌల్‌తోనే అటు ఇటు కుదపాలి.
- అప్పుడే కార్న్ పౌడర్, చాట్ మసాలా ఉప్పు, ముక్కలకు బాగా పడతాయి.
- తర్వాత వాటిని కాగుతున్న నూనెలో దోరగా వేయించుకుని ఒక ప్లేట్‌లోకి తీసుకుని వాటిపైన కొద్దిగా ఉప్పు, కొద్దిగా కారం జల్లి సర్వ్ చేసుకోవాలి.

# చికిత్స సరైన పరిష్కారం

వ్యథ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మూలిగే నక్కపై తాటి పండుపడ్డట్టు ఉంది మా పరిస్థితి. మా అమ్మాయికి అప్పులు చేసి పెళ్లి చేశాము. అలాగే నాకు మా అమ్మ వాళ్ళు పెట్టిన పది సవర్ల బంగారం కూడా అమ్ముకున్నాము. పెళ్ళికి చేసిన అప్పులకు నెలనెలా వడ్డీలు కట్టలేక సతమతం అవుతున్నాము. పెళ్లయి ఆరునెలలు తిరక్కముందే మా అల్లుడు, మా అమ్మాయిని మా ఇంట్లో దిగబెట్టి వెళ్లిపోయారు. మానసిక రుగ్మతలు ఉన్న విషయం దాచిపెట్టి తనను మోసం చేశామని చివాట్లుపెట్టారు. అమ్మాయికి చికిత్స చేసి, ఆరోగ్యం కుదటపడిన తరువాత తెలియజేస్తే వచ్చి తీసుకెళతానని చెప్పారు. తనకు మానవత్వం ఉన్నందున మర్యాదగా చెప్పి వెళుతున్నాని, మరొకరు అయితే పోలీసుకేసు పెట్టే వారని హెచ్చరించారు. ఇంతకూ మా అమ్మాయి చేసిన తప్పేమిటని అడిగాము. అందుకు ఆయన చాలకోపంతో సమాధానం చెప్పారు. మీ అమ్మాయి లోపం మీకు తెలియదా అంటూ నిలదీశాడు. కొంత జాగ్రత్త, శుభ్రత పాటించడం నిదానంగా పనులు చేయడం తప్పెలా అవుతుందని నిలదీశాము. అందుకు అతను మరింత రెచ్చిపోయారు. శుభ్రత పాటిస్తే తప్పుకాదని, భర్తముట్టుకుంటే మైలపడిపోతామన్నంత శుభ్రత ఉంటే ఎలాగని ప్రశ్నించారు. భార్యాభర్తలు కలవడంకూడా అపరిశుభ్రత అంటుందని చెప్పారు. అసలు ఒక బెడ్‌పై పడుకోవడానికి ఇష్టపడదని, అసలు పట్టుకున్నా, ముట్టుకున్నా కసురుకుంటుందని తెలిపారు. వారానికో, పదిరోజులకో ఒకసారి ప్రేమగా కలిస్తే అపరాధం జరిగి పోయిందని, అర్ధరాత్రి తలస్నానం చేస్తుందని చెప్పారు. రోజుకు పదిసార్లు చేతులు, ముఖం కడుగుతుందని స్నానానికి వెళితూ బాత్‌రూమ్‌లోనే అర్థగంట గడుపుతుందని అన్నారు. తలస్నానం చేసేరోజు గంటకుపైగా బాత్‌రూంకే అంకితం అవుతుందని చెప్పారు. అలా భోజనం చేయడం, పనులు చేయడంలో నత్తల నెమ్మదిగా కదులుతుందని చెప్పారు. ఇంకా చాల విషయాలు చెప్పి, విమర్శచేసి, చీవాట్లుపెట్టి వెళ్ళి పోయారు. మా అమ్మాయికి ఈ లక్షణాలు చిన్నప్పటి నుంచి ఉన్నాయి. కొంత పద్ధతి, నిష్ట, నియమాలు పాటిస్తున్నదని భావించాము. అయితే డిగ్రీ చదివే సమయంలో హాస్టల్లో అమ్మాయి ప్రవర్తన సమస్యగా మారడంతో వార్డెన్ సలహాతో సైకియాట్రిస్టుకు చూపాము. మా అమ్మాయి ఓసిడి అనే మానసిక రుగ్మతతో బాధపడుతున్నదని చెప్పి మందులు ఇచ్చారు. రెండేళ్ళు వాడిన తరువాత కొంత తీవ్రత తగ్గింది. డాక్టరు సలహా మేరకే పెళ్లి కూడ చేశాము. అయితే పెళ్ళివారికి మా అమ్మాయి సమస్య గూర్చి చెప్పమన్న డాక్టరు మాటను విస్మరించాము. పెళ్లి తలపెట్టినప్పటి నుంచి మందులు వాడటం నిలిపివేశాము. పెళ్లయిన తరువాత మందులు వాడితే అనుమానం వస్తుందన్న భయంతో వాడటంమానేశాము. రెండేళ్ళు మందులు వాడాము కాబట్టి సరిపోతుందని భావించాము. పెళ్లయితే ఇలాంటి రుగ్మతలు అన్ని తగ్గిపోతాయని నా స్నేహితురాలు చెప్పిన మాటను నమ్మము. ఆఖరికి సమస్య జటిలం అయ్యింది. అయితే ఇలాంటి చిన్న సమస్యలకే భార్యను పుట్టింటికి పంపేయడం నేరమని, పోలీసుస్టేషన్‌లో కేసుపెటితే సరిపోతుందని మాకు తెలిసిన వారు కొందరు చెప్పారు. మావారు చిన్న కొట్టులో గుమాస్తాగా పనిచేసి నెలకు 15 వేల సంపాదిస్తున్నారు. నేను టైలరింగ్ ద్వారా మూడునాలుగువేలు మిగలబెడుతున్నాను. ఈ డబ్బుతో ఇల్లుగడవడం, వడ్డీలు కట్టడమే కష్టంగా ఉంది. ఈ దశలో ఏమి చేస్తే మంచిదో తెలియని సందిగ్ధంలో ఉన్నాము తగిన సలహా ఇవ్వగలరు.

- ఒక సోదరి, కాకినాడ.

**జవాబు :** అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. మీ అమ్మాయి తీవ్రమైన అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఓసిడి)తో బాధ పడుతున్నది. ప్రాథమిక దశలో గుర్తించి తగ్గిన చికిత్స చేస్తే తగ్గిపోతుంది. అయితే మీరు ఆమె బాల్యంలోనే గుర్తించినప్పటికి అవగాహనలేకపోవడం వల్ల చికిత్స చేయించ లేదు. తీవ్రస్థాయికి చేరుకున్న తరువాత చికిత్స ప్రారంభించారు. కాబట్టి చికిత్సను దీర్ఘకాలం కొనసాగించవలసి ఉంది. రెండేళ్ల తరువాత కొంత తగ్గిందని మందులు మానేయడం మీరు చేసిన తప్పు. అలాగే లోపాలను దాచిపెట్టి పెళ్లిచేయడం మరొక తప్పు. ఇప్పుడు చికిత్స కొనసాగిం చడం మాని, పోలీసు కేసుపెడితే మూడవ తప్పు చేసినట్టు అవుతుంది. పోలీసులు, కోర్టులు బలవంతంగా సంసారాలు చేయించలేవు. పైగా కోర్టుల చుట్టూ సంవత్సరాలు తిరిగితే కాని తీర్పులు రావు. కాబట్టి ఆలోచన మానుకోండి. మీ అల్లుడు మంచి వారని అర్థమవుతున్నది. కోపం వల్ల మీ ఇంటిలో వదిలేసినప్పటికి పూర్తిగా భార్యను వదిలేస్తానని చెప్పలేదు. చికిత్స చేయించి రుగ్మతను తగ్గిస్తే మళ్లీ తనవెంట తీసుకెళతానని చెప్పారు. కాబట్టి వెంటనే మీ అమ్మాయికి గతంలో చికిత్స చేసిన డాక్టరును కలసి తిరిగి చికిత్స ప్రారంభించండి. అలాగే ఒక సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ చేయించండి. ఆమె సమస్యపట్ల ఆమెకు పూర్తి అవగాహన కల్పించడం అవసరం. అలాగే తపించే మనసును నియంత్రించడం ఎలాగో నేర్పించాలి. ఆత్మ విశ్వాసం పెంచుకుని సమస్య నుంచి బయటపడటానికి అవసరమైన మానసిక స్థితిని పెంపొందించాలి. చికిత్స కౌన్సెలింగ్ ద్వారా కొంత కుదుటపడిన తరువాత అల్లుడు అతని కుటుంబ సభ్యులను కలసి క్షమించమని కోరండి. చాలా సమస్యలు క్షమాపణ కోరడంతో సమసిపోతాయి. తరువాత మీ అమ్మాయి మార్పు మొదలయినదని త్వరలో తగ్గుముఖం పడుతుందని చెప్పండి. సన్నితంగా ఒప్పించి సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లండి. అతను కూడ వారిలో అవగాహన కల్పించి, సహకారం పొందేందుకు ప్రయత్నం చేస్తారు. వారు కూడా కొంత మెత్తబడి అమ్మాయిని అత్తారింటికి తీసుకెళ్లి చికిత్స కొనసాగిస్తూ సంసారం సాగిస్తారు.




# ఆనాడు ఈనాడు అదే సాయి

ఆధ్యాత్మికం



**సాయిబాబా అక్టోబరు 15,** 1918న మహాసమాధి చెందారు. సాయి మహాసమాధి, సాయి చిత్రపటం ఆరాధనీయమైనాయి ఆనాటి నుండి 1954 అక్టోబరు 7వరకు. అనంతరం నిలవువెత్తు సాయి విగ్రహం ఆరాధనీయమైంది. సాయి భక్తుడు శ్రీ స్వామి కేశవయ్యజీ. ఆయన గృహమే 'సాయి నిలయం. అది మద్రాసు మహానగరంలో షెనాయ్‌నగర్ ఉన్నది. సాయి నిలయం నుండే గురువార పూజలు జరుగుతూ ఉండేవి. తగినంత స్థలం లేకపోవటంచేత కొన్ని గంటల సేపు భక్తులు వీధిలోనే క్యూలో నిలబడేవారు. ఈ అసౌకర్యం తీర్చటానికి ఎదురుగా ఉన్న ప్రదేశంలో సాయి నిలయం ఏర్పాటు చేశారు. నిర్మాణం పూర్తయింది. మార్చి 14, 1975న వేలాది మంది భక్తుల సమక్షంలో ప్రారంభోత్సవం జరిగింది. షెనాయ్‌నగర్‌లోని సాయి నిలయం ఆ నాడే రెండవ షిరిడీగా పేరు గడించుకున్నది. ఆ నాడే మూడున్నర లక్షల రూపాయల వ్యయంతో రూపుదాల్చిన ఈ మందిరం చూడచక్కని, ప్రశాంత ప్రదాయిని. ఒకేసారి 3 వేల మంది దర్శించుకోదగ్గ హాలు ఉన్నది. చక్కని పాలరాళ్లతో నిర్మితమైన గర్భాలయంలో అంతకంటే చక్కని మందహాసంతో జగదేక సంసేవ్యుడయిన శ్రీ సాయిబాబా నిలువెత్తు చిత్రపటం ఉంచారు. సాయిబాబా పటానికి ముందు షిరిడీలో వలె పాదుకలు ఉంచబడ్డాయి. ఒకే మాటలో చెప్పాలంటే జీవకళతో



ఉట్టిపడే శ్రీ సాయిబాబా పటం భక్తుల హృదయాలలో నిశ్చలమైన భక్తి భావం కలిగించేది. ఈ మందిరం నిర్మాణంలో ఉన్న రోజులలో, ఈ మందిరాన్ని తిలకించిన ప్రముఖ వైద్యులు సురేంద్రగారిలా అనుకున్నారు. స్వామి కేశవయ్యాజీ అనంతరం ఈ మందిరం ఏమవుతుందో, ఏమిటోఅని. ఆ రాత్రే ఆయనకు కల వచ్చింది. సాయిబాబా కలలో కనిపించి 'వెర్రివాడా! నా భక్తులను విడిచిపెట్టి నేనెక్కడకు వెడతాను? కంటికి రెప్పలాగా నేను వాళ్లను కాపాడుతూ ఉంటాను. నేను ఆ మందిరంలోనే ఉంటాను అంటూ శ్రీ సాయిబాబా మందిరం లోనికి ప్రవేశించి ఆశీనులయి నారట. నేటికి, సాయిబాబా ఆ సుందర దివ్య చిత్రపటంలోనే సాక్షాత్మరిస్తూ ఉంటారు. (ఈనాటికి విగ్రహం లేదు)ఆ నాడు-ఈనాడు ఆ సాయి వెన్నెల వ్యాపిస్తూ ఉంటుంది. మార్చి 14 ఆ సాయి నిలయంలో వలె సాయి మనలో కూడ ఉండుగాక.

- యం.పి.సాయినాథ్

## ఘనంగా కార్గిల్ విజయ దివస్ వేడుకలు



ఇచ్ఛాపురం, జూలై 26 ప్రభాతవార్త

పాకిస్తాన్‌తో 1999లో జరిగిన కార్గిల్ పోరాటంలో అమరులైన వీర సైనికుల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న కార్గిల్ విజయదివస్ వేడుకలు స్థానిక మాజీ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. 527 మంది సైనికులు ప్రాణత్యాగం చేయడంతో వారికి నివాళులు అర్పించారు. 24వ కార్గిల్ దివస్ వేడుకల్లో అధ్యక్షులు కె.రామకృష్ణారెడ్డి, లోపింటి రాజులురెడ్డి, బత్తుల లక్ష్మినారాయణ, దక్కత విశ్వనాథరెడ్డి, యు.శంకరరావు, బిపిరెడ్డి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే జెసిఐ ఆధ్వర్యంలో వీర సైనికులకు నివాళులు అర్పించారు. మాజీ సైనికులకు సన్మానం చేశారు. అనంతరం లగేజీ బాక్స్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు స్వరూప్‌కుమార్, సెక్రటరీ షన్ముఖరావు, మాజీ అధ్యక్షులు గోరు ధిల్లేస్ తదితరులు పాల్గొన్నారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సీనియర్ సెకండరీ పాఠశాల ఆధ్వర్యంలో కార్గిల్ విజయదివస్ వేడుకలు నిర్వహించారు. 8 నుంచి 10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీ, వకృత్వ పోటీలు మూడు భాషల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీరమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్‌ఎం రషీదాసుల్తానా, ఏఓ ప్రేమ్ సత్తాజ్‌ఖాన్, మేనేజర్ ప్రమోద్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు



ఇచ్ఛాపురం, జూలై 26 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి మరియు 11 వవార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి అన్నారు. మహాశక్తి కార్యక్రమంలో భాగంగా కంచిలి మండలం మకరాంపురంలో ఇంటి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తమరాల భవానీ, తమరాల వెంకటరమణ, మురపాల ధర్మాయాదవ్, మల్లా సిద్దార్ధ, కూన అన్నపూర్ణ, రెయ్యి భాగ్యం, కోరాడ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు సోంపేట మండలం మాకన్నపురంలో దొంకూరులో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూరాడ చంద్రమోహన్, లోపింటి పద్మనాభం, మద్దు రవి, పూనా రవి, దున్న లోకేష్, శివంగా గణపతి, తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు సోంపేట మండలం పాలవలసలో నిర్వహించిన ప్రచారంలో మాసుపత్రి మధు, సిహెచ్.ధర్మ, సిహెచ్.జానకి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సర్వేలో ఎన్నికల నియామవళి పాటించాలి



ఇచ్ఛాపురం, జూలై 26 ప్రభాతవార్త

ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటా ఓటర్ల సర్వేలో ఎన్నికల నియామవళ ఖచ్చితంగా పాటించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం.సుమబాల అన్నారు. ఆమె మున్సిపాలిటీ పరిధి లో 33, 43 పోలింగ్ కేంద్రాలు, అలాగే మండలంలో ముచ్చింద్ర, కేదారిపురం తదితర గ్రామాల్లో సర్వే పరిశీలించారు. వాలంటీర్లను బిఎల్‌ఓలు వినియోగించకూడదని చెప్పారు. ప్రజాప్రతినిధులకు, పార్టీ ప్రతినిధులకు సర్వేలో పాల్గొనవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ బలివాడ శ్రీహరి పట్నాయక్, విఆర్వో నర్తు కృష్ణ, పాల్గొన్నారు.

## మంజూరైన స్థలంలో వాటర్ ట్యాంకుల నిర్మాణాలు పూర్తి చేయాలి

### ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస, జూలై 26 ప్రభాతవార్త

ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా పనులు కొనసాగుతున్నాయని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఇంటింటా కుళాయిలు ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు వాటర్ ట్యాంకులు నిర్మాణాలను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులతో తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెజెఎం పథకంలో భాగంగా నియోజకవర్గానికి 157 కోట్ల నిధులతో ప్రతి గ్రామంలోనూ పనులు మంజూరయ్యా యన్నారు. వీటిలో ఎన్ని పూర్తయ్యాయో సభాపతి సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నా రు. మిగిలినవి కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి నిల్వల కోసం వాటర్ ట్యాంకులు నిర్మాణానికి అవసరమయ్యే ప్రభుత్వ స్థలాలను రెవెన్యూశాఖ అధికారులు గుర్తించాలన్నారు. గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గుర్తించబడిన స్థలాల్లో, వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టేందుకు సరిపోవని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఆదేశించారు. ట్యాంకుల నిర్మాణానికి అవసరమయ్యే స్థల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖ అధికారులను సూచించారు. నియోజకవర్గం లో 182 వాటర్ ట్యాంకుల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయన్నారు. ఆమదాలవలస మండలానికి 47, సరుబుజ్జిలి మండలానికి 43, బూర్జ మండలానికి 52, పొందూరు మండలానికి 40 వాటర్ ట్యాంకులు మంజూరు అయ్యాయన్నారు. వీటి నిర్మాణాల విషయంలో ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా పరిషత్ సీఈ వెంకటరామన్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ సూర్యనారాయణ, నాలుగు మండలాల ఏఈలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకునేది బిజెపి ప్రభుత్వమే

### నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపునాయుడు



ఆమదాలవలస, జూలై 26 ప్రభాతవార్త

దేశంలో రైతులను అగ్రగామిగా చూడాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని దేవపుత యూరియా సబ్సిడీ పైన ఎరువులు పిఎం కిసాన్ యోజన ద్వారా రైతులకు 6వేల రూపాయలు సహాయం ఆధునిక పద్దతుల ద్వారా వ్యవసాయం ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేస్తుంది. ఈ నెల 27న రైతులు ఖాతాలో దేశ వ్యాప్తంగా 2000 రూపాయలు జమ చేస్తుంది అలాగే రైతులను ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమాన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులు పాల్గొని విజయవంతం చేయాలని సూరపునాయుడు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రూరల్ మండల అధ్యక్షులు చింతాడ అప్పారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సాధు కిరణ్, ఎస్.రామారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కలమట



కొత్తూరు, జూలై 26 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాద యాత్ర గురించి పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, ఈ మేరకు నారా లోకేష్ ప్రస్తుతం ప్రకాశం జిల్లా సంత నూతలపాడు నియోజకవర్గ విడిది కేంద్రంలో ఉన్నట్లు తెలుసుకున్న పాతపట్నం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జ్ కలమట వెంకటరమణమూర్తి మర్యాదపూర్వకంగా నారా లోకేష్‌ను కలిశారు. నియోజకవర్గంలో పార్టీ ప్రస్తుత పరిస్థితులను నారా లోకేష్ అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుత పార్టీ పరిస్థితులను మాజీ ఎమ్మెల్యే కలమట నారా లోకేష్‌కు వివరించారు. పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు మున్ముందు చేపడుతున్నట్లు కలమట స్పష్టం చేసినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు గురించి కలమట వివరించినట్లు తెలిసింది.

## ఉద్దానం తాగునీటి పథకాన్ని పరిశీలించిన నేతలు



మెళియాపుట్టి, జూలై 26 ప్రభాతవార్త

ఉద్దానం తాగునీటి పథకాన్ని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పి.విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెళియాపుట్టి మండలంలో ఉల్లాసపేట వద్ద ఉద్దానం సాగునీటి పథకపనులు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. మరికొద్ది రోజుల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ పథకాన్ని ఉద్దాన ప్రాంతానికి అంకితం చేస్తామని రానున్న రోజుల్లో పాతపట్నం నియోజకవర్గానికి కూడా తాగునీరు అందిస్తామని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన పాదయాత్రలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల పడుతున్న బాధలను గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే 700 కోట్ల రూపాయలతో ఉద్దానం సాగునీటి పథకాన్ని రూపకల్పన చేశారని దాని ఫలాలు మరికొద్ది రోజుల్లో ఉద్దాన ప్రజలు పొందుతారని తెలిపారు. మా ప్రాంతం నుంచి వెనక మండి ప్రజలు కిడ్నీ సమస్యలతో చనిపోతున్నారని



దీనికి పరిష్కారం గత ప్రభుత్వాలు చూపలేకపోయావని వాపోయారు. మన ప్రభుత్వం వచ్చిన శ్రీకాకుళం జిల్లాలో అభివృద్ధిగా ఉన్న ప్రాంతాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ మేరకు పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతితో కలిసి ట్రైల్ రన్ స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, మేగా ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ కాంట్రాక్టర్ వర్మ, మెళియాపుట్టి మండల ఎంపీపీ ప్రతినిధి బైపోటు ఉదయ్‌కుమార్ మండల ఎంపీపీ దానయ్య, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగా సాయి, మండల అధికారులు తహశీల్దార్ సరోజిని, ఎంపీడీఓ చంద్రకుమారి, మండల వ్యవసాయాధికారి దానకర్షుడు, పలాస నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మేగా ఇంజనీరింగ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాతలకు ఆ నలుగురు ట్రస్ట్ ఆహ్వానం



మందస, జూలై 26 ప్రభాతవార్త

మండలంలో తీర ప్రాంత గ్రామమైన గెడ్డవూరులో ఆవిర్భవించిన ఆ నలుగురు ట్రస్ట్ ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సుమారు 15వేల మందికి రక్తదానం చేసిందని ఆ నలుగురు ట్రస్ట్ చైర్మన్ పిచ్చుక పాపారావు తెలిపారు. సుమారుగా ఆరు సంవత్సరాల నుంచి ఆ నలుగురు ట్రస్ట్ 10వేల మందితో వాట్సాప్ గ్రూపుల ద్వారా పేషెంట్ వివరాలను సేకరిస్తూ తక్షణమే రక్తదానం ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు చేస్తున్నారని ఉద్దాన ప్రాంతవాసులు ఆనందం వ్యక్తం చేశారు. పాపారావు మాట్లాడుతూ రక్తదానం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటాడని అందువలన స్వచ్ఛందంగా రక్తదానం చేసే యువత ముందుకు రావాలని, ఆ నలుగురు ట్రస్ట్‌లో సభ్యునిగా చేరి సేవలు అందించాలని పిలుపునిచ్చారు. అన్నదానం, విద్యాదానం వలె రక్తదానం కూడా చాలా మంచి కార్యక్రమం అని పాపారావు తెలిపారు. ఎవరైనా ఆ నగులురు ట్రస్టులో స్వచ్ఛందంగా చేరాలనుకుంటే నా వ్యక్తిగత నెంబర్ 8500273573 కి సంప్రదించాలని పాపారావు తెలిపారు.

## నోటీసు బోర్డులో జీరో వడ్డీ జాబితాలు : ఏపీఎం పైడి కూర్మారావు



ఆమదాలవలస, జూలై 26 ప్రభాతవార్త

మహిళా స్వయంశక్తి సంఘాలకు ప్రభుత్వం పంపిణీకి సిద్ధంగా ఉన్న జీరో వడ్డీ నాలుగవ విడత అర్హుల జాబితాను అన్ని గ్రామ వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల సమాచారం నిమిత్తం నోటీసు బోర్డులో ఉంచుతున్నట్లు వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. గతంలో మూడు విడతలు వడ్డీ రాయితీ మంజూరు చేయడమైనది. ఈనెలాఖరులోగా నాల్గవ విడత వడ్డీ రాయతీ పంపిణీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. ఆమదాలవలస మండలంలో 1114 సంఘాలకు ఒక కోటి 52 లక్షల రూపాయలు అర్హత మేరకు సంఘాల ఖాతాలకు జమ కాబోతున్నట్లు వివరించారు. మండల పరధిలో గల 19 సచివాలయాల్లోనూ అర్హత గల సంఘాల జాబతాను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామసంఘం విఓఏలు, సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఆదివాసీ విద్యార్థుల భారీ ర్యాలీ ... మణిపూర్ ఘటనపై నిరసన



పలాస, జూలై 26 ప్రభాతవార్త

భారతదేశంలో స్త్రీ అంటే భరతమాతలా భావించే మన దేశంలో ఓ స్త్రీని వివస్త్రను చేసి నగ్నంగా వీధుల్లో ఊరేగించినా నిమ్మకు నీరెత్తనట్లు మౌనంగా ఉన్న దేశ, రాష్ట్ర నాయకులు ఈ దేశాన్ని ఎలా గౌరవిస్తారని ఆదివాసీ నాయకుడు ధ్వజమెత్తారు. మణిపూర్‌లో ఆదివాసీకి చెందిన ఓ మహిళపై జరిగిన అకృత్యానికి నిరసనగా పలాసలో సుమారు 1000 మంది ఆదివాసీ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకుడు, జాతీయ ఆదవాసీ ఎంప్లాయస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సవర జగన్నాయకులు మాట్లాడుతూ మే 3న జరిగిన ఈ అకృత్యానికి ఇంత వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనపించలేదా అని ప్రశ్నించారు. ఆదివాసీలంటే అంత చులకనా అని ప్రశ్నించారు. వెంటనే కేంద్ర మరయు ఆ రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్ట నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్‌లో 67 రకాల ఔషధాలు పంపిణీ



నరసన్నపేట, జూలై 26 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో 67 రకాల మందులను అందజేయడం జరుగుతుందని మాకివలస వైద్యాధికారిణి జి.సుజాత తెలిపారు. బుధవారం నరసన్నపేట మండలం కొల్లవానిపేట సచివాలయంలో వైద్యసేవలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ 14 రకాల వైద్య పరీక్షలు కూడా చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ శిబిరంలో 87 మందికి వైద్యసేవలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మీయ వీడ్కోలు సన్మానం



సోంపేట, జూలై 26 ప్రభాతవార్త

మండలంలో ఎర్రముక్కాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ రమేష్‌తో పాటు ఉపాధ్యాయులను కూడా గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం రమేష్‌తో పాటు చంద్రశేఖర్, సాంబమూర్తి, రాజశేఖరరావు పాఠశాల హెచ్‌ఎంలు ఎ.అనంతరావు అధ్యక్షతన ఘనంగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉప్పాడ రమేష్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎర్రముక్కాం గ్రామంతో విడదీయరాని బంధం ఏర్పడిందని, కొన్నిసార్లు విధి నిర్వహణలో బదిలీపై వెళ్లడం తప్పదని గ్రామస్తులతో జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరి, ఎంపీటీసీ సరోజని, పాఠశాల ఉపాధ్యాయులు దుర్గాప్రసాదరావు, లక్ష్మీనారాయణ, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు బి.రాజేశ్వరి, ప్రభుత్వ ఉద్యోగ సంఘం సభ్యులు, గ్రామ సంఘ సభ్యులు పి.సూర్యనారాయణ, జి.మేఘనాధం, నేతాజీ యువజన సంఘ సభ్యులు, డి.నవీన్, పి.వాసు, జి.శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ



సంతబొమ్మాళి, జూలై 26 ప్రభాతవార్త

మండలంలోని సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాలలో రెండు రోజుల పాటు పాఠశాల సముదాయం శిక్షణ కార్యక్రమాలు బుధవారంతో ముగిసాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు చిన్నవాడు, అర్జునుడు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ కామరాజు, సెక్రటరీ రామారావు, అసిస్టెంట్ సెక్రటరీ లఖినాన వెంకటరమణ సమక్షంలో నిర్వహించబడ్డాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో యోగ, పాఠశాల ప్రిన్సిపల్ సెక్రటరీ గయూ ట్యాబ్ లైవ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి మరియు టోఫెల్ ఇంగ్లీష్ కార్యక్రమాల గురించి శిక్షణ రెండు రోజుల పాటు ఉపాధ్యాయులకు అందించారు. ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటూ చాలా వినూత్న పద్ధతుల్లో ఎలా బోధించాలో చర్చించారు అదే విధంగా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా ఒకటి రెండు తరగతులకు ఏ విధంగా పాఠ్యాంశ బోధన చేయాలో మోడల్ లెసన్ రూపంలో ఎంఈఓ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ అబ్జర్వేషన్‌లో మోడల్ లెసన్స్ ప్లాన్స్ ఆధారంగా బోధించడం జరిగింది.


## బిసి రిజర్వేషన్లును కేంద్ర జాబితాలో అమలు చేయాలి



కోటబొమ్మాళి, జూలై 26 ప్రభాతవార్త

కళింగ వైశ్య, సొండి, శిష్టికరణ మరియు అరవల కులస్తులకు అమలవుతున్న బిసి రిజర్వేషన్లును కేంద్ర జాబితాలో అమలు చేయాలని కోరుతూ బుధవారం న్యూఢిల్లీలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి కేంద్ర వెనుకబడిన వర్గాలు సామాజిక అభివృద్ధి (ఎన్‌సిబిసి) చైర్మన్ హన్స్‌రాజ్ గంగారాం హరీర్‌ను ఆయా కుల సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందజదేశారు. రిజర్వేషన్ల అంశాలపై వివరంగా చైర్మన్‌తో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదికలు అందిన వెంటనే కేబినేట్‌కు పంపుతామని ఈ మేరకు చైర్మన్ హామీ ఇచ్చారు. అలాగే రిజర్వేషన్ల సాధనకు శక్తి మేరకు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం అందవేసిన వారిలో కళింగ కోమటి బిసి సాధికార సమితి, టీడీపీ రాష్ట్ర కన్వీనర్ బోయిన గోవిందరాజులు, పి.వి.రమణ, డబ్బీరు శ్రీనివాస్, కిరణ్, రత్నాల కాశీవిశ్వనాథ చౌదరి, బెహరా రాజారావులు ఉన్నారు.

## అర్హులకు లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష



కోటబొమ్మాళి, జూలై 26 ప్రభాతవార్త

అర్హులకు మరింత లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యమని టెక్కలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. బుధవారం మండలంలోని తర్లిపేట గ్రామ సచివాలయం వద్ద ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా వారి కష్టాలు తీర్చేందుకు సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి నూటికి 95శాతం సమస్యలు పరిష్కారమవుతున్నప్పటికీ బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమపథకాలు, ధృవపత్రాలు అందని వారికి మంచి చేయాలనే లక్ష్యంతో సచివాలయంలో లబ్ధిదారులు వారి సమస్యలు చెప్పుకోలేని వారు ఇంకా ఉన్నారేమోనని గ్రహించి ప్రజలకు మరింత లబ్ధి చేయాలన్న ధ్యేయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పలువురు లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, చిన్నసాన ఎంపీటీసీ నంబాళ్ల రాజశేఖర్, బోయిన ఎల్లయ్య, సీనియర్ కార్యకర్త దండాసి సింహాచలం, ఉపతహశీల్దార్ ఆర్.మధు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## తెదేపా హయాంలో చేనేత కార్మికులకు మేలు

### వైకాపా నేతన్న నేస్తం ఒక బూటకం -తెదేపా రాష్ట్ర పద్మశాలి సాధికార సమితి డైరెక్టర్ కాంతారావు ధ్వజం



సంతబొమ్మాళి, జూలై 26 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ హయాంలోనే చేనేత కార్మికులకు న్యాయం జరిగిందని, వైకాపా ప్రభుత్వం చేనేతలకు అన్యాయం చేస్తుందని తెదేపా రాష్ట్ర బిసి పద్మశాల సాధికార సమితి డైరెక్టర్ కూశెట్టి కాంతారావు మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైకాపా ప్రభుత్వం చేనేతలకు నేతన్న నేస్తం పెట్టి ఆదుకుంటుందని బూటకపు మాటలతో మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. తెదేపా హయాంలో చేనేత కార్మికుడు చనిపోతే 60వేలు ఇన్సురెన్స్, ప్రతి ఆరు నెలలకు 4వేలు చొప్పున సంవత్సరానికి 8వేలు జీవనభృతి చెల్లించేదన్నారు. అలాగే ప్రతి చేనేత కార్మికులు ఇంట్లో ఇద్దరు పిల్లలకు డిగ్రీ చదువు వరకు 1200 స్కాలర్‌షిప్, అనారోగ్య సమస్యలతో వైద్యచికిత్స పొందితే 15వేలు, మెడికల్ హెల్త్ క్లెయిమ్, సబ్సిడీ యార్న్, రిబేట్ క్లెయిమ్ అని సంవత్సరానికి మూడుసార్లు అందించేవారన్నారు. ఆప్కో ద్వారా వస్త్రాలు కొనుగోలు సులభం అయ్యేదని తద్వారా చేనేత సంఘాలు అభివృద్ధి చెంఇ ఆర్థికంగా పరిపుష్టం అయ్యి చేనేత కార్మికులకు కష్టాలు తీరేవని అన్నారు. ఇలా చేనేతల ఆకలి కష్టాలను తీర్చే వారని తెలిపారు. కానీ వైకాపా ప్రభుత్వం మగ్గం ఉన్నవారికి మాత్రమే నేతన్న నేస్తం ఇస్తుందని చేనేత కమ్యూనిటీ హాలులో మగ్గం నేస్తున్న వారిని ఆదుకోవట్లేదని తెలిపారు. రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల మంది చేనేత కార్మికులుంటే ఈ ప్రభుత్వం కేవలం 80,686 మందికి మాత్రమే నేతన్నలుగా గుర్తించడం అన్యాయం చేస్తుందని అందులో పేర్కొన్నారు.

## గడపగపడకు మన ప్రభుత్వం కార్యక్రమం



నందిగాం, జూలై 26 ప్రభాతవార్త

నందిగాం మండలం బాణాపురం సచివాలయ పరిధి, ఆనందపురం పంచాయతీ, మాదిగపురం, సవర బాణాపురం గ్రామాల్లో టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, 2024 ఎమ్మెల్యే అభ్యర్థిని దువ్వాడ వాణి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, సంబంధిత అధికారులతో కలిసి గడపగడపకు వెళ్లి వారిక ఈ ప్రభుత్వంలో అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారు వారి కుటుంబాల వారీగా పొందిన లబ్ధిని సవివరంగా వివరించారు. పథకాల ద్వారా మరియు ఎన్నో సబ్సిడీ స్కీంలు ద్వారా ప్రజలకు జగనన్న ఈ ప్రభుత్వంలో చేయాలనుకున్న మంచి ఆయన కృషిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు టెక్కలి ఎక్స్ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, హైందవి మోహన్, స్థానిక సర్పంచ్ రోణంకి బాబూరావు, ఎంపీటీసీ రోణంకి ధర్మారావు, పిఎసిఎస్ చైర్మన్ బాలక మధు, జెసిఎస్ చైర్మన్ జద్యాడ జయరాం, మాజీ జెడ్పీటీసీ మాదిన గోపాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ పైల కరుణాకర్, సచివాలయం కన్వీనర్ ధర్మారావు, సర్పంచ్‌లు కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, అట్టాడ శ్రీనివాస్, పలువురు నాయకులు, వివిధ హోదాల్లో గల సీనియర్ నాయకులు, ఎంపీపీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, వైస్ ఎంపీపీ సభ్యులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కురిగాంలో జగనన్న సురక్ష



కొత్తూరు, జూలై 26 ప్రభాతవార్త

కొత్తూరు మండలం కురిగాం సచివాలయం పరిధిలో బుధవారం కొత్తూరు తహశీల్దార్ మునగవలస చక్రవర్తి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ మేరకు తహశీల్దార్ చక్రవర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. పథకాలకు అప్లై చేయడానికి అవసరమైన ధృవీకరణపత్రాలను జగనన్న సురక్షలో ఎటువంటి రుసుం లేకుండా లబ్ధిదారులందరికీ ఉచితంగా ఇస్తున్న సంగతిని ఆయన గుర్తు చేశారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు సర్టిఫికేట్లును ఆయన చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.చక్రవర్తి, ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావు, కురిగాం సర్పంచ్ సేపాన అశోక్‌కుమార్, అల్తి సర్పంచ్ ప్రతినిధి ఎస్.విజయ్‌కుమార్, వైకాపా నేత పంకజ్‌దాస్‌లతో పాటు సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గొట్టిపల్లి రైతు భరోసా కేంద్రంలో వైఎస్సార్ పొలంబడి



కొత్తూరు, జూలై 26 ప్రభాతవార్త

కొత్తూరు మండలం గొట్టిపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలో బుధవారం డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం జరిగినట్లు మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 30 మంది రైతుల్ని 5 గ్రూపులుగా విభజించి పద్నాలుగు వారాల పాటు పొలంబడి కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడానికి అలాగే సాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు వరి సాగులో మెలకువలు రైతులకు అలవాటు చేయడానికి పొలంబడి నిర్దేశించబడిందని రైతులకు తెలియజేసినట్లు ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు కార్యక్రమంలో భాగంగా రైతులకు శతశాతం రాయితీతో కంది విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విత్తనశుద్ధి చేయడానికి బీజామృతం తయారు చేస్తూ అది తయారు చేసే విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు, గొట్టిపల్లి గ్రామ వ్యవసాయ సహాయకురాలు శ్రీలక్ష్మి, మండలంలోని ఇతర విఎఎలు, గొట్టిపల్లి గ్రామరైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువులకు సమతుల్య ఆహారం అందుతుంది



కోటబొమ్మాళి, జూలై 26 ప్రభాతవార్త

శాస్త్రీయ పద్ధతిలో రోజు పశుగ్రాసాన్ని మేపించడం వల్ల పశువులకు సమతుల్య ఆహారం అందుతుందని ఆరోగ్యంగా ఉంటాయని పశుసంవర్ధకశాఖ జిల్లా సంచాలకులు డాక్టర్ కిషోర్‌కుమార్ అన్నారు. మండలం చౌడం గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద పశువిజ్ఞానబడి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాణా ఖర్చు తగ్గుతుందని పాల దిగుబడి పెరుగుతుందని రైతులకు యాజమాన్య ఖర్చు తగ్గి లాభాల బాట పడతారన్నారు. గడ్డి కూలి యంత్రం వాడకం వలన గడ్డి వృధా కాకుండా చేసుకోవచ్చని ఒకే రకం కాకుండా రెండు నుంచి మూడు రకాల గడ్డిని ఏకకాలంలో మేపుట వలన పాల దిగుబడి పెరుగుతుందన్నారు. పశుగ్రాస విత్తనాలు సబ్సిడీపై ప్రభుత్వ ఆర్‌బికెల ద్వారా అందిస్తున్నారని ఈ అవకాశం పాడి రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. 76 పశువులు గొంతువాపు, జబ్బవాపు వ్యాధి టీకాల కోసం 12 గర్భకోశ వ్యాధుల చికిత్స కోసం 8 చూడు పరీక్షలు, 14 దూడలు నట్టల మందుల కోసం తీసుకు వచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో టెక్కలి ఉపసంచాలకులు డాక్టర్ వి.జయరాజ్, సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాధం, పశువైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ డాక్టర్ ప్రజు చైతన్య, డాక్టర్ వెంకటేష్, పశువైద్య సిబ్బంది, గ్రామస్తులు, పాడి రైతులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీకి మహిళలే మహాశక్తి



కంచిలి, జూలై 26 ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి మహిళలే మహాశక్తి అని మకరాంపురం ఎక్స్ ఎంపీటీసీ తమరాల భవానీ అన్నారు. బుధవారం కంచిలి మండలం మకరాంపురం గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు మకరాంపురం పంచాయతీలో ఇంటింటికి తిరుగుతూ పసుపు కుంకుమతో నుదుటన బొట్టు పెట్టి పార్టీ అందించిన కరపత్రాలను ఇంటింటికి పంచిపెట్టారు. ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట వేస్తారని ప్రతి ఇంటికి అమ్మఒడిలాగా 20వేల రూపాయలు ప్రతి మహిళకు నెలకు 2500 ఇంటిలో ఎంత మంది ఉంటే ప్రతి ఒక్కరికి 2500 చొప్పున, అలాగే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తారన చెప్పారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన అన్నారు. కార్యక్రమంలో మురపాల ధర్మాయాదవ్, మల్లా సిద్దార్ధ, కూన అన్నపూర్ణమ్మ, రెయ్యి భాగ్యం, కోరాడ లక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్ ఆశి లీలారాణి పాల్గొన్నారు.




## 14 టోర్నీల్లో ఏడోసారి అదే తీరు

**న్యూఢిల్లీ:** భారత స్టార్ షట్లర్, తెలుగమ్మాయి పివి సింధు వరుస వైఫల్యాలు కొనసాగుతున్నాయి. గాయాల నుంచి కోలుకొని రీఎంట్రీ ఇచ్చిన తర్వాత ఆమె ఆట గాడి తప్పింది. వరుస టోర్నీల్లో నిరాశపరుస్తూనే ఉంది. గతవారం కొరియా ఓపెన్‌లో మొదటి రౌండ్‌లో ఓడిన ఆమె ఈ రోజు జపాన్ ఓపెన్‌లోనూ పేలవ ఆటతీరు కనబరిచింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లోనే ఓడి ఇంటి దారి పట్టింది. ప్రపంచ 17వ ర్యాంక్‌కు పడిపోయిన సింధు 12,21, 13,21తో వరుస గేమ్స్‌ల్లో చైనాకు చెందిన జాంగ్ యి మన్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. ప్రపంచ 18వ ర్యాంకర్ అయినా జాంగ్ యి తో ఆడిన గత మూడు మ్యాచ్‌ల్లో సింధుకు ఇది రెండో ఓటమి కావడం విశేషం. ఇక ఈ ఏడాది ఆడిన 14 టోర్నమెంట్లలో సింధు తొలి రౌండ్‌లోనే ఓడి ఇంటి దారి పట్టడం ఇది ఏడోసారి కావడం గమనార్హం.

## శ్రీశాంత్‌కు మూఢనమ్మకాలు ఎక్కువ

### టీమిండియా మాజీ క్రికెటర్ వసీం జాఫర్

ముంబయి: మానేకాక అప్పట్లో టీమిండియాతో ప్రయాణించేవాడు. మసాజ్ చేయడంతో పాటుగా పూజలు కూడా చేసేవాడు. నిజానికి శ్రీశాంత్‌కు మూఢనమ్మకాలు ఎక్కువ. తనలాంటి ఫాస్ట్‌బౌలర్‌ను నైనేతే ఎప్పుడూ చూడలేదు. మానేకాక పూజ సమయంలో అగర్‌బత్తీలు అరటిపండుకు కుచ్చి నిలబెట్టేవాడు. అయితే శ్రీశాంత్ నమ్మకాల గురించి తెలిసిన ఓ క్రికెటర్ అతడిని ఆటపట్టించాలని భావించాడు. శ్రీశాంత్ నువ్వు గనుక ఇప్పటికిప్పుడు అరటిపండు తింటే ఈ మ్యాచ్‌లో అయిదు వికెట్లు తీస్తావు తెలుసా అని ఊరించాడు. అప్పటికే ఆ అగర్‌బత్తీలు పెట్టిన అరటిపండు అక్కడ పెట్టి రెండురోజులు అయింది. అయినా శ్రీశాంత్ దానిని తిన్నాడు. వికెట్లు తీయాలనే కోరికతో అలా చేశాడు అని టీమిండియా మాజీ క్రికెటర్ వసీం జాఫర్ భారత మాజీ పేసర్ శ్రీశాంత్ గురించి చెప్పుకొచ్చాడు. జియో సినిమా షోలో భాగంగా టీమిండియా ఆటగాళ్ల వింత నమ్మకాల గురించి ప్రస్తావన రాగా 2006 నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నాడు. కాగా నాడు ఆ అరటిపండు తిన్న శ్రీశాంత్ అప్పటి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి అయిదు వికెట్లు తీశాడు. జమైకాలో వెస్టిండీస్‌తో టెస్టుసందర్భంగా మొత్తంగా 49పరుగులు ఇచ్చి ఈమేరకు వికెట్లు పడగొట్టాడు. ఇక ఇదే షోలో పాల్గొన్న టీమిండియా మాజీ పేసర్ జహీర్‌ఖాన్ మాట్లాడుతూ భారత క్రికెటర్లలో చాలా మందికి ఇలాంటి మూఢనమ్మకాలు ఉంటాయని చెప్పుకొచ్చాడు. రంజీ అదే రోజుల్లో కొంతమంది ఏదైనా ఒకరోజు అయిదు వికెట్లు తీస్తే ఆ బట్టలు, ఆఖరికి లోదుస్తులు కూడా ఉతక్కుండా ఉంచుకునే వాళ్లని తెలిపాడు. అదృష్టం తమతో పాటు అలాగే అతుక్కుపోవాలని ఇలా చేసే వాళ్లని చెప్పుకొచ్చారు. శ్రీశాంత్ ఒక్కడికే కాకుండా చాలా మందికి ఇలాంటి నమ్మకాలు ఉంటాయని జహీర్ ఖాన్ పేర్కొన్నాడు. కాగా కేరళకు చెందిన శ్రీశాంత్ ప్రస్తుతం జింబాబ్వే ఆఫ్రో టీ10 లీగ్‌తో బిజీగా ఉన్నాడు.

# విండీస్‌తో వన్డే సిరీస్, ఆసియా ట్రోఫీకి అంకురార్పణ!




**న్యూఢిల్లీ:** వర్షం కారణంగా రెండు టెస్టుల సిరీస్‌ను 1,0 ఆధిక్యంతో సొంతం చేసుకున్న టీమిండియా గురువారం నుండి వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధం కానుంది. ఆసియా కప్ టోర్నీకి ముందు భారత్ ఆడే చివరి వన్డే సిరీస్ ఇదే. ఆ తర్వాత వచ్చే వన్డే ప్రపంచకప్‌కు సన్నాహకంగా ఈ సిరీస్‌ను టీమిండియా సద్వినియోగం చేసుకోవాలి. టెస్టుల్లో కనీసం పోరాడలేకపోయిన విండీస్‌ను ఈసారి తక్కువగా అంచనా వేయకూడదు. స్టార్లతో కూడిన జట్టునే ఎంపిక చేయడంతో పోరు రసవత్తరంగా సాగుతుండడంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పుడు బరిలోకి దిగే కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు లేకుండానే మెగా టోర్నీని టీమిండియా ఇదే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి కెప్టెన్ రోహిత్ శర్మతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఎప్పటిలానే శుభ్‌మన్‌గిల్‌కే వస్తుందా? లేకపోతే రుతురాజ్‌గైక్వాడ్‌కు అవకాశం ఇస్తారా? అనేది ప్రశ్నార్థకం. మూడో స్థానంలో ఎలాగు విరాట్ కోహ్లి ఉండనే ఉంటాడు. సూర్యకుమార్, సంజూశాంసన్, ఇషాన్‌కిషన్‌లో ఇద్దరు మాత్రమే తుది జట్టులోకి వస్తారు. సూర్యకుమార్‌కు వన్డేల్లో పెద్దగా రికార్డులు లేవు. కానీ ఇటీవల ఐపిఎల్ సీజన్‌లో సూపర్ ఇన్నింగ్స్‌లు ఆడాడు. సంజూ శాంసన్ ఫర్వాలేదు. అదేవిధంగా వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన ఇషాన్ కిషన్‌కు పక్కన పెట్టడం కష్టమే. వికెట్ కీపర్‌గా కిషన్‌కే ఎక్కువ అవకాశాలు ఉంటాయనేది విశ్లేషకుల అంచనా. బౌలింగ్ విభాగం విషయానికొస్తే వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా నాయకత్వంలో సీమర్లు ముకేశ్‌కుమార్, సిరాజ్ తుది జట్టులో ఉంటారు. ఉమ్రాన్ మాలిక్, జయదేవ్‌కు నిరీక్షణ తప్పదు. ఇక స్పెషలిస్ట్ స్పిన్నర్ల జాబితాలో కుల్‌దీప్‌ను తీసుకునేందుకు అవకాశాలు పుష్కలం. అయితే మణికట్టు మాంత్రికుడు చాహల్‌ను పక్కన పెట్టడం కష్టమే. ఆల్‌రౌండర్లు రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్ ఇద్దరినీ తీసుకుంటే బ్యాటింగ్‌కు ఉపయోగపడతారు. అప్పుడు ప్రత్యేకంగా మరో బ్యాటర్‌ను తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురు పేసర్లు అందుబాటులో ఉన్నట్లు ఉంటుంది. ఇందులో ముగ్గురు బ్యాటింగ్ చేయగల సత్తా ఉన్న ఆటగాళ్లు కావడం విశేషం. హార్డ్ హిట్టర్ హెట్‌మయర్, పేసర్ ఒషేన్ థామస్ వెస్టిండీస్ వన్డే జట్టులోకి పునరాగమనం చేశారు. భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో వారికి స్థానం లభించింది. నికోలస్ పూరన్, జేసన్ హోల్డర్ సెలక్షన్‌కు అందుబాటులో లేరు. హెట్‌మయర్ దాదాపు ఏడాదిగా ఏ ఫార్మాట్లోనూ విండీస్ జట్టులో లేడు. అతడు చివరిసారి 2021 జులైలో వన్డే మ్యాచ్ ఆడాడు. సెలక్షన్‌కు అందుబాటులో ఉన్నా ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌కు విండీస్ సెలక్టర్లు అతన్ని ఎంపిక చేయలేదు. విండీస్ వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించని సంగతి తెలిసిందే. భారత్, విండీస్‌ల మధ్య తొలి రెండు వన్డేలు ఈ నెల 27,29వ తేదీల్లో కింగ్‌స్టన్‌లో జరుగుతాయి. ఆగస్టు 1న మూడో వన్డేకు ట్రినిడాడ్ ఆతిథ్యమిస్తుంది. వన్డేల తర్వాత రెండు జట్లు అయిదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో తలపడతాయి.

భారత్: రోహిత్ శర్మ, శుభమన్‌గిల్, రుతురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, సంజూశాంసన్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, యుజ్వేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్, జయ్‌దేవ్ ఉనద్కత్, సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, ముకేశ్‌కుమార్. విండీస్: షైహోప్, రోవ్‌మన్ పావెల్, అలిక్ అథనేజ్, యనిక్ కారియా, కీసీ కార్టీ, డొమినిక్ డ్రేక్స్, షిమ్రాన్ హెట్‌మయేర్, అల్జారీ జోసెఫ్, బ్రాండన్ కింగ్, కేల్‌మేయర్స్, మోతీ, జయ్‌దెన్ సీలెస్, రొమారియో షెపెర్డ్, కెవిన్ సిన్‌క్లెయిర్, ఓషానె థామస్.



## అమ్మాయిలకు అంత కోపమా? హార్మన్‌ప్రీత్‌ను తప్పుబట్టిన షాహిద్ అఫ్రిది!

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళల కెప్టెన్ హార్మన్‌ప్రీత్ కౌర్ తీరును పాక్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది కూడా తప్పుబట్టారు. ఔట్ విషయంలో హార్మన్‌ప్రీత్ కౌర్ అంతలారియాక్ట్ అవ్వాల్సిన అవసరంలేదని అభిప్రాయపడ్డాడు. బంగ్లాదేశ్‌తో ఇటీవల ముగిసిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేసిన హార్మన్‌ప్రీత్‌పై ఐసిసి కఠిన చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హార్మన్ ప్రవర్తనను టీమిండియా మాజీ క్రికెటర్లు మదన్‌లాల్, డయానా ఎడుల్జీ తప్పుబట్టగా తాజాగా షాహిద్‌అఫ్రిది కూడా ఆమెతీరుపైవిమర్శలు గుప్పించాడు. అయితే మహిళా క్రికెట్‌లో ఇలాంటివి జరగడం చాలా అరుదు. ఎందుకంటే మహిళలు ఇంతగా ఆగ్రహానికి గురవరు. హార్మన్‌ప్రీత్‌కు విధించిన ఈ శిక్షతో భవిష్యత్తులో ఇలాంటివి జరగవనుకుంటున్నా. క్రికెట్‌లో దూకుడు సహజమే. అయితే నియంత్రించుకునే శక్తి కూడా ఉండాలి. హార్మన్ ప్రవర్తహద్దులు దాటింది. ఔట్ విషయంలో అంతగా రియాక్ట్ అవ్వాల్సిన అవసరంలేదు అని అఫ్రిది చెప్పుకొచ్చాడు.

## హెచ్‌ఎఐకు కేంద్ర క్రీడాశాఖ గుర్తింపు

### జాతీయ హ్యాండ్‌బాల్ సెక్రటరీగా జగన్‌మోహన్‌రావు ఏకగ్రీవం

### అభినందించిన మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, జులై 26,ప్రభాతవార్త:** గ్రూప్ రాజకీయాలు, వర్గపోరు, వివాదాల సుడిగుండంలా ఇన్నాళ్లు నలిపోయిన జాతీయ హ్యాండ్‌బాల్ సంఘాన్ని తన చాణిక్యంతో తెలంగాణ హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు ఎట్టకేలకు బయటపడేశారు. జగన్మోహన్‌రావు సారథ్యంలోని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (హెచ్‌ఏఐ) జాతీయ క్రీడా సంఘంగా గుర్తిస్తూ కేంద్ర క్రీడాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతనెలలో జస్టిస్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ్ పర్యవేక్షణలో ఎన్నికైన హెచ్‌ఏఐ నూతన కార్యవర్గాన్ని అమోదిస్తున్నట్లు కేంద్ర క్రీడాశాఖ తన ఉత్తర్వుల్లో తెలిపింది. హెచ్‌ఏఐ అధ్యక్షుడిగా దిగ్విజయ్ చౌతాలా, ప్రధాన కార్యదర్శిగా జగన్‌మోహన్‌రావు, కోశాధికారిగా కేజ్‌రాజ్‌సింగ్ ఎన్నికను ధృవీకరిస్తున్నట్లు తెలిపింది. దేశంలో హ్యాండ్‌బాల్ కార్యకలాపాలను ఇక నుంచి పూర్తిగా హెచ్‌ఏఐనే నిర్వహిస్తుందని పేర్కొంది. అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ సంఘం (ఐహెచ్‌ఎఫ్), భారత ఒలింపిక్‌సంఘం ( ఐఓఏ), ఇంతకుముందే హెచ్‌ఏఐకే జైకొట్టడంతో కేంద్ర క్రీడాశాఖ కూడా హెచ్‌ఎఫ్‌ఐను పక్కనపెట్టి తెలంగాణ హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు సారథ్యంలోని హెచ్‌ఏఐకి గుర్తింపు ఇచ్చింది. ఈనేపథ్యంలో ఆర్థికమంత్రి హరీష్‌రావు, క్రీడామంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ కవిత, భారత ఒలింపిక్‌సంఘం ఉపాధ్యక్షులు గగన్‌నారంగ్, శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్, పుల్లెంల గోపీచంద్, అంబటి రాయుడువంటి వారు జగన్మోహన్‌రావుకు ట్విట్టర్‌లో అభినందించారు.

**హ్యాండ్‌బాల్ అభివృద్ధే ఏకైక అజెండా : జగన్మోహన్‌రావు**

కేంద్ర క్రీడాశాఖ నుంచి హెచ్‌ఏఐకి గుర్తింపు రావడంపట్ల జగన్మోహన్‌రావు హర్షం వ్యక్తం చేశారు. హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాపై విశ్వాసం ఉంచిన ప్రతి రాష్ట్ర సంఘానికి, క్రీడాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గతరెండేళ్లుగా తన నాయత్వంపై విశ్వాసం ఉంచి హెచ్‌ఏఐతో ప్రయాణం చేసిన హ్యాండ్‌బాల్ కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో జరగబోయే ఆసియా క్రీడల్లో భారత్ మెరుగైన ప్రదర్శన చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే నేషనల్ గేమ్స్‌లో తిరిగి హ్యాండ్‌బాల్‌ను ప్రవేశపెట్టనున్నారని గతనెలలో ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పిహెచ్‌ఎల్)ను విజయవంతంగా నిర్వహించామని ,భవిష్యత్‌లో మహిళా హ్యాండ్‌బాల్‌లీగ్ కూడా నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు జగన్మోహన్‌రావు వెల్లడించారు.

# వాణిజ్యం

## బియ్యం ఎగుమతులపై ఇండియా బ్యాన్ ఎత్తేయాలి: ఐఎంఎఫ్

**న్యూఢిల్లీ, జులై 26:** బియ్యం ఎగుమతులపై భారతదేశం విధించిన నిషేధంతో గ్లోబల్ ఇన్‌ఫ్లేషన్ ముప్పు పొంచి ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఆందోళన వ్యక్తంచేసింది. ఇప్పటికే పలు దేశాల్లో బియ్యం కొరత ఏర్పడిందని పేర్కొంది. అమెరికా, ఆస్ట్రేలియాలతో పాటు పలు దేశాల్లో బియ్యం కొనుగోలుకు జనం బారులు తీరుతున్నారని వెల్లడించింది. దీంతో బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేసింది. దేశీయ అవసరాల కోసమే భారత ప్రభుత్వం బియ్యం ఎగుమతులపై బ్యాన్ విధించిందనే విషయం తమకు తెలుసని ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్ పీరే అలివర్ గౌరించాస్ పేర్కొన్నారు. అయితే ఎకాఎకిన బ్యాన్ విధించడం వల్ల విదేశాలలో బియ్యం కొరత ఏర్పడుతుందని, సడెన్‌గా డిమాండ్ పెరగడం వల్ల ధరల్లో ఒడుదుడుకులు ఏర్పడతాయని చెప్పారు. ఇది గ్లోబల్ ఇన్‌ఫ్లేషన్‌కు దారితీస్తుందని వివరించారు. ఈ నేపథ్యంలో రైస్‌పై విధించిన బ్యాన్‌ను సాధ్యమైనంత త్వరగా ఎత్తివేసేలా తాము ఇండియాను ప్రోత్సహిస్తామని ఆయన వివరించారు. ఈ నెల 20న కేంద్ర ప్రభుత్వం రైస్ ఎగుమతులపై ఆంక్షలు విధించింది. నాన్ బాస్మతి రైస్ ఎగుమతులపై బ్యాన్ విధించింది.



దేశీయ అవసరాల దృష్ట్యా ఈ నిర్ణం తీసుకుంది. అయితే బాస్మతి రైస్, పారాబాయిల్డ్ రైస్‌లపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. వైట్‌రైస్‌ను అమెరికాతో పాటు ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్, ఇటలీ, స్పెయిన్, శ్రీలంక తదితర దేశాలకు ఇండియా ఎగుమతి చేస్తోంది. భారత ప్రభుత్వ నిర్ణయంతో అమెరికాలో బియ్యం కోసం డిపార్ట్‌మెంట్ స్టోర్ల ముందు జనం బారులుతీరారు. బియ్యం బస్తాలను అర్జెంటుగా కొని తీసుకెళ్లేందుకు క్యూ కట్టారు. దీంతో డిపార్ట్‌మెంట్ స్టోర్లలో తాత్కాలికంగా రైస్‌కు కొరత ఏర్పడింది. తాజాగా ఆస్ట్రేలియాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. బియ్యం కొనుగోలు చేసేందుకు క్యూలలో నిల్చున్న జనం ఫోటోలు, విడి యోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ఆర్‌బిఎల్ వాటాలపై మహీంద్రా ఫోకస్!

**న్యూఢిల్లీ, జులై 26:** రత్నాకర్ బ్యాంకు లిమిటెడ్‌లో దేశీయ కార్పొరేట్ దిగ్గజం మహీంద్రా గ్రూప్ వాటాలు కొనుగోలు చేయనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నవారు వెల్లడించారు. దాదాపు 4శాతం వాటాను ఓపెన్ మార్కెట్‌లో కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై స్పందించడానికి ఆర్‌బిఎల్ బ్యాంకు నిరాకరించింది. ఈ బ్యాంకులో వ్యూహాత్మక వాటాదారుగా ఉండేందుకు అనుమతి లభిస్తే 15-20 శాతం వాటాను దక్కించుకోవాలని మహీంద్రా భావిస్తోంది. ప్రస్తుతం ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం దిగ్గజ పారిశ్రామిక సంస్థలు అత్యధికంగా ఏదైనా బ్యాంకులు 10శాతం వరకూ వాటాలను కొనుగోలు




చేయవచ్చు. కానీ ప్రమోటర్లుగా మాత్రం ఉండకూడదు. అంతేకాకుండా ఈ సంస్థలకు బ్యాంకింగ్ లైసెన్స్‌లను ఇవ్వడాన్ని కూడా నిషేధించింది. వాస్తవానికి ఈ గ్రూప్ గతంలో మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీస్ ద్వారా ఆర్థిక సేవల రంగంలోకి అడుగు పెట్టింది. మరోవైపు ఆర్‌బిఎల్ బ్యాంకు గత కొన్నేళ్లుగా ఒడుదుడుకులను ఎదుర్కొంటోంది. పదవీకాలం పొడిగించకపోవడంతో బ్యాంకు ఎండి, సిఇఒగా విశ్వేశ్వర్ అహుజా వైదొలిగారు. ఆయన హఠాత్తుగా వైదొలగడం, ఆర్‌బిఐ ఈ బ్యాంకు కార్యకలాపాలు, ఆర్థిక పటిష్టతపై దృష్టి పెట్టింది. ఈ బ్యాంకులో బేరింగ్స్ ఏషియాకు 10 శాతం వాటా, గజా కేపిటల్, సిడిసిలు ఈ బ్యాంక్‌లో వాటాదారులుగా ఉన్నారు. ఇటీవల ఆర్‌బిఐ బ్యాంకు జూన్ త్రైమాసికంలో రూ.288 కోట్ల నికరలాభాన్ని ప్రకటించింది. గత ఆర్థికసంవత్సరం ఇదే సమయంలో వచ్చిన లాభంతో పోలిస్తే ఇది 43శాతం అధికం. నికర వడ్డీ ఆదాయం 21శాతం పెరిగి రూ.1,246 కోట్లకు చేరింది. రుణాలు 21 శాతం వృద్ధి చెందడంతో నికర వడ్డీ మార్జిన్ కూడా 0.48శాతం పెరిగి 4.84 శాతానికి చేరింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్ వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్లు జోరందుకోవడం, అమెరికా ఫెడ్ నిర్ణయం కారణంగా అంతర్జాతీయంగా మార్కెట్లలో మిశ్రమంగా ట్రేడవుతున్న వేళ దేశీయ సూచీలు రాణించాయి. ఉదయం సెన్సెక్స్ 66,434 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 66,897 వద్ద గరిష్టానికి చేరిన సూచి చివరికి 351.49 పాయింట్లు లాభపడి 66,707.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 97.70 పాయింట్ల లాభంతో 19,778.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82 వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ఏసియన్




పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మొదటి త్రైమాసికంలో లార్సెన్ అండ్ టూబ్రో ఏకీకృత ప్రాతిపదికన రూ.3,116.12 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాదితో పోలిస్తే ఇది 36శాతం అధికం. చరిత్రలో తొలిసారి రూ.10వేల కోట్ల విలువైన షేర్లను టెండర్ ఆఫర్ పద్ధతిలో కొనుగోలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు రాణించాయి. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఇలో 3.56శాతం లాభంతో రూ.2,652 వద్ద ఆ కంపెనీ షేర్లు నిలిచాయి. టాటా మోటార్స్ మొదటి త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన రూ.3,300.65 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2022-23 ఇదే కాలంలో సంస్థ రూ.4,950.97 కోట్ల నికర నష్టాన్ని చవిచూసింది. బ్రిటన్‌లోని అనుబంధ సంస్థ జాగ్వార్ లాండ్ రోవర్ పనితీరు మెరుగవ్వడం, వాణిజ్య వాహనాల వ్యాపారం రాణించడం వల్లే ఈ సారి భారీ లాభాలు నమోదు చేయగలిగింది. ఈ క్రమంలో ఉదయం 4శాతం మేర రాణించినప్పటికీ, చివరికి 0.26శాతం లాభంతో 641 రూపాయల వద్ద నిలిచింది.

## 'వీసా'తో అదానీ గ్రూప్ డీల్!

**న్యూఢిల్లీ, జులై 26:** ఈ మధ్య జనం క్రెడిట్ కార్డులను విపరీతంగా వాడేస్తున్నారు. అందులోనూ ఆయా కంపెనీలతో చేతులు కలిపిన కో బ్రాండెడ్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. తద్వారా ఆ సంస్థలు ఇచ్చే ఆఫర్ల ద్వారా పెద్ద మొత్తంలో ఆదా చేసుకునే అవకాశం ఉండడంతో ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రముఖ దేశీయ దిగ్గజ వ్యాపార సంస్థ అదానీ గ్రూప్‌తో పేమెంట్ కంపెనీ వీసా చేతులు కలిపింది. కోబ్రాండెడ్ కార్డులు జారీ చేసేందుకు వీలుగా ఇరు కంపెనీల మధ్య ఒప్పందంపై సంతకాలు కూడా జరిగాయి. తద్వారా ఇండియాలో మరింతగా విస్తరించేందుకు వీసాకు అవకాశం ఏర్పడనుంది. 'రిటైల్, ఎయిర్‌పోర్ట్స్, ఆన్‌లైన్ ప్రయాణ సేవల ద్వారా ఇప్పటికే 400 మిలియన్ల వినియోగదారులకు సేవలందిస్తునాము. కాగా ప్రస్తుతం తీసుకున్న



ఈ చర్య వల్ల బిజినెస్ ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఆశిస్తున్నాం' అని వీసా సిఇఒ ర్యాన్ మెక్‌ఇనెర్నీ తెలిపారు. అదానీ ఆధ్వర్యంలోని విమానాశ్రయాల ద్వారా ప్రయాణించే కస్టమర్‌లకు, ఆన్‌లైన్ ట్రావెల్ బుకింగ్ పోర్టల్ క్లియర్‌ట్రిప్, ట్రైన్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్ అదానీ వన్ ఉపయోగించే వారికి ఈ ఒప్పందం వల్ల వీసా యాక్సెస్ లభిస్తుంది.

## రియల్‌మీ నుంచి ఉన్నతోద్యోగులు అవుట్!

**ముంబై, జులై 26:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీకి మరో షాక్ తగిలింది. కొంతమంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా డజను మందికిపైగా ఉద్యోగులు రియల్‌మీ ఇండియా సంస్థకు రాజీనామా




చేసినట్లు తెలిసింది. కొన్ని రోజుల క్రితం రాజీనామా చేసిన మాజీ సిఇఒ మాధవ్ సేత్ పెట్టిన కొత్త సంస్థ హానర్ టెక్‌లో చేరేందుకే ఆ ఉద్యోగులు రియల్‌మీని వీడినట్లు సమాచారం. రియల్‌మీ ఇండియా సంస్థకు చెందిన అత్యున్నత డైరెక్టర్లతో పాటు పలువురు ఉద్యోగులు మాధవ్ సేత్ కొన్ని కంపెనీ హానర్ టెక్‌లో చేరిన నేపథ్యంలో రియల్‌మీ ఇండియా సంస్థలో మరిన్ని సామూహిక రాజీనామాలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాజీనామా చేసిన సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లలో మాజీ సేల్స్ డైరెక్టర్ సేల్స్ డైరెక్టర్ దీపేష్ పునమియా కూడా ఉన్నారు. ఇటీవల ఆయన హానర్ టెక్ కంపెనీలో అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్‌గా చేరారు. కాగా ఉద్యోగుల రాజీనామాల విషయంపై రియల్‌మీ సంస్థ నుంచి ఎటువంటి స్పందనా లేదు. ఎగుమతులకు సంబంధించిన కొత్త వెంచర్‌ను ప్రారంభించడం కోసమని మాధవ్ సేత్ జూన్ నెల్లో రాజీనామా చేశారు. అప్పటి వరకు కంపెనీలో ఆయన ఐదేళ్లు పనిచేశారు. రియల్‌మీ కంపెనీకి వైస్ ప్రెసిడెంట్‌గా, రియల్‌మీ ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్‌నకు ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు.

## అసర్ఫీ హాస్పిటల్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జులై 26:** స్టాక్ మార్కెట్లోకి అసర్ఫీ హాస్పిటల్ షేర్లు బుధవారం ఎంట్రీ ఇచ్చింది. తొలి రోజే దాదాపు 100శాతం ప్రీమియంతో బిఎస్ఇ ఎన్ఎస్ఇ ఎక్స్ఛేంజ్‌లో అడుగుపెట్టాయి. దీని లిస్టింగ్ ధర ఒక్కో షేరుకు 98.80 రూపాయలుగా ఉంది. ఆ తర్వాత కొద్ది సేపటికే ఇంట్రాడే ట్రేడింగ్‌లో స్టాక్ గరిష్టమైన 103.74 రూపాయలకు చేరింది. అయితే కంపెనీ షేర్లను అసలు 52 రూపాయలకి విక్రయించింది. దీంతో ఇన్వెస్టర్ల పెట్టుబడి ఏకంగా రెండింతలైంది. అసర్ఫీ హాస్పిటల్ ఐపిఒ జులై 17న ప్రారం భమై జులై 19న ముగిసింది. దీని కోసం ఐపిఒ ప్రైస్ బ్యాండ్ విడుదల చేసిన కంపెనీ 51-52 రూపాయలుగా నిర్ణయించింది. ఈ క్రమంలో కంపెనీ 51.80 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించింది. వీటి మొత్తం విలువ 26.94 కోట్ల రూపాయలుగా ఉంది. ఐపిఒకు హేమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉండగా, కామియో కార్పొరేట్ సర్వీసెస్ ఐపిఒ రిజిస్ట్రార్‌గా వ్యవహరించింది. ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం




1,04,000 రూపాయల మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం ఒక్కో లాట్ సైజ్ రెండు వేల షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. ఐపిఒ ద్వారా సేకరించిన నిధులను కంపెనీ జార్ఖండ్‌లోని రంగూని కేన్సర్ ఆసుపత్రికి ఖర్చు చేయనున్నట్లు వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.